సంపుటము XV
సం. 3

21 ఆగస్టు, 1991
బుధవారము
(శక సం. 1913,
శ్రావణం-30).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

	పేజీ సం.
1. ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము	.. 109
2. సభాకార్యక్రమము	.. 112
3. ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు	. 113
4. ప్రకటనలు:	
(1) అధ్యక్షుల షెర్ప పట్టిక గురించి	. 170
(2) కోత తీర్మానముల స్వీకారము గురించి	.. 171
5. సభాకార్యక్రమము	.. 171
6. సభా సమక్షంలో వుంచిన పత్రములు	.. 173
7. సభాసమక్షములో పెట్టిన పత్రములు	
(1) సభాకార్యక్రమ సలహా సమితి నివేదిక	.. 175
(2) వ్యత్యాసాలు షరియు పునర్వర్గీకరణ కమిటీ నివేదిక	.. 176
8. లఘుచర్చ:	
గుంటూరు జిల్లాలోని చుండూరు గ్రామంలో జరిగిన సంఘటనపై చర్చ.	207
9. 1991-92 సం.నకు బడ్జెటుపై సాధారణ చర్చ.	323

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు, ముద్రించబడినది.

1991

J.No. 172

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	శ్రీ డి. శ్రీపాదరావు
ఉపసభాపతి	:	శ్రీ ఏ. ధర్మారావు
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ కె. ప్రభాకరరావు
	:	శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి
	:	శ్రీ డి. నరసయ్య
	:	శ్రీమతి కె. ప్రతిభా భారతి
	:	శ్రీ కె. ఎర్రన్నాయుడు
	:	శ్రీ డి. చినమల్లయ్య
కార్యదర్శి	:	శ్రీ ఏ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ వి. సత్యనారాయణ శాస్త్రి
	:	శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఏ. పద్మనాభన్
	:	శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి
	:	శ్రీ బి.వి. రామారావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ జి. రంగారెడ్డి
	:	శ్రీ కె. శౌరిరెడ్డి
	:	శ్రీ ఏ. సత్యనారాయణమూర్తి
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
	:	శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి
	:	శ్రీ బి. శ్రీనివాసులు
	:	శ్రీ టి.ఎస్. రామచంద్రారావు
	:	శ్రీ ఏ. వెంకట్రావు
	:	శ్రీ ఎస్. స్వామి
	:	శ్రీ వై. వెంకటేశ్వరరావు
చీఫ్ రిపోర్టరు	:	శ్రీ ఎమ్.వెచ్. కేశవరావు

బుధవారం, 21 ఆగస్టు, 1991

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము

Mr. Speaker:- Before taking up the regular business on the Agenda, let Mr. Sitaram take oath or affirmation. Mr. Sitaram!

Minister for Law and Courts (Sri D.K. Samarasimha Reddy):- Sir, kindly hear . I have no objection for his taking oath. Hear me Sir!

Sri K. Vidyadhara Rao (Chinthalapudi):- Sir, what is his objection....

Mr. Speaker:- Let us hear the Member.

(Interrutpions)

Sri D.K. Samarasimha Reddy:- Sir, when a member, whenever he is elected, it is the constitutional obligation that he must take oath and then only participate in the proceedings of the House. That is governed by the constitution. Here, the Hon'ble Member who has been elected, has a right to take oath. That nobody has disputed.

Sri K. Vidyadhara Rao:- Sir, I am on a Point of Order.

Sri D.K. Samarasimha Reddy:- After nearing me, you can have your....

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ కె. విద్యాధర రావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఓత్‌కు అసలు అభ్యంతరం లేదంటున్నారు. మరల.....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను అభ్యంతరం చెప్పడం లేదు. I am raiam ing a very pertinent point. There are two Articles in the Constitution.

Sri K. Vidyadhara Rao:- When there is no objection for the Member, why this is all....

Sri D.K. Samarasimha Reddy:- Before that, a Ruling is necessary from the Chair.

Mr. Speaker:- I will give a Ruling on that.

Sri K. Vidyadhara Rao:- When the Business of the House is in order, there should not be any objection.

Mr. speaker:- I have allowed him to speak.

Sri D.K. Samarasimha Reddy:- I appeal my friend to read my entire statement in toto not in a distinct manner. That is the practice. There are two Articles of the Constitution. They are Art. 188 and Art. 193. Under Art. 188 of the Constitution, he has to take oath. When he does not take oath and participate in the proceedings of the House, Art. 193 comes in operation. Sir, you may kindly see the Art. 188 and Art. 193

Art. 193. Penalty for sitting and voting before making oath or affirmation under Art. 188 or when not qualified or when dis-qualified. This is a mandatory requirement that has to be complied with. I will read the Art. for your kind consideration.

> "If a person sits or votes as a member of the Legislative Assembly or the Legislative Council of a State before he has complied with the requirements of Article 188, or when he knows that he is not qualified or that he is disqualified for membership thereof, or that he is prohibited from so doing by the provisions of any law made by Parliament or the Legislature of the State, he shall be liable in respect of each day on which he

so sits or votes to a penalty of five hundred rupees to be recovered as a debt due to the State."

It is a mandatory requirement that he shall be liable to a penalty of Rs. 500/- of each day on which he sits and the penalty should be recovered as a debt due to the State.

Here I bring to your kind notice, the Hon'ble Member, without taking oath has attended the House for two days. He has not complied with the Art. 188 of the Constitution. Then comes Art. 193 into operation. I request a Ruling from the chair.

Mr. Speaker:- You may give a notice, I will examine it; but you should not stall the proceedings.

Sri D.K. Samarasimha Reddy:- Sir, it does not require a notice. He has committed an offence under the Constitution. He cannot take a oath. He has to deposit the penalty amount and then take the oath.

Mr. Speaker:- Let me examine it.

Sri D.K. Samarasimha Reddy:- Sir, this is the first of its kind in our Legislature history. మొదటిరోజు శాసనసభలో కూర్చుంటున్నారు· చరిత్రలో యిప్పుడు దీనిమీద మీరు యిచ్చే నిర్ణయం ప్రిసిడెంన్సులోకి ఎక్కివోతుంది· మీరు సరైన నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది·

మిస్టర్ స్పీకర్:- మీరు నోటీస్ యివ్వండి· నేను ఎగ్జామిన్ చేస్తాను·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- నా అభ్యంతరం వినండి· మీరు ఓత్ నోట్ యిచ్చి యింతవరకు నిర్వహించలేదు· అయితే, చట్టరూపకంగా వున్న లొసుగును మీముందు పెట్టాను· దానిమీద నిర్ణయం తీసుకోండి· తప్పు చేసిన వ్యక్తి రాజ్యాంగం ప్రకారం ఫైన్ కట్టకుండా ఓత్ తీసుకుంటున్నారు·

Mr .Speaker:- Nobody should dictate me. I will look in to it.

(Interruptions)

I am permitting him.

Sri D.K. Samarasimha Reddy:- The entire proceedings will be reduced into a mockery.

Mr. Speaker:- I will look into the matter. I have asked Mr. Sitaram to take the oath.

(Interruptions)

What is all this? What is the necessity for it? I request you all not to stall the proceedings. We must set a good procedure. On the very first day, if you stall the proceedings, I feel very bad of it.

గౌరవ సభ్యుని పేరు:(శ్రీ టి. సీతారాం) - నియోజకవర్గము:తిరుచానూరు

సభా కార్యక్రమము

3.40 శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, తెనాలి సబ్ డివిజన్‌లోని చుండూరు గ్రామంలో జరిగిన ఘోర సంఘటన గురించి మేము ఎడ్జర్నమెంటు మోషను యిస్తే నిన్న పాయంత్రము రిజక్ట్ చేశారని వచ్చింది. మరి యీ ప్రభుత్వానికి, యీ సభకు అంతకంటే ప్రాముఖ్యమైనటువంటి కార్యక్రమము మరేదైనా వుందా? అంతేగాకుండా మా ఎడ్జర్న్‌మెంటు మోషనును రిజక్ట్ చేసి అయిదవ ఐటమ్‌గా షార్ట్ డిస్కషన్ క్రింద దానిని తీస్కో అవుట్ చేశారు. మరి ప్రభుత్వ వుద్దేశం, శాసనసభ వుద్దేశం అదా? తమరు కూడ ఆలోచించండి. చుండూరులో జరిగిన సంఘటనను యావత్తు భారతదేశము ఖండిస్తున్నది. ఆ సంఘటన మీద పార్లమెంటులో చర్చ జరిగింది. మన సభలో దానికి ప్రాముఖ్యం యివ్వకుండా అయిదవ ఐటమ్ క్రింద పెట్టడం అంత బాగా లేదు. దయచేసి తమరు మొత్తం ఎజండాను ప్రక్కకు పెట్టి ఫస్ట్ ప్రయారిటీగా ఆ యిస్యూ మీద డిస్కషన్ టేకప్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. Speaker:- We have one hour discussion.

శ్రీ కె. విద్యాధరరావు:- క్వశ్చన్ అవర్ వెంటనే మీరు దానిని టేకప్ చేస్తున్నారా? జీరో అవర్ లేకుండా...

మిస్టర్ స్పీకర్:- బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో మీరందరు మాట్లాడి తీసుకున్న డిసిషను ప్రకారము అసెంబ్లీ నడువాలి అని అనుకొని, మళ్ళీ మొత్తం స్క్రాప్ చేయడమంటే, యిది ఎట్లా వుందంటే, గ్రామ పంచాయతీలో అది కూడ వుండదు. క్వశ్చన్ అవర్, జీరో అవర్ దాని తర్వాత 304 వున్నవి అన్ని రేపటికి పోస్ట్‌పోన్ చేసి I will give much time for it.

శ్రీ బి సీతారాం.- పాయింటు ఆఫ్ ఆర్డరు సర్...

Mr. Speaker:- Whenever your Deputy Leader is on his legs, you must allow him to speak.

శ్రీ కె. విద్యాధరరావు:- బి.ఎ.సి లో అనుకున్నది జీరో అవర్, 304 అన్ని పోస్టపోన్ చేస్తామన్నారు. మళ్లీ జీరో అవర్ ఎలా చేస్తామంటే ఎట్లా?

Mr. Speaker:- Let the Question Hour is completed, I will postpone it.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్కెకల్):- అధ్యక్షా, జీరో అవర్‌లో దాని గురించి కొద్ది సేపు మెన్షన్ చేస్తే కాదు. మేమందరము కూడ ఎడ్జర్న్‌మెంటు మోషను యిచ్చి వున్నాము. 20వ శతాబ్దములో అంధ్ర దేశములో అలాంటిది జరగడం బాలా ఘోరమైనటువంటి విషయము. కనుక యీ విషయం మీద తమరు తగినటువంటి సమయం యివ్వవలసి వుంటుంది.

మిస్టర్ స్పీకర్:-నేను తమకు సమయం యిస్తానన్న తరువాత కూడ మళ్లీ అందరం చెబుతున్నాము అనే మాట బాగా లేదు. నౌ క్వశ్చన్ నెం 3173-డి.

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

SMUGGLING OF TIMBER

11-

*3173-(D)-Q-Sarvasri L.B. Dukku Sringavarapukota and T. Jayaprakash (Therlam):- Will the Minister for Forests be pleased to state:

(a) whether it is a fact that 3 laks of rupees worth of timber has been smuggled from the forest near Cherakumadata Village in Anantagiri Mandal in Visakhapatnam district;

(b) the number of such incidents detected so far; and

(c) the steps taken to prevent the same?

Minister for Forests (Sri M. Chandrasekhar):-

(a) No report of smuggling of timber from the forest near Cherakumadata village Anantagiri Mandal in Visakhapatnam

District has been received.

(b) Does not arise.

(c) The executive staff of the Forest Department in the District have been directed to be vigilent and conduct raids wherever necessary. The staff have also intensified patrolling in the vulnerable forest areas to prevent felling of trees illicitly and smuggling them.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):– అధ్యక్షా, తెలుగులో చెప్పమనండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఇదివరకు యింగ్లీషులో చదివిన ఆన్సర్సును తెలుగులో రిటన్‌గా యివ్వాలని వుంది.

మిస్టర్ స్పీకర్:–నెక్స్ట్ టైము చుద్దాము.

శ్రీ ఎల్.బి. దుక్కు:– అధ్యక్షా, ఆ వివరాలు ఏవో తెలుగులో యిప్పిస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:– ఆన్సర్సు అన్నీ తెలుగులో వచ్చేట్లు చూస్తాను.

శ్రీ ఎల్.బి. దుక్కు:– అధ్యక్షా, అనంతగిరి మండలంలో గల అడవి నుండి అనేక లక్షల రూపాయల విలువగల కలపను కొంతమంది బినామీ వారు రవాణా చేస్తూ వుండగా ఫారెస్ట్ స్క్వాడ్ వారు వచ్చి పట్టుకున్నారు. కాని పట్టుకున్న తరువాత ఎటువంటి యాక్షన్ గాని, చర్య గాని తీసుకోవడం జరుగలేదు. వీరు కాంగ్రెస్ వారు అని తెలుసుకొని యితర గిరిజనుల పేర్లు బనాయించి అది కోర్టులో పెట్టి, అది పట్టా భూముల నుండి వచ్చిన కలప అని జుర్మానా వేయించడం జరిగింది. శివాజీ, రత్నాజీ, శ్రీరాములు అనే కాంగ్రెస్ నాయకుల ప్రోద్బలం వల్ల జరిగింది. అక్కడ పట్టుకున్నప్పటికీ ఎటువంటి చర్య తీసుకోలేదు. తప్పకుండా చర్య తీసుకుంటారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ యం. చంద్రశేఖర్:– అసలు వారు చెప్పేది స్మగ్లింగ్ కానే కాదు. అది నా కంటెన్షన్. వారు పేర్లు తీసుకొని చెబుతున్నారు, గాని అసలు యీ కేసు శ్రీరాం మూర్తి గారు అని వీరి ప్రయివేట్ ల్యాండులో, పట్టా ల్యాండులో వున్న మూడు బండారు చెట్లు, ఒక ఎగిస చెట్టు, ఆ నాలుగు చెట్లవి అక్కడి నుండి – డి. శ్రీరాం మూర్తిగారు – చెరుకు మడత గ్రామానికి తీసుకొని వచ్చారు. అది పట్టా భూమిలో నుండి తీసుకొని వచ్చారు. ఈ పట్టా ల్యాండు నుండి తీసుకొని వచ్చినందుకు under the Andhra Pradesh Preservation of Forest Rules కలక్టరుగారు ఫారెస్ట్ డిపార్ట్‌మెంటు తరఫున చెప్పడం జరిగింది. కలక్టరు ప్రాసిక్యూట్ చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కోర్టులో ప్రాసిక్యూట్ చేసారు చేసిన డేట్ 7-11-90. దాని తరువాత ఒక నెల క్రింద కోర్టు నుండి జడ్జిమెంటు యివ్వడం జరిగింది దానిలో డి శ్రీరాంమూర్తి

అనే వారికి వేయి రూపాయలు జుర్మానా అని పట్టుకున్న వుడ్ ఏడ్చెతే ఫారెస్టు డిపార్టు మెంటులో వుండెనో, అది పార్టీకి యివ్వాలనీ – కాబట్టి ఆ డ్రెరక్షన్ మీద ఆ చెట్లు కూడ వారికి యివ్వడం జరిగింది

శ్రీ టి· జయప్రకాశ్.– అధ్యక్షా, మంత్రిగారు మొదట యీ వివరాలు చెప్పి వుంటే బాగుండేదేమో· ఈ ప్రశ్నకు తావు లేదు, యిది వుత్పన్నం కాదు అంటే స్టీరియో టైప్‌గా వుంది సమాధానం అంతా·

శ్రీ యం· చంద్రశేఖర్:– చెరుకు మడతలో మూడు లక్షల విలువ అయిన వుడ్ స్మగ్లింగ్ అయింద్దా అంటే కాలేదు అన్నాను·

శ్రీ టి· జయప్రకాశ్:– మాకు తెలిసిన సమాచారం ప్రకారము చెరుకు మడత గ్రామములో సుమారు మూడు లక్షల విలువ అయిన·····

Mr. Speaker:– Mr. Jayaprakash everything is sterio typed. Now, go ahead.

శ్రీ టి· జయప్రకాశ్:– ఎక్స్ మండల ప్రెసిడెంటు, అనంతగిరి, శ్రీరాం మూర్తిగారి అధ్వర్యములో యిది జరిగింది· అది అడవిలో నుండి కాదు జిరాయితీలోనిదే అని చెప్పి జిల్లా పరిషత్తు మీటింగులో దాని గురించి డిస్కషను రావడం జరిగింది· దానిమీద డి·ఎఫ్ ఓ·గారు మేము పట్టుకున్నాము, అయనకు ఫైన్ వేశామని చెప్పడం కూడ జరిగింది· వారు స్వంత జిరాయితీలో కొట్టుకున్న దానికి ఫైన్ వేయడం, మరి పట్టుకోవడం ఏమిటో నాకు అర్థం కాలేదు· ఏడ్చెనా దొంగ రవాణా అయితే దొంగ కలప అయితే పట్టుకొని పెనాల్టీ వేయడం జరుగుతుంది గాని వారు జిరాయితీలో కొట్టుకున్నారని ఒక ప్రక్క చెబుతున్నారు, మరొక ప్రక్క ఫైన్ వేశారని చెబుతున్నారు· దయచేసి పూర్తి సమాచారం తెప్పించుకొని చెబితే బాగుంటుంది·

శ్రీ ఎం· చంద్రశేఖర్:– అధ్యక్షా, ఇప్పుడు వారు అడిగిన విషయాలకు సంబంధించి అది స్మగ్లింగు కాదని చెబుతున్నాను· ఇది ఫారెస్టు డిపార్టుమెంటువారు ఇచ్చినటువంటి ఇన్ఫర్మేషను·

Mr. Speaker:– They need more details about it. Please look into the matter and see that the information is furnished. వారికి ఇంకా అవసరమైన ఇన్ఫర్మేషను ఇవ్వండి·

శ్రీ ఎం· చంద్రశేఖర్:– వారికి ఏమి ఇన్ఫర్మేషను అవసరమో అడిగితే అది ఇస్తాను

ఎ·పి·ఎన్·ఎఫ్·సి· చే ఆర్థిక సహాయం

12–

*3074–శ్రీ సిహెచ్· జయరాంబాబు (గుంటూరు–II):– భారీ పరిశ్రమల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1989–90లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రి ఆర్థిక సంస్థచే ఎన్ని యూనిట్లకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు;

(ఆ) వాటిలో ఎన్ని యూనిట్లు ఇంతవరకు మూతబడ్డాయి?

భారీ పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ పి· రామచంద్రారెడ్డి):–

(అ) 1989–90 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రి ఆర్థిక సహాయ సంస్థ 5523 యూనిట్లకు రూ· 194·88 కోట్ల మేరకు ఆర్థిక సహాయం మంజూరు చేసింది·

(ఆ) ఆర్థిక సహాయం పొందిన పై యూనిట్లలో ఏదిగాని మూతపడలేదు·

శ్రీ సిహెచ్· జయరాంబాబు:– 1989–90 సంవత్సరంలో ఎన్·ఎఫ్·సి· ఫైనాన్స్ చేసినటువంటి యూనిట్లు 5523 అని మంత్రిగారు చెప్పారు· అంతకుముందు ఫైనాన్స్ చేసిన యూనిట్లులో కూడా చాలావరకు సిక్ కావడం జరిగింది· ఇప్పుడు ఎవరైనా కొత్త ఎంటర్‌ప్రిన్యూర్ ఏదైనా యూనిట్ పెట్టాలని ఎన్·ఎఫ్·సి·కి వెళితే ఎక్కడో యూనిట్ సిక్ అయితే ఆ యూనిట్‌ను మీరు తీసుకోండి, మీరు కొత్త యూనిట్ పెట్టవలసిన అవసరం లేదని ఎన్·ఎఫ్·సి·లో చెప్పడం జరుగుతున్నది· ఈ విధానంవల్ల కొత్త ఎంటర్‌ప్రిన్యూర్ నిరుత్సాహపడే అవకాశం ఉంది· ఈ విషయంలో ప్రభుత్వం ఏమైనా వర్యలు తీసుకోబోతున్నదా? ఇప్పుడు బ్యాంకుకు ఆర్·ఆర్· యాక్టు వర్తించదు· కాని ఎన్·ఎఫ్·సి·లో లోను తీసుకున్నవారు నేచురల్ కెలామిటీస్ వచ్చి దెబ్బతింటే వారికున్నటువంటి ఆస్థి సర్వస్వం పోగొట్టుకోవడం జరుగుతున్నది· బ్యాంకులలో మాత్రం కోట్లాది రూపాయలు తీసుకొని మోసం చేస్తున్నారు· ఏ ప్రభుత్వం ఏమీ చేయలేకపోతున్నది· కాని ఎన్·ఎఫ్·సి·లో మాత్రం చిన్నచిన్నవారు లోను తీసుకొని ఏమైనా ఫెయిల్ అయితే వారికున్నటువంటి ఆస్థులన్నీ పోగొట్టుకొనడం జరుగుతున్నది· అందుచేత వారికి ఇచ్చే వడ్డీమీద రాయితీ ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ఒక యూనిట్‌కు ఒకచోట లోను శాంక్షన్ చేయకముందు అదే పోర్టుకుల్లో ఒక యూనిట్ ఉంది, ఇదే సంస్థచే ఆర్థిక సహాయం పొందినట్లు ఉంటే దానికి కాంపిటిషనుగా, మార్కెట్ ఎవైలబిలిటీ లేకపోతే ఇంకొక యూనిట్ అక్కడనే స్థాపించడం న్యాయం కాదు· దానిని వద్దు అనడం సమంజసం· లేకపోతే రెండు సిక్ యూనిట్లు అయిపోతాయి· అప్పులు శాంక్షను చేసిన తరువాత రెవిన్యూ రిక

యాక్టు క్రింద రికవరీ చేసే అధికారం వేరే సంస్థకు లేదు· ఈ సంస్థకు డైరక్టుగా చేసే అధికారం ఉందని అంటున్నారు· ఒక చట్టం క్రింద ఇటువంటి అధికారం ఇవ్వడం జరిగింది· ఉదాహరణకు – కోఆపరేటివ్ సెక్టారులో కోఆపరేటివ్ సేల్స్ ఆఫీసరుకే రికవరీ అధికారం ఉంది· కాని కమర్షియల్ బ్యాంక్ సిస్టంలో ఏ ఆఫీసరుకు కూడా – మేనేజరుకు కాని జనరల్ మేనేజరుకు కాని చేసే అధికారం లేదు· ఒక చట్టం క్రింద అధికారాలు ఇవ్వడం జరిగింది· ఆ అధికారం చాలా అవసరం· లేకపోతే అన్ని కేసులు పోయి కోర్టులలో ఉంటాయి, రికవరీస్ జరగవు,అది సమంజసమే· ఇక మూడవ పాయింటు అడిగారు కాని అది నాకు సరిగా వినిపించలేదు·

శ్రీ సివాచ్· జయరాంబాబు:– నేచురల్ కెలామిటీస్ వల్ల ఇండస్ట్రీ దెబ్బతింటే ఎన్·ఎఫ్·సి· లోన్సు మీద ఇంట్రస్టు రెమిట్ చేస్తారా?

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– రీషెడ్యూలు చేస్తారు· కొంత మిత్తి రెమిట్ చేయడానికి అధికారం ఉంది· బోర్డువారు చేస్తారు· రీషెడ్యూలు చేస్తారు· మూడు ఇన్స్టాల్‌మెంట్సులో ఇవ్వవలసి ఉంది· మూడవ సంవత్సరం నేచురల్ కెలామిటీస్‌వల్ల ఎఫెక్టు అయి లాస్ అయిందని అంటే దానిని రీషెడ్యూలు చేసి తక్కువ ఇన్స్టాల్‌మెంట్సులో ఇచ్చే ఏర్పాట్లు చేస్తారు· తరువాత కొంత ఇంట్రస్టు వేవ్ చేసే అధికారం కూడా వారికి ఉంది·

శ్రీ సివాచ్· వితల్‌రెడ్డి(నర్సాపూర్):– బొల్లారం పారిశ్రామిక కేంద్రంలో, బొంతపల్లి, గుమ్మడిదల పారిశ్రామిక కేంద్రాలలో 1989–90లో ఆర్థిక సహాయం పొంది, కేంద్ర ప్రభుత్వం నుంచి సబ్సిడీస్ పొంది కొన్ని పరిశ్రమలు మూతపడడం జరిగింది· అవి మూతపడ్డాయి కనుక మీరు ప్రత్యేకంగా అధికారిని పంపించి విచారణ చేయిస్తారా? ఆ మూతపడిన పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేయడానికి, తిరిగి పునరుద్ధరణ చేయడానికి మీరు ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– ఈ సంస్థద్వారా పరిశ్రమలకు సంబంధించినంత వరకు అప్పులు ఇచ్చేది 3, 4 రకాలు ఉంటాయి· కొత్త ప్రాజక్టులకు ఫైనాన్షియల్ అసిస్టెన్సు ఉంటుంది· దానికి కాంబినేషను ఉంటుంది· ఎ·పి·ఐ·డి·సి·వారు కొంత డబ్బు, ఐ·డి·బి·ఐ·వారు కొంత డబ్బు, ఎన్·ఎఫ్·సి·వారు కొంత డబ్బు కొత్తగా తెరిచే పరిశ్రమలకు ఇస్తారు· ప్రాజక్టనుకు రావడానికి 2, 3 సంవత్సరాల టైము పడుతుంది· స్టార్టు అయి క్లోజ్ అయిన సిక్ యూనిట్సు కోసం మళ్లీ ఫైనాన్షియల్ అసిస్టెన్సు పెట్టు చేస్తారు· దీనిలో దానికి కూడా అవకాశం ఉంది· ఇచ్చిన లోన్సు రీషెడ్యూలు చేయడం, మళ్లీ ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది· అదేవిధంగా వేరే సంస్థలు కూడా ఇస్తాయి· ఎ·పి·ఐ·డి·సి· కాని ఐ·డి·బి·ఐ· గాని ఇస్తాయి· ఈ సంస్థ చాలా ఉదారత్వంగా ఇస్తుంది· దానికి అంత ఇన్వెస్టుమెంటు చేసిన తరువాత దాని ఉపయోగం లేదనే భావనతో దానికి సహాయం చేయడంలో ఏమీ వెనుకకు పోదు· 5,523లో వాటి సంఖ్య ఎక్కువే ఉంది· వారికి డబ్బు సరిపోలేదు, ఇంకా డబ్బు కావాలని అడిగారు· ఇచ్చిన సంస్థలు ఎక్కువ ఉన్నాయి· బొలారం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఏవైతే ప్రారంభించిన తరువాత సిక్ యూనిట్స్ అయినాయని అన్నారో వాటి సహాయానికి అడిగితే ఒక విధంగా ఇస్తారు·

అడగకున్నా దాని సేల్ కోసం పోయినప్పుడైనా అడిగితే ఇస్తారు. ఒకసారి సిక్ యూనిట్ అయిందంటే రికవరీ స్కోర్ అవుతుంది ఇన్స్టాల్‌మెంటు డ్యూ ఉంది. కనుక ఎ.పి ఎన్.ఎఫ్.సి. డైరక్టుగా ఎటాచ్ చేసి రికవరీ చేసుకోగలుగుతుంది. ఎ.పి.ఐ.డి.సి. వారు కలెక్టరుకు వ్రాసి లాండు రెవిన్యూ రికవరీ యాక్టు క్రింద చేయగలుగుతారు. దీనికి సిబ్బందెంతు పవరున్న వీళ్ళతే ఉన్నాయో దానివల్ల లాభం ఉంది. బొలారంలో అటువంటిది ఏమైనా ఉంటే నా దగ్గర ప్రస్తుతం భోగట్టా లేదు. ఇటువంటి సంస్థలన్నింటినే ఇప్పుడు రివ్యూ చేస్తున్నాము. ఈనాటి పరిస్థితులను బట్టి మా పెద్ద పని ఏమిటంటే – హాస్పిటలులో పేషంటును పెడితే మంచిగా అయి బైటకు వస్తామో ఆ విధంగా చేయవలసి ఉంది. ఈ సిక్ యూనిట్స్ మా మెడపైన ఎక్కువ ఉన్నాయి. నా మీద కాని మా సహచరుడు శ్రీ వెంగారెడ్డి గారి మీద కాని. మా పని అంతా సిక్ యూనిట్సునే చూస్తున్నాము, సిక్ యూనిట్సును రివ్యూ చేస్తున్నాము. మేము డాక్టర్సు అయిపోయాము. కనుక అటువంటిది ఏమైనా ఉంటే తప్పకుండా చేయబడుతుంది. వారి సియోజక వర్గం నా బోర్డరు. దానిని బట్టి కూడా అదనంగా సింపతీ ఉంది వాకు.

శ్రీ పి. నరసింహారెడ్డి (జహీరాబాద్):– మెదక్ జిల్లాలో ప్రత్యేకంగా ఎన్.ఎఫ్.సి. ఇచ్చిన లోన్సులో ఇండస్ట్రీస్‌కు తీసుకున్నవారు కనీసం కోటి 40 లక్షల రూపాయలు బాకీ పడ్డారు. చాలా యూనిట్సు మూత పడ్డాయి. కనుక వాటిని రివ్యూ చేయడానికి, ఆ బాకీ వసూలు చేయడానికి గవర్నమెంటు దగ్గర ఏమైనా ప్లాన్ ఉందా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ఈ రాష్ట్రంలో చాలా సంఖ్యలో సిక్ యూనిట్సు ఉన్నాయి. ఈ ప్రభుత్వం మా చేతిలోకి వచ్చిన తరువాత బిగ్గెస్టు లయబిలిటీ సిక్ యూనిట్స్ ఉన్నాయి. ఉదాహరణకు పబ్లిక్ సెక్టారులో 16, 17 ఇండస్ట్రీస్ ఉన్నాయి. అందులో 14 సిక్ యూనిట్సు. 14 సిక్ అంటే క్లోజ్ కాలేదు కాని బాగా పని చేయడం లేదు. 140 వరకు మధ్య తరగతి ఇండస్ట్రీస్‌లో సిక్ యూనిట్సు ఉన్నాయి. వాటికన్నింటినే రివ్యూ చేయడానికి, వారికి ఆర్థిక సహాయం మళ్ళీ ఇవ్వడానికి ఆల్‌రెడీ స్కెప్ తీసుకోవడం జరిగింది. సంబంధిత కార్పొరేషన్సు వారు చాలా యాక్టివ్‌గా పని చేస్తున్నారు. మేనేజిమెంట్సును పిలిచి వారితో చర్చలు కూడా జరుపుతున్నారు. వారికి అవసరం లేదని అన్నప్పుడు కూడా ఎవరైనా దీనిని నడిపేవారు ఉండి ముందుకు వస్తే వారిని ప్రోత్సహించి, వారికి డబ్బు ఇచ్చి యూనిట్సు అన్ని స్టార్టు చేయబడుతున్నాయి. దానిలో పబ్లిక్ మనీ ఎక్కువ ఇన్‌వాల్వ్ అయి ఉంది. ఎంటర్‌ప్రిన్యూర్‌ది 17 శాతమో 10 శాతమో ఉంటుంది. వాటిలో ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్సెస్ చాలా ఉన్నాయి. మిత్రుడు శ్రీ నరసింహారెడ్డిగారు ఎ.పి.ఎన్.ఎఫ్.సి.లో డైరెక్టరు. వారు కూడా తోడ్పడాలని కోరుతున్నాను. దానితో ప్రభుత్వం ఏకీభవిస్తుందని మనవి చేస్తున్నాను. రివ్యూ చేసే బాధ్యత ఏ ప్రభుత్వం మీద అయినా ఉంటుంది. మేము దానిని చాలా సీరియస్‌గా తీసుకొని రివ్యూ చేస్తున్నాము.

3-00 శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– ఇండస్ట్రీస్ వేరియస్ రీజన్సుతో సిక్ అవుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో రైస్ మిల్లుల డిమాండు ఎక్కువగా ఉన్నది. అక్కడ యివి కొత్తగా ఏర్పాటు చేయడానికి లోన్సు కావాలంటే అక్కడ ఉన్నటువంటి రెండు సిక్ ఇండస్ట్రీస్ డిస్‌పోజ్ ఆఫ్ అయితేనే కాని లోన్సు యివ్వమని అంటున్నారు. కాని

ఏక్చుయల్‌గా ఆ రెండు ఇండస్ట్రీస్ ప్రొడక్షనులో లేవు. వాటి గోడల నిర్మాణమే పూర్తి కాలేదు. సగము కట్టకుండా గోడలు అట్లాగే ఉంచిన ఇండస్ట్రీస్ డిస్‌పోజ్ ఆఫ్ అయితే గాని లోన్సు వేరే వాటికి యివ్వమని చెప్పడంలో ఎంతవరకు భావ్యంగా ఉందని నేను సూటిగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అక్కడ ఆల్‌రెడీ కట్టి ఉండి రా మెటీరియల్ లేకపోతే వాటిని సిక్ ఇండస్ట్రీస్ అని చెప్పినా అర్థము ఉంది కాని సగము గోడలు కట్టి వదలివేసిన వాటిని సిక్ ఇండస్ట్రీస్ అని చెబితే ఎట్లాగు? ఈ విధముగా ప్రభుత్వము చేయడము వలన ప్రభుత్వము ఇండస్ట్రియలైజేషను ప్రోత్సాహము యిచ్చినట్లు అవుతుందా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థ, దేశములో ఉన్నటువంటి మిగిలిన బ్యాంకింగు ఇన్‌స్టిట్యూషన్సు కంటే చాలా బాగున్నదని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా రిపోర్టులో వ్రాసినది. 10 సంవత్సరాల నుంచి నెంబరు 1 గా ఉంది. రైస్ మిల్లులు కంటే ట్రాన్సుపోర్టు, లారీలు, ప్రాజెక్టులకు సంబంధించి డంపరు, ఇటుకల బట్టీలకు వీటికి ఎక్కువగా డిమాండు ఉంది కాబట్టి వీటికి యివ్వడం జరుగుతున్నది. వాటి అవసరాలు తీర్చవలసిన అవసరం ఉంది. రైస్ మిల్లులకు యివ్వవద్దు అనే నిర్ణయము లేదు. ఆ ప్రాంతములో ఉన్న పరిస్థితుల్ని బట్టి యిస్తారు. అక్కడ వేరే వాటికి మంచి డిమాండు ఉన్నప్పుడు వాటికి ప్రోత్సాహం యివ్వడం సమంజసం. రైస్ మిల్సు సిక్ అయినాయి అంటే – ఫర్ వాంట్ ఆఫ్ ప్రొడక్షను అయినా అవ్వవచ్చు. లేకపోతే సివిల్ సప్లయ్స్ వారు ఏదైనా పట్టుకున్నా పట్టుకోవచ్చు. రైస్ మిల్స్‌కు సంవత్సరము అంతా ప్రొడక్షను ఉండదు. ధాన్యము నుంచి తవుడు వస్తుంది కనుక ఆ తవుడు నుంచి నూనె తీస్తే బాగుంటుంది. రైస్ మిల్లే కాకుండా ప్రక్కన నూనె తీసే యూనిట్ కూడా పెట్టుకుంటే ఎక్కువ లాభాలు సంపాదించుకోవడానికి వీలు ఉంటుంది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– శ్రీకాకుళం డిల్లాలో ప్రతి సంవత్సరము 40,000 యకరాలకు వంశధార ప్రాజెక్టు క్రింద నీరు యివ్వడం వలన ప్యాడి ప్రొడక్షను పెరుగుతూ ఉండడము వలన రైస్ మిల్లులు డిమాండు ఎక్కువ ఉంది కాబట్టి ఎన్ ఎఫ్.సి. ద్వారా ఫైనాన్స్ చేయించుతారా లేదా? గోడలు కట్టకుండా ఉన్నటువంటి రెండు ఇండస్ట్రీస్ సిక్ అయినాయని భావించడం ఏమాత్రం న్యాయం కాదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఫీజిబులిటీ ఉంటే తప్పకుండా ఇవ్వబడుతుంది. ఇన్సర్కేషను ఉంటే పాస్ అన్ చేయండి.

Sri P. Ashoka Gajapathi Raju (Vizianagaram):– Mr. Speaker Sir, the Hon'ble MInister, in 'B' he answered. "వాటిలో ఎన్ని యూనిట్లు యింతవరకు మూతపెట్టినారు".....

Sri P. Ramachandra Reddy:– Sir, you can permit him to speak in English otherwise we will not understand.

మిస్టర్ స్పీకర్:– మూత పెట్టినారు అంటే వేరే అర్థము వస్తుంది. కాబట్టి తమరు ఇంగ్లీషులోనే మాట్లాడండి. You can speak in English.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, my submission to you is - that is why I avoid talking in Telugu. I am sorry - If there is any unparliamentary, it can be withdrawn Sir.

Mr. Speaker:- There cannot be any word of unparliamentary unless we decide.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, in the country itself 103 units were closed affecting 99,067 workers during the period: January/June 1990-91. Out of this, Andhra Pradesh tops the list - 65 units were closed affecting 54,973 workers. This is the answer given to the Parliament by the Congress-I Government which was elected by the people. So, this is the level of Industrial unrest in Andhra Pradesh - Industrial sickness - Industrial recession. Can the Hon'ble Minister kindly tell us as to what is the Government going to do for removing Andhra Pradesh from being first in such nefarious purpose and bring it back on the list of proper growth? And why this contradictory answers? He must answer for all these Sir.

Mr. Speaker:- He is very much able to answer for all things.

(Interruptions)

(Some Hon'ble Members were on their legs drawing the attention of the Chair)

Are you not interested to hear the answer please?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ఈ ప్రశ్నకు వారు అడిగిన సప్లిమెంటరీ సంబంధం లేకపోయినా నాకు తెలుసు కనుక వారి సప్లిమెంటరీకి జవాబు చెబుతున్నాను. సిక్ యూనిట్స్ ఉన్నాయి. వాటికి సంబంధించి సర్వేడు అయినాము. జనవరి తరువాత సిక్ యూనిట్స్ ఏమీ కాలేదు. ఈ ప్రభుత్వ కాలములో యూనిట్స్ సిక్ అయిన సందర్భాలు ఏమీ లేదు. యిదివరలో సిక్ అయిన వాటిని రివైవ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఏమీ స్ట్రెంథెన్ లేకుండా కొత్త ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు అవకాశం యిస్తున్నాము. టి.ఐ.యఫ్.ఆర్ అనే ఒక సంస్థ ఉంటుంది. అది రీషెడ్యూల్ చేసి సలహాలు యిస్తూ ఉంటుంది. ఎక్సిపిడ్ చేయడానికి స్టెప్స్ తీసుకుంటున్నాము. అటువంటివి ఉంటే నా దృష్టికి తీసుకుని వస్తారు Andhra Pradesh will not be there in the list if a chance i given further.

Sri P. Ashoka Gajapathi Raju:- There is contradiction between the written answer and what you have said. That contradictory can be explained please.

శ్రీ పి· రామచంద్రారెడ్డి:- నన్ను యిక్కడ అడిగిన ప్రశ్నకు యిప్పుడు అశోకగజపతి రాజుగారు అడిగిన ప్రశ్నకు సంబంధంలేదు· అయినా సమాధానం చెబుతున్నాను Our answer is only confined to 1990-91 by S.F.C., and whereas you are reading the Parliamentary answer pertaining to entire industries.

డాక్టర్ కె· శివప్రసాదరావు (నర్సారావుపేట):- ఆంధ్రప్రదేశ్ క్రెడిట్ స్క్వీజ్ పెట్టడం వలన వాణిజ్య బ్యాంకులు ట్రాక్టర్లు కొనుక్కోవడానికి లోన్లు ఆపరు చేయడం లేదు· యిదివరలో ఆపరు చేసేవారు· ఎన్·ఎఫ్·సి· యిదివరకు ట్రాక్టర్లు కొనుక్కోవడానికి లోన్లు యిచ్చేది· ఆటోమొబైల్‌కు సంబంధించి లారీలకు మొదలైన వాటికి మాత్రమే లోన్లు యిచ్చి ట్రాక్టర్లు కొనుగోలు విషయంలో లోన్లు యివ్వడం లేదు· రాష్ట్ర ప్రభుత్వం యివ్వవద్దు అని చెప్పింది అని అంటున్నారు· ఎన్·ఎఫ్·సి· ద్వారా ట్రాక్టర్లు కొనుక్కోవడానికి లోన్లు యిస్తారా? గతములో యిచ్చేవారు ఆ విధముగా లోన్లు యిప్పిస్తారా? లోన్లు యివ్వడానికి వీలు లేదని, ప్రాపిజను లేదని ఎన్·ఎఫ్·సి· అంటున్నది·

శ్రీ పి· రామచంద్రారెడ్డి:- బ్యాంకు ఇన్‌స్పిట్యూషన్లు రిజర్వు బ్యాంకు గైడు లైన్లు మీద పని చేస్తాయి· బ్యాంకులు డైరెక్టుగా చేస్తాయి· ఇన్‌డైరక్టుగా చేస్తాయి· ట్రాక్టర్లు కొనుగోలు విషయంలో ఎటువంటి నిబంధనలు లేవు· ఎక్కువ అయిన చోట తక్కువ చేస్తారు· అటువంటివి ఏమైనా చేస్తారు·

శ్రీ బి· వేదవ్యాస్ (మల్లేశ్వరం):- రాష్ట్ర ప్రభుత్వము ఎన్·ఎఫ్·సి·కి 7 కోట్ల రూపాయలు బాకీ ఉంది· ఆ డబ్బు ఎప్పుడు చెల్లిస్తారు?

శ్రీ పి· రామచంద్రారెడ్డి:- గౌరవనీయులైన సభ్యులు డైరక్టరు అనుకుంటాను· వాళ్ల రిప్రజెంటేటివ్ యిక్కడ కూర్చుని నాకు ఈ ప్రశ్న వేస్తే ఎట్లాగు?

దొంగ కరెన్సీ నోట్లు

13-

*3065-సర్వశ్రీ పి· నాగేశ్వరరావు (ఖమ్మం), జి· యాదగిరిరెడ్డి (రామన్నపేట), కె· బీక్షం (బూర్గంపహాడ్), మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్), డి· రాజగోపాల్ (ఆచంట), ఎన్· రాఘవరెడ్డి, బి· వెంకటేశ్వరరావు (మధిర), పి· రామయ్య (నిడుమోలు):- అంతరంగిక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో దొంగ కరెన్సీ నోట్లను ముద్రించి చలామణీ చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందులో సంబంధమున్న వ్యక్తులపై ఎన్ని కేసులు బుక్ చేశారు; ఎంత వీలువైన కరెన్సీని, పరికరాలను పట్టుకొన్నారు?

హోం శాఖామంత్రి (డా. ఎం.వి. మైసూరారెడ్డి):-

(ఆ) అవునండీ.

(ఆ) దొంగ కరెన్సీ నోట్లను చలామణీ చేయడానికి సంబంధించి 1988లో 7 కేసులు, 1989లో 10 కేసులు, 1990లో 21 కేసులను బుక్ చేయడం జరిగింది.

పై మూడు సంవత్సరాలలో రూ. 97,078/-ల మొత్తాన్ని స్వాధీనం చేసుకోవడ మయింది. ముద్రణా సామగ్రితో పాటు 2 రూపాయల, 10 రూపాయల, 20 రూపాయల, 50 రూపాయల, 100 రూపాయల నోట్ల ముద్రణకు సంబంధించిన బ్లాకులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మంత్రిగారు దొంగ నోట్ల చలామణి అవుతున్న విషయం గురించి చెప్పారు. సంతోషం. అది జరుగుతున్నట్లు కూడా చెప్పారు. కొండను-తవ్వి ఎలుకను పట్టినట్లుగా, 3 సంవత్సరాలలో 38 కేసులలో 98 వేల రూపాయలు పట్టుకోవడం జరిగిందంటే, కనీసం ముద్రణా యంత్రాన్ని పెట్టుకొన్న ఆ ఇంటి అడ్రెయినా వచ్చిందా అని అడుగుతున్నాను? How many persons are involved? Can you supply the names? ఆ సమాచారమును టేబుల్‌మీద పెట్టిస్తారా? ఏ ఏ ప్లేస్‌లలో ముద్రణా యంత్రాలను పట్టుకొన్నారు?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- ప్రింటింగ్ ప్రెస్‌కు సంబంధించి, మూడు ప్రింటింగు ప్రెస్‌లను పట్టుకొన్నాము. During the year 1988-89, in one case printing material of Rs. 100/-, Rs. 50/-, Rs. 20/- and Rs. 10/- was seized from five persons in Huzurabad of Karimnagar district. During 1989, in one case printing material of Rs. 50/- was seized at Reddiwaripalem of Pullampeta Police Station in Cuddapah district from five persons on information During 1990 in one case printing material of Rs. 2/- denomination was seized from four persons in Choppadandi village of Karimnagar district on information. These cases are under investigation for want of expert opinion from the Director of Currency Notes, Nasik. With regard to circulation of counterfeit currency notes during 1990, 21 cases were booked, seven persons were arrested and an amount of Rs. 3,180/- was seized. All these cases are under investigation. During 1989, ten cases of circulation of counterfeit currency notes were reportged, five persons were arrested and an amount of

Rs. 1,380 was seized. Of these ten cases two cases are under investigation and eight cases are referred undetected. During 1988, seven cases were reported and five persons were arrested and an amount of Rs. 92,520/- was seized. In these seve cases, two cases ended in conviction and the accused were released under the Probation of Offenders Act, two cases are unidentified and three cases are referred as undetected. పేర్లు కావాలంటే చాలా వున్నాయి· టేబుల్ మీద పెట్టమంటే పెడతాను·

మిస్టర్ స్పీకర్:- టేబుల్ మీద పెట్టండి·

శ్రీ జి· యాదగిరిరెడ్డి:- మంత్రిగారు 1990 వరకే చెబుతున్నారు· మూడు రోజుల క్రిందటనే పట్టుకొన్నట్లు పత్రికల ద్వారా ప్రజలద్వారా విన్నాము· 1991కి సంబంధించిన విషయాన్ని మంత్రిగారు చెప్పలేదు· 2 రూపాయల నోట్ల నుండి వంద రూపాయల నోట్ల వరకు పట్టుకుంటున్నారు· ప్రతి సంవత్సరము పట్టుబడిన తరువాత, తిరిగి బయటకు వచ్చిన తరువాత, తిరిగి దొంగ నోట్లను ప్రింట్ చేయడం జరుగుచున్నది· ఇప్పటివరకు 2 రూపాయల నోట్ల నుండి రు· 5, రు· 10, రు· 50, రు· 100ల దొంగ నోట్లు చెలామణిలోకి వచ్చాయి· ఈ దొంగనోట్ల ముఠాను అంతం చేయడానికి ప్రభుత్వము ఎటువంటి చర్యలు గైకొంటున్నారు? ఆ ముఠాను ఎపుడు అంతం చేస్తారు? ఇంతవరకు ఏమి చర్యలు తీసుకొన్నారు?

Dr. M.V. Mysoora Reddy:- The C.I.D. has taken up investigation of six cases and arrested 16 persons who were found circulating counterfeit notes. In these six cases, 828 notes of hundred rupees denomination and 3,080 of ten rupees denomination. మొత్తం ఎమౌంటు రు· 1,13,600/-లు 1990-91లో స్వాధీనం చేసుకొన్నాము·

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- నాగేశ్వరరావుగారు అడిగిన దానికి మంత్రిగారు సమాధానము చెప్పారు· ఈ దొంగనోట్ల ముఠా అనేది ఇదొక పెద్ద రాకెట్· మొత్తం దేశములోనూ, మన రాష్ట్రములోనూ జరుగుచున్నది· ఇలాంటి ముఠాలను అరికట్టడానికి ప్రివెంటివ్ మెజర్స్ తీసుకొనేటందుకు అవకాశాలు వున్నాయా, లేవా, ఇలాంటి స్కాండల్ జరుగకుండా కట్టుదిట్టము చేస్తారా?

డా· ఎం·వి· మైసూరారెడ్డి:-తప్పకుండా చర్యలు తీసుకొంటాము·

శ్రీ డి· రాజగోపాల్:- ఈ దొంగనోట్లకు సంబంధించిన మంత్రిగారు

(నవ్వులు)

డా॥ ఎం॥వి॥ మైసూరారెడ్డి:– నేను దొంగనోట్ల మంత్రిని కాను॥ హోం మంత్రిని॥

(ఇంటరప్షన్స్)

శ్రీ డి॥ రాజగోపాల్:– దానికి సంబంధించిన మంత్రిగారు – ఈ దొంగ నోట్లను అరికట్టడానికి ప్రస్తుతం ప్రభుత్వము దగ్గర స్పెషల్ స్క్వాడ్ వుందా? లేకపోతే, డిల్లావారిగా గాని, రాష్ట్రములో స్పెషల్ స్క్వాడ్ వీరిని అరికట్టడానికి వుందా?

డా॥ ఎం॥వి॥ మైసూరారెడ్డి:– మామూలుగా దొంగ నోట్ల చెలామణిని డిటెక్ట్ చేయాలంటే రెవెన్యూల నుండి గానీ, బ్యాంకుల నుండిగాని ఏదయినా సమాచారము అందినప్పుడు – ఆన్ దట్ కంప్లయింట్, పోలీసులు వెళ్ళి అరెస్ట్ చేయడం జరుగుతూంది॥ అక్కడ నుండి ఇన్‌ఫర్మేషన్ రావాలంటే ఒక్కొక్కసారి కమ్యూనికేషన్ గ్యాప్ వస్తూ వుంటుంది॥ అరెస్టు చేసిన తరువాత పరిశీలన జరిపేటప్పుడు, పట్టుకున్న వ్యక్తి నుండి పూర్తి సమాచారం రాకపోవచ్చు, యింకోచోట నుండి సమాచారము రావలసి వున్నప్పుడు, ఆ సమాచారము సకాలంలో రాకపోతే, ఈలోగా బ్యాంకుల్లో డబ్బులు డిపాజిట్ చేసి వెళ్ళిపోవచ్చు॥ ఇది దేశం మొత్తం మీద జరిగే కుంభకోణము కాబట్టి॥ ఒక్కసారే సమాచారము పూర్తిగా అందకపోవచ్చు॥ కానీ ప్రభుత్వము మాత్రం మన రాష్ట్రములో ఈ దొంగనోట్ల చెలామణిని అరికట్టడానికి తీవ్రమైన చర్యలు తీసుకొంటున్నది॥

20 శ్రీ డి॥ చిన్నమల్లయ్య:– హుస్నాబాదు గురించి ఇంక్లూడ్ చేశారు గానీ, హుజూరాబాదుకు లక్ష 40 వేల రూపాయల దొంగ నోట్లను పట్టుకొని పోతున్నప్పుడు ఆ కారును పట్టుకోవడం, అదేవిధంగా సిద్ధిపేట నుండి హుజూరాబాదుకు లక్ష రూపాయలను తీసుకొని పోయే కారును ఈ మధ్యనే పోలీసులు కారును వెంబడించి వారి పైన కేసులు పెట్టినట్లు తెలిసింది॥ ఇది వాస్తవమేనా? వాస్తవము కాకపోతే, కేసులు పెట్టకుండా విడిచిపెట్టారా?

డా॥ ఎం॥వి॥ మైసూరారెడ్డి:–ఏ సంవత్సరంలో?

శ్రీ డి॥ చిన్నమల్లయ్య:– 1990–91లో॥

డా॥ ఎం॥వి॥ మైసూరారెడ్డి:– 1990–91లో 6 కేసులు పట్టుకొన్నారు॥ అందులో ఒక కేసు హైదరాబాదు సిటీ వారాసిగూడా, సికిందరాబాదుకు సంబంధించి, వంద రూపాయల నోట్లను బ్యాంకు నుండి కంప్లయింట్ రాగానే ఒకరి వద్దనుండి సీజ్ చేయడం జరిగింది॥

శ్రీ డి॥ చిన్నమల్లయ్య:– కారును వెంబడించి పట్టుకొన్న మాట వాస్తవమేనా?

Dr. M.V. Mysoora Reddy:– One case is– in Karimnagar district at Jammikunta. 450 one hundred rupee notes were seized from four persons on information.

శ్రీ రత్నాకరరావు (బుగ్గారం):– కరీంనగర్ డిల్లా, దొరపూడి మండల్, నేరెల గ్రామం నుండి 15 వేల రూపాయలు దొంగనోట్లను బ్యాంకులో డిపాజిట్ చేస్తే, బ్యాంక వారు మరల తిరిగి ఇచ్చారు॥ ఈ విషయం పోలీసువారికి తెలియజేసినా యాక్ష

తీసుకోలేదు· యింకొకటి మా గ్రామానికి సంబంధించిన రాజయ్య అనే అతను జగిత్యాలకు వెళ్ళి 2 లక్షల రూపాయలు దొంగనోట్లకు గాను ఇస్తే, అతనికి వాళ్లు దొంగనోట్లను ఇవ్వలేదు· దానిమీద అతను ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు· 3 రోజుల క్రిందటి మాట చెబుతున్నాను· మీ ద్వారా హోం మినిష్టరుగారిని కోరేది ఏమంటే, పోలీసు వారి మీద వెంటనే చర్యలు తీసుకోవలెనని, దొంగనోట్లకు సంబంధించిన వారిమీద కూడా చర్యలు తీసుకోవలెనని కోరుతున్నాను

డా· ఎం·వి· మైసూరారెడ్డి:–గౌరవసభ్యుడు - అడిగిన సమాచారము మీద తప్పకుండా విచారణ జరిపిస్తాను·

శ్రీ సి· నరసిరెడ్డి (మల్కాజ్‌గిరి):– దొంగనోట్ల వ్యాపారంలో సంబంధమున్న వ్యక్తుల పైన ఎవరిమీదనైతే కేసులు పెట్టారో, ఏ రాజకీయ పార్టీలోనైనా సభ్యులుగా వున్నారా? లేకపోతే ఏ రాజకీయ పార్టీతోనైనా సంబంధముందా?

డా· ఎం·వి· మైసూరారెడ్డి:– ఆ సమాచారము నా దగ్గర లేదు·

శ్రీ సి· నరసిరెడ్డి:– తెలుసుకొని సమాచారాన్ని అందజేస్తారా?

డా· ఎం·వి· మైసూరారెడ్డి:– తెలుసుకొని తప్పకుండా అందజేస్తాను·

శ్రీ వై· రామకృష్ణుడు (తుని):– మంత్రిగారి సమాధానములో, కడప జిల్లాలో, కరీంనగరు జిల్లాలో దొంగనోట్ల ప్రింటింగ్ ప్రెస్సులున్నాయని అన్నారు· వాటిని సీజ్ చేయడం జరిగిందా? అవి ఎవరి ఇంటిలో వుంచి ప్రింట్ చేస్తున్నారు? వారి పేర్లు చెబితే బాగుంటుంది· 1988–89, అంతకు ముందు నుండి కూడా జరుగుతున్న విషయాలున్నాయి అయితే, 1988–89, 1990కి సంబంధించిన ఫిగర్స్ ఇచ్చారు· ఇప్పటివరకు ఏమి యాక్షన్ తీసుకొన్నారో చెప్పలేదు· ఎన్నాళ్ళ పరిశీలన జరుగుతుంది? ఇప్పటివరకు ఎవరిన్నైనా శిక్షించడం జరిగిందా? గుంటూరులో ఒక బోగస్ కంపెనీ, నెల్లూరులో ఒక బోగస్ కంపెనీ, మిగతా కొన్ని చోట్ల కూడా బోగస్ కంపెనీలున్నాయి· వాళ్లు కొంత మంది అమాయకులను రు· 10/–లకు వంద రూపాయలు ఇస్తామని చీట్ చేస్తున్నారు· ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఇవన్ని అరికట్టడానికి ప్రభుత్వము ఏవిధమైన చర్యలు తీసుకొంటున్నదో తెలియజేయాలని కోరుతున్నాను·

డా· ఎం·వి· మైసూరారెడ్డి:– ఇపుడు చెలామణి అయిన నోట్లకు సంబంధించిన కేసులు రిజిష్టరు చేసిన తరువాత, నాసిక్ దగ్గరున్న ప్రింటింగ్ ప్రెస్‌కు పంపిస్తే, అక్కడ వారు ఆ నోట్లను పరిశీలన చేసి, నకిలీ నోట్లని చెబితేగానీ చార్జ్‌షీట్ దాఖలు చేయడానికి వీలు లేదు· దేశము మొత్తం మీద నుండి అక్కడకు నోట్లు వస్తూ వుంటాయి· ఆ సమాచారము డిపార్టుమెంటుకు తెలిపేదానికి ఒక్కొక్కసారి 4–5 సంవత్సరాలు కూడా పడుతుంది· అందువల్ల అవి ఇన్వెస్టిగేషన్‌లోనే వుంటాయి· అక్కడ నుండి ఫేక్ నోట్స్ విషయంలో ధృవీకరణ జరిగిన తరువాతనే, ఎక్స్‌పర్ట్స్ ఒపీనియన్ వచ్చిన తరువాతనే కేసు చార్జ్‌షీట్ చేయడం జరుగుతుంది· అది వచ్చేవరకు కేసు పెండింగులోనే వుంటుంది·

పది రూపాయలకు వంద రూపాయల వోటు ఇస్తామని ఆవిధంగా కొన్నివోట్లు అమాయక ప్రజలను మోసగిస్తున్నారని గౌరవసభ్యులు అన్నారు వీటింగ్ జరుగుచున్నదని అన్నారు. అందుకు సంబంధించి ప్రత్యేక ప్రశ్న వేస్తే, సమాధానము చెబుతాను.

శ్రీ కె. నాగార్జునరెడ్డి (కంభం):– ఎన్ని కేసులు మీ దృష్టికి వచ్చాయి? ముద్రించే యంత్రాలు ఎన్ని పట్టుబడ్డాయి? కోర్టులో శిక్షపడిన వారు పోలీసు మద్దతుతో షీధుల్లో తిరుగుతున్నారు. వారికి జైలు శిక్షపడి, సుప్రీం కోర్టుదాకా పోయి, సుప్రీం కోర్టు కూడా శిక్షవేసినా వారిని అరెస్టు చేయకుండా 3–4 సంవత్సరాల నుండి తిరుగుతున్నారు. వారు ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన వారు. వారిని పట్టుకోకుండా, నేను శాసనసభ్యుడిని అయిన తరువాత, 4–5 సారులు పోలీసులకు తెలియజేస్తే, పోలీసువారు అరెస్టు చేయలేదు. దానిమీద తీసుకొన్న చర్య ఏమి? శిక్షపడిన వారు ఎంతమంది జైల్లో వున్నారు?

డా. ఎం.వి. మైసూరారెడ్డి.– మూడు ప్రింటింగు ప్రెస్‌లను సీజ్ చేశాము అని చెప్పాను. ఎవరినో, శిక్షవేసిన తరువాత కూడా అరెస్టు చేయలేదని అంటున్నారు. అటువంటి సమాచారాన్ని నాకు వివరంగా అందజేస్తే, తప్పకుండా అరెస్టు చేయిస్తాను.

సబ్సిడీ ధరలపై నూలు సరఫరా

14–

*4995–సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి, బి. వెంకటేశ్వరరావు, డి. రాజగోపాల్, కె. బోడిజ్జ (భద్రాచలం):– చేనేత, జౌళి పరిశ్రమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నేత కార్మికులకు సబ్సిడీ ధరలపై నూలు సరఫరా చేయుటానికి ప్రభుత్వము నకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా;

(ఆ) వారికి నూలు, రంగులు, రసాయనములు కొనుగోలు చేయుటకై ఋణములు సమకూర్చుటకు మరియు ధరలు పెరిగిన దృష్ట్యా అవసరార్థులకు మగ్గాలను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసికొనెదరా?

చేనేత, జౌళి పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ డి. ప్రసాదరావు).–

(అ) అట్లాంటి ప్రతిపాదన ఏదీ లేదు.

(ఆ) నేత కార్మికులకు నూలు, రసాయనాలను కొనుగోలు చేయటానికి పెరిగిన ధరల దృష్ట్యా మగ్గాలను ఏర్పాటు చేయటానికి ప్రత్యేకమైన రుణాలను ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదీ లేదు. పరిశీలనలో కూడా లేదు.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– లక్షల మంది నేత కార్మికులు వారి వృత్తిని కోల్పోయి పస్తులతో అలమటిస్తున్నారు· ఇదివరలో ఆత్మహత్యలు జరిగినట్లు, ఇపుడు ఆ పరిస్థితి వచ్చేది వుంది· అటువంటి నేత కార్మికులకు – పంచదార మిల్లుల దగ్గర పంచదార ఇప్పించినట్లు, బియ్యం మిల్లుల దగ్గర బియ్యం ఇప్పించినట్లుగా, నూలు మిల్లుల దగ్గర నేత కార్మికులకు సరసమైన ధరకు నూలు ఇప్పించే ఏర్పాటు చేస్తారాయని అంటే లేదని అంటే, అదేవిధంగా రసాయనాలకు అది లేదు ఇది లేదని అంటే మరి మంత్రిగారు వున్నది దేనికి? మగ్గాలకు పెట్టుకొనేటందుకు అప్పిస్తారా అంటే లేదనిరి· మరి ఈ ప్రభుత్వానికి బాధ్యత లేదాయని అడుగుతున్నాను? ఇదివరలో ప్రొడక్షన్ సెంటర్స్ పెట్టారు· ఆవిదమైన ప్రొడక్షన్ సెంటర్స్నైనా పెట్టి, నడిపిస్తారో లేక ఏవిధంగా చేనేత కార్మికులను ఆదుకుంటారో తెలపాలి· లేక కనీసం 4–5 వేలు అప్పులయినా ఇప్పించలేదు· ఇలాంటి పరిస్థితి వుంటే వారి బ్రతుకులేమి కావాలని అడుగుతున్నాను?

శ్రీ డి· ప్రసాదరావు:– పెద్దలు రాఘవరెడ్డిగారు వేసిన ప్రశ్నకు ఏమీ లేదనే విషయంగా చెప్పాను· వారి సంక్షేమం కోసము కొన్ని కార్యక్రమాలను ప్రభుత్వము నడుపుతున్నది· ఈ సంవత్సరం కూడా ప్రత్యేకమైన పథకాలు ఏమీ లేవు గాని, గత 5 సంవత్సరాల నుండి వున్నటువంటి పథకాలనే నడపడం జరుగుచున్నది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– వారి సంక్షేమం ఎట్లా వుందంటే, హాండ్లూం టెక్స్టయిల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ వారు మగ్గాలను నేయించుకొని 5 నెలల నుండి కూలి ఇవ్వకుండా వాళ్ల కుటుంబాలను ఎండబెడుతున్నారు· కడుపుకాలి వాళ్లు చస్తున్నారు· సంక్షేమ కార్యక్రమాలంటే తల క్రింద చమురు పెడుతున్నారా లేక మగ్గానికి పౌడరు వేస్తున్నారా ఏమిటి? వారి సంక్షేమం కార్యక్రమం ఏమిటి? వారి వృత్తి లేకుండా వారి సంక్షేమం ఏమి చేస్తారో చెప్పమనండి?

శ్రీ డి· ప్రసాదరావు:– ఈ సంవత్సరం కూడా 33 లక్షలు ప్రత్యేకంగా మగ్గాలు కొనడానికి, వాటిని ఆధునీకరించడానికి బడ్జెట్లో ప్రొవిజన్ పెట్టడం జరిగింది· ఎవరయినా సంఘాల ద్వారా దరఖాస్తులు పెట్టుకుంటే రుణాలు ఇచ్చేదానికి చర్యలు తీసుకొంటాము· జనతా వస్త్రాలు గతములో వున్న పథకాలను అన్నిటిని ఇపుడు నడుస్తున్నాయి· వారికి గిట్టుబాటు వచ్చే కూలిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ చట్టాల పరిధిలోనే కూడా అందేట్లు చేస్తున్నాము· మిగతా పథకాలను కూడా పరిశీలన చేస్తున్నాము·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఐదు మాసాల నుండి, నేయించుకొని, వాళ్లకు కూలి ఇవ్వలేదు· నేయించుకొని, కూలి ఇచ్చే పద్ధతి మానివేశారు· ఉపవాసాలతో వాళ్లు చస్తున్నారు· వాళ్లకు కూలి ఇచ్చే ఏర్పాటు చేయండి·

శ్రీ డి· ప్రసాదరావు:– తక్షణమే కూలి అందించే ప్రయత్నం చేస్తాము·

శ్రీ డి· రాజగోపాల్:– రాష్ట్రములో చేనేత కార్మికులు పుస్తెలు తాకట్టు పెట్టుకొని అధిక వడ్డీలు కట్టుకొంటూ రుణాలపాలయిన విషయం చాలా తీవ్రంగా వుంది ఆ విషయంలో వారికి సబ్సిడీ ఇచ్చే విషయంపై, చర్చించడానికి అన్ని రాజకీయ పార్టీలతో

సమావేశము ఏర్పాటు చేస్తారా? చేనేత కార్మికులు ఉత్పత్తి చేసిన గుడ్డకు చెక్స్టయిల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ వారు నెలల తరబడి బకాయిలను పెట్టకుండా వుండేటట్లు, వాళ్లకు సకాలంలో కూలిని అందజేస్తారా? వాళ్లకు సబ్సిడీ ఇవ్వకపోతే వాళ్ల వృత్తినే వదలివేసే పరిస్థితులు వస్తున్నాయి. సబ్సిడీ విషయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమావేశమును ఏర్పాటు చేయుటకు వాళ్లనందరిని పిలుస్తారా?

శ్రీ డి. ప్రసాదరావు:– అధ్యక్షా, సభ్యులు అసలు ప్రశ్నకు సంబంధించి కాకుండా సబ్సిడీ పథకాల గురించి అడుగుతున్నారు. ఆ ఇన్ఫర్మేషన్ రడీగా నావద్ద లేదు కాబట్టి వివరాలను తెలుసుకొని సభ్యులకు అందజేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బొజ్జి:– అధ్యక్షా, చేనేత కార్మికులకు సబ్సిడీ ధర క్రింద నూలు, రంగు నూలు, సప్లయి చేయడానికి ప్రభుత్వంవారు ప్రయత్నం చేస్తున్నారా?

మిస్టర్ స్పీకర్:– ఈ చేనేత కార్మికులకు నూలును సబ్సిడీ ధరమీద ప్రత్యేకంగా యిచ్చే స్కీము ఏమీ ప్రభుత్వం వద్ద లేదని యిదివరకు చెప్పారు.

శ్రీ ఏ. మాధవరెడ్డి (భోన్గిర్):– అధ్యక్షా, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలవల్ల చేనేత కార్మికులకు పనిలేకుండా పోయింది. ప్రభుత్వంవారు యీ చేనేత కార్మికులకు కావలసిన రంగులు, రసాయనాలు సప్లయి కొరకు సబ్సిడీ మీద కొనుగోలు చేసి వారికి యివ్వవచ్చని యీ మధ్యన ఏమైనా జీ.ఓ. యిస్యూ చేసినదా? ప్రభుత్వంవారు తీసే నిర్ణయాలవల్ల యీ చేనేత కార్మికులవద్ద కొన్ని కోట్ల రూపాయలు విలువచేసే చేనేత వస్త్రాలు దరలు గిట్టుబాటుగాక నిలవ ఉండిపోయిన విషయం కూడా వాస్తవమా? అయినట్లయితే ప్రభుత్వంవారు యిస్యూ చేసిన జీ.ఓ.లను వెంటనే రద్దు చేస్తారా?

శ్రీ డి. ప్రసాదరావు:– సభ్యులు వేసిన ప్రశ్నకు సంబంధించిన సమాచారం నావద్ద లేదు. సభ్యులకు తరువాత ఆ సమాచారం సేకరించి అందజేస్తాను.

శ్రీ ఏ. మాధవరెడ్డి:– అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రిగారి వద్ద ఇన్ఫర్మేషన్ లేకపోవడమేమిటి? ఇన్ఫర్మేషన్ పూర్తిగా లేకుండా మంత్రిగారు యీ సభకు ఏ విధంగా వచ్చారు? ఇపుడు యీ ముఖ్యమైన ప్రశ్నమీద చేనేత కార్మికుల విషయంలో ముఖ్యమంత్రిగారు సమాధానం యిక్కడ యివ్వాలసి కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– సభ్యులు ఎవరు సమాధానం చెప్పాలనేది నిర్ణయించకూడదు. సభ్యులు మైకు పగిలిపోయేటట్లు అరిచినా కాని ప్రయోజనం ఏమీ ఉండదు. నాకు చెవుడు ఏమీ రాలేదు. I have given chance for supplementary also. Then you can put your question.

శ్రీ ఏ. మాధవరెడ్డి:– నేను యిపుడు మంత్రిగారిని అడిగేది ఏమిటంటే యీ చేనేత కార్మికుల ప్రయోజనం కొరకు 128 జీ.ఓ.ను వెంటనే రద్దు అయ్యేటట్లు చూస్తారా?

మిస్టర్ స్పీకర్:– మీకు అన్సరు తెప్పిస్తాను· యీ చేనేత కార్మికుల విషయంలో నాకు కూడా పూర్తిగా తెలుసు· నాకు తెలియకుండా తమకు తెలియదు· నేనుకూడా పలెల్లపట్టుల నుంచీ వచ్చిన వాడినే కదా?

శ్రీ డి· ప్రసాదరావు:– సభ్యులు అసలు ప్రశ్నలో ఉన్నది కాకుండా అదనపు సమాచారం అడిగారు కాబట్టి దానిని సభ్యులకు తరువాత అందజేస్తానని చెప్పాను·

శ్రీ ఏ· మాధవరెడ్డి:– అధ్యక్షా, యీయన ఏమి మంత్రి? యిది ఏమి ప్రభుత్వం? ఇది చాలా యింపార్టెంటు సబ్జక్టు కాబట్టి సమాధానం యిక్కడనే వచ్చేలా చూడాలని అధ్యక్షుల వారిని కోరుతున్నాను·

Mr. Speaker:– Madhava Reddy garu, you please resume your seat. I will see that you get the answer. (Pointing to Sri D. Prasada Rao) You get the answer and circulate it to the Member.

శ్రీ ఏ· మాధవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు సరైన సమాధానం చెప్పడంలేదు కాబట్టి మేము మరల మరల అడుగుతున్నాము· మాకు జిల్లాలలో యీ విషయంపై అధికారులు కూడా సరైన సమాధానాలు యివ్వడంలేదు·

మిస్టర్ స్పీకర్:– ఇపుడు మంత్రిగారికి తెలియని ఇన్‌ఫర్‌మేషన్ ఏది అయితే మీరు అడిగారో తరువాత మంత్రిగారు మీకు సమాధానం పంపిస్తామని చెబుతున్నారు కదా?

శ్రీ పి· రామయ్య:– అధ్యక్షా, యీ సమస్య చాలా తీవ్రంగా ఉంది కాబట్టి మంత్రిగారు సరైన సమాధానం యివ్వాలి· జిల్లాలలో అధికారులు సరైన సమాధానములు యీ చేనేత కార్మికులకు యివ్వడంలేదు· అందువల్ల చాలా గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి· మంత్రిగారికి కొన్ని విషయాలు తెలియవేమో? ఎందుకంటే చేనేత వస్త్ర పరిశ్రమ మీద వేసిన హౌస్ కమిటీ చేనేత కార్మికుల సాధకబాధకాలు క్షుణ్ణంగా పరిశీలించి ఒక రిపోర్టును వారి సిఫార్సులతో సబ్‌మిట్ చేసారు· చేనేత కార్మికులు యిపుడు ఇరకాటంలో పడుతున్నారు· వారికి సరైన నూలు దొరకక రేట్లు పెరిగిపోయి, వారి చేతిలో [illegible] అమ్ముకుపోక నిల్వలు ఉండిపోయి చాలా బాధలు పడుతున్నారు· కాబట్టి ముఖ్యమంత్రిగారు యీ చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని [illegible] ఈ విషయంలో ఒక అఖిలపక్ష సమావేశమును మంత్రిగారు పెంచినే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను·

మిస్టర్ స్పీకర్:– అఖిలపక్ష సమావేశము కూడా ఉంటుంది· మంత్రిగారు ఏరోజు ఆ అఖిలపక్ష సమావేశమును ఏర్పాటు చేస్తున్నారో డేట్ చెబుతారా?

శ్రీ పి· రామయ్య:– ఈ అఖిలపక్ష సమావేశము డేట్‌ను వెంటనే మంత్రిగారు కలుగజేసుకొని యిక్కడనే ప్రకటించాలని కోరుతున్నాను·

శ్రీ డి. ప్రసాదరావు:– అన్ని స్థాయిలలోనూ నేను అందరిని కలుసుకోవడానికి ప్రయత్నం చేస్తాను. కన్వీనియంట్ డేట్ చూసుకొని యీ అఖిలపక్ష సమావేశమును ఏర్పాటు చేస్తాను. బహుశా వచ్చే నెల మొదటి వారంలో యీ సమావేశము ఉంటుంది.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):– అసలు మాధవరెడ్డిగారికి కోపం ఎక్కువ. నేను అన్నది ఏమిటంటే కన్వీనియంట్ డేట్ చూసుకొని మంత్రిగారు అఖిలపక్ష సమావేశమును ఏర్పాటు చేస్తారు. మాధవరెడ్డిగారికి నులుముంటే కోపం, కూర్చుంటే నవ్వు వస్తుంది. కాబట్టి వారు కూర్చొని సావధానంగా నేను చెప్పింది వినాలని కోరుతున్నాను.

శ్రీ డి. ప్రసాదరావు:– అధ్యక్షా, నేను సభ్యులు అడిగిన ప్రశ్నకు తప్పకుండా నాకు రడీగా ఉన్న సమాధానం చెబుతాను. అన్ని ప్రశ్నలకు వారు అడిగిన వాటికి నేను సమాధానం కొరకు నోట్ చేసుకుంటున్నాను. వాటి విషయంలో నేను పరిశీలన చేయించి ఆలోచన చేస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు:– డేటు మేము అడిగితే మంత్రిగారు సమాధానం దాటి వేస్తున్నారు. వీరప్పగారు అడిగిన ప్రశ్నకు సమాధానం యిస్తున్నారు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, యీ అఖిలపక్ష సమావేశమును వచ్చే వారంలో ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను.

సహకార చక్కెర కర్మాగారాలకు ఆర్థిక సహాయం

15–

*1816–శ్రీ జి. వెంకటరెడ్డి (దుగ్గిరాల):– చక్కెర పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సహకార చక్కెర కర్మాగారాలలో పెరకు అభివృద్ధి నిమిత్తం కేంద్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలలో 9 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయాన్ని అందించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు మొత్తాన్ని సవ్యంగా వినియోగించారా?

చక్కెర, వాణిజ్యము, ఎగుమతుల ప్రోత్సాహముల శాఖామంత్రి (శ్రీ మహమ్మద్ జానీ):–

(అ) అవునండీ.

(ఆ) అవునండీ.

శ్రీ జి· వెంకటరెడ్డి:– అధ్యక్షా, నేను యీ ప్రశ్న వేసి సంవత్సరం అయింది· గత మూడు సంవత్సరాల నుంచి కూడా షుగర్ కేన్ డెవలప్‌మెంటు కోసం కేంద్ర ప్రభుత్వంవారు యిప్పటివరకూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత డబ్బు యిచ్చారు? కేంద్ర ప్రభుత్వంవారు డెవలప్‌మెంటు కోసం యిచ్చిన కొన్ని కోట్ల రూపాయలు డబ్బులో దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తున్నది· ఉదాహరణకు జంపన ఫ్యాక్టరీ విషయంలో యీ షుగర్ కేన్ డెవలప్‌మెంటు కోసము 30 లక్షల రూపాయలు యిచ్చారు· కాని యీ డబ్బులో యింత వరకూ రైతులకు ఆ ఫ్యాక్టరీవారు బోర్‌వెల్స్ వారి పొలాలలో త్రవ్వించుకోవాలన్నా కాని ఏమీ డబ్బు యివ్వలేదు· కాబట్టి అటువంటి అవకతవకలు చేసిన షుగర్ ఫ్యాక్టరీల మేనేజిమెంటు మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటున్నదో తెలుపుతారా?

శ్రీ మహమ్మద్ జానీ:– ఈ షుగర్ కేన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి కోఆపరేటివ్ సెక్టర్‌లో రు· 1064·88 లక్షలు గత మూడు సంవత్సరాల నుంచి ఇవ్వడం జరిగింది· ఈ డబ్బులు ఈ షుగర్ ఫ్యాక్టరీస్ జోన్‌లో ఉన్న రైతులకు నర్సరీలు పెంచడంకోసం, కొత్త వంగడాలు పెంచడం కోసం, ఫ్యాక్టరీ యంత్రాలు చెడిపోతే వాటిని బాగుచేయడం కోసం, తరువాత రైతులకు అక్కడక్కడ బోర్‌వెల్స్ కార్యక్రమాల కోసం, తరువాత హాట్ వాటర్ ప్రాజక్టు ఏయే ఫ్యాక్టరీలలో అవసరం వస్తాయో వాటికోసం ఈ డబ్బులు వినియోగిస్తారు· జంపన సంగతి చెప్పారు· జంపనలో రు· 33·33 లక్షలు ఈ పథకం క్రింద ఖర్చు చేయడం జరిగింది· జంపనలో ఇందులో రెయిజింగ్ ఆఫ్ నర్సరీస్‌కి గాను రు· 1·8 లక్షలు ఖర్చు పెట్టారు· కొత్త వంగడాలు పెంచడం కోసం రు· 20 లక్షలు ఖర్చు పెట్టారు· నీటిపారుదల కోసం రు· 10 లక్షలు ఖర్చు పెట్టారు· హాట్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కోసం రు· 1·9 లక్షలు ఖర్చు పెట్టారు· ఆ విధముగా రు· 33·70 లక్షలు జంపనలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బును ఖర్చు పెట్టడం జరిగింది·

Mr. Speaker:- Q.No. 4655 (16) is postponed at the request of the Minister and the Member concerned.

అనకాపల్లికి భూగర్భ మురుగు కాల్వల వ్యవస్థ

17–

*1909–శ్రీ డి· వీరభద్రరావు (అనకాపల్లి):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అనకాపల్లికి భూగర్భ మురుగు కాల్వల వ్యవస్థను మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) అయినచో, ఆ పథకపు అంచనా వ్యయం ఎంత?

పురపాలక శాఖమంత్రి (శ్రీ ఎమ్ నరసింహారెడ్డి):–

(అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు 'లేదు' 'తావులేదు' అని అనడంలోనే అన్ని పంచాయితీలోకి పడుతున్నాయి.

శ్రీ డి. వీరభద్రారావు:– అనకాపల్లి మున్సిపాలిటీలో డ్రెయినేజ్ సిస్టమ్ లేదు. అక్కడ కేవలం ఇరిగేషన్ డిపార్ట్‌మెంటు చేసినటువంటి కాల్వలను మున్సిపాలిటీ వారు డ్రెయినేజ్ క్రింద వాడుతున్నారు. మున్సిపాలిటీకి అంటూ ఒక డ్రెయినేజ్ సిస్టమ్ లేనటువంటి పరిస్థితి అక్కడ ఉంది. అందుచేత దయచేసి వరల్డ్ బ్యాంకు ప్రాజక్టులో చాలామటుకు ఈ డ్రెయినేజ్ సిస్టమ్‌కోసం ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది కాని అనకాపల్లి మున్సిపాలిటీని ఇన్‌క్లూడ్ చేయడం అవలేదు. కాబట్టి అనకాపల్లిని వరల్డ్ బ్యాంకు ప్రాజక్టులో ఇన్‌క్లూడ్ చేసి అయినా సరే మంజూరు చేయాలి. అందుకు మంత్రిగారికి ఏమైనా అభ్యంతరం ఉందా అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఎమ్. నరసింహారెడ్డి:– ఇప్పుడు వైజాగ్ కాస్ట్ ఇన్‌వాల్వ్ అయినందున ఈ లోకాస్ట్ సానిటేషన్ స్కీమ్స్ విముక్తి పథకం క్రింద తీసుకోబడుతున్నాయి. ఇప్పుడు అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్ వరల్డ్ బ్యాంక్ లోన్, అసిస్టెన్స్‌తో 26 మున్సిపల్ టౌన్స్‌కి, అది ముఖ్యంగా రెండు మున్సిపల్ కార్పొరేషన్స్‌కి, డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌కి, సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీలు, స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీస్‌లో తీసుకోబడినాయి. వాటికి ఇన్వెస్టిగేషన్స్ టూస్ కన్సల్టెన్సీస్ సర్వీసెస్‌తో చేయించబడినాయి. వాటికి రు 12 లక్షలు అయినాయి. అనకాపల్లి 'ఎ' గ్రేడ్ మున్సిపాలిటీ కనుక ఎస్టిమేట్స్ ఇప్పటివరకు చేయించడం జరగలేదు. దాని విషయముగా సభ్యులు అంటున్నారు కనుక పరిశీలన చేయిస్తాము.

జంటనగరాలలోని భూముల కొలు

18–

*2353–శ్రీ యం. ఓంకార్ (నరసంపేట) – రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, సికందరాబాదు జంటనగరాలలో అధిక విస్తీర్ణంగల భూములు నామమాత్రపు అద్దెపై కొలుకు వ్యక్తుల, సంస్థల అధీనంలో వున్న విషయం వాస్తవమేనా అయినచో కొలు క్రిందగల భూమి విస్తీర్ణం ఎంత;

(ఆ) అట్టి భూములను మార్కెటు ధరకు కొలుదారులకు అమ్మివేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

రెవెన్యూ శాఖమంత్రి (డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి):–

(ఆ) అవునండీ· హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో 346 ఎకరాల 28 గుంటల 85 చదరపు గజాల విస్తీర్ణం గల భూమి కొంతమంది వ్యక్తుల సంస్థల స్వాధీనంలో కౌలు క్రింద ఉన్నది·

విశ్వాసం కలుగుతుందని నేను అడుగుతున్నాను. ఈనాడు ఆ హరిజనులకు మనపట్ల విశ్వాసం లేక మీ ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల వారు ఈనాడు ఎక్స్ట్రిమిస్టుల చేతుల లోకి వెళ్లిపోయారు. అన్‌వాంటెడ్ ఎలిమెంట్స్ చేతులలోకి వెళ్లిపోయారు. రాడికల్స్ చేతులలోకి వెళ్లిపోయారు. కారణం, మీపట్ల విశ్వాసం లేకపోవడమే. మనం వారికి విశ్వాసం కలిగించే కార్యక్రమం చేసి ఉంటే, అక్కడున్నటువంటి పోలీసులు వెళ్లి కఠిన చర్యలు తీసుకొని ఉంటే, దోషులను వెంటనే శిక్షించడానికి చర్యలు తీసుకొని ఉంటే ఈనాడు వారు ఇంకొకరి దగ్గరకు వెళ్లే అవకాశం ఉండేది కాదు. హాయత్‌నగర్‌లో ముఖ్యమంత్రి గారిని రాడికల్స్ వచ్చి ఘెరావ్ చేసే పని ఉండేది కాదు. ప్రతిపక్షాలు అక్కడికి వాకబు చేసి తెలుసుకొనడానికి వెళితే మమ్ములను ఘెరావ్ చేసే పరిస్థితి వచ్చింది. కేవలం మీ కార్య కలాపాలవల్ల వారికి విశ్వాసం లేకుండా ఉండడం జరిగిందని మనవి చేస్తున్నాను అధికార దర్పంతో, అండదండలు ఉన్నాయని రక్తం త్యాగాలనే ఉద్దేశంతో పిచ్చిరెడ్డి, ప్రసాదరెడ్డి అనేవారు – అక్కడి మందుల షాపు ఓనర్ను వెళ్లి దాయరు ధనరాజు అనే 20 సంవత్సరాల హరిజన కుర్రోడిని క్రింద పడవేసి క్రూరంగా, దౌర్జన్యంగా చేతికి బెజ్జం పెట్టి రెండు సీసాల రక్తం తీసారు. తీసి వారు కాలువలో పడవేసారు అతనిని. అలాగే పంతగాని నరసింహులు అనే 65 సంవత్సరాల హరిజనుడిని కూడా అక్కడ పొడిచి చనిపోయాడని పార్థ వేశారు. వారిద్దరూ చనిపోయారని తలచి ప్రసాదరెడ్డి, పిచ్చిరెడ్డి వెళ్లిపోగా వారు దొర్లు కుంటూ ఆ రాత్రి చావు తప్పి కళ్లు పొట్టపోయి తెనాలిచేరి ఆర్.డి.ఓ. దృష్టికి తీసుకొని వచ్చేవరకు ప్రభుత్వం దృష్టికి రాలేదు. రాత్రి 8 గంటలకు కాని ప్రభుత్వానికి అక్కడ జరిగిన ఈ అఘాయిత్యం తెలియదని మనవి చేస్తున్నాను. వారు రిపోర్టు ఇచ్చిన తరువాత పోలీసులు మరుసటి రోజున వచ్చి కనీసం ఆ శవాలు తీయాలనే ఆలోచన కూడా లేదు సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు శ్రీ మీనా వచ్చాక, తగిన అండదండలు కలిగాక అక్కడున్నటువంటి హరిజనులు మొదట వెలికి తీస్తే 72 గంటలలో కేవలం మూడు శవాలు దొరికాయి. 20 మంది చనిపోయారంటే వెంటనే పోలీసు డిపార్టుమెంటువల్ల కాకపోతే గజ ఈతగాళ్లను పిలిపించి ఆ శవాలకోసం వెతికి తీయించవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను. అన్నింటికన్నా ఘోరమైన విషయం ఒకటి ఉంది. ఇక్కడ మేము ఏమైనా మాట్లాడితే కారంచేడులో ఏమి జరిగింది. నీరుకొండలో ఏమి జరిగిందని కొంతమంది అంటారు. అధ్యక్షా, 6వ తేదీన ఈ సంఘటన జరిగింది. ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్లింది ప్రభుత్వం పనిమీద కాదు. ముఖ్యమంత్రిగారి ఢిల్లీ వెళ్లింది కేవలం కాంగ్రెస్‌పార్టీ సమావేశానికి. ఈనాడు చుండూరులో జరిగిన ఘోరకలి కన్నా కాంగ్రెస్‌పార్టీ సమావేశం ముఖ్యమా అని అడుగుతున్నాను. వారికి తెలిసిన వెంటనే బెల్లుదేరి రావలసిన బాధ్యత లేదా అని అడుగుతున్నాను. 7వ తేదీన వారికి తెలిసిందని వారే చెప్పారు. 7వ తేదీన తెలిస్తే స్పెషల్ ఫ్లయిట్‌లో రావాలి. వచ్చి మీరు అక్కడికి వెళ్లవలసిన బాధ్యత లేదా అని అడుగుతున్నాను. 9వ తేదీ ఉదయం వరకు మీరు అక్కడికి వెళ్లలేదు. మీరు 9వ తేదీవరకు అక్కడికి వెళ్లక పోతే అక్కడ పరిస్థితులు విషమించాయే ఎందుకు ఆ అవకాశం ఇచ్చారు. గతంలో వెంటనే వెళ్లలేదా అని అడుగుతున్నాను వెంటనే చర్యలు తీసుకోలేదా అని అడుగుతున్నాను కారంచేడులో కాని నీరుకొండలో కాని 60 మంది పోలీసుల సమక్షంలో జరిగిందా అని అడుగుతున్నాను. అప్పుడు ఆవేశపూరితంగా జరిగిన సంఘటనలకు ఇంత అల్లరి చేసారే ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ గారిని నీరుకొండలో ఒక వ్యక్తి చనిపోతే కొండంత చేసి తీసుకొని

వచ్చారే. అక్కడ ఘర్షణలో ఒక వ్యక్తి చనిపోతే రాజీవ్‌గాంధీగారిని తీసుకొని వచ్చారే. కనీసం ముఖ్యమంత్రిగారు ఇక్కడకు వెళ్లవలసిన అవసరం లేదా 60 మంది పోలీసుల సమక్షంలో జరిగితే. ప్రభుత్వంయొక్క విధానం ఇదేనా అని అడుగుతున్నాను. ఈనాడు ప్రజలు అంటున్నారు. ప్రజలే కాదు, మీ నాయకులు అంటున్నారు. "The Government should be dismissed for the fialure", అని అన్నారు. తప్పు ఏమిటి అధ్యక్షా. నాకు ఇంకొక భయం ఉంది. మత కలహాలను సృష్టించి డాక్టరు చెన్నారెడ్డి గారిని దింపారు. ముఖ్యమంత్రిగారు మోరల్ గ్రౌండ్సుతో దిగిపోయారని అన్నారు. అప్పుడు సభ్యులు అన్నారు మోరల్ గ్రౌండ్సుతో ముఖ్యమంత్రిగారు దిగిపోవాలని. ఈనాడు అధికార పీఠంకోసం మీలో కొంతమంది ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారిని దించి వేయాలనే ఉద్దేశంతో ఈ సమస్యను కొండంతచేసి క్లాస్ వార్ క్రింద తీసుకొనివచ్చి రాష్ట్రాన్ని తగల బెడతారేమో? నేను ఈ సభాముఖంగా ఈ పార్టీని హెచ్చరిస్తున్నాను. హెచ్చరిక కాదు. జాగ్రత్త అని మనవి చేస్తున్నాను. ఆ దారిలో ఈనాడు మీ నాయకులు కొంతమంది స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. ప్రభుత్వం జాగ్రత్తగా ఉండాలని ఈ సభాముఖంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈనాడు ఇంత ఘోరకలి జరగడానికి కారణం – 5వ తేదీ రాత్రి అక్కడున్నటువంటి హరిజన పెద్దలు ఏడుగురు, మరి కొంతమంది తెనాలి వెళ్లి ఈ సమస్యను ఏదోవిధంగా పరిష్కారం చేసుకోవాలని చూస్తే దుష్టశక్తులు ఆ హరిజనులలో ఒక వ్యక్తి శ్రీ జలాది సులేమాన్ అనే వ్యక్తి ఉండి ఈ నాయకులందరూ తెనాలి వెళ్లిపోయారనే విషయాన్ని ప్రస్తావించి ఈ గ్రామంలో ఉన్నటువంటి ఈ వర్గానికి తెలియజేయబట్టి అంత ఘోరమైన దాడి జరిగింది. వారిలో కూడా టెన్షన్ జరగబట్టి అటువంటి దాడి జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ జలాది సులేమాన్ అనే వ్యక్తియొక్క పాత్ర ఏమిటని ప్రభుత్వం విచారించి తగు చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. అక్కడ దోషులను అరెస్టు చేసామని అన్నారు. అసలైన దోషులను అరెస్ట్ చేయనే లేదు ఇంతవరకు. అసలైన దోషులు బయటనే ఉన్నారు. గొర్రిపాటి సాంబిరెడ్డి, ఆనపరెడ్డి సాంబశివరెడ్డి, కృష్ణారెడ్డి గారు దోషులని చెబుతూ ఉంటే మీరు యింతవరకు వారిని అరెస్ట్ చేయలేదు. హరిజనులను చంపిన తరువాత వారు ఊర్లోకి వచ్చి అంబేద్కర్ విగ్రహాన్ని కూలగొట్టడానికి తిప్పిరెడ్డి, శేను, పడవల బాబు ప్రయత్నం చేశారు. యిటువంటి సంఘటనలు జరిగితే ఆ లీడర్సును మీరు ఎందుకు అరెస్ట్ చేయలేదు? ముఖ్యమంత్రిగారు అయితానగర్ వెళ్లారు. అక్కడ గ్రామస్థులు రాడికల్స్ ప్రవేశించారు అని చెప్పారు. ముఖ్యమంత్రిగారు అక్కడ పరిస్థితులు గమనించారు రాడికల్స్ ఫీల్డ్‌లోకి ఎంటరు అయ్యారు. 9 మంది హరిజన శవాలను దహన సంస్కారాలకు తీసుకుని వస్తూ ఉంటే మీరు తగు చర్యలు ఎందుకు తీసుకోలేదని అడుగుతున్నాను. It has gone into the hands of unsocial elements. Why have you not taken preventive action? మీరు వారిని రానిచ్చారు. జిల్లా కలెక్టరు, యస్.పి. అక్కడనే ఉన్నారు. వారి సమక్షములోనే భవనం కూల్చడం జరిగింది. అగ్ర కులానికి చెందిన వారి భవనం కూల్చి అక్కడ దహన సంస్కారాలు చేసినారు. దీనికి మీరు ఎందుకు తావు యిచ్చారు. 30 ఇండ్లమీద పొటాషియం బాల్స్‌వేసి అగ్గి పెట్టారు. శ్రీ మల్లారెడ్డిని పోలీసుల సమక్షములోనే చంపేశారు. ముగ్గురు స్త్రీలను చెట్టుకు కట్టి తగులబెట్టాలని చూశారు. యిది మీ అసమర్థత కాదా అని అడుగుతున్నాను. This Government is interested in projecting this affair as a class war.

దీనిని హరిజనులకు, అగ్ర కులాలకు మధ్య రేగిన సంఘటనగా చిత్రించి రాష్ట్రవ్యాప్తంగా దీనిని వ్యాపింప చేసి దీనిని దున్నుకుంటూ పోతే – ప్రభుత్వము మీద వచ్చినటువంటి అపవాదు, ఆరోపణలు, ప్రభుత్వము యొక్క వైఫల్యాలు కప్పి పుచ్చుకోవడానికి, వాటికి తావు లేకుండా చేయడానికి ప్రభుత్వము చేస్తున్న ప్రయత్నం అని అది యదార్థం కాదా అని అడుగుతున్నాను. యింత ప్రభుత్వము ఉండి కూడా 9మంది హరిజన శవాలను దహన సంస్కారాల గురించి ఊరేగిస్తూ తీసుకుని పోతూ ఉంటే – ఆల్‌రెడీ రాడికల్స్, అన్ సోషల్ ఎలిమెంట్స్ ఎంటర్ అయినాయని ఇంటిలిజెన్స్ వారు చెబుతూ ఉంటే ప్రభుత్వము ఎందుకు ప్రివెంటు చేయలేకపోయినది? You are ineffective. You have to resign and get out, otherwise, why did you not control it. You have the intention to snowball it into a class war so that the bad opinion of the people of A.P. on this Government will be diverted. యిది మీరు క్లియరు చేయవలసిన బాధ్యత ప్రభుత్వము పైన ఉంది. హోం మినిష్టరుగారు కూడా చెప్పినారు. వారు క్లారిఫికేషను యిస్తూ – He has given a denial statement. డి.ఐ.జి.గారు స్టేటుమెంటు యిచ్చినారు. తరువాత అక్కడ నుంచి ఆదేశాలు యిచ్చినారు. శ్రీ అరవిందరావు Not to take action at any cost even if you are attacked. 10వ తేదీ 9 హరిజన శవాలను దహన సంస్కారము విషయములో ప్రభుత్వం ఆదేశాలు యిచ్చింది. ఎటువంటి ఆదేశాలు తీసుకోవద్దు అని ..... దీనికి మీరు ఏమి సమాధానం చెబుతారు. యింత దౌర్జన్యము జరిగిన తరువాత....

శ్రీ యన్. జనార్ధన్‌రెడ్డి:– ఫ్లోరు లీడరు సమావేశములో అక్కడ అన్నీ చర్చించాము. నేను చెప్పలేదు. వారు చెబితే అన్ని విషయాలు చెప్పమనండి. డి.ఐ.జి.గారు స్టేటుమెంటు కండెమ్ చేసిన విషయం కూడా చెప్పమనండి.

శ్రీ కె. విద్యాధరరావు:– మీరు చెప్పండి.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి.– డి.ఐ.జి. గారి ఆదేశాలు ఉన్నాయి. డి.ఐ.జి గారు చెప్పలేదు అని చెప్పుకుంటూ పోతే there is no end for that.

శ్రీ కె విద్యాధరరావు:– స్పష్టముగా చెప్పండి. I am clear. The records could be verified. I said I brought it to the notice of Home Minister and the Home Minister told that the DIG has denied.

Sri N. Janardhan Reddy:– Then how can you quote it?

Sri K. Vidyadhara Rao:– I am coming to that.

Sri N. Janardhan Reddy:– Then you have no respect for the Meeting that we held.

Sri K. Vidyadhara Rao:– I have utmost respect. డి.ఐ.జి. గారి

స్టేటుమెంటు – డిన్నెల్ ఎప్పుడు వచ్చిందో చూడండి. జాప్యములో అనుమానానికి అవకాశం వచ్చింది. డిన్నెల్ ఏ రోజు వచ్చిందో, స్టేటుమెంటు ఏ రోజు వచ్చిందో చెప్పండి. తమరు అర్థము చేసుకోవాలని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా ఏమీ యాక్షను తీసుకోకుండా ఉండడము వలన, తరువాత నాలుగు యిండ్లు తగులబెట్టారు. అప్పుడు షూట్ ఎట్ సైట్ ఆర్డరు యివ్వడం జరిగింది. ఆనాడు ప్రభుత్వ వైఫల్యమువలనే అగ్ర కులాల, హరిజనుల పోరాటము ప్రకాశం గుంటూరు జిల్లాలలో నిప్పు పెడుతూంది. యిది ప్రభుత్వము యొక్క వైఫల్యాల వలన వచ్చిన విషయం అనే సంగతి వాస్తవం కాదా? యిది అసలు అగ్ర కులాల, హరిజనుల మధ్య జరిగిన సంఘర్షణ కాదు. ఒక వర్గానికి హరిజనులకు మధ్య జరిగిన సంఘర్షణ. గుంటూరులో ఎ.సి. కాలేజ్ దగ్గర జరిగిన సంఘటన పట్ల సిగ్గుతో తల వంచుకోవాలి. ప్రభుత్వ వైఫల్యాల వలన జరిగింది అనే ఆరోపణ చేయడం మేము కాదు – పెద్దలు శ్రీ జి.వి. సుధాకరరావుగారు కూడా ప్రభుత్వము వైఫల్యము చెందినదని చెబుతున్నారు. కొంతమంది చీఫ్ మినిష్టరును 'should resign' అని అంటున్నారు. అధికార యంత్రాంగం మీద కంట్రోలు లేకపోవడం వల్లనే ఆరోపణలు వస్తున్నాయని మనవి చేస్తున్నాను. గుంటూరులో కొంతమంది రౌడీలు ఎ.సి. కాలేజీలోకి వెళ్ళి సీజ్ చేసి దాడి చేసి, లోపలికి వెళ్ళి లేబరటరీస్, ఫర్నిచరు అంతా పాడు చేసి ఆఖరికి బ్లెటిల్‌ను తగుల బెట్టడం జరిగింది. పోలీసు మాట్లాడకుండా ఎందుకు ఊరుకుంది. ఆఖరికి ఫైరింగు ఆర్డరును యిచ్చి ఆపు చేశారు. Is it not once again failure of the Government? ఈ రాష్ట్రములో శాంతిభద్రతలు లేకపోవడానికి కారణాలు ఏమిటి? మీ ప్రభుత్వం యొక్క విధానం కాదా? పోలీసు ఎసోసియేషన్ వారు స్టేటుమెంటు యిచ్చినారు. మమ్మల్ని ఏమి చేయమంటారు? రాజకీయ నాయకులు మా మీద ఒత్తిడితెస్తూ ఉంటే ఏమి చేయాలి? ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నామని దిక్కు తోచని స్థితిలో ఉన్నామని, ఏడ్చినా జరిగితే మమ్మల్ని ట్రాన్సఫరు చేస్తారని చెబుతున్నారు. 2400 మంది మీద కేసులు పెడితే ఒక కలము పోటుతో ఎత్తివేశారు. మీ పార్టీలోని వారు ఏమి చేసినా మీరు ఏమీ చేయ లేకుండా ఉన్నారు. ఫర్మ్ ఆదేశాలు పోలీసు యంత్రాంగానికి యివ్వరు. ఈనాడు యం.యల్.ఏ. క్వార్టర్సులో జరిగిన సంఘటన ఏమిటి? ఏ.సి.పి. మీద చేయి చేసుకుంటే ఏమి చేయలేని పరిస్థితిలో దిక్కులేకుండా పోతున్నది. ఈ రకంగా ఉంటే పోలీసు వ్యవస్థ ఏమి చేయగలుగుతుంది? వారిని మందు పాతరలు పెట్ట చంపేస్తున్నారు. అన్ని వర్గాల వారు మమ్మల్నే విమర్శిస్తున్నారని వాపోతున్నారు. కేంద్రమంత్రి వచ్చి డి.జి.పి.గారు రిజైను చేయాలని అన్నారు. ఎవరినైనా ట్రాన్సఫరు చేస్తే ప్రతిఒక్కరూ ఇంటరుఫియరు అవుతూ ఉంటారు అని వారు వాపోతున్నారు. కేంద్ర మంత్రి డి.ఐ.జి.ని రిజైన్ చేయమంటే ఎట్లాగు? గుంటూరులో ఎ.సి. కాలేజీలో జరిగిన సంఘటన విషయంలో శ్రీ శ్రీనివాసులురెడ్డి, యూత్ కాంగ్రెసు పెసిడెంటే మునిసిపల్ కౌన్సిలరు నాయకత్వంలో ఎ.సి. కాలేజి దగ్గర ఎటాక్ చేస్తే వాళ్లను మీరు అరెస్ట్ చేశారా? చేయలేరు. చేయరు కూడాను. ఈనాడు శాంతిభద్రతలు గురించి చెబుతారు. అధ్యక్షా, యీనాడు చుండూరులో జరుగుతున్న అత్యాచారాలమీద గవర్నమెంటు ఫెయిల్యూర్ గురించి శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి, హనుమంతరావు, సుధాకరరావు, గోఖీనాథ్, యోగేంద్ర పట్టాభి, ఎస్. గణపతిరావు ఇంకా పోలీసు ఎసోసియేషన్ వారు కూడా చెబుతూ ఉంటే మన ముఖ్యమంత్రిగారు యింకా

ఏదో చెప్పాలని ప్రయత్నం చేస్తున్నారు. మన ముఖ్యమంత్రిగారి వర్యలవల్ల యీ సభలోనే వారికి రాష్ట్రంలోని ప్రజలకు ఏవిధంగా కూడా నమ్మకం కలగడం లేదు. చుండూరు విషయంలో జరుగుతున్న అత్యాచారాలకు పూర్తి బాధ్యత రాష్ట్రప్రభుత్వం వహించాలి. ఇక ప్రత్యేకమైన కోర్టు చుండూరులో ఏర్పాటుచేసే విషయంలో కేంద్ర హోమ్ మంత్రిగారు చెప్పారు. ఆయన అన్నమాటలు యిక్కడ చెబుతున్నాను. రాష్ట్ర హోమ్‌మంత్రిగారికి 1989 సంవత్సరంలో పాస్ చేసిన స్పెషల్ కోర్టులు ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి తెలిసి ఉండకపోవచ్చును. ఆ కోర్టులు చుండూరులో పెట్టడానికి ఏమీ అభ్యంతరంలేదని కేంద్ర హోమ్‌మంత్రి యోగేంద్ర పట్వానాగారే స్వయంగా చెప్పారు. ఆయన చెప్పిన రిపోర్టు కాగితం నా దగ్గర ఉంది.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- స్పీకర్ సర్. యాక్టు ఉంది. జిల్లాకు ఒక కోర్టు పెట్టవచ్చని మాత్రమే ఆ యాక్టులో ఉంది. కాని ప్రత్యేకంగా ఒక కోర్టు చుండూరులోనే కావాలంటే పెట్టడానికి ఎక్స్‌ప్రెస్ చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు స్వాతంత్ర్యదినోత్సవం రోజున ఒక ఎనౌన్సుమెంటు చేశారు. దాని ప్రకారం చుండూరు కేసులు యీ కోర్టుకు నివేదించవచ్చును. ఇపుడు సభ్యులు విద్యాధరరావుగారు ఏమి చెబుతున్నారో నాకు తెలియడం లేదు. యోగేంద్ర పట్వానాగారు చెప్పినదే చెబుతున్నారు. కాని నేను పేపర్లలో చెప్పిన విషయాలు విద్యాధరరావుగారు చెప్పడంలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- కేంద్ర హోం మంత్రిగారు చెప్పింది ఏమిటంటే రాష్ట్రహోమ్ శాఖామంత్రిగారికి యీ చట్టము విషయం తెలిసినట్టు లేదని అన్నారు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- నేను చెప్పింది ఏమీ విద్యాధరరావుగారు కోట్ చేయడం లేదు. కేంద్ర హోమ్‌మంత్రి పట్వానాగారు చెప్పినవే యిక్కడ చెబుతున్నారు. గవర్నమెంటు వారు క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ యిస్తూ ఇపుడు ఉన్న యాక్టులను ఇంప్లిమెంటు చేయాలని ఆర్డరును యిచ్చాము.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను మీ నాయకులు చెప్పింది యోగేంద్ర పట్వానాగారు కేంద్రమంత్రిగా ఉంటూ చెప్పినదే కోట్ చేసినాను తరువాత అక్కడ చుండూరులో జరిగిన సంఘటనలమీద బాధ్యులైన సర్కిల్ ఇన్‌స్పెక్టరు, సబ్ ఇన్‌స్పెక్టర్లను సస్పెండు చేయాలని ప్రతిపక్షనాయకులు స్వయంగా హరిజన నాయకులు అక్కడ గ్రామంలోని ప్రజానీకం కూడా చెప్పారు. వారి తరఫున పనిచేస్తున్న అక్కడ నాయకులు కూడా వారిని సస్పెండు చేయాలని చెప్పడం జరిగింది. They should be arrested and cases booked against them as abettors and party to the conspiracy. అంతేకాకుండా అక్కడ ఉన్న ప్రజానీకానికం వారికి వ్యతిరేకంగా వారి నేరమునకు సంబంధించి స్వయంగా సాక్ష్యం చెప్పడానికి ముందుకు వచ్చినా కూడా ఎవరూ కూడా వాటిని రికార్డు చేసుకోవడంలేదు ఎస్.ఐ. సి.సి.ఐ.ని అరెస్టు చేయలేదు. వారిని అరెస్టు చేయాలని కేంద్రమంత్రి యోగేంద్ర పట్వానాగారు కూడా చెప్పారు. కనుక అక్కడ హరిజనుల విశ్వాసం యీ ప్రభుత్వం పొందాలంటే కేంద్ర మంత్రిణి, కమలాకుమారి, కన్నా లక్ష్మినారాయణ, స్థానిక రాష్ట్రమంత్రి మరియు జివి. శేషగిరి కేంద్ర పార్లమెంటు సభ్యులు కూడా

ఎస్.ఐ.ని వెంటనే అరెస్టు చేయాలని చెప్పినా అగ్రెవ్‌డ్ పెర్సన్ అయినవారిని అరెస్టుచేయడం జరగలేదు. అటువంటప్పుడు ప్రజల విశ్వాసం. అంతేగాకుండా అక్కడ గుంటూరు జిల్లా కలెక్టరు నాగారుజనగారి పాత్ర జిల్లా మేజిస్ట్రేటుగా బాలా ఉంది. 10వ తేదీన చుండూరులో జరిగిన సంఘటనల విషయంలో When he was seeing that something unlawful was going on, was it not his duty to curtail if? కలెక్టరుగారు చెప్పింది ఏమిటంటే మేము ఫైరింగు యింకా ఓపెన్ చేస్తే మరొక 8 శవాలు అయినా చూసే వారు అన్నారు. అసలు కలెక్టరుగారు పరిస్థితిని అంతవరకూ ఎందుకు రానిచ్చారు? You are very much aware that the things have gone into the hands of unlawful and unsocial elements. You should have curbed it at the starting point. Why did you allow it. ఈనాడు అక్కడ స్తూపాలు కట్టడానికి ప్రయత్నంచేస్తూ ఉంటే ఎందుకు వాటిని అపలేకపోతున్నారు? గ్రామంలో ఒక ఇల్లు కూలగొట్టి అక్కడ శవాలను దహనం చేస్తూ ఉంటే అవి మన సెంటిమెంట్సుకు వ్యతిరేకం అయిన కార్యక్రమాలు కావా? ఈనాడు ముఖ్యమంత్రిగారు ఎక్స్‌గ్రేషియా మనిషికి పోయిన వారికి చెల్లిస్తున్నారు. ఆ విధంగా ప్రకటించిన విధంగా చూస్తే రాష్ట్రంలో యీ అల్లర్లలో చనిపోయినవారందరికీ కూడా ఎక్స్‌గ్రేషియా లక్ష రూపాయలు కూడా ప్రభుత్వంవారు యివ్వాలని కోరుతున్నాను. అంతేకాకుండా ఎవర్నైతే యీ అత్యాచారాలు గొడవలు జరిగిన తరువాత కనపడకుండా పోయారో వారికి కూడా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. అట్లాగ కనపడకుండా పోయినావారి ఆచూకి కూడా తీయవలసి ఉంటుంది. అది ప్రభుత్వ బాధ్యత. ఇలా కనపడకుండా పోయినా కాని వారికి కూడా ఎక్స్ గ్రేషియా యిచ్చే విధానాన్ని ఎక్స్‌టెండ్ చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం యీనాడు ప్రజలకు పోయిన ఆస్థి, ప్రాణ నష్టాలను కాంపెన్‌సేట్ చేయాలని కోరుతున్నాను. అంతే కాకుండా యీ చుండూరులో జరిగిన అత్యాచారాల కేసులను దర్యాప్తుకు ప్రభుత్వం వెంటనే స్పెషల్ కోర్టులు చేయాలని డిమాండు చేస్తున్నాను. హరిజనులకు యిచ్చిన 12 ఎకరాల ఇళ్ల స్థలం సరిపోకపోతే ఎమర్జన్సీ క్రింద మరికొంత భూమిని సేకరిం అక్కడ చుండూరులోని హరిజనులకు మేలు చేయాలని కోరుతున్నాను. ఇకపోతే హరిజనవాడలలో ప్రత్యేకంగా పోలీసు స్టేషన్ ఏర్పాటుచేయాలని కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చెస్తున్నాను. ప్రక్కనే ఉన్న ప్రాంతాలలో ఉన్న పోలీసు స్టేషన్సును అయినా హరిజనవాడలోనికి వెంటనే షిప్ట్ చేయాలని కోరుతున్నాను. దానివల్లనే అక్కడ ఉన్న హరిజనులకు శాంతిభద్రతల విషయంలో కాన్‌ఫిడెన్సు ఏర్పడుతుందని కూడా మనవి చేస్తున్నాను. ఇపుడు ఎవరిన్నైతే దోషులుగా అనుమానిస్తున్నారో వారినందరినీ కూడా వెంటనే అరెస్టు చేయాలని కూడా కోరుతున్నాను. వివరిగా నేను చెప్పేది ఏమిటంటే ఎట్లాగు యీ ప్రభుత్వం హరిజనులకు న్యాయం చేయ గలదనే విశ్వాసం కోల్పోయింది కాబట్టి శాంతిభద్రతల పరిరక్షణ చేయలేని యీ ప్రభుత్వం వెంటనే రిజైన్ చేయాలని డిమాండు చేస్తున్నాను అట్లాగు వారు రిజైన్ చేయని పక్షంలో రాష్ట్రపతి రాష్ట్రప్రభుత్వమును వెంటనే సస్పెండు చేయాలని కోరుతున్నాను. సెలవు.

శ్రీ కె. రంగారావు (తిరువూరు):- అధ్యక్షా, ఇటీవల గుంటూరు జిల్లా చుండూరులో జరిగిన హరిజనులపై హత్యాకాండ, మారణ కాండను యీ ప్రపంచంలో

మానవత్వము కలిగిన వారు ఎవరూ కూడా హర్షించరు. నిజంగా మనకు హరిజనులపై ప్రేమాభిమానాలు ఉన్నట్లయితే యీ రాష్ట్రంలో జరుగుతున్న పెద్దపెద్ద రాజకీయనాయకుల ప్రయోజనాలకోసము యీ సమస్యను లేవనెత్తుతున్నట్లు కనపడుతున్నదని కూడా మనవి చేస్తున్నాను.

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

అధ్యక్షా, 1983 నుండి ఆంధ్రదేశములో ఈనాటివరకు ఆలోచన చేసినట్లయితే ఈ దుర్మార్గమైనటువంటి దుశ్చర్యలు, అకృత్యాలు, హరిజనుల హత్యాకాండ 1983నుండి ప్రపంచమే తలవంచుకొనే విధంగా, నాగరికత కలిగినటువంటి వారు ఎవరూ హర్షించలేని విధంగా ఈ రాష్ట్రములోప్రారంభమైనది. దీనికి అందరూ కూడా, చాలామంది బాధ్యత వహించవలసి ఉంటుందని నేను తమ ద్వారా గౌరవసభకు మనవి చేస్తున్నాను అందుచేత ఈనాడు ఒక హరిజనుడుగా నేను ఆలోచన చేసినట్లయితే, కొన్ని విషయాలలో కొంచెము రాజకీయ పరిజ్ఞానము కలిగినటువంటి వ్యక్తిగా అత్యాచారాలు చేసేవారు అత్యాచారాలకు వ్యతిరేకంగా, దౌర్జన్యాలు చేసేవారు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, దోపిడీలు చేసేవారు దోపిడీలకు వ్యతిరేకంగా అకలంటే తెలియనటువంటి వారు, అస్పృశ్యతను పాటించేటటువంటి వారు వీటిని గురించి అయ్యో అకలితో బాధపడుతున్నారు. అస్పృశ్యత ఈ విధంగా ఉంది. ఇది భయంకరమైందని చెప్పేటటువంటి తమాషాకరమైనటువంటి, తమాషాతో కూడుకున్న ఉపన్యాసాలు, తమాషాతో కూడుకున్న ప్రబోధనలు వింటూ ఉంటే సమస్యలతో సతమతమవుతున్న కుటుంబములో జన్మించిన మేము చాలా బాధపడుతున్నాము. మాకు చాలా హాస్యాస్పదముగా ఉంది. అందుచేత ఈ దేశములో ఏ సమస్యను అయినా మన:పూర్వకంగా, హృదయ పూర్వకంగా ఆ సమస్య, అక్కడ జరిగిన అన్యాయానికి న్యాయం చేసే దృక్పథముతో ఆలోచన చేయాలి తప్ప మరి కేవలం ఎవరో ప్రయోజనాన్ని పొందే దానికి ఒక ప్రయోగశాలగా ఉపయోగించుకోడానికి ప్రయత్నం చేసినట్లయితే హరిజనులకు లాభం ఉండదనే విషయాన్ని నేను తమద్వారా ఈ సభకు మనవి చేస్తున్నాను. పెద్దలు విద్యాధరరావుగారు చెప్పారు. కొన్ని విషయాలలో ఇక్కడ సంఘటనలు, ఇది అసందర్భము కాదు. చుండూరు విషయం ఆలోచన చేసినట్లయితే చుండూరులో మారణకాండ, రాక్షసత్వం, దుర్మార్గమైనటువంటి చర్య ఇది. దీనిని హర్షించేవారు ఎవరూ ఉండరు. అందరూ కూడా ఈ విషయాన్ని ఖండిస్తారు అని దీనిలో ఏవిధమైన సందేహం లేదు కాని ఈ విషయం ఇటీవల మరి విద్యాధరరావుగారు చెప్పినట్లు పోలీసుల సమక్షములో ఇవి జరుగుతున్నాయి. ఈ ప్రభుత్వం నిజముగా బాధ్యత వహించి ఉంటే, పోలీసులకు ఆదేశాలు ఇచ్చి ఉంటే, పోలీసులు బాధ్యత తీసుకొని ఉంటే ఈ సంఘటనలు జరగడానికి అవకాశం లేదు. ప్రభుత్వానికి ఏదో ఒక దురుద్దేశం ఉందని చెప్పి పెద్దలు విద్యాధరరావుగారు మాట్లాడారు. అధ్యక్షా, నేరుకొండ విషయం ఆలోచించినట్లయితే పోలీసుల సమక్షములోనే అక్కడ ఉన్నటువంటి, ఒక దాడి జరిగిన తరువాత, అక్కడ ఒక వ్యక్తిని చంపివేసిన తరువాత ఊరిలో భయంకరమైన పరిస్థితి ఏర్పడినప్పుడు పోలీసు పికెటింగ్ పెట్టిన తరువాత పోలీసుల సమక్షములోనే ఊరు తగలబెట్టిన విషయములో ఈ రాష్ట్రములో రాజకీయ నాయకులు ఎవరైనా మరచిపోగలుగుతారా అని నేను అడుగుతున్నాను. అనాడు ఆ ప్రభుత్వం

తీసుకున్నటువంటి చర్యలు ఏమిటి అని మీరు ఆలోచన చేయమని తమద్వారా ఈ సభలో ఉన్నటువంటి గౌరవసభ్యులను అడుగుతున్నాను. అంతేకాదు. కారంచేడులో దుర్మార్గమైన మానవ నాగరికతకు విరుద్ధముగ హరిజనులపై అత్యాచారాలు జరిగాయి. ట్రాక్టర్స్‌తో తొక్కించారు. బరిశెలతో పొడిచేశారు. ఆడవారిని మానభంగాలు చేశారు. కాని వారిని తీసుకొని వచ్చి చీరాలలో పెట్టినారు. తరువాత ప్రభుత్వబాధ్యత ఏమిటో మీరు ఆలోచన చేయండని తమద్వారా అడుగుతున్నాను. అప్పుడు ప్రభుత్వం ఏమిటి చేసింది? అక్కడ ఉన్నటువంటి, ప్రధమ సాక్షి అయినటువంటి అలిశమ్మ అనేటటువంటి వ్యక్తిని చంపారు. ఆ ప్రభుత్వం ఏమి బాధ్యత వహించింది, ఏమి చర్య తీసుకుంది, ఏమి జాగ్రత్తలు తీసుకుందో ఆలోచన చేయాలి కాని విమర్శించడం కాదు.

(ఇంటరప్షన్స్)

వారి ప్రయోజనానికి, వారి అవసరాలకు అనుకూలంగా వారి రాజకీయమైనటువంటి దృక్పధం దృష్టిలో పెట్టుకొని విమర్శ చేయడం కాదనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. ప్రధమ సాక్షి అయినటువంటి అలిశమ్మను చీరాలలో చంపి వేసినారు. వారు కట్టినటువంటి ఇళ్లలోనే, చీరాలలో జరిగింది. కారంచేడులో జరిగింది కదా అని వారిని జాగ్రత్తగా చూడాలి. చీరాలలో ఇలాంటి దుర్మార్గం జరుగుతుందేమోనని ప్రభుత్వం ఆలోచన చేసిందా, జాగ్రత్తగా ఏర్పాట్లు చేసిందా? ప్రధమ సాక్షిగా ఉన్నటువంటి అలిశమ్మను చంపినప్పుడు ఏమి ఆలోచన చేసింది? అప్పుడు ఉన్నటువంటి, ఆనాడు ఉన్న ప్రభుత్వం ఏమి ఆలోచన చేసింది? కొన్ని సందర్భాలలో జరిగిన కొన్ని విషయాలు గుర్తు చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

పి. నాగేశ్వరరావు:– నేను కోరేది, పెద్దలు రంగారావుగారికి అడ్డు రావాలనే అభిప్రాయముతో కాదు. ఆనాడు ఆ గవర్నమెంట్ చేయలేదు కాబట్టి ఈవేళ ఈ గవర్నమెంటు ఫెయిల్యూర్ అయితే చేయకూడదని పార్టీలు అపాదించుకొనే దానికంటే కూడా ఫెయిల్యూర్స్ ఉంటే మనము ఏమి చేయాలనే ఆలోచనచేస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ కె. రంగారావు:– ఈ ప్రభుత్వం ఫెయిల్ అయిందో, లేదో కూడా నా అభిప్రాయం చెప్పవలసి ఉంది. కొన్ని విషయాలను తమకు గుర్తు చేస్తున్నాను. విద్యాధరరావుగారు ఈ ప్రభుత్వం ఈ కారణంవల్ల ఈ విధంగా ఫెయిల్ అయింది. బాధ్యతా రహితంగా వ్యవహరించింది అన్నప్పుడు అంతకు పూర్వం 7 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంది?

(అధికార పక్షంనుండి కొందరు 'షేమ్ షేమ్' అని అరిచారు)

అరాచకాలకు నాంది పలికినటువంటి, అరాచకాలు ప్రారంభించినటువంటి, అరాచకాలు పోత్సహించినటువంటి ఆ ప్రభుత్వ హయాములో జరిగిన విషయాలు కూడా గుర్తు చేయాలనే ఉద్దేశముతో తమద్వారా ఈ సభకు గుర్తు చేస్తున్నాను తప్ప ఎవరినో నిందించాలనేటటువంటిది కాదు. వాస్తవాలు చెపుతూ ఉన్నప్పుడు, నిజాలు మాట్లాడుతూ ఉన్నప్పుడు మీరు ఉలికి పడవలసిన అవసరం లేదు. బాధ పడవలసిన అవసరం అంత కంటే లేదు. నేను చెప్పే దానిలో వాస్తవం లేదంటే నేను ఎమ్.ఎల్.ఏ.గా రాజీనామా చేయడానికి సిద్ధముగా

ఉన్నాను, అధ్యక్షా, ఇంకొక విషయాన్ని మనవి చెస్తున్నాను. పదిరకుప్పం గ్రామాన్ని తగలపెట్టి సామూహికంగా మనుష్యులను మంటల్లో పడేసి తగలపెడితే హరిజన మంత్రులు దిక్కూచితో పరీక్ష చేశారు తప్ప ఆ గ్రామానికి వెళ్లలేదు, తెలుసా మీకు అని గుర్తు చేస్తున్నాను. అంతేకాదు అధ్యక్షా, ఆ గ్రామానికి హరిజన మంత్రులు వెళ్లలేదనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. మీరు ఉలికి పడవద్దు. నా అభిప్రాయం చెప్పనివ్వండి ప్రజాస్వామ్య పద్ధతులద్వారా. మీరు చెప్పింది నేను విన్నాను. గౌరవనీయులైన పెద్దలు విద్యాధరరావుగారికి – ఈ సభలో ఎవరైనా చెప్పింది వినే అలవాటు నాకు. క్రమశిక్షణలో తెలుసుకొనేటటువంటి ఒక బాధ్యత కలిగినటువంటి సామాన్య ప్రతినిధిగా నేర్చుకున్నటువంటి క్రమశిక్షణ నాకు ఉంది కనుక అలాంటి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఈ సభలో బాధ్యతగా నేను మాట్లాడుతూ ఉన్నప్పుడు – మీరు మాట్లాడుతున్నప్పుడు నేను ఇంటరప్ట్ చేయలేదు. మీరు మాట్లాడినప్పుడు నాకు కూడా కొన్ని అభిప్రాయాలు ఉన్నాయి. నేను వినాలి అనుకొన్నాను. తెలుసుకోవాలి అనుకున్నాను. తెలుసుకొని మాట్లాడాలి అనుకున్నాను తప్ప మీకు ఇబ్బంది కలిగించలేదు. కనుక నేను చెప్పేది కూడా వినండి.

Mr. Speaker:– I appreciate your views.

శ్రీ కె. రంగారావు:– నేను చెప్పేది కూడా వినండి. వాస్తవాలు మాట్లాడుతున్నాను. అందుచేత దయచేసి వినండి. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయి. అంతేకాదు. "ప్రభుత్వం ఫెయిల్ అయింది". "పోలీసు వారికి ఆదేశాలు ఇవ్వలేదు", "పోలీసుల సమక్షములో జరిగింది" అన్నారు. అధ్యక్షా, తమకు తెలుసు, ఈ ప్రపంచానికి తెలుసు. విజయవాడలో జరిగినటువంటి మారణకాండ గురించి ఆలోచించినట్లయితే, 24 గంటల వరకు అక్కడ జరిగిన దుర్మార్గాన్ని ఎదుర్కోడానికి ఈ ప్రభుత్వం ఒక్క పోలీసును అయినా బజారులోకి పంపిందా అనాడు ఉన్న ప్రభుత్వం? ఏమిటి దీనికి కారణం? విద్యాధరరావుగారు మాట్లాడుతూ ఉంటే నాకు కొంచెము బాధగా ఉంది. వారిమీద వ్యక్తిగతంగా నాకు ఏమీ లేదు. విద్యాధరరావుగారిలాంటి విద్యావంతులు, ప్రజా ప్రతినిధులు అక్కడ జరిగినటువంటి దానికి, నిజముగా అనాడు ప్రభుత్వం బాధ్యత వహించి ఉంటే, ఏమి జరిగింది అనేది కాదు నేను అడిగేది. వేలాది కోట్ల రూపాయలు, అనేకమంది ప్రజల ప్రాణాలు, ఒక ఉన్నతమైనటువంటి పట్టణముగా నిర్మాణం చేసుకున్నటువంటి విజయవాడ స్మశానంగా తయారయి ఉండేది కాదు. మరి అనాడు ఆ ప్రభుత్వం ఏమి చేసింది అనే దానికి విద్యాధరరావుగారు ఏమి సమాధానం చెప్పగలుగుతారని తమ ద్వారా సవినయంగా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:– సబ్జెక్టు మీదే మాట్లాడమనండి.

మిస్టర్ స్పీకర్:– అందరూ సబ్జెక్టు మీదే మాట్లాడుతున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:– మండూరు డిస్కషనా, విజయవాడ డిస్కషనా?

Mr. Speaker:– No clarifications during his speech. Ranga Raogaru, go on.

Sri K. Ranga Rao:- This is also a subject concerning to Tsundur. ఈ కన్నీరు కారుస్తున్న పెద్దలయొక్క ఆవేదన, ఆందోళన చూసి ఈ విషయాలు గుర్తు చేయదలచుకున్నాను. ఇది నిజమైన బాధా? హరిజనులపైన నిజమైన ఆవేదన ఉందా? నిజమైన ఆందోళనా? వీరికి ఉన్న ప్రేమాభిమానమా? నేను డౌట్ చేస్తున్నాను. ఎన్నో సంఘటనలు జరిగాయి – పదిరికుప్పం, కారంచేడు వరకు జరిగిన సంఘటనలు ఉన్నాయి. పెద్దలు శ్రీ విద్యాధరరావుగారు ఆవేదన పడుతూంటే, నాకు కొంచెం హాస్యాస్పదంగా ఉంది. వారి సానుభూతి అక్కరలేదు అని అనను. ఈ ప్రభుత్వం ఘాతుకం ఆ సంఘటనపై స్పందించారు. ఒకవేళ ముఖ్యమంత్రి కొన్ని బాధ్యతాయుతమైన కార్యక్రమాలపై ఢిల్లీకి వెళ్లవచ్చు. ఇంకా ఇతర బాధ్యతగల వారు ఆ సంఘటన విషయంలో స్పందించారు. బాధ్యత తీసుకున్నారు, ఆలోచించారు, వెంటనే చర్య తీసుకున్నారనే విషయాన్ని నేను తమకు గుర్తు చేస్తున్నాను. ఈ సంఘటన కేవలం కులాలతో వచ్చింది కాదు. ఇది రాజకీయ పార్టీలకు సంబంధించిందని నా ఉద్దేశ్యం. ఒక హరిజనుడుగా అడగదలచుకున్నాను. అగ్రకులాలు – హరిజనులపై దాడి అని అంటున్నారు. 'అగ్రం' అంటే ఏమిటి? అందుకు క్లారిఫికేషన్ అడుగుతున్నాను. 'అగ్రం'అంటే ఒక పెద్దది, లేక ఉన్నతమైనటువంటిది. దుర్మార్గం చేసేటటువంటివారికి, రాక్షసత్వం కలిగిన వారికి, మానవ రహితం అయినవారికి, మానవత్వం లేనటువంటివారికి, దుర్మార్గానికి అగ్రకులం అంటగట్టి, ఆలోచన చేయడం మంచిది కాదు. అన్ని కులాలలోను మంచి భావాలు, అభిప్రాయాలు, సిద్ధాంతాలు కలిగినవారు ఉన్నారు. అన్ని కులాలలోనూ ఈ దేశం యొక్క మంచిని కోరువారు ఉన్నారు తప్ప అగ్రం అనేటటువంటిది అంటగట్టకూడదు. దానికి ప్రత్యేకమైన ప్రాముఖ్యాన్ని ఇచ్చి దుర్మార్గం చేసినటువంటి వారిని కూడా అగ్రకులానికి చెందినవారని చెప్పడం బాగా లేదని నేను అభిప్రాయపడుతున్నాను. ఒక హరిజనుడిగా, నేను జన్మించిన కులం కృత్రిమంగా ఏర్పాటు చేసుకున్న కులం. ఈ సమాజంలో ఈ కులం చాలా అగ్రమైందని, విద్యలో అగ్రమైందని, విజ్ఞానంలో అగ్రమైందని, నీతితో అగ్రమైందని, నిజాయితీలో అగ్రమైందని, ఈ దేశానికి రాజ్యాంగాన్ని రచించి పెట్టి దానిలో ప్రత్యేక బాధ్యత వహించిన ఏ కులం అగ్రమైనటువంటిది కాదా? ఎందుకు, దుర్మార్గం చేసినటువంటివారిని అగ్రకులానికి చెందినవారని చెప్పుతున్నారు? మళ్లీ హరిజనుల్లో కలుపవద్దనే పద్ధతుల్లో మాట్లాడుతున్నారు. ప్రపంచంలో ఇంత అభివృద్ధి జరిగిన తరువాత కూడా మన భాషలో, మన ఆలోచనలో అభిప్రాయాల్లో మార్పు రావాలని కోరుతున్నాను. దుర్మార్గం చేసేటటువంటి అగ్రకులం అని చెప్పడం ఇక్కడనుంచి మాట్లాడవద్దని, అగ్రకులాలు హరిజనులు మీరని అనవద్దా? మేము కూడా అగ్రకులానికి చెందినవారమే. చరిత్ర ఏది తీసుకున్నా అగ్రకులంవారు హరిజనులేనని నేను మనవి చేస్తున్నాను. సంఖ్యలో, విద్యలో, విజ్ఞానంలో, పాండిత్యంలో, కవిత్వంలో, నీతిలో, యీ దేశాన్ని పెంచి పోషించే విషయంలో, ఇవాళ పొలాలలో, పనిచేసే కార్మికులుగా కష్టపడే విషయంలో, ఈ దేశాన్ని ముందుకు తీసుకుపోయే కర్మాగారంలో పనిచేసే విషయంలో అగ్రకులం హరిజనులది కాదని చెప్పగలుగుతారా? చెప్పలేరు? అందుచేత అగ్రకులమని ఆపాదించకండి? మానవతా దృక్పథంతో ఆలోచించండి. నేను ఒక విషయం మనవి చేస్తాను. ప్రజలు చెప్పాలి యీ ప్రభుత్వం ఫెయిల్ అయిందని, ఏ సమస్య అయినా, ఏ కార్యక్రమం అయినా, ఏ సంఘటన అయినా ప్రభుత్వ బాధ్యతలు చేపట్టినవారు కాపలా కాయడం జరగదు. జరిగిన

తరువాతే దాని గురించి ఆలోచన చేస్తుంటారు, వెళతారు, బాధ్యత తీసుకుంటారు. కనుక ఏమి జరుగుతుందో, ఏ గ్రామంలో ఏమి జరుగుతుందో, ఏ ఇంట్లో ఏమి జరుగుతుందో, ఏ బజారులో ఏమి జరుగుతుందో కాపలాకాయడం జరగదు కాని, పోలీసు వారు బాధ్యత వహించవలసిన అవసరం ఉంది. అది కాదు అనడానికి వీలు లేదు. కాని ప్రభుత్వ బాధ్యతగా మీరు రిజైన్ చేయమంటున్నారు. ప్రభుత్వంగాని, వ్యక్తులుగాని వెంటనే బాధ్యత వహించి దానిమీద చర్య తీసుకున్నారు. అంతేకాదు అధ్యక్షా, అనేక సంఘటనలు జరిగితే మీరు ఏమి చర్య చేశారు, ప్రపంచానికి తెలుసు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్నో సంఘటనలు జరిగినా, యీ రాష్ట్రంలో జరిగిన సంఘటనలతో పోల్చి చూసినా ఉన్నతమైన నిర్ణయాలు ప్రకటించడం జరిగింది. ఉదారంతో, ఆ ప్రజలపై ప్రేమతో, న్యాయం చేయాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం తరపున, ఉద్యోగాలు, రాయితీలు ప్రకటించారు. నీరుకొండలో మీ ప్రభుత్వ హయాంలో జరిగిన సంఘటనలో మీరు ఏమి చేశారు దేశానికి చెప్పగలుగుతారా? అని అడుగుతున్నాను విద్యాధరరావుగారిని. ఈ రాయితీలను కూడా తీసుకోకుండా చేయడానికి ప్రయత్నం చేసినవారు అనేకమంది ఉన్నారు. కారణం ఏమిటంటే, ఈ ప్రభుత్వం మంచి ప్రకటనలు చేసింది కనుక. ఈ ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయాలని ఉంది కనుక. ఆ న్యాయాన్ని అందకుండా చేసి ప్రభుత్వం మీద నిందలు వేయాలనేటటువంటి అభిప్రాయంతో వేస్తున్నారు తప్ప వేరే కాదు. ప్రభుత్వం ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, నిర్వర్తించిన పాత్ర చాలా మంచిగా జరిగింది. ఇంకా మంచిగా జరుగుతుందనే విషయాన్ని తమకు మనవి చేస్తున్నాను. విద్యాధరరావుగారు చెప్పారు – తెనాలిలో జరిగిన బందు (గుంటూరులో) ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రోత్సాహంకోసం, రాజకీయ దృక్పథంతో యీ సంఘటనలు చేశారని చెప్పారు అధ్యక్షా. ఈ బందులో పాల్గొన్నటువంటి పెద్దలు ఉన్నారు వీరిని గురించి నేను ఆలోచన చేస్తే దీనిలో టి.డి.పి. వారు, బి.జె.పి. వారు, ఇంకా అనేక రకాలుగా ఆర్.ఎస్.ఎస్. రాజకీయ పార్టీల వారు ఉన్నారు. రాజకీయమైన దృక్పథంతో కాంగ్రెస్ పార్టీ యీ కార్యక్రమాన్ని ప్రోత్సహించ లేదు. ఈ కార్యక్రమంలో భాగస్వామి కాలేదు కనుక దీన్ని ఎదుర్కోవడానికి దీనినుంచి బాధ పడుతున్నటువంటి ప్రజలకు . . . ఒక వేళ కావాలంటే, నేను పేర్లు చెప్పగలను.

(ఇంటరప్షన్స్)

బి.జె.పి. పెద్దలు పేరు ఒకటి చెప్పుతాను వినండి? అగస్త్య అవధానులు – బ్లాక్‌స్మిత్, మాకు వచ్చిన ఇన్‌ఫర్‌మేషన్ ఇది. పోలీసుద్వారా మేము తెలుసుకున్నటువంటి సమాచారాన్ని చెప్పుతున్నాను . . .

(ఇంటరప్షన్)

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, గుంటూరులో జరిగిన సంఘటన గురించి అన్ని పార్టీలను, టి.డి.పి., బి.జె.పి. అని చాలా చెప్పుతున్నారు. స్పష్టంగా మొదలే చెప్పింది, నాయకత్వం వహించింది యూత్ కాంగ్రెస్ నాయకులని, ముఖ్యమంత్రిగారికి ఇంటిలిజెన్సు వారికి అందరికి తెలుసు. కేసు కూడా బుక్ చేశారు. దాన్ని సమర్థించుకోవడంకోసం మాట్లాడడం బాగుండదు. ఛార్జిషీట్ ఎఫ్.ఐ.ఆర్. బి.జె.పి, ఆర్.ఎస్.ఎస్ లేలుగుదేశంపై ఉంటే చెప్పండి. ఈపాంటి మిగతా పార్టీలను [illegible] మంచిదికాదని మన

శ్రీ కె. రంగారావు:- అధ్యక్షా, నేను కూడా గుంటూరు వెళ్లాను మండూరు వెళ్లాను. స్వయంగా పరిశీలన చేశాను. బంద్ జరిగినా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కాదు. అన్ని పార్టీలకు చెందినవారు ఆ బందును పాటించారు. అన్ని పార్టీలకు చెందిన వారు ఆ హాస్పటల్‌కు వెళ్లారు, కాలేజీలో ప్రవేశించారు.

(ఇంటరప్షన్)

పుస్తకాలు తగులపెట్టారు, హాస్పటల్‌పైన దాడిచేశారని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

నాకు తెలిసిన సమాచారం ప్రకారం కోట శ్రీరామమూర్తి, టి.డి.పి, పొనగాటి గోపి, అగస్త్య అవధాని బి.జె.పి, విజయ్ కుమార్‌రెడ్డి కాంగ్రెస్ – ఒక పార్టీకి సంబంధం లేదు. అన్ని పార్టీలవారు యీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీకి ప్రమేయం లేదు. ఏ పరిస్థితుల్లోను లేదనే విషయాన్ని నేను తమద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. అందుచేత ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించింది. ఇది కేవలం రాజకీయ ప్రయోజనాలకోసం, వ్యక్తిగత ప్రయోజనాలకోసం దీన్ని ఉపయోగించుకుని దీన్ని ఇంకో విధంగా మార్చకుండా, మానవతా దృక్పథంతో ఆలోచన చేసి అక్కడ జరిగిన రాక్షసత్వానికి ఉ మీరూ, మేమూ అందరం కలిసి ప్రభుత్వంతో సహకరించి వారికి న్యాయం చూకూర్చడానికి ప్రయత్నం చేయాలి తప్ప ఇది ఏదో విమర్శ చేస్తే ఏదో రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నం చేస్తే లాభం లేదు. దానివల్ల హరిజనులకు ఒరిగేది ఏమీ ఉండదు. నేను ఎవరిని విమర్శించాలని కాదు. మీ సింపతిని వెల్‌కమ్ చేస్తున్నాను. మీ ప్రేమాభిమానాలకు వెల్‌కమ్ చెప్పుతున్నాను. నిజంగా హరిజనులకు న్యాయం కలిగే ప్రతి చర్యను మేము హర్షిస్తున్నాము. మేము కూడా అనుసరిస్తాము కాని, ఇది ఏదో ప్రభుత్వం మీద ఎటాక్ట్ చేసి ఏదో చేయాలంటే దానివల్ల ప్రయోజనం మాత్రం ఉండదు. ప్రభుత్వాన్ని కూడా తమద్వారా అడుగుతున్నాను. ప్రభుత్వం ప్రత్యేకమైన కోర్టును పెడతాము అన్నారు. అవసరమైతే, ఆ సంఘటన జరిగిన చోటే యీ ప్రత్యేకమైన సెషన్స్ జడ్జితో కూడిన కోర్టును పెట్టి విచారించి, ఒక మూడు మాసాలలో యీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి. మళ్లీ భవిష్యత్తులో ఇలాంటి దుస్సంఘటన జరగకుండా తగిన చర్య తీసుకోవాలి. ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన పాత్ర, తీసుకున్న చర్యలు, ప్రభుత్వాధినేతగా ముఖ్యమంత్రిగారు అనుసరించిన విధానాన్ని నేను హృదయపూర్వకంగా హర్షిస్తున్నాను – శ్లాఘిస్తున్నాను.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- శ్రీనివాసులు రెడ్డిగారిని మాట్లాడనివ్వమని చెప్పారు. 5 నిముషాలు ఇవ్వమని చెప్పారు. దెన్ యు టేక్ 5 మినిట్స్...

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- ఇంత స్పేస్ తీసుకుని వున్నాను చేతులు కూడా షివరింగు అవుతున్నాయి

(Interruptions)

Mr. Speaker:- Sir, this is a nacked, orutal and day light

murder of democracy at Chundur, Sir. మృగాల మాదిరిగా వేటాడి హత్య చేసి·It is a mass massacre. ఇంతకన్నా హీనమైంది, హేయమైంది ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకు ఎప్పుడూ జరగలేదు అని మనవి చేస్తున్నాను· మనం సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి అని మనవి చేస్తున్నాను· మనం అంటున్నాం, నీరుకొండ, పదిరికుప్పం అంటున్నాం కాని అనాడు ఆ పేరు చెప్పి, ఆ మాట చెప్పితేనే మనకు ఓట్లు ఇచ్చారు ప్రజానీకం, ఆ నినాదం మీద గెలిచి యీనాడు చుండూరులో జరిగిన సంఘటనకు మనం బాధ్యులుగా ఒప్పుకొని మనం తలవంచుకోవలసిన పరిస్థితులు వస్తున్నాయి· వారిని విమర్శించి అధికారానికి వచ్చాము· ఇప్పటికి కూడా మా ఇల్లు కాలింది అంటే, మీ ఇల్లు కూడా కాలింది అనే పరిస్థితి ఉందని మనవి చేస్తున్నాను· It is a mass massacre. ఇంత జరిగితే, 29 గంటల్లో స్పెషల్ కలెక్టరుగారికి, ఎస్·పి· గారికి వార్త లేదు·· లా అండ్ ఆర్డర్ పోర్టుపోలియో ఉన్నటువంటి ఎలెక్టెడ్ హెడ్ ఆఫ్‌ది స్టేట్ గవర్నమెంటు ముఖ్యమంత్రిగారికి ఆ వార్త 29 గంటలకు కూడా అందలేదు ఈ 29 గంటల్లో, ఎన్నిక్కెన ప్రభుత్వం చంద్రలోకంలో ఉండిందా, ఆంధ్రప్రదేశ్‌లో, భారతదేశంలో ఉండిందా అని ప్రశ్నిస్తున్నాను సార్, కేవలం జిల్లా అధికార యంత్రాంగం మీద మనం భారం పెట్టి, we are dis-owning the responsibility at State level. We must own the responsibility. The District Administration is also a part of State Administration. ఇంత జరుగుతుంటే, హాస్పిటల్‌కు, ఢిల్లీకి వెళ్లి పోయారు ముఖ్యమంత్రిగారు అంటే, మూడు రోజులకు చుండూరు దర్శించే మహాభాగ్యం జరగలేదు· అంటే, ఇది ఎంతవరకు న్యాయంగా ఉందని నేను అడుగుతున్నాను· ఇది ఇట్లా ఉంటే,

ఒక గౌరవ సభ్యుడు:– మీకు మంత్రి పదవి ఇస్తే····

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– నాకు యీ ప్రభుత్వంలో మీరు బ్రతిమాలినా నేను మంత్రిపదవిని తీసుకోను· This Government has failed to maintain law and order.

(Interruptions)

It is due to the non-functioning of the State Government; non-existence of the State Government. It is total failure of the State Government. There is break-down of law and order in the State of Andhra Pradesh. ఇటువంటి ప్రభుత్వంలో నేను చేరేదా అని అడుగుతున్నాను· తలవంచుకునే పరిస్థితి వచ్చింది· క్రింద ఉన్న పోలీసు అధికారుల మీద నెట్టారు· పోలీసు అసోసియేషన్ వారు అంటున్నారు· మాప్పైన ఉన్న పోలీసు ఆఫీసరు తప్పు చేస్తే మా గతి ఏమిటని?··· ఒక కేంద్రమంత్రిగారు అంటున్నారు ప్రభాకరరావుగారి తీసెయ్యి?···· ఒక రాష్ట్రమంత్రిగారు అంటున్నారు;···

(ఇంటరప్షన్)

ఒక గౌరవ సభ్యుడు:– ఆ బాధ్యత మీరు కూడా వహించాలి ··

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– తప్పకుండా... They are throwing the blame on the petty police officers.

(Interruptions)

All of us must own the responsibility. I am not snurking from the responsibility. ఇరోజు కూడా మాట్లాడాను. నీరుకొండ, పదిరికుప్పం సంఘటనల్లోకూడా తప్పు అన్నాను.

(ఇంటరప్షన్)

పొరపాటుగా మాట్లాడడం లేదు, ఉన్న సంగతి చెబుతున్నాను. అది కేబినేట్ జాయింట్ రెస్పాన్సిబిలిటీ అయితే, ఒక మంత్రి నినాదం ఇస్తున్నారు. మంత్రి అంటే కేబినేట్‌లో ఒక భాగం ప్రభుత్వంలో ఒక భాగం. నినాదాలు ఇవ్వడం మంచిదికాదు. ప్రజాప్రతినిధులుగా మేము స్లోగన్స్ ఇచ్చినా అర్థం ఉంది. ఉత్తర్వులు వేయవలసిన వారు నినాదాలు ఇస్తే ఎట్లా? ఒకరు డి.జి.పి.ని తీసివేయాలని, మరొకాయన పోలీస్ ఆఫీసర్స అంతు కనుక్కోవాలని అంటే ప్రజలు మన అంతు కనుక్కుంటారని మనవి చేస్తున్నాను. ఈ స్థాయిలో ఎన్నికయిన ప్రభుత్వంగా మనం జవాబుదారిగా ఉండాలి. ఎవరి నెత్తినో వేయడం మంచిదా అని నేను అడుగుతున్నాను. ఎవరి నెత్తిమీదో వేసి, మూస్తూ కూర్చోవడం న్యాయమా అని నేను అడుగుతున్నాను. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేశారు? ఏ మూడు నెలలకో, ఆరు నెలలకో రిపోర్టు వస్తుంది. ఈ లోగా ఏమవుతుంది? చర్య తీసుకోవాలి. ఏ చర్య తీసుకోవాలని నేను చెప్పదలచుకోలేదు. సరైన చర్య తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారి వద్దనే లా అండ్ ఆర్డర్ పోర్ట్‌ఫోలియో ఉంది. వారు తీసుకోవాలి. అట్లాగే ప్రతిపక్షాల వారిని అడుగుతున్నాను. వారు ఎంతసేపూ లా అండ్ ఆర్డర్ పోర్ట్‌ఫోలియోలో లేని హోంశాఖ మంత్రిగారిని పట్టుకుని వేలాడుతున్నారు. అక్కడి శాసనసభ్యుడయిన డెప్యూటీ స్పీకరుగారిని పట్టుకుని వేలాడుతున్నారు. తండ్రిమీద కుస్తీకి పోతే కొడతాడేమో అనే భయంతో మెనర్ కొడుకును పట్టుకుని కొట్టినట్లుగా ఉంది. ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్లినప్పుడు లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎట్లా ఉందని వారు అడిగినప్పుడు, జమ్మూ-కాశ్మీరులో రోజుకు 26 హత్యలు, పంజాబ్‌లో రోజుకు 25 హత్యలు అయితే, ఆంధ్రప్రదేశ్‌లో రోజుకు 24 హత్యలు మాత్రమే జరుగుతున్నాయి. కనుక మేము ఫస్ట్ వచ్చాము అని అన్నారు. నాకు ఒకటి గుర్తు వస్తోంది. నా కూతురు ప్రైమరీ స్కూలులో చదివేటప్పుడు "నాన్నా నాకు ఫస్ట్ మార్కు వచ్చింది" అంటే నీకు ఎట్లా వచ్చిందమ్మా" అని నేను అడిగితే 'ఆవుకు ఎన్నికాళ్లు అని మా టీచర్ అడిగితే ఒక అమ్మాయి 15 కాళ్లు అని వ్రాసింది. ఇంకో అమ్మాయి 14 కాళ్లు అని వ్రాసింది నేను 13 కాళ్లు అని వ్రాశాను. నాకు ఫస్ట్ మార్కు వచ్చింది' అని అంది ఆ విధమైన దుస్థితిలో మనం ఉన్నాము. ఇది మనకై మనమే చారికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా కానీ, ఎంప్లాయ్‌మెంట్ ద్వారా కానీ ఇద్దరిందులలో ఉన్న అన్ని కులాల వారికీ ప్రసాదించి తీరాలి అని మనవి చేస్తున్నాను. అక్కడ ఒక ఇండస్ట్రీ పెట్టాలి. వాలంటరీ ఆర్గనైజేషన్స్‌ను ఆహ్వానించి, బ్రహ్మాండమైన ఇళ్లు, దాంతో పాటు ఫ్రీజిడ్ వాటర్ సప్లయి స్కీమ్స్‌తో సహా అన్నీ చేసి ఇవ్వాలి. రు. 1 లక్ష ఎక్స్‌గ్రేషియా ఇచ్చినా వారి ప్రాణాల్ని తెచ్చి

ఇవ్వలేము అని మనవి చేస్తున్నాను. అంత ఘోరమైన పరిస్థితి. వెనకనుంచి ఎగతాళి చేయవచ్చు. ఘోరమైన ఉన్న సంగతి చెబితే ఎవరికీ నచ్చదు నేను దేనికోసమూ ప్రాకులాడ డంలేదు చిన్నపటినుంచీ నేను వీకర్ సెక్షన్స్‌కోసం, మైనారిటీస్, రైతుల తరఫున రిప్రజెంట్ చేసిన వాడిని.

(నవ్వులు)

ఈ రకంగా ఎగతాళి చేసేవారు కోటీశ్వరుల తరఫున రిప్రజెంట్ చేస్తే, నెల్లూరులో వారితో పోరాడిన వాడిని, ప్రజల తరఫున పోరాడిన వాడిని.

(ఇంటరప్షన్)

కారంచేడు సంఘటన కూడా తప్పని నేను ఆయన నిద్రపోతుంటే చెప్పినవాడిని. అరుపులు, సినాదాలు ఎందుకో నాకు అర్థం కావడం లేదు. ఆ సినాదం మీద గెలిచి వచ్చాము. జరిగిన అన్యాయాన్ని ఖండిస్తే అరుపులు ఎందుకు? మన తప్పుని ఒప్పుకుని, ఏమి చేస్తారో చెయ్య మనండి. ఇంక మాట్లాడలేను. బలహీనంగా ఉంది కనుక ఇంతటితో వదలిపెడుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:– అధ్యక్షా, ఉద్రేకాలతో, వగ్రాలతో నిమిత్తం లేకుండా కొన్ని కన్‌స్ట్రక్టివ్ యాస్‌పెక్ట్స్ జరిగిన ఉదంతం మీద మనవి చేయాలనే అభిప్రాయంతో ఉన్నాను. ఇవేశాల ద్వారా, పిల్లికూతల ద్వారా సమస్యలను స్వీకరించడానికి సిద్ధంగా లేకపోతే అదెవరయినా సరే చేపిన వారు వారి పాపాలువారే అనుభవిస్తారు తప్ప కూతల ద్వారా తగ్గించుకోవడం కాదు. మండూరులో గల బాధితులకు న్యాయం జరగాలి అనే అభి ప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. కుల వైషమ్యాలకు లోను గాకుండా గతంలోవలే అక్కడ గల ప్రజానీకం సామరస్యంగా, సహజీవనం కాపాడబడే విధంగా ఉండడం అవసరం అని మనవి చేస్తున్నాను. మండూరు ఘటన పథకం ప్రకారం జరిగిందనేది వాస్తవం. దీనిని ఎవరూ కాదనలేరు. దీనిని తప్పించుకోడానికి కుంటిసాకులు వెతుకుతూ పోతే, దీనివల్ల ఫలితం ఉండదు. ఇది పథకం ప్రకారం చేసిన ఘటన అని సాదృశ్యంగా కనిపిస్తున్నది. ఇది అగ్రవర్ణాలవారి దురహంకారమా, పెత్తందారీ విధానమా, భూస్వాముల హస్తమా? అదే రకంగా వారంతా స్థానిక పోలీసులను, అక్కడి రెవెన్యూ అధికారులను అందరినీ కూడగట్టుకుని ఈ కార్యక్రమానికి తలపడ్డారు ఎందుకనడానికి ప్రబల తార్కాణం. 24 గంటల వరకూ అక్కడ రగులుకొన్న పరుగు పందాలను, అరాచక కృత్యాలను, హత్యాకాండను కలెక్టరుకు కానీ, ఎస్.పి.కి. కానీ తెలియకుండా తెలుపకుండా ఉండడంలో ఔచిత్య మేమిటి? దీనిని మనం తెలుసుకొనవలసిన అవసరం ఉంది ఆ ప్రయత్నం చెయ్యాలి. అదే రకంగా 60 మంది పోలీసులు, 6గురు ఎస్.ఐ.లు సి ఐ.లు వీరంతా ఉన్నప్పుడు...

(ఇంటరప్షన్స్)

శ్రీ పి నాగేశ్వరరావు – హౌస్ ఆర్డర్‌లో లేదు అధ్యక్షా.

శ్రీ ఎ మాధవరెడ్డి:– [illegible] చూడండి.

శ్రీ మహమ్మద్ రజాక్ అలీ – అధ్యక్షా, విమర్శ లేవ్యంగా చేస్తేనే, మా వైపు మాడగలరేమో? 60 మంది పోలీసులు, 6గురు ఎస్.ఐ లు సి ఐ లు [illegible] అక్కడ

వచ్చిన ఘర్షణ నివారించడానికి ఏ చర్య అయినా తీసుకోవచ్చు చట్టప్రకారం. కానీ ఎందుకు అటువంటి చర్య తీసుకోలేదు. ఘర్షణ నివారించడానికి ఎందుకు చర్య తీసుకోలేదు అన్నది చెప్పవలసిన అవసరం ఉంది. దహనం చేసే రోజున దౌర్జన్యం జరిగింది. ఆ దౌర్జన్యం జరుగుతుంటే అధికారులంతా కూడా ఏం చర్య తీసుకున్నారో చెప్పవలసిన అవసరం ఉంది. నష్టపరిహారం చెల్లించే దానిలో ఎవరినయినా సరే సమానంగా చూసి నష్ట పరిహారాలు చెల్లించాలి. ఎక్స్‌గ్రేషియా ఇవ్వవలసిన అవసరం ఉంది. కొన్ని విషయాల గురించి ఆలోచించాలి. మండూరు గ్రామంలో జరిగిన ఘటనపై పూర్వాపరాలు ఆలోచిస్తే ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు కొన్ని రోజులనుంచీ మరీ మృగ్యం అయిపోయాయి. ఇ ముందు నుంచీ రావాలి గుణపాఠం నేర్చుకోడానికి. కారణం ఏమంటే పాలకపక్షాన్ని తిట్టడం, కోపం చల్లారిన తరువాత ఊరుకోవడం కాదు. దేశ నాయకుడు రాజీవ్‌గాంధీ మరణానంతరం శాంతిభద్రతలు పాలకవర్గ పార్టీకి చెందిన వారే స్వీకరించి ఈ రాష్ట్రంలో చితికి నిప్పు అంటించారు. అంటే లా అండ్ ఆర్డర్‌కే నిప్పు అంటించారు. ఇది కాదూ అంటే కుదరదు. కర్నాటక తరువాత భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనంత రియాక్షన్ మన రాష్ట్రంలోనే కలిగిందీ అనడానికి తార్కాణం కోటాను కోట్ల రూపాయల ఆస్తి నష్టం కావడమే. అందులో ఇన్‌వాల్వ్ అయిన కల్‌ప్రిట్స్ పాలకవర్గానికి చెందినవారే అని వేరుగా చెప్పనక్కరలేదు. పూర్వం మా తాతలు నేతులు తాగారు మా మూతులు వాసన చూడండి అని అనుకోవలసిన అవసరం లేదు. మీ తాతలు నేతులు తాగారు. తాగ గలిగిన వాళ్లు తాగినంత తాగితే వారికి బొర్రలు వచ్చాయి. అజీర్ణం వచ్చింది. జబ్బులు వచ్చాయి. వారు పోయారు. కాబట్టి మనం ఇక్కడ మూడవలసింది ఏమంటే మీరు అధికారంలో ఉన్నారు. అధికారంలో ఉన్నవారికి ఓపిక, సహనం ఉండాలి. దమనకాండలోకి పోయారు. శాంతి భద్రతలు మీ చేతులలోకి లాక్కున్నారు. గుంటూరులో కలెక్టరుగారున్నారూ, ఎస్.పి. ఉన్నారూ, గవర్నమెంటు ఉందీ డి.ఐ.జీ. ఉన్నారూ అన్నటువంటిది మర్చిపోయి అక్కడున్న ప్రజలలో ఈ అగ్రవర్ణాల వాళ్లు పూర్తిగా మర్చిపోయారు. వారు పూర్తిగా మైకం కమ్మినట్లు, ఉన్మాదంలో ఉన్నట్లుగా అయిపోయారు. ఆ ఉన్మాదులుగా మారిపోయిన తరువాత, దెయ్యం ఆక్రమించినట్లుగా కార్యక్రమాలు చేశారు. కాబట్టి దానిని ప్రభుత్వం మోయవలసిన అవసరం వచ్చింది ఇందులో న్యూనత లేదు. తప్పు లేదు. ముఖ్యమంత్రిగారు ఏమీ కోపపడనక్కర లేదు. ముఖ్యమంత్రిగారిని అంటే వారి క్యాబినేట్ మంత్రులు కోప్పడవలసిన అవసరం లేదు. ఒకనేరం ఆపాదించబడిన తరువాత బోనులో నిలబడి సాక్ష్యం చెబుతుంటే వినవలసిన అవసరం కూడా ఉంది. బోనులో నిలబడడానికి ఆంధ్రదేశ ప్రజానీక ప్రభుత్వాన్ని మీ చేతులలో పెట్టారు. ఫెయిల్యూర్ అయిన వాదనే మనముందుకు వస్తుంది జయాపజయాలను ఒకే పద్ధతిలో స్వీకరించవలసిన అవసరం ఉంది.

నేను 3 గ్రామానికి వెళ్లాను. అక్కడ కుటుంబాల వారిని పరామర్శించాము అక్కడకు ఎళ్లినప్పుడు అనేకమంది సీనియర్ అధికారులూ, రెవిన్యూ అధికారులూ కలక్టరుగారూ ఉన్నారు. వారినందరినీ కలిసాము. అక్కడ నాకు కనిపించింది ఏమంటే 4, 5 గ్రామాల ప్రజలు ఒక దగ్గర పోగయ్యి ఈ దారుణం చేశారు. అక్కడ ఒక రైలే ట్రాక్ ఉంది. ఎంతో సువిశాలమయిన మాగాణీ భూములున్నాయి. మధ్యలోఒక దోవ ఉంది మిలటరీ పదజాలంలో చెప్పాలంటే ఒక చక్రబంధం వేశారు. ఒక పథకం ప్రకార

చక్రబంధం వేసుకున్నారు. ఈ నాలుగు గ్రామాల ప్రజలూ ఈ చక్రబంధం ప్రకారం షికారు చేసి మృగాలను వేటాడినట్లు వీళ్లనంతా మోదుకూరువైపు ప్రయాణం చేయించారు. సాయుధులై, కత్తులు, కర్రలూ, పిస్టల్స్ తీసుకున్నారు. 4, 5 గ్రామాల వాళ్లు ఉన్నారు. మోదుకూరులో ఉన్న భూస్వాములనూ, పెత్తందార్లనూ సమాయత్తం చేసి ఒక పథకం ప్రకారం చంపినట్లు చెప్పడం జరిగింది. ఆ పథకం ఇవ్వడంలో మన పోలీసులూ ఉన్నారు. రెవిన్యూ అధికారులున్నారు. అది వేరే చెబుతాను. పోలీసులెవరయితే దీనిలో ఉన్నారో వాళ్లను వెంటనే డిస్మిస్ చేయాలి. చిన్నా, పెద్దా అని ఇందాక శ్రీనివాసులురెడ్డిగారు ఒకమాట చెప్పారు. పెద్ద గురి, చిన్న గురి అనీ చెప్పడం జరిగింది. పెద్దవాళ్లను మీరు కొట్టాలని కానీ, చిన్నవాళ్లను కొట్టాలని కానీ అందర్నీ కలిపి కొట్టమని కానీ నేను అనడం లేదు. వివక్షత కలిగి, విజ్ఞానంగా, సంస్కారంగా సమస్యను పరిష్కారం చేయండి. సమస్య పరిష్కారానికి కావలసిన సూచనలు కొన్ని మేము చేస్తున్నాము. సమస్యలు పరిష్కారం కావాలి. అక్కడున్నటువంటి పోలీసులను డిస్‌మిస్ చేయవలసిన అవసరం ఉంది. వారిని 302 సెక్షన్ క్రింద ఇరికించాలి. సాయుధులై, రక్షకభటులై ఉండి ప్రభుత్వ ఉద్యోగులై ఉండి అక్కడున్న బలహీన వర్గాలపైన, దుర్బలులపైన, నిరాయుధులైన వారిమీద ఆ రకంగా షికారు చేస్తుంటే ఏమార్గంలో కొట్టుకుపోతున్నామో అర్థం కావడం లేదు. కనీస నైతిక బాధ్యత అక్కడున్నటువంటి ప్రభుత్వ ప్రతినిధులైన వారికి లేకుండా పోయింది. దానిని వారు ప్రోత్సహించారు. సంపూర్ణంగా ప్రోత్సహించారు. ఇది నేను అన్నది కాదు. తెనాలి నుంచే మొదలుపెట్టి పెదవడ్లపూడి మొదలైన గ్రామాలలోని ఆబాల గోపాలం అంటున్నారు. గుంటూరు జిల్లానే కాదు ఆంధ్రదేశం అంతా క్షోభిస్తూ కూస్తోంది. ఈ జరిగిన దానికి ఏమి సమాధానం చెబుతారు? చెప్పవలసిన అవసరం మీకు ఉంది. 302 సెక్షన్ క్రింద వీరిని శిక్షించవలసిన అవసరం ఉంది. మేము అక్కడికి వెళ్లినప్పుడు ఒక ఇంటిలోనే ఇద్దరు చనిపోయిన కుటుంబాన్ని చూడడం జరిగింది. వాళ్లు చెబుతున్నారు. అక్కడున్నటువంటి ఒక ఎం.ఆర్.ఓ.తో [illegible] పన్నారు కౌరవులకాణాల డీలర్లను పిలిపించారు. ఆ డీలర్లు హరిజనులే. ఆ డీలర్లను పిలిపించి ఈ చక్రబంధంలోకి లాగాలని ప్రయత్నం చేశారు. ఆయన ప్రభుత్వ ఉద్యోగియై ఉండి, రెవిన్యూ అధికారి అయి ఉండి– ఆయన పేరు కూడా నావద్ద ఉంది. చెప్పమంటే చెబుతాను – మొట్టమొదటగా ఒక లేడీ డీలర్ వీరమ్మను పిలిచారు. ఆమె పోవడానికి సందేహించింది. అగ్రవర్ణాలకూ మాకూ తగాదా లున్నాయి, అక్కడికి వస్తే ఏమవుతుందోనని తరువాత వస్తాను అని చెప్పింది తరువాత ఒక పురుష డీలర్‌ను పిలిచారు. వాళ్లపేర్లు కూడా ఉన్నాయి. ఆయన వెళితే ఆయనను నరికివేశారు. అక్కడ ఈ ఎం.ఆర్.ఓ. వాంటెడ్‌గా హత్య కావించడానికి మూల పురుషుడూ, కుట్రలో ప్రధాన భాగస్వామి, రెవిన్యూ స్టేడ్, పోలీసు స్టేడ్ దీనికి ప్రత్యక్షనం చేయవలసిన అవసరం ఉంది. ఇంత ఘోరం గోల జరిగిన తరువాత ఎక్‌స్ప్రిట్స్‌ను మూడు రోజులలో అరెస్టు చేస్తామని ఆ గ్రామానికి వెళ్లినప్పుడు ముఖ్యమంత్రిగారు అన్నారు. చాలా సంతోషం. మంచిదే. ఆ సమయంలో వెనుకా ముందూ చూడకూడదు. చుండూరులో వారు ఒక మాట ఇచ్చారు. అవసరం అయితే వాళ్లనందరినీ షిప్ట్ చేస్తామన్నారు. కానీ కలక్టరు గారు ఏమీ చెప్పడం లేదు. కలక్టరుగారు, లేక రాష్ట్ర ముఖ్యమంత్రి, లేక మంత్రులూ అందరికీ బాధ్యత ఉంది. కానీ వారిలెవరినీ మూడు రోజులలో అరెస్టు చేయలేదు వాళ్లు దొరకకపోతే వాళ్ల ఆస్తులను అటాక్ చేయాలని చెప్పడం జరిగింది. నేను ప్రశ్నిస్తున్నాను.

గ్రామంలో జరిగిన సంఘటనపై చర్చ:

ఇప్పుడు ఎందుకు నీళ్లు మింగడం? ఈ అలస్యానికి గల కారణాలు ఏమిటి? ఈ కల్ప్రిట్స్, దోషులూ దొరికితే కొంత నివారించవచ్చు. నేను ఎంతో ఆవేదనతో మనవి చేస్తున్నాను. దళిత వర్గాలవారు ఒక షెల్ ఆపరేట్ చేసింది. ప్రతీకార జ్వాలలో ఆ ప్రాంతం అంతా మోగిపోయింది. పశువులకు మేత లేకుండా గడ్డి వాములు తగలబెట్టారు. ఇళ్లు తగలబెట్టారు. హత్యలు గావించబడ్డాయి. ఇట్లాంటివన్నీ జరగడానికి కారణభూతమయినది ప్రభుత్వ యంత్రాంగమే. బాధ్యతలు నిర్వహించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమయింది కనుక దానిని ప్రభుత్వ భుజంపైన మోయవలసిన అవసరం ఉంది. పరిష్కార మార్గాన్ని చూడాలని మేము మా పార్టీతరఫున కొన్ని సూచనలు చేసాము. అఖిలపక్ష కమిటీలు వేయమని ముఖ్యమంత్రి గారికి చెప్పాము. జిల్లాలవారీగా అఖిలపక్ష కమిటీలు వేయాలి. శాంతి భద్రతలు పరి రక్షించుకోవడానికి బాధ్యులైన అన్ని పక్షాలతో కూడిన, నాయకులను ఎం.ఎల్.ఏ.లను, మంత్రులను ఇన్‌వాల్వ్ చేయాలి. అలా ఇన్‌వాల్వ్ చేయకపోతే సమస్య పరిష్కారం కాదు. సహజీవనం సాగించే విధానం కోసం ప్రయత్నం చేయాలి. నార్మల్ కండిషన్స్ క్రియేట్ చేయాలనుకుంటే అఖిల పక్ష కమిటీలు వేయాలి. సామరస్యత నెలకొల్పడానికి ఈ కమిటీలు వేయవలసిన అవసరం తక్షణమే ఉంది. మన ప్రభుత్వంలోనే నేను ఇదివరకు మనవి చేసినట్లు కొంత కంపు ఉంది. దానిని ప్రక్షాళనం చేయవలసిన అవసరం ఉంది. రౌడీషీటర్స్ ఎక్స్‌పాన్షన్‌లో వచ్చారు. మీరు అధికారంలోకి వచ్చారు. పరిశుభ్రంగా, క్లీన్‌గా ఉండాలి. రౌడీ షీటర్స్ కాబట్టి, అర్భాత కలిగిన వాళ్లనీ, డిజర్వింగ్ క్యాండిడేట్స్ అనీ అనుకుంటే ఈ దుమ్ము అంతా ఎందుకు మీ నెత్తిమీద వేసుకోవడం అని అడుగుతున్నాను. అది వారి ఇంటర్నల్ ప్రాబ్లెమ్ కావచ్చు. లేదంటే వాళ్లను సంతృప్తి పెట్టడమా? లేకపోతే ఇలాంటి వాళ్లు వుంటేనే మనకు మంచి యములు, నాగపాశాలు వేయకుండానే ప్రాణాలు తీస్తారని చెప్పి వుంచుకోవడమా? ఇది ఎందుకని గవర్నమెంట్ బ్లేమ్ కావాలి? ఇంతకన్నా ఘోర కలులు జరిగిన మాట నిజమే. వారు ఉపమానం చెప్పారు. 12
'వారి ఇల్లు కాలిపోతే మన చూరు కాలిపోవలసిన' పని లేదు. వారు వారి చూరును, వారి మ
ఇల్లును భద్రంగా వుంచుకునే దానికే మేము ఈ సూచనలు ఇస్తున్నాము. ఒక నిర్దిష్టమైన సూచన ఏమంటే అఖిలపక్ష కమిటీని వేసి రాష్ట్రంలో నార్మల్ కండిషన్‌ను తేసుకురావాలి. భారతదేశంలో అన్నికులాల మధ్యన వచ్చిన ఈ సమస్యను పరిష్కారం చేయడానికి వారు పూనుకుంటే అదర్శవంతులు అవుతారు. రెండవది ఈ ఇంటర్‌నల్ ఊబిలోకి వారు దిగవద్దు. ఇంటర్‌నల్ ఊబిలోకి దిగితే సమస్య డ్రైవర్ట్ అవుతుంది. న్యాయం జరగదు. దీనికి న్యాయం జరగాలంటే అఖిలపక్ష కమిటీలే శిరోధార్యమైన ఒక పెద్ద మహామంత్రం. రాజకీయ వివక్షత లేకుండా అన్ని పార్టీలను కాన్ఫిడెన్స్‌లోకి తేసుకురావాలి. ఆ చొరవ ప్రభుత్వం చూపాలి. పదవిలో వున్నాము కాబట్టి మేము ఏదో గావుకేకలు వేసి వారందరిని కూడ గట్టి దిగిపోండని చెప్పే స్థితిలో లేము. చెప్పవలసింది చెప్పదలచుకున్నాము. ఈ పోరపాటుకు శాస్తి క్రిందీ వారికి పడ్డిస్తారా, లేకపోతే వారే పడ్డించుకుంటారా? 'కొండ నాలిక కాల్చుకుంటారా' లేకపోతే కుళ్లములో కలుస్తారా అనే విషయం చెప్పవలసి వున్నది. ఈ మండూరు సంఘటన మనం ఎన్నడూ చూడనటువంటి సంఘటన. మనందరికి తలవంపులుగా వున్నది. కారంచేడు సంఘటన మీద ప్రభుత్వమెంట్ పక్షాన వేసిన కమిటీలో కూడా నేను మెంబర్‌గా వున్నాను. నాతోపాటుగా రామచంద్రారెడ్డిగారు కూడా ఉన్నారు. రామయ్యగారు వున్నాడు. అంతకం వున్నాము. పదిరికుప్పం సంఘటన

పైన కమిటీలో వున్నాము. ఇతర సంఘటనలు వచ్చిన దగ్గరంతా ఇంతకన్నా ఎక్కువ ఆవేశాన్ని తెచ్చుకున్నాము. అప్పుడు అధ్యక్షా, తమరు కూడా ఇక్కడ కూర్చున్నారు. ఇక్కడ కూర్చున్నప్పుడు మా ఆవేశాలను కూడా తమరు బాగా అధ్యయనం చేశారు. ఆనాడు కూడా ఈ పర్‌స్పెక్టివ్ ఆస్పెక్ట్‌తోటి చెప్పడం జరిగింది. కానీ ప్రభుత్వం వెనక్కుపోయినా ఇబ్బందులు వస్తాయి. ప్రజలు మనలను నమ్మరు. కాబట్టి అఖిలపక్ష కమిటీలు వేసి దోషులపైన కఠినమైన – ఇప్పుడు కొంత మందిని పార్శల్‌గా అప్పుడప్పుడు అరెస్ట్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అది ఎంతవరకో మాకు తెలియడం లేదు. వీరయినా ఆ మాట నిలబెట్టుకోవాలంటే ప్రత్యేకమైన కోర్టును ఆ గ్రామంలోనే పెట్టి బాధ్యులయినవారిని ఇవేవరకు డాకా చెప్పినట్లు అది ఏమీ ఎవరు, అగ్రవర్ణాల వారా ఎవరు అనే వివక్షతతో కూడిన చర్యలు తీసుకొని విచారించి కఠినమైన శిక్షలువేయాలి ఎక్స్‌గ్రేషియా – వారి ఇష్టం వచ్చినప్పుడు డిస్‌క్రిషన్ ఉపయోగించుకొని బాగానే ఇస్తున్నారు దీనికి లక్ష రూపాయలు ఇస్తామన్నారు లక్ష రూపాయలు ఇచ్చినా ఫలితము లేదు. ఎకరా భూమిని కూడా ఇస్తామన్నారు అందులో ఎక్కువ మట్టివున్నది అక్కడ గవర్నమెంట్ ల్యాండ్ అవైలబుల్ ఉంటే ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు అది ఎంతవరకు నిజమో, మేము ఆనాడు లేము కాబట్టి అది కూడా విచారించాలి ఎకరా భూమిని ప్రతి కుటుంబానికి యివ్వాలి అక్కడ మొత్తం 450 కుటుంబాలు ఉన్నాయి. వాళ్లందరికి కూడా పర్మనెంట్ బేసిస్ మీద 12 వేల ఇళ్లు కట్టించవలసిన అవసరం ఉన్నది. మంచినీటి వసతి, కరెంటు మొదలైన కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరం ఉన్నదని, ప్రభుత్వం ఈ మేరకు – నేను చెప్పిన విషయాలలో తప్పులు ఏమయినా ఉన్న విస్మరించి పరిష్కార మార్గాన్ని ఆలోచించి మడి కట్టుకోవలసిన అవసరం ఉన్నదని ప్రభుత్వానికి మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ టి. వెంకయ్య (తాడికొండ).– అధ్యక్షా, చుండూరులో దళితుల మీద జరిగిన ఈ అన్యాయాన్ని జరగలేదనే మాట ఏ ప్రభుత్వం ఉన్నప్పటికి కూడా దానికి సమర్థించడం లేదు. అందువలన ఈ సభాముఖంగా మేము ఆ అకృత్యాలను హృదయ పూర్వకంగా ఖండిస్తున్నాము. గతంలో జరిగిన విషయాలను ఒకసారి గుర్తు చేసుకున్నయితే ఆనాడు కారంచేడులో జరిగిన సంఘటనను రామారావుగారు వెళ్లి చూసిన సందర్భంలేదు కారంచేడులో ఆయన బంధువులు హరిజనులను తరిమి, తరిమి నరికి, మానభంగాలు చేసినప్పుడు కూడా ఆయన స్పందించకుండా, ఆ గ్రామాన్ని దర్శించకుండా వారికి అన్యాయం చేశారు కారంచేడులో జరిగిన కేసులలో ఎలాంటి శిక్షలు పడలేదు సాక్ష్యాలను కూడా చంపిన సందర్భాలు ఉన్నవి వారి గవర్నమెంట్‌లో. ఇవాళ విద్యాధర రావుగారు మాట్లాడుతూ పోలీసు వ్యవస్థను విమర్శించారు. తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 1983వ సంవత్సరం నుంచే పోలీసు వ్యవస్థ నాశనం అయిపోయింది రామారావుగారు చుండూరులో జరిగిన అఘాయిత్యాలలో నష్టపోయిన బాధితులను పరామర్శించడానికి వచ్చామనే విషయం మరచిపోయి తెనాలిలో మహాసభపెట్టి ఒక్క ధర్మారావును విమర్శించడానికి, ప్రభుత్వాన్ని విమర్శించుటకు చేశారే తప్ప అక్కడ చుండూరులో జరిగిన హత్యలకు బాధ్యత ఏవిధంగా వహించాలనే నైతికమైన బాధ్యత ఆయనకు ఉన్నదా అని నేను అడుగుతున్నాను. ఈనాడు సభలో ఇంత ముఖ్యమైన విషయాన్ని చర్చించేప్పుడు

విద్యాధరరావు మీదనో వదిలిపెట్టి సభలోలేకుండా పోయారు. బాధ్యతకలిగిన అపోజిషన్ లీడర్ ఇక్కడ ఉండి అన్నీ నోటు చేసుకుని అవసరమయినప్పుడు ప్రభుత్వానికి హెచ్చరిక చేయడమో, లేకపోతే సలహా యివ్వడమో చేయవలసిందిపోయి సభను విడచిపెట్టిపోవడం శోచనీయం కాదా అని అడుగుతున్నాను. కాబట్టి వారికి నైతికంగా ఎలాంటి బాధ్యత లేదని మనవిచేస్తున్నాను. ఆనాడు కారంచేడులో ఇలాంటి సంఘటన జరిగిన తరువాత అల్లుడికి మంత్రిపదవి ఇచ్చారు. నీరుకొండ సంఘటన తరువాత ఎం.ఎస్.ఎస్. రామారావుగారిని అక్కడ పెద్దవారిని చేశారు. పల్నాడులో దమనకాండ తరువాత శివప్రసాదరావుగారిని హోమ్ మినిష్టర్‌ను చేశారు.

(అంతరాయం)

శ్రీ కె. శివప్రసాదరావు:– పల్నాడులో జరిగిన దమనకాండ ఏమిటో చెప్పమనండి.

డాక్టర్ టి. వెంకయ్య:– అందువలన ఎక్కడ చూసినా అఘాయిత్యాలు జరుగుతున్నప్పుడు ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాన్ని నిందించే దానికంటే జరిగిన విషయాన్ని కూలంకషంగా చర్చించి షెడ్యూల్ కులాల వారికి అన్యాయం జరిగింది కాబట్టి మనందరం కలిసి సమిష్టి బాధ్యతవహించి వారికి న్యాయం చేద్దామనే ఆలోచన రావలయునే తప్ప కేవలం తెలిసి, తెలియకనో, లేకపోతే అధికారంలో ఉన్నప్పుడు అవగాహన లేక జరిగిన విషయాలను పెద్దగాచేసి వాటిని ప్రస్తుతంగా ఈ కాంగ్రెస్ వారే చేశారు, ఈ ముఖ్యమంత్రిగారే చేయించారనే వాదన సరైనది కాదని నేను ఖండిస్తున్నాను.

కాబట్టి అటువంటి వాదన కాకుండా కనీస్ట్రక్టివ్‌గా హరిజనులకు జరిగిన అన్యాయం ఈ సభ మొత్తం ఆలోచనచేసి వారికి తిరిగి న్యాయం జరిగేట్లు చూడవలసిన అవసరం ఉంది. ప్రతిపక్షం కానివ్వండి, పాలకపక్షం కానివ్వండి ఇకముందు ఇటువంటి అన్యాయం జరగకుండా మాడాలని మనవిచేస్తున్నాను. ఈనాడు జరిగిన దమనకాండను ఖండిస్తూ, ముందు హరిజనులకు జరుగవలసిన న్యాయం గురించి ఆలోచించేదానికి పూనుకోవలసిందిగా కోరుతున్నాను. ఇందులో ఒకటి షార్ట్‌టెరమ్ రెండవది లాంగ్‌టెరమ్ ట్రీట్‌మెంట్‌గా తీసుకోవాలి. షార్ట్‌టెరమ్ వాళ్లకు సహాయం కావాలి. లాంగ్ టెరమ్‌లో సహాయం చేయవలసినది ఏమిటంటే, చుండూరులో జరిగిన హత్యాకాండను ఖండించి ప్రత్యేకమయిన కోర్టు వేయాలని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఎనౌన్స్‌చేశారు. అయితే, చుండూరు గ్రామంలో ఉండి దానిని పరిష్కారం చేసే మార్గం ఆలోచించాలి. దూరప్రాంతాలలో కోర్టులు పెడితే సాక్ష్యాన్ని అక్కడకు తీసుకొని వెళ్లడంలో అనేకమయిన యిబ్బందులు కలగడం జరుగుతుంది. పోయినసారి కారంచేడులో సాక్షి అయిన శ్రీ ఆలేశంను చంపడం జరిగింది. కేసు కోర్టు ట్రయల్ చేసినా నిర్వాక్షిణ్యంగా సాక్షిని చంపివేశారు. అదే సమస్య పునరావృతం కాకుండా తెనాలిలో కోర్టుపెడితే బాగుంటుంది అని మనవిచేస్తున్నాను. చుండూరులో జరిగిన ఉదంతానికి ప్రభుత్వంవారే బాధ్యతవహించి వారికి కావలసిన లీగల్ ఎయిడ్ మంచి పటిష్టమయిన, సుశిక్షుతులైన లాయర్స్‌ను ఎంత ఖర్చయినా భరించి యిప్పుడు జరిగిన అన్యాయం ఇకముందు జరుగకుండా చూడాలని మనవిచేస్తున్నాను. ఈ కోర్టులు కూడా సెషన్స్ కోర్టు స్టయిల్లో పెట్టి డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టులోవున్న జడ్జిని యిక్కడ

అపాయింట్‌చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. సాక్ష్యులను తగిన రక్షణ కల్పించాలి. వారికి రక్షణ కలిస్తే ప్రాసిక్యూషన్ వైపునుండి మంచి రక్షణ ఉండడానికి అవకాశం ఉంటుంది. భారతదేశంలో మొత్తం మీద ఎక్కడా కూడా ఇటువంటి యాట్రాసిటీస్ జరిగినప్పుడు, కారంచేడులో కానివ్వండి, నీరుకొండలో కానివ్వండి నిందితులను శిక్షిస్తూ, కన్‌విక్షన్ యిచ్చిన సందర్భంలేదు. సాక్ష్యాని సరైన పద్ధతిలో ప్రవేశపెట్టకపోతే కోర్టులో తగిన ఆధారం లేకుండా పోతే నిందితులు తప్పించుకునే అవకాశం ఉంది. దానికి ఒక లెజిస్లేషన్ తేవలసిన అవసరం ఉంది. హరిజనులకు జరిగిన అన్యాయాలపై నిందితులను శిక్షించడానికి ఒక కమిటీనివేసి, క్యాబినెట్ హోదాలో ఉన్న మంత్రిని అధ్యక్షునిగావేసి వారికి కావలసిన స్వాట్యుటరీ పవర్స్ యిచ్చి, దోషులను శిక్షించే అవకాశం కమిటీకి అప్పగించాలి ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. హరిజనులలో, దళితులలో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేసే దానికి ప్రభుత్వం కానీ, అపోజిషన్ లీడర్స్‌కానీ, అపోజిషన్ పార్టీలు కానీ ముందువచ్చి మేము మీకు సహకరించుతాము అనే భావన వారికి క్రియేట్ చేయాలని కోరుతున్నాను. ఎక్కడయితే ప్రాబ్లమాటిక్ గ్రామాలు ఉన్నాయో, వాటిని గుర్తించి వెంటనే పోలీస్ స్టేషన్‌లను ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రిగారిని అడిగాము. వారు సహృదయంతో మీరు యిచ్చిన డిమాండ్స్ అన్నీ తప్పకుండా పరిశీలించి హరిజనులకు న్యాయం జరగాలనే శ్రుత నిశ్చయంతో ఉన్నాను, ఆ బాధ్యత వహించుతానని హామీ యిచ్చారు.

విద్యాధరరావుగారు మాట్లాడుతూ, గవర్నమెంట్‌ను డిస్‌మిస్ చేయాలని అన్నారు. ఎందుకు డిస్‌మిస్ చేయాలో చెప్పలేకపోయారు. గురివింద గింజ సామెతలాగా వారు మాట్లాడడం జరిగింది. కారంచేడులో జరిగిన విషయంలో ప్రభుత్వం ఎందుకు నిలదీసి అడుగలేకపోయింది? తెలుగుదేశం పార్టీలో ఉన్న హరిజన ఎం.ఎల్.ఏలు మంత్రులు కారంచేడులో జరిగిన సంఘటనను . .

శ్రీ కె. విద్యాధరరావు:- 6గురు మంది పోలీసుల సమక్షంలో . .

డా. టి. వెంకయ్య:- 60 మంది పోలీసుల సమక్షంలో జరిగితే, అప్పుడు రామారావుగారి అధ్వర్యంగా జరిగింది. రామారావుగారి బంధువు ఇన్‌వాల్వ్, స్వయంగా ఆయన వియ్యంకుడు భాగస్వామి అని సిర్ధయించడం జరిగింది కాబట్టి ఈ విషయంలో మాట్లాడే నైతికహక్కు మీకు లేదని మనవిచేస్తున్నాను.

విలేజ్ ఆఫీసర్సు వ్యవస్థ నేడు లేకపోవడం, గత ప్రభుత్వం దానిని రద్దు చేయడ వలన గ్రామాలలో జరిగే విషయాలు ప్రభుత్వదృష్టికి గానీ, కలెక్టరు దృష్టికి గానీ రావడాని ఆలస్యం జరుగుతున్నది. ఈ వ్యవస్థను పునర్‌నిర్మించి వాటిలో 50 శాతం హరిజనులకి కేటాయించాలని కోరుతున్నాను.

గుంటూరు జిల్లాలో జరిగిన ఈ అన్యాయాలను మంత్రులు జానీగారు అక్కడ వు పర్యవేక్షణ చేసి దళితులకు జరుగవలసిన సహాయం చేశారు. ఈనాడు శ్రీ లక్ష్మీ నారాయణగా కానివ్వండి. జానీగారు కానివ్వండి వారి ఇన్‌వాల్వ్‌మెంట్ ఇందులో ఉందని ఎవర్నై అనుకుంటే అది సరైనది కాదు. బాధితులకు సహాయ సహకారాలు అందించడంలో వారెం

ప్రయత్నం చేశారు తప్ప, కొంతమంది దుష్టశక్తులు చేరి హరిజనులకు దుర్బోధ చేసి ప్రభుత్వ సహాయం తీసుకోవద్దంటే, రాష్ట్రంనుంచి వచ్చిన పెద్దలు, ఢిల్లీనుంచి వచ్చిన వారు కూడా వారిని రెచ్చగొట్టారు. రామారావుగారు తెనాలిలో వారిని రెచ్చగొడితే, పాశ్వాన్‌గారు వారిని రెచ్చగొడితే దానికి ఎవరు బాధ్యులు? ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వంవారు వెంటనే చర్య తీసుకోవాలి. ఎక్కడ సంబంధం లేని విషయాలలో కూడా తలదూర్చి, వాటిని తప్పుదోవ పట్టించి డెప్యూటీ స్పీకర్‌గారిని రాజీనామా చేయాలని హార్త్ చేసిన దౌర్భాగ్యం ఈ సభకు పట్టింది. డెప్యూటీ స్పీకర్ ఏమాత్రం ఇన్‌వాల్వ్ అయ్యారు? అనే ఫ్యాక్ట్స్ గమనించి ఏవిధంగా చేయాలనే ఆలోచించాలి కానీ ఆయన మీద మట్టిచల్లాలని ప్రయత్నం చేయడం మంచిపద్ధతి కాదని మనవి చేస్తున్నాను.

లాంగ్ టెరమ్ ట్రీట్‌మెంట్‌లో ప్రభుత్వంవారు కమిటీని వేసి స్టాట్యుటరీ పవర్స్ యివ్వమని మనవి చేస్తున్నాను. ఎవరు దోషులని నిర్ణయం అయిందో వారివద్దనుంచి వచ్చే ఫైన్స్‌ను బాధితులకు యివ్వవలసిన అవసరం ఉంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని, అన్ని మతాలవారు, కులాలవారు గ్రామాలలో సమైక్యంగా ఉండి సామరస్యంగా గ్రామసీమలలో మంచి వాతావరణం సృష్టించేదానికి అన్నిపార్టీలవారు రాజకీయ లబ్ధికోసం, శవరాజకీయం చేయకుండా, మేము హరిజనులం చచ్చిపోతే వాటిమీద రాజకీయం చేస్తే అది ధర్మం కాదు. గ్రామాలలో కలుషిత వాతావరణంలో బ్రతికేదానికి, ఒకరితో ఒకరు సహకరించుకోకుండా బ్రతకడానికి ఆస్కారం ఉండదు. అటువంటి వాతావరణం కలుగకుండా మనం అందరం అడ్డుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ప్రతిపక్షాలకు కూడా చాలా బాధ్యత ఉంది. అందువల్ల అపోజిషను పార్టీవారు గాని ప్రభుత్వ పార్టీలో వున్నవారు గాని అందరు చక్కగా కోఆపరేట్ చేసుకుంటూ పోవాలి. ముఖ్యమంత్రిగారు యీ సందర్భముగా ఎనౌన్స్ చేసినటువంటి రాయితీలు మనదేశములోనే ప్రప్రథమంగా ఎనౌన్స్ చేసినటువంటివి ఆయనను పొగడడం కాదు. కాని యింతకు ముందు రామారావుగారు గాని మరెప్పుడైనా గాని పాతిక వేలు యిస్తే, 50 వేలు యిస్తే చాలా ఎక్కువ అనుకునే వారు. అటువంటి సంసర్భములో ఎకరము పొలం – బాధితులకు – ఉద్యోగాలు, ఇండ్లు కట్టి ఇవ్వడం – 700 ఇండ్లు ఆ గ్రామములో కట్టించడానికి ఏర్పాటుచేసే అవకాశం కలిగిందని మనవి చేస్తున్నాను ముఖ్యంగా యిక్కడ ఒక విషయం గమనించాలి. అక్కడ భూస్వాములకు రైతు కూలీలకు వచ్చినటువంటి స్పర్ధలు భూస్వాములకు భూములు ఉన్నవి. రైతు కూలీలకు భూములు లేవు. భూస్వాముల భూములోని వీరికి కూలి చేసుకోవలసిన అవసరం ఉంటుంది. అందువల్ల వీరికికూడా పొలాలు యిచ్చి ఎస్.సి., కార్పొరేషను ద్వారానో మరొక దాని ద్వారానో వారికి పునరావాసం కల్పించాలని కోరుతూ యీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి.– అధ్యక్షా, గంట లోపల నోటు తెప్పిస్తామన్నారు రెండు గంటలు దాటిపోయింది మీరు చెప్పిన తరువాత కూడా ప్రభుత్వం స్పందించకపోతే ఎటా మీరు తెప్పిస్తామన్నారు.

మిస్టర్ స్పీకర్:– బిజినెస్‌ను స్టాల్ కానివ్వకండి.

రోడ్లు, భవనాల శాఖామంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి):- అధ్యక్షా, ఇస్యూ యొక్క సీరియస్‌నెస్ ఏమ్నెంది?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రోశయ్యగారు, దివాకరరెడ్డిగారు ఏ సీట్నుమీద కూర్చుని మాటలు పెడుతున్నారో కనబడుతున్నది

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, కనీసం ఏ రిపోర్టు అయితే సెంట్రల్ గవర్నమెంటుకు పార్లమెంటులో చదవడానికి పంపించారో అద్నెనాతెప్పించండి. ముఖ్యమంత్రిగారిని చదవమనండి. We must know the stand taken by the Government.

మిష్టర్ స్పీకర్:- ఇప్పుడు డిస్కషను అవసరం లేదా?

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రజలకు తెలియాలి ప్రభుత్వం ఏ స్టాండు తీసుకున్నదో, కేంద్ర ప్రభుత్వానికి పంపించిన సమాధానము ప్రజలకు తెలియాలి.

మిష్టర్ స్పీకర్:- ఇప్పుడు డిస్కషను కానివ్వండి. It is an important subject. Don't disturb.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, మన రాష్ట్రములో ఎన్నడూ ఎరుగని విధంగా జరిగినటువంటి ఘోరకలి గురించి మనము చర్చించుకుంటున్నాము. కాని బాధితులకు న్యాయం జరుగుతుందా యీ చర్చవల్ల అనేది నాకు అనుమానం వేస్తున్నది. ఎందుకంటే, అటూ యిటూ ఆరోపణలు, ప్రత్యారోపణలతో పోతుంటే, అక్కడ ఏమి జరుగుతున్నది, బాధితుల కొరకు ఏమి చేయాలి, ఉత్తరోత్తరా యిటువంటివి జరగకుండా అరికట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకోగలము అనే దాని గురించి ఏమి అర్థం చేసుకోవాలో తెలియకుండా ఉంది. అందుచేత దయచేసి ప్రయోజనకరమ్మైన డిస్కషను జరిగితే ఉపయోగకరంగా ఉంటుందని అనుకుంటున్నాను.

పోతే ఆరోజు ఆగస్టు 6. అది మన రాష్ట్ర చరిత్రలో కళంకమ్మైనటువంటి రోజు. అగ్రకులాల పెత్తందారీ దురాహంకారం కరాళ నృత్యం చేసినటువంటి రోజు. 8 మంది చనిపోవడం, 12 మంది జాడతెలియకుండా పోవడం, ఆ 12 మందిని కలుపుకుంటే 20 మంది అక్కడ హతం అయినట్లు లెక్క. అయితే నా కంటే ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చెప్పిన వివరాల్లోకి నేను పోవడంలేదు ఆ ఊరిలో ఒక నెల రోజులుగా వరుసగా కొన్ని ఘటనలు అటూ యిటూ జరుగుతున్నాయి అధికారులు ఉన్నారు, పోలీసు క్యాంప్ ఉంది. సి.ఐ. ఉన్నాడు, నలుగురు ఎస్.ఐ.లు ఉన్నారు, 40 మంది ఆర్మ్‌డ్ పోలీసు ఉంది. అయినా యీ సంఘటన జరిగింది దేనికి పోలీసు ఉన్నట్లు? మీ పోలీసు, మీ శాంతిభద్రలు కాపాడే చట్టాలు, ఆయుధాలు యివి అన్నీ కూడ ప్రతిపక్షాలో లేకపోతే ప్రజలో ఆందోళన చెంది పూరేగింపు తీస్తేనో లేకపోతే వాళ్ళు కొరకు పోరాడితేనో వారి మీద ఉపయోగించి వారి తలలు బద్దలు కొట్టడానికా? హరిజనుల మీద దారుణాలు జరుగుతూ ఉంటే వాటిని అరికట్టలేకపోయారు నిర్వీర్యమ్మైనటువంటి పోలీసు యంత్రాంగం అక్కడ ఉందంటే, వాంతకులతో లాలూచీ పడిపోయింది, కుమ్మక్కు అయిం ందనేది

స్పష్టంగా కనబడుతున్నది ఆ వార్త తెలిసిన వెంటనే నేను మా పార్టీ నాయకులతో కలిసి ఆ గ్రామానికి వెళ్లాను బాధితులతో మాట్లాడాను, శిబిరములో ఉన్నవారితో మాట్లాడాను మరునాడు ప్రతిపక్ష నాయకులతో కలిసి వెళ్లాను అక్కడి బాధితులు చెప్పిన ఆర్తనాదం వింటే యిదంతా కూడ అక్కడ పోలీసులు కుమ్మక్కయి చేసినటువంటి ఘోరం అనేది అర్థం అవుతుంది. ఈ పరిస్థితి ఎవరు బాధ్యతవహించాలి? అది పాలక పార్టీ ప్రాబల్యం ఉన్న గ్రామము సర్పంచ్ ఆయనే, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయనే, మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు కాంగ్రెస్ అతనే అయన ఒక హరిజనుడు. అందువల్ల మొత్తం పాలకపార్టీ ప్రాబల్యంలో ఉన్నటువంటి గ్రామం అది. ఆ గ్రామములో ఒక నెల రోజులుగా హరిజనులు సాంఘిక బహిష్కరణకు గురి అవుతూ ఉంటే, వారిని ఎవరు పనులకు పిలువ కుండా ఉంటే, యితర గ్రామాల వారు కూడ వారిని పనుల్లో పెట్టుకోకుండా ఉంటే, అఖరుకు బడ్డీకొట్టుకు రానివ్వకుండా ఉంటే టీ స్టాల్స్‌కు కూడ రానివ్వకుండా ఉంటే అటు వంటి సంఘ బహిష్కరణ అక్కడ జరుగుతూ ఉంటే ఏమి చేస్తున్నట్లు యిక్కడి యంత్రాంగం? అక్కడ చిన్న చిన్న సంఘటనలు జరిగి ఉద్రిక్త వాతావరణం ఆ గ్రామములో ఉంటే, దానిని సరిచేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులకు అక్కడ లేదా? అక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి శాసనసభ్యుడికి లేదా అని నేను అడుగుతున్నాను

(శ్రీ డి. నరసయ్య అధ్యక్ష స్థానములో ఉన్నారు)

నెల రోజులు అయిందది యాదృచ్ఛికంగా జరిగిన సంఘటన కాదు. అందువల్ల దీనితో ప్రత్యక్షంగా అక్కడి పోలీసు కుమ్మక్కయి ఉంది అక్కడ ఉంటే కొంత మంది కాంగ్రెస్ వారికి ఆ విషయం తెలుసు అని అక్కడి బాధితులు చెప్పే మాటలను బట్టి అర్థం అవుతుంది. మొత్తం పరిస్థితిని చూస్తే, మన రాష్ట్రములో గత ఏడాదిన్నరగా కొరవడిపోయిన శాంతి భద్రతలకు యిది పరాకాష్ట అని మాత్రము చెప్పవలసి ఉంది జరిగిన సంఘటన చిత్రం మూడండి చంపడం వేరు, చంపి, కోసి గోతాల్లో మూటగట్టి అందులో కూడ రాళ్లువేసి తుంగభద్ర డ్రోన్‌లో వేస్తే, ఎంతో సింపాదిగా అన్ని గంటలు తేసుకొని మనకు అది ఎవరు అనే బరోసాతో, అహంకారంతో చేస్తే యిక ప్రభుత్వం ఎక్కడ ఉన్నట్లు? అధికారం ఎక్కడ ఉన్నట్లు? ఉదయం 11 గంటలకు మొదలు పెట్టి సాయంత్రం 5 గంటల దాకా అటువంటి దుర్మార్గం, ఘోరకలి, హత్యాకాండ జరుగుతూ ఉంటే ఎక్కడ ప్రభుత్వం ఉంది? మరునాడు సాయంత్రం దాకా అక్కడి కలక్టరుకు యీ వార్త తెలియదు, పోలీసు ఉన్నతాధికారులకు తెలియదు, ప్రభుత్వానికి తెలియదు ఏమ్మెంది యీ ప్రభుత్వం అని అడుగుతున్నాను ఒప్పుకోరా? ఒప్పుకోకపోతే యీ వాస్తవాన్ని ఏమి చేస్తారు? ప్రజలకు ఎట్లా సమాధానం చెబుతారు? అందుకని, యీ ఘోరకలికి – యింత జరిగినా అక్కడ ప్రభుత్వం అనేది యంత్రాంగం అనేది నీర్వర్యం అయిపోయింది, గాబట్టి దానికి గౌరవ ముఖ్యమంత్రిగారు బాధ్యతవహించాలి అని మేము చెబుతున్నాము మేము 356 అధికరణ క్రింద యీ ప్రభుత్వాన్ని బర్‌ఖాస్ చేయండి అని కేంద్రాన్ని కోరదలచుకోలేదు కనీసం జరిగిన సంఘటనకు నైతిక బాధ్యతనువహించి అయన తప్పుకోవడం మంచిది ఆ విధంగా అయిన తప్పుకోవడం వల్ల అక్కడి ప్రజలలో కాన్ఫిడెన్స్ ఏర్పడుతుంది తరువాత ప్రభుత్వం చేసేటటువంటి విషయములలో మనం జోక్యం చేసుకొని అటువంటివి లేకుండా చేయడానికి అవకాశం ఉంటుంది అక్కడి ప్రజలలో విశ్వాసం లేకపోతే మనము చేయగలిగింది

ప్రముంది? కాబట్టి దీనికి నైతిక బాధ్యత – ప్రభుత్వం నిర్వీర్యం అయిపోవడానికి, యంతాంగాం కుమ్మక్కు కావడానికి బాధ్యత – వహించవలసింది ముఖ్యమంత్రిగారు. ఇవాటికి లా అండ్ ఆర్డరు శాఖను కూడ ఆయనే నిర్వహిస్తున్నాడు. ఆ మరుసటి రోజు సాయంత్రం కూడ కలక్టరుకు తెలియకపోతే ప్రభుత్వం ఎక్కడ ఉందని అడుగుతున్నాను. అటువంటి ప్రభుత్వం ఉన్నందుకు, ఆయన ఆ బాధ్యత లేకుండా వ్యవహరించి దానికి నైతిక బాధ్యతతో ఆయన రాజీనామా చేయడం మంచిదని కోరుతున్నాము. మేము వూరికి పోయినాము. ముఖ్యమంత్రిగారికి కూడ చెప్పి ఉంటారు బాధితులు. పోయిన ప్రతి ఒక్కరికి బాధితులు చెప్పారు. ధర్మారావుగారికి నాకు వ్యక్తిగతమైన కక్ష ఏమీ లేదు. రాజకీయం, రాజకీయమే తప్ప, నేను రాజకీయ లబ్ధికొరకు యీ మాట చెప్పడం లేదు ప్రతి ఒక్కరు ఏమి మాట్లాడుతున్నారంటే యిది ఆయనకు తెలియకుండా జరుగలేదు, వారిని మొదటి నుండి రక్షిస్తున్నారు లేకపోతే యింత జరుగుతూ ఉంటే యీ వూరిలో ఒకసారి అయినా వారి ముఖం చూపించి ముస్కులను కూర్చోబెట్టి పరిష్కారంచేసి మా మధ్యన సామరస్యం ఎందుకు చేయలేకపోయారు అంటున్నారు. అందువల్ల దీనికి ఆయన బాధ్యతవహించవలసి ఉంటుందని అక్కడి ప్రజలు చెబుతున్నారు. అందుకని మేము అనేది – యం.ఎల్.ఎ.కు అన్ని సంఘటనలు అన్ని సందర్భాలలో తెలియవలసిన పరిస్థితి ఒక్కొక్కసారి కష్టం అవుతుంది, కాని నెలరోజులు వరుసగా జరుగుతూ ఉంటే ఎట్లా తెలియకుండా ఉంటుంది – మీరు కనీసం – ఉన్నతమైన స్థానములో యిక్కడ ఉపసభాపతిగా ఉన్నారు – దాని నుండి తొలగండి గౌరవంగా ఉంటుంది, ప్రజలకు కాస్త నమ్మకంగా ఉంటుందని – మేము అడిగాము. వారు అధికారము వదలరు, అక్కడ ప్రజలలో మాత్రము అపనమ్మకం అట్లాగే ఉంది. జరిగిన పరిణామం ఏమిటో? ఆ మరుసటి రోజు అక్కడ అంత్యక్రియలు జరుగుతూ ఉంటే – అప్పుడు కూడ నిర్వీర్యంగా ఉన్నారు – ఉద్రిక్త వాతావరణం ఉంటే అక్కడి నుండి యిక్కడి నుండి కొంత మంది పెడదోవన పట్టించే శక్తులు గుమిగూడి ఉంటే, ఆ మాత్రము పోలీసులకు తెలియదా? ఏమి తెలియదా రెవిన్యూ అధికారులకు? ఏమి తెలియదా ప్రభుత్వ యంత్రాంగానికి? 30 యిండ్లు దాకా అక్కడ అగ్రకులవర్ణాలకు చెందినవారివి దహనమై పోయినవి, ఒక ముదుసలి చనిపోవడం జరిగింది. దురదృష్టం అది. ఎందుకు జరుగవలసి వచ్చింది? అప్పుడు కూడ ఆపలేకపోయారు, అప్పుడు కూడ అరికట్టలేకపోయారనేది యథార్థము. ఇది ప్రభుత్వం యొక్క వైఫల్యం. అదే లా అండ్ ఆర్డరు లేనిదానివల్ల సంభవించిన పరిణామం, ఫలితం. గుంటూరులోని ఎ.సి. కాలేజీ అనేది అందరికీ తెలుసు. అది చాలా ప్రఖ్యాతివహించింది, ప్రతిష్ట కలిగినటువంటి కాలేజీ. ఎంతో మంది నాయకులను, ప్రముఖులను ప్రొడ్యూస్‌చేసి పంపించినటువంటి కాలేజీ. ఆ కాలేజిమీదపడి, హాస్టల్సుమీదపడి ఈ రకంగా సర్వనాశనంచేస్తే, ధ్వంసంచేస్తే మన విజ్ఞానం, సంస్కృతి ఎక్కడికి దిగజారి పోతున్నాయో అర్థంకావడంలేదు. ఇది మనందరం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. అక్కడ హరిజనులమీద దాడి జరిగింది, హత్యాకాండ జరిగింది దానికి ప్రతిగా కొంతమంది ఈ విధంగా చేయడమనేది భాగుండలేదు. ఎవరు ముందు ఉన్నారు, ఎవరు రేపుతున్నారు అనేది పరిశీలించవలసిన అవసరం ఉంది మన రాష్ట్రంలో ఈ వాతావరణం అంతటితో ఉండదు. ఆ ఎ.సి. కాలేజీలో అంతా సర్వనాశనం, ధ్వంసం చేసేవరకు అక్కడ ఆర్ డి.ఓ. ఉన్నారు, సి.ఐ., డి ఎస్.పి లు ఉన్నారు, పోలీసు యంత్రాంగం ఉంది – అంతా ఉన్నారు, చర్యలు తీసుకోలేదే అంతా అయిన తరువాత ఎస్ పి వెళ్ళిన తరువాత

కాల్పులు జరపడం జరిగింది. ఎస్.పి.కి దెబ్బకూడా తగిలింది. అందువల్ల ఇక్కడ ప్రభుత్వం వైఫల్యం అయింది. అక్కడ మీ లా అండ్ ఆర్డరు యంత్రాంగం నిర్వీర్యం అయిపోయింది. అందువల్ల ఈ సంఘటనలు వరుసగా చూస్తే ప్రభుత్వానికి ఏమాత్రం చీమ కుట్టినట్లులేదు. ఇక్కడ ప్రజల భద్రత గురించి గమనించాలి. దానిని ఆసరాగా తీసుకొని రాష్ట్రంలో కులాల కార్చిచ్చు రేపే దానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి దానివల్ల ఎవరికి ఏమి లబ్ధి ఆశించి చేస్తున్నారో మాత్రం నాకు తెలియదు కాని మొత్తానికి కులాల కార్చిచ్చు లేపి ప్రజలలో ఒక విధమైన అశాంతిని, అనైక్యతను సృష్టించాలనేది జరుగుతున్నది దానిలో మనం ఏమరుపాటుగా ఉండడానికి వీలులేదు అని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. అందువల్ల ఇక్కడ రగులుకొంటున్న కులాల కార్చిచ్చును ఆర్పేదానికి మనందరం సమైక్యంగా పనిచేయవలసిన అవసరం ఉంది. అది ప్రబలితే మన రాష్ట్రం చాలా అధోగతిలోకి పోతుంది, అభివృద్ధిలో కూడా వెనుకకు పోతుంది. కనుక మనం ఆ సంఘటనకు తీసుకోవలసిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ పేరుతో అటు, ఇటు మోహరించి కులాలను రెచ్చగొట్టే పద్ధతికి అడ్డు కట్ట వేయవలసిన అవసరం ఉంది. గ్రామ సీమలలో శాంతి కమిటీలు వేసుకోవాలి. ఆ కులాల కార్చిచ్చును ఆర్పడానికి మనం ప్రతి ఒక్కరం కృషిచేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అక్కడ పోలీసు ఆఫీసర్సు ఉన్నారు, సి.ఐ. ఉన్నాడు, మేము సి.ఐ.తో మాట్లాడాము. వేమూరు ఎస్.ఐ. ఉన్నాడు. ఆయనను సస్పెండు చేసాము, యాక్షను తీసుకున్నామని ముఖ్యమంత్రిగారు అంటారు. సస్పెండుతో అయిపోయిందా? సస్పెండు చేసాము, చేతులు దులుపుకున్నాము అంటే సరిపోదు. వారి సమక్షంలో, వారి పోద్బలంతో అక్కడ జరిగినటువంటి ఘోరకలి అది, హత్యాకాండ అది. అందువల్ల వారు ముద్దాయిలతో సమానం. వారిని వెంటనే అరెస్టు చేయాలి. వారిని ముద్దాయిలుగా పరిగణించి వారి మీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేస్తే రెండవవారికి అయినా భయం ఉంటుంది ఆరకంగా కన్నయన్ను కాకుండా. అందువల్ల పోలీసులమీద, అధికారుల మీద అటువంటి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని గమనించాలి అసలు ఈ దారుణాలకు, ఈ సాంఘిక దురాచారాలకు మూలం ఏమిటి? ఇవేమీ మనం ఆలోచించకుండా చేస్తే లాభంలేదు. ఇది ఈ రోజున కొత్తగా వచ్చింది కాదు. నాకు తెలిసినంతవరకు సిక్కింస్టేట్‌లో కేలయ్య అనే వ్యక్తి సంఘటన మొదలుకొని ఈ సంఘటన వరకు అనేకమైన సంఘటనలు జరిగాయి. ఎవరికైనా ఒక్కరికి ఒక ఆరుమాసాలు అయినా శిక్షపడిందా అని అడుగుతున్నాను, లేదే, ఎక్కడాలేదు. ఏమి అయింది చెప్పండి. సమాజమే దీనిపై గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. దీనికి కొన్ని మౌలికమైన కారణాలు ఉన్నాయి. భూములు ఉండి, ధనం ఉండి అగ్రవర్ణంగా అనిపించుకొంటున్నవారు – అందరూ అని నేను అనను – ఈ కష్టపడే వారంతా, అట్టడుగున ఉన్న వారంతా నా కాలిక్రింద పురుగు అని చూసే దుర్వాంకారులు ఉన్నారు. వారిలో ఆ జాడ్యం పోలేదు, కొనసాగుతున్నది. అది పోవాలంటే సమాజం తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చర్యలు తీసుకునేదానిలో ప్రభుత్వం ఆచరణ సక్రమంగ ఉండాలి. దానికి ప్రధానమైనది భూమి. భూమి కొంతమంది చేతులలో కేంద్రీకృతమై ఉంది. దానిని బద్దలుచేసి అట్టడుగున ఉన్నవారి చేతులలోకి భూమి ఇవ్వకపోతే అది సాధ్యంకాదు. ఆ విధంగా సామాజిక సంబంధాలలో కొంత మార్పు రావలసిన అవసరం ఉంది. సమాజంలో

అవతలివారికి ఉన్నట్లుగా నాకు కూడా కొంత భూమి ఉంది, నేను కాస్త గుడ్డ గోచి కట్టుకుని నా బిడ్డలను చదివించుకొని గౌరవంగా జీవించగలుగుతున్నాను అనేటటువంటి భావన వారిలో కలిగేట్లు చేయాలి. అటువంటిది జరగవలసిన అవసరం ఉంది ఆ దృఢ సంకల్పంతో భూమి గుత్తాధిపత్యాన్ని, కేంద్రీకరణను పగలగొట్టాలి. ఆ పేదవారికి ఆ భూమి వచ్చేట్లు చూడవలసిన అవసరం ఉంది. అసలు దానికి సంకల్పమే లేదు. మనకు ఆ సూచనలు లేక సిఫార్సులు లేక ఆ విషయం తెలీయక అని కాదు ప్రభుత్వాలలో ఆ భూస్వామ్య శక్తులు ఉండడంవల్ల అది జరుగకుండా పోతున్నది. కనుక మనం ఆ పని ఇప్పుడైనా ఎంత త్వరగా చేస్తే అంత మంచిది ఈ భూ సమస్య పరిష్కారం కావలసి ఉంది. అట్లాగే వారి వేతనాలు ఉన్నాయి. అనేక ప్రదర్శనలలో, శాసనసభలో – అన్నిచోట్ల మొత్తుకొంటున్నాము. ధరలు పెరిగిపోతున్నాయి ధరలు పెరిగేకొలది వారి వేతనాలు సవరించి ప్రకటించి అవి అమలుచేయడానికి ప్రభుత్వం పూనుకొంటున్నదా? లేదే. వారి ఆర్థిక స్థితిగతులలో మెరుగులు లేకుండా, మార్పులు రాకుండా ఉండేటటువంటి పరిస్థితి ఉన్నంతకాలం వారిలో సాంఘిక హోదా పెరగడం అసంభవం, సాంఘిక సంబంధాలలో మార్పు రావడం అసంభవం. కనుక మీరు ఈ చర్యలు కూడా తీసుకోవలసిన అవసరం ఉందని మాత్రం నేను మనవిచేస్తున్నాను. నీరుకొండ విషయంలో ఒక హౌసు కమిటీ వేసారు ఆ హౌసు కమిటీ ప్రభుత్వానికి కొన్ని సిఫార్సులు చేసింది నివేదికలో. అది ఎప్పుడైనా చూసారా? అసలు ఆ దుమ్ము దులిపారా? అసలు ఏమి చెప్పారు, ఇటువంటి సంఘటనలు జరుగకుండా నివారించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోవాలి అని ఏమైనా ఆలోచించారా? ఏమీ లేదు. కమిటీలు ఉంటాయి, కమిటీ సిఫార్సులు కాగితాల మీద ఉంటాయి. అటువంటప్పుడు ఇవి ఎట్లాగ జరగకుండా ఉంటాయి? ఎక్కడైతే ఇటువంటి పరిస్థితి ఉత్పన్నం కాగలదని ఐడెంటిఫై చేస్తారో అక్కడికి వెంటనే రెవిన్యూ అధికారులు, వెళ్ళేరు అధికారులు, పోలీసు అధికారులు వెళ్ళి సామరస్యంగా పరిష్కారం చేయడానికి పూనుకోవాలి. అటువంటిది తెలిసి కూడా నెలరోజులు ఈ విధంగా చేసారంటే పూర్తి బాధ్యత ప్రభుత్వానిది. ఇది ప్రభుత్వ వైఫల్యం అని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. అందువల్ల వెంటనే గౌరవప్రదంగా ముఖ్యమంత్రిగారు మోరల్ రెస్పాన్సి
00 బిలిటీకి బద్ధుడై రాజీనామా చేయడం మంచిదని మనవిచేస్తున్నాను. యింతవరకు ఏ
ము. ఒక్కరికి శిక్షపడలేదని చెబుతున్నాను. అయిదారు సంవత్సరాలైనా దిక్కూ మొక్కూలేదు వారి మీద వెనువెంటనే కఠినమైన శిక్షలుపడాలి. మామూలు పద్ధతిలో తీసుకోవడానికి వీలు లేదు. అట్లాగయితే యిదివరకటి కేసులు మాదిరిగా ఏండ్లు పూండ్లు పడుతుంది. వీటి గురించి ప్రత్యేకమైన కోర్టులు వేయండి ప్రత్యేకమైన కోర్టులు ద్వారా విచారణ చేయించండి. వారితో కుమ్మక్కైన పోలీసువారి మీద కూడా విచారణ జరిపించాలని కోరుతున్నాను. అట్లాగే మరణించిన వారి కుటుంబాలకు లక్ష రూపాయలు యిస్తామన్నారు. అది పెద్ద మొత్తంగానే కనిపిస్తుంది. చనిపోయినవారి కుటుంబాల ఆర్తనాదం మీరు వినరా? డబ్బు యిస్తామని చెబుతున్నారు మీరు, అది మర్యాదేనా? అది పద్ధతేనా? ఎంతమంది చనిపోయారో తెలియదు. ఈ పరిస్థితులలో వారి వద్దకు వెళ్ళి డబ్బు యిస్తామని చెబితే వారు మాకు డబ్బు వద్దు, న్యాయం కావాలని అంటున్నారు నేను, యస్ పి గారు అక్కడనే ఉంటే చనిపోయిన అతని భార్య యస్ పి గారిని అడుగుతూ ఉంది ఏమని అంటే మా కళ్ళముందే, కాళ్ళుచేతులు నరికారు వారిని పోగులుపె[illegible] తుంగభద్రా డెనులో

పడేశారు వారిని ఉరితీయించరా అని అడుగుతూంది. ఉరితీసే సెక్షను వేరే ఉంది, కోర్టు శిక్షించవలసి ఉంటుంది అని యస్.పి.గారు చెబుతున్నారు. యింతకు ముందు జరిగినవి. వారికి శిక్షలుపడినవా అని ఆమె సహనం కోల్పోయి తపన వ్యక్తము చేస్తున్నది. దుర మదాంధులైన హంతకులను గుర్తుపట్టి ప్రత్యేకమైన కోర్టుల ద్వారా వారి మీద ప్రత్యేక మైన కేసులు నడపవలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వస్తున్నాను బాహ్య సాంఘిక కారణాలు ప్రభుత్వం గమనంలోనికి తీసుకోవాలి. రాష్ట్రములో అనేక చోట్ల అస్పృశ్యత అనేది వేరు వేరు రూపములలో యింకా కొనసాగు తూనే ఉంది. పత్రికలలో మనం రోజూ చూస్తూనే ఉన్నాము. యిప్పటికి గ్రామాలలో హోటల్సులో వేరువేరు గ్లాసులు పెడుతున్నారు. సవరులకు ఒకటి వీరికి ఒకటి అని విడి విడిగా గ్లాసులు పెడుతున్నారు. అస్పృశ్యతను రూపుమాపడానికి అసలు కారణాలు ఏమిటనేది ఆలోచించాలి. దీనికి ఆర్థిక సమస్య ఒకటి ముఖ్య కారణము. కూలిచేసుకునే వారికి భూములు ఉండాలి వారికి ఏదో యిండ్లు యిచ్చి, డబ్బులు యిస్తామంటే వారు తీసుకోవ డానికి సిద్ధముగాలేరు. సామాజికమైన జాడ్యాన్ని రూపుమాపాలంటే కూలీరేటు పెంచాలి, భూమిపంచడం అనేది జరగాలి. నేను ఈ సభ నుంచి నేను వారికి మనవిచేస్తున్నాను. కూలీలంతా ఒకే కులముగా, ఒకే మతంగా భావించి ప్రతిఒక్కరూ కులము పేరుతో చిచ్చు రగుల్చుకోకుండా అంతా సమైక్యతగా ఉండి యిటువంటి దుర్ఘటనల నుంచి తప్పించు కోవాలని, అది తప్ప వేరే మార్గంకాదని విజ్ఞప్తిచేస్తున్నాను. కులచిచ్చును రూపుమాపుకోవ డానికి అందరూ ఏకంకావాలని తమ ఐక్యత ప్రకటించుకోవాలని కోరుతూ శలవు తీసు కుంటున్నాను.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్ష, చుండూరులో జరిగిన సంఘటన మొత్తం భారతదేశాన్ని కలచివేసినది. 45వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నా మనం నాగరిక సమాజాన్ని, న్యాయసమాజాన్ని రూపొందించుకోలేకపోతున్నాము. సామాజిక అసమానతలు మనలను వెంటాడుతూనే ఉన్నాయి. సామాజిక అసమానతలు భారతీయ తత్వానికి వ్యతిరేకము. మన మధ్యన అంకురించిన కుల వ్యవస్థను తొలగించలేక పోతున్నాము. యిటువంటి దారుణమైన సంఘటన చూడవలసిన దురదృష్టకరమైన పరిస్థితులు మనకున్నాయి. కారంచేడులో జరిగిన సంఘటన విషయంలో హరిజనులను అగ్రవర్ణాలవారు దాడిచేసి చంపడం జరిగింది. యిప్పుడు జరిగిన సంఘటన విషయంలో ప్రధానంగా శిక్షించవలసింది పోలీసు యంత్రాంగాన్ని. అటువంటి సంఘటన భారతదేశ చరిత్రలో జరుగలేదు. అనాడు జరిగిన సంఘటన గురించి పోలీసు వ్యవస్థ కలెక్టరుగారికి చెప్పలేదు. ఆ సంఘటన విషయం దురదృష్టకరమైన సంగతి ఏమిటంటే వివిధ పార్టీలకు రేడియోలకు, దూరదర్శన్‌లకు కూడా తెలియకుండా పోలీసు వ్యవస్థ తొక్కిపెట్టింది. వారిని వెంటనే సస్పెండు చేయాలి. యిందుకు నైతిక బాధ్యతవహించి పోలీసువారు రాజీనామా చేయాలి. ప్రభుత్వం ఉన్నతాధికారిని సరిదిద్దమని పంపారు. పోయిన అధికారి ఏమి సరిదిద్దకుండా ధృతరాష్ట్రునివలె కూర్చున్నాడు. గౌరవ సభ్యులు శ్రీ విద్యాధర రావుగారు అన్ని విషయాలు విపులంగా చెప్పారు. యిటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలి. యిటువంటి సంఘటనలు జరిగినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు చాకచక్యంతో వ్యవహరించి సరిదిద్దడానికి ప్రయత్నం చేయాలి ఏదో పార్టీ స్వలాభాల

క్రోసము ఒక పార్టీ మరొక పార్టీపై అవమానించి, వారి మీద తోసేయడానికి ప్రయత్నించ కుండా చూడాలని మనవిచేస్తున్నాను. కారంచేడులో సంఘటన జరిగినప్పుడు నేను కూడా అక్కడకు పోయినాను. సహాయ నిరాకరణకు అరాచకశక్తులు బాసటగా నిలిచాయి. వారు అన్నారు ఎందుకు వస్తారు మీరు, భవిష్యత్తులో రావద్దు, ప్రతివారు రావడం ఏమిటని అడగడం, మీరు మమ్మల్ని ఊరికే వచ్చి అడిగిపోవడమే కాని, జరిగిన సంఘటనలపట్ల ఎవరి మీద అయినా చర్యలు తీసుకున్నారా? శిక్షలు పడ్డాయా అని ఒక స్త్రీ వాపోతూ చెప్పు కుంది రాష్ట్రములో యిటువంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగినవి. దీనిమీద ఎడ్జర్న మెంటు మోషను అనుమతి యివ్వకుండా చర్చకు అనుమతి యిచ్చారు. చర్చలో పాల్గొన్ని సభ్యులు అందరు అన్ని విషయాలు చెబుతున్నారు చర్చలో పాల్గొన్న సభ్యులు చెప్పిన విషయాలు విని ముఖ్యమంత్రిగారు ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూవలసివుంది. గతములో యిటువంటి వాటి మీద ఎన్నో చర్చలు జరిగినా ఏమీ జరగలేదు. కేవలం హరిజనుల గురించి మాత్రమే మా పార్టీవైపు నుండి మాట్లాడదలచుకొన్నాను దురదృష్టవశాత్తు పోలీసు యంత్రాంగము వైఫల్యము చెందడంవల్ల ఈ సంఘటనల నన్నింటిలో కూడా ముఖ్యంగా హరిజనులలో చైతన్యము కలుగుతుంది కాబట్టి, ఆ చైతన్యాన్ని సహించలేని కొన్ని వర్గాలు దాన్ని అణచడానికి చేస్తున్న చర్యలకు ఫలితంగానే ఇటువంటి దారుణ సంఘటనలు జరుగుతున్నాయని మనవిచేస్తున్నాను. పోలీసు యంత్రాంగము వారికి స్వతహాగా ఆలోచించే శక్తిలేదు. ముఖ్యమంత్రిగారు వెంటనే పోయి, ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం, ఇంకా ఎన్నో చేయడం – రామయ్యగారు చెప్పినట్లుగా, మంచిదే గాని కొంతవరకు, కాని వారికి అది ప్రధానం కాదు, ఎందరు చనిపోయారు అది తెలియాలి అనే బాధతో వాళ్లు నిశ్చేష్టులై ఉన్నారు. హరిజన శవాలను ఖననం చేసిన రోజున మల్లారెడ్డి చనిపోయారు. గృహదహనాలవల్ల ఇండ్లు కాలిపోతూ ఉంటే అందరూ నిశ్చేష్టులై ఉన్నారు. ముఖ్యమంత్రిగారు చాలా ఉత్సాహంగా మాట్లాడుతున్నారు కాని వారిని తృప్తిపరచి ఉంటే బాగుండేదనే భావన, వారిలో కలిగింది. గృహదహనాలు జరిగితే, అందులో కేవలం అగ్రవర్ణాలేకాదు, బలహీన, బడుగువర్గాల ప్రజలు చాలా మంది ఉన్నారు. డి.ఐ.జి. స్టేట్‌మెంట్‌ను వారు డినయ్ చేస్తున్నారు ఇది స్పష్టం. మా డెలీ గేట్స్ అక్కడున్నారు కొంత మంది. కొంతమంది వేలాది మంది గ్రామంలోకి వచ్చి మల్లారెడ్డిని చంపడం, గృహదహనాలు జరిపితే, మేము ఏమీ చేయలేక పోతున్నాము, కారణం ఏమిటంటే ప్రభుత్వము నుండి ఎలాటి ఆదేశాలు లేవని పోలీసులు అంటున్నారు. అందువల్ల స్థైర్యంగా ఉన్నామని అన్నారు. మిగతా కులాల వారందరూ ఒకటయి పోయారు. చుండూరులో చనిపోయిన కులాలవారు కాకుండా, వెనుకబడిన తరగతులు, అగ్రవర్ణాలవారు కలిసి గుమిగూడి గుంటూరు ఏ.సి. కాలేజీని ధ్వంసంచేస్తే, మరల పోలీసు, ఆరోజు మల్లారెడ్డి చనిపోయినప్పుడు అప్పుడు ఏమీ చేయలేదు కాబట్టి, ఇపుడు ఏ.సి. కాలేజీ ఏమైనా కానివ్వండనే ఆలోచన స్పష్టమవుతున్నది. అనాలోచిత చర్యలవల్ల ఇటువంటివి జరుగుచున్నాయి. దీన్ని రెచ్చగొట్టడానికి హరిజనుల యొక్క ఈ సంఘటనను అసరాగా తీసుకుని, కొంత మంది రాజకీయ శక్తులు – ప్రజాస్వామ్య బద్ధంగా వెనుబడిన శక్తులను మీ దగ్గరకు రానియ్యకండి. ఒకవేళ హరిజనుల మీద అత్యాచారాలు చేశారా ఒక తలకు పదితలలు తీసుకోండి ఈ విధంగా వ్యాదరాబాదు నడిబొడ్డులో అంబేద్కర్ సాక్షిగా జగ్‌జీవన్‌రామ్‌గారి స్వామ్యం వద్ద ఎంతో [illegible] ప్రకటనలు చేశారు

వస్తున్నాయి. ఈ ప్రభుత్వము వారిపైన చర్యలు తీసుకొనే పరిస్థితిలోలేదు. కానీ ప్రజలు మాత్రం గుర్తిస్తారు. వాళ్లను బీల్చుడానికి స్వంత రాజకీయ లబ్ధికోసము ప్రయత్నం చేస్తున్నారు. వ్యాదరాబాదులోగాని, గ్రామాల్లోగాని, రెచ్చగొట్టే వీళ్లపైన అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు వీళ్లకు సహకరించరాదని మనవిచేస్తున్నాను. హరిజనుల మీద అత్యాచారాలు జరుగుతున్నాయి. నేను ప్రభుత్వానికి, దీనిపైన 5 ప్రశ్నలు పోలీసు డిపార్టుమెంటుకు పంపాను. వారి సమాధానముచూస్తే ఆశ్చర్యపోతారు. మనము చేస్తున్న ఈ చర్చలు ఫలిస్తాయా? హరిజనులకు భవిష్యత్తులో న్యాయం జరుగుతుందా? ఈ రాష్ట్రములో హరిజనులు ఈ విధంగానే దోపిడీకి, వివక్షణకు, శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, సామాజికంగా, ఆర్థికంగా బాధలకు గురికావాలనే అనుమానాలు మనకు రాక తప్పదు ఈ 5 ప్రశ్నలలో ఒక ప్రశ్నకు జవాబు చూడండి. The protection of Civil Reights Cell was established in CID in the year 1976. సి.ఐ.డి. డిపార్టుమెంటులో సివిల్ రెట్స్ సెల్‌ను పెట్టారు. ఇది 1976లో హరిజనుల మీద అత్యాచారాలు జరిగినప్పుడు పెట్టారు. To deal with the cases relating to the attrocities on SCs and STs by the upper castes. During the years 1976 to 1991 June, 295 harijans were killed in violent attacks by the upper caste people. The information earlier to 1976 is not available in the Criminal Investigation Department. కేవలం 1976 నుండి 1991 వరకు 295 మంది హరిజనులు భూత కోచకు గురయ్యారు అప్పర్ క్యాస్ట్‌వల్ల, దీనికి కారణం ఏమిటి? ఇది మొదటి జవాబు అంతకు ముందువి తెలియవు. సి.ఐ.డి. వింగ్ క్రింద సివిల్ రెట్స్‌కు చెందని వందలాది హరిజనులు హత్యగావింపబడి ఉంటారు. అవి జనరల్ కేసుగా ట్రయల్ అయి ఉంటాయి. ఇక రెండవ ప్రశ్నకు 286 cases were registered against persons responsible for attacks on harijans out of which 19 have been convicted so far. 286 కేసులయితే, కేవలం 19 మంది మాత్రం శిక్షింప బడ్డారు. అంతేకాకుండా, మూడవ ప్రశ్నకు జవాబు చూస్తే, a note in respect of cases in which judicial/magisterial enquiries were ordered and their findings is enclosed. During the year 1990-91, the PCR Cell in CID has taken up investigation in 338 cases and they are under investigation. ఇవి జరుగుతూనే ఉన్నాయి ఈరోజు వరకు పార్లమెంటులో ఒకసారి చెప్పారు 1985లో ఈ భారతదేశములో ప్రతిరోజూ 104 హరిజన, గిరిజనుల మీద అత్యాచారాలు జరుగుతున్నాయి. మన రాష్ట్రంయొక్క ఫిగర్‌చూస్తే ముందున్నట్లుగా స్పష్టమవుతున్నది. నాలుగవ ప్రశ్న – ప్రతిసారి హరిజనులమీద అత్యాచారాలు జరుగుతున్నాయి. కొన్ని వందల మంది హరిజనులు హత్యగావింపబడ్డారు. హరిజనులు ఇంత రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేస్తున్నారని చెబుతున్నారు. కానీ ఇంతవరకు ఎవరయినా హరిజనులు అగ్రవర్ణాల వారిమీద దాడిచేసి చంపడం జరిగిందాయని పోలీసు డిపార్టుమెంటును అడగడం జరిగింది. దానికి సమాధానము – The CID has no information about the cases wherein the harijans attacked the

upper caste people. ఐదవ ప్రశ్నకు The CID has no information about the action taken by the Government.ఇందులో ప్రభుత్వము ఎలాంటి చర్యలు తీసుకుంటుందో కనీసం వాళ్లకు తెలియజేయాలని కోరుతున్నాను. మీగతా డిటెయిల్స్‌లోకి పోకుండా, హరిజనులమీద హత్యాచారాల గురించి ఈనాడు ఏవిధంగానైతే చర్చిస్తున్నామో, ఈ విధంగా ఇక్కడ చర్చించడం, వాటిమీద జూడీషియల్ కమిటీని వేయడం గతములో జరిగాయి. పదిరికుప్పంలో జరిగిన సంగతి తెలుసు. దానిని కమిటీవేస్తే ఆ ఎంక్వయిరీలో వై. వెంకటేశ్వరరావు రిటయిర్డ్ హైకోర్టు జడ్జిని వేశారు. వారు వారి ఫయిండింగ్స్ ఇచ్చారు. అందులో లాస్ట్ పేరాలో The total houses gutted were 85. The Committee conclusively found that there is no satisfactory evidence to establish the individuals responsible for the arson, inflicting injuries and outraging the modesty of women on that day. అంటే పదిరికుప్పంలో, పుత్తూరు తాలుకాలో 5-1-83లో పీత్తూరు జిల్లా నగరి నియోజకవర్గంలో జరిగిన ఈ కేసులో జుడీషియల్ యాక్షన్ ఏమీ తేలలేదు. రెస్పాన్సిబిలిటీ ఎవరిమీదా ఫిక్స్‌కాలేదు. కేసు నడుస్తూనే ఉంది. 17-7-85లో కారంచేడులో దారుణంగా హరిజనులను పెంటాడిన సంఘటన తెలుసు. దానిమీద ఫయిండింగ్స్ ఆఫ్ దేశాయ్ రిటయిర్డ్ జడ్జి డెసిషన్ ఇచ్చారు. ఏమంటే Finally, the Commission concluded that it is not possible to ascertain the names and number of persons responsible for the attack on Madigas and their properties. కారంచేడులో కూడా ఎవరూ సాక్ష్యము ఇవ్వడానికి ముందుకు రాలేదు. అందువల్ల సిస్సహాయులుగా ఉన్నామని జడ్జి చెప్పారు. నీరుకొండలో 15-7-87లో జరిగిన సంఘటన. ఈ సంఘటనలో హౌస్ కమిటీని వేశారు. ఆ కమిటీ రిపోర్టులో There is no evidence to determine whether it was an accident or a deliberate act of persons. చివరిగా ఉదాహరణకు గుడివాడ గ్రామంలో జరిగిన సంఘటనపై అసెంబ్లీలో హౌస్ కమిటీని వేశారు. దోషులు నిర్ధారింపబడలేదు. ఈ విధంగా హౌస్ కమిటీలను వేసినా, పోలీసువారికి రిపోర్టు ఇచ్చినా ఇంతవరకు ఏమి చర్యలు తీసుకోలేదు. హరిజనుల మీద హత్యాచారాలకు సంబంధించి, 1956 విశాలాంధ్ర అయిన తరువాత 1990 వరకు ఎన్నోసార్లు చర్చించాము ఎన్నిసార్లు చర్చించామంటే 56 సార్లు చర్చించాము. అన్ని జిల్లాలు కవర్ అయ్యాయి. ప్రతి జిల్లాలో హరిజనుల మీద హత్యాచారాలు జరిగినట్లు అసెంబ్లీలో చర్చించాము. అయినా ఎలాంటి చర్యలు గైకొనలేదు. హరిజనులలో ఈనాడు - రాష్ట్ర ప్రభుత్వాలు ఎవరిన్నైనా, ఏ కులాలకు చెందినవారయినా, మీరు మాకు రక్షణ కల్పించే పరిస్థితిలో లేరనేది వారు చెబుతూ వచ్చారు. ముఖ్యమంత్రిగారు కొందరగా లక్ష రూపాయలు మంజూరు చేయడం, కొన్ని చర్చలు జరగడం నాకు సంతోషదాయకంగా ఉన్నాయి. నేను ఎప్రిసియేట్ చేస్తున్నాను. లా అండ్ ఆర్డర్ ఫెయిల్ అయింది. పూర్తిగా ఫెయిల్ అయినప్పటికీ, కేంద్రము హరిజనులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. వారిలో నమ్మకం కలిగించాలంటే, సుప్రీంకోర్టులో ఒక జడ్జిమెంటులో స్పష్టంగా చెప్పడం జరిగింది. హరిజనులకు న్యాయం చేకూర్చాలంటే పరిపాలనా వ్యవహారములో వాళ్లను

భాగస్వాములుగా చేయండి· కేవలం హ్యూన్ పోస్టులలోనో, స్కావెంజర్ పోస్టులలోనే వీరిని చాలదు· భారత రాజ్యాంగములో, వాళ్లు అధికారంలోకి వచ్చే అవకాశాన్ని కల్పించాలని చెప్పడం జరిగింది· ఈనాడు ముఖ్యమంత్రిగారితో చెబుతున్నాను· ఉద్యోగాలలో రూలాఫ్ రిజర్వేషన్ పాటించడంలేదు· అందువల్ల ఐ·ఏ ఎస్·, ఐ పి·ఎస్ అధికారులుగా హరిజనులు రాలేకపోతున్నారు· క్లాస్ వన్, క్లాస్ టు ఆఫీసర్లు నామమాత్రంగా ఉన్నారు 1·2
ఇపుడు ప్రత్యేకంగా ఒక విషయం ఆలోచించవలసి ఉంది హరిజనులమీద అత్యాచారాలు మ
జరిగినట్లు మాకు నమ్మకం లేదని కొందరు చెబుతున్నారు· జనార్ధనరెడ్డిగారు, చెన్నారెడ్డిగారు, ఎన్·టి·ఆర్· మంత్రిమండలిలో ఎస్·సి·లకు మంత్రిపదవులు ఏ నిష్పత్తిలో యిచ్చారు?

శ్రీమతి కె·ప్రతిభాభారతి(ఎచ్చెర్ల):–మా ప్రభుత్వం మంత్రివర్గంలో ఎన్·టి ఆర్·గారు మహేంద్రనాథ్‌గారికి ముఖ్యమైన పోర్ట్‌ఫోలియో రెవెన్యూ శాఖను యిచ్చారు కదా?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ఆ విధంగా మహేంద్రనాథ్‌గారికి ముఖ్యమైన పోర్ట్ ఫోలియోను యిచ్చినందుకు మహేంద్రనాథ్‌గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను· కాని ప్రతిభాభారతిగారు అంతటితోనే తృప్తి పడుతున్నారా? ఇంకా హరిజనులకు మంత్రివర్గంలో ఎక్కువమందికి స్థానం కల్పించవలసిన అవసరంలేదంటారా? ఇపుడు కోనేరు రంగారావుగారు మాట్లాడుతూ హరిజనులకు, గిరిజనులకు కూడా అగ్రకులాలవారికంటే ఎక్కువ ప్రాధాన్యత యిచ్చినట్లు చెబుతున్నారు· వాల్మీకి, అరుంధతి వంటి వారు తమ ఎస్·సి·లలో అగ్రగామిగా ఉన్నారని చెప్పుకుంటున్నారు· కాని ఎస్·సి·లు కాకుండా రాష్ట్రంలో చాలామంది వెనుకబడి ఉన్నారని మనవి చేస్తున్నాను· కాని యీ రాష్ట్రంలో యీ రూలు ఆఫ్ రిజర్వేషన్ గురించి ఎన్నో చేస్తున్నామంటున్నారు· మన శాసనసభనుంచి ఎస్·సి·, ఎస్·టి·, బి·సి కమిటీలు ఉన్నాయి· కాని రాష్ట్రంలో ఏ శాఖలో కూడా ఏ ఆఫీసరూ కూడా సరిగా రిజర్వేషన్‌కు సంబంధించిన రోష్టర్‌ను మెన్‌టెన్ చేయడంలేదు· ఇపుడు హరిజనులకు కేటాయించిన సీట్లు, రిజర్వు చేయబడిన కోటాలో ఉద్యోగాలు భర్తీ చేయకపోయినపుడు దోషులైన ఆఫీసర్లను శిక్షించడానికి ఎక్కడా సర్వీసులలో శిక్షాస్మృతి చట్టము లేదు· ఆ విధమైన చట్టము కనుక ముందుగా మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు చొరవచేసి తీసుకువచ్చి యిక్కడ శాసనసభలో చట్టము చేస్తే అన్ని రాష్ట్రములకంటే కూడా మనం ముందునడిచి మిగతా రాష్ట్రాలకు మార్గదర్శకులము అవుతాము· మన రాష్ట్రంలో ఈ ఎస్·సి·లు అయితేనేమీ ఎస్·టి·లు అయితేనేమీ రాష్ట్ర జనాభాలో 70 శాతం మంది ఉన్నారు· రూరల్ ఎంప్లాయిమెంటు పటిష్టము చేసే నిమిత్తము రాష్ట్రములో అనేక స్కీములు చేబడతామని అన్నారు· దీని విషయంలో యిక్కడ కమ్యూనిష్టు సభ్యులు రామయ్యగారు, మేము కూడా అనధికార బిల్లులను ప్రవేశపెట్టినా అవి చర్చకు రావడములేదు· ఈ రూలు ఆఫ్ రిజర్వేషన్ పాటించేందుకు, అత్యాచారాలు జరగకుండా చూసేందుకు రాష్ట్రంలో ఒక చట్టాన్ని ముఖ్యమంత్రిగారు వెంటనే పాస్ చేయించాలని మనవి చేస్తున్నాను తరువాత కారంచేడులో జరిగిన వేరొక వోట యీ హరిజనుల మీద అత్యాచారాలు జరుగుతున్నపుడు దానిని రాజకీయ పార్టీలవారు వారి స్వప్రయోజనాలకోసము ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు అందువల్ల ప్రతి పక్షములవారిలో, అన్ని వర్గాల ప్రజలతో ఒక సెల్‌ను ప్రతి పట్టణములోనూ మండలములోనూ

ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇటువంటి సెల్‌లు జిల్లాలవారీగా పెట్టండి. దానికి అధ్యక్షుడుగా ఎస్.సి. కులమునుండి తీసుకుంటే మంచిది. ఈ విధంగా అధికారులతోనూ, అనధికారులతోనూ కూడా ఒక ప్రత్యేక సెల్స్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఇపుడు చుండూరులో ముఖ్యమంత్రిగారిమీద జరిగిన సంఘటనలలో ఒక ఎంక్వయిరీని వేయిస్తే ఎస్.సి.లను చైర్మన్‌గా దానికి వేసినపుడు యీ విధంగా అత్యాచారాలు జరిగినపుడు వారే డిస్మెడ్ చేస్తారని మనవి చేస్తున్నాను. వారికి ప్రభుత్వం మీద నమ్మకం కలుగుతుంది. ఇపుడు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం విషయంలో నిర్మాణాత్మక మైన పద్ధతిలో దానిని యిచ్చి 50,000 రూపాయలు కాని, లక్ష రూపాయలు గాని ప్రకటించినపుడు ఆ డబ్బు వెంటనే బాధితులకు అందేలా ముఖ్యమంత్రిగారు. చూస్తేనే ఎస్.సి.లకు గాని ఎస్.టి.లకు గాని యితర కులములవారికి గాని నమ్మకం కలుగుతుంది. ఇటువంటి నిర్మాణాత్మకమైన సూచనలు యీ ప్రతిపక్షాలవారు యిచ్చినపుడు ఎవరూ వాటి గురించి ఆలోచించడంలేదు. ఇపుడు చిన్న పిల్లలమధ్య కూడా యీ మత కలహాలు, అత్యాచారాలు విషయంలో ద్వేషభావాలు కలుగజేస్తే ఏ విధంగా యీ జాతి పురోగమిస్తుంది? అందువల్ల అన్ని కులాలకు సంబంధించిన పిల్లల వరుస పంక్తిని కూర్చొని తరతమ బేధాలు లేకుండా భోజనాలు చేసినపుడు యీ వర్ణభేధాలు, కుల, మత భేదాలు సమసిపోతాయని మనవిచేస్తున్నాను. అందువల్ల నేను ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా కోరేది ఏమిటంటే మరల మధ్యాహ్న భోజన పథకాన్ని యీ రాష్ట్రంలో పునరుద్ధరించవలసిందిగా కోరుతున్నాను. తరువాత యీ హరిజనులమీద అత్యాచారాలు జరుగుతున్నపుడు పోలీసువారు వైఫల్యం, అధికారుల వైఫల్యం విషయం యిక్కడ అందరికీ తెలిసిందే. ఈనాడు రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం విఫలం అయింది. ఈ పోలీసుశాఖ అంతాకూడా జిల్లాలలో స్వయం నిర్ణయాధికారాలు లేకుండా హైదరాబాదు నుంచి ఆర్డర్లకోసం చూస్తున్నారు. జిల్లాలలో అధికారులు వారి స్వంత జ్ఞానాన్ని ఏమాత్రం ఉపయోగించడంలేదు. ఆ విధంగా బాధ్యతా రహితంగా ప్రవర్తించిన పోలీసు అధికారులను రెవిన్యూ అధికారులను యీ ప్రభుత్వం వెంటనే శిక్షించాలని కోరుతున్నాను. అవసరమైతే వారిని సస్పెండు చేయడానికి కూడా వెనుకాడకూడదని మనవిచేస్తున్నాను. ఇపుడు చుండూరులో మృతదేహాలను ఖననం చేసారు. వారు ప్రత్యేకమైన స్థలాలలో ఎస్.పి. కలెక్టరు ఆజ్ఞలను కూడా పాటించకుండా శవాలను గ్రామంలోని నడిబొడ్డులో ఖననం చేసారు. అంతేకాకుండా అక్కడ కొందరు కలిసి ప్రత్యేకంగా పోయినవారి స్మారకాలను కూడా పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇ

సంఘటనలను ఆసరాగా తీసుకొని మతకలహాలు ఆయా ప్రాంతాలలో సృష్టించడానికి ఆ విధంగా కొన్ని రాజకీయ పార్టీలవారు కొన్ని వర్గాలవారు వారి స్వప్రయోజనాలను సాధించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇపుడు మల్లారెడ్డిగారు అనే ఆయన చనిపోయినపుడు వారి స్మారకం పెట్టడానికి అక్కడ ఒక వర్గంవారు ప్రయత్నం చేస్తున్నారు. అటువంటి పరిస్థితులలో ఆ ప్రాంతాలలో కమ్యూనల్ టెన్షన్స్ లేకుండా యీ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అంతేకాకుండా యీ ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధవహించి రూరల్ ఎంప్లాయిమెంటు గ్యారంటీ స్కీములను అమలు చేయడంలోనూ, రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ ఉద్యోగాలలో, కాలేజీలలోని సీట్లలో తగు నిష్పత్తులలో సీట్లు కేటాయింపులోనూ ప్రత్యేకమైన శ్రద్ధవహించాలని కోరుతున్నాను. అంతే కాకుండా యిక్కడ జరిగిన అత్యాచారాల మీద న్యాయ విచారణ కొరకు వెంటనే ఒక సెల్‌ను ప్రభుత్వం ఎస్.సి.లను ఛైర్మన్‌గా పెడుతూ ఏర్పాటు చేయాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:– మీరు మాట్లాడండి.

శ్రీ జి.వి. శేషు (సంతనూతలపాడు):– అధ్యక్షా, దగ్గుబేసి ఎక్కువ సేపు క[illegible] పట్టదు ఇది....

(ఇంటరప్షన్స్)

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

మిష్టర్ స్పీకర్:– అందరూ కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు:– గతములో కూడా ప్రెసిడెంట్ ఉంది. ఒకసారి ఇనీషియేట్ అయ్యాక పాలకపక్షం వారు మాట్లాడక ఫ్లోర్ లీడర్స్‌కి ఇవ్వకుండా ఇప్పటికే నలుగురు మాట్లాడారు. ఇక ఎప్పుడు ఫ్లోర్ లీడర్స్ మాట్లాడతారు? ముందు ఫ్లోర్ లీడర్స్‌కి అవకాశం ఇవ్వండి.

Mr. Speaker:- Let me tell one thing. Please take your seats. You hear my own feelings also. First you assume your seats. I will give opportunity to him also. Nothing will happen in the meantime.

శ్రీ జి.వి. శేషు:- నేను రెండు నిముషాలు మాత్రమే మాట్లాడతాను. ఎక్కువ సేపు మాట్లాడను.

Mr. Speaker:- Please resume your seats. మీరు కూర్చోండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఈ రాజకీయ పార్టీలు తమ తమ అభిప్రాయాలు వ్యక్తంచేసే అవకాశం ఉంది. మొదట వారికి అవకాశం కల్పించాలి. ఒకరు అటు ఒకరు ఇటు అంటే ఇది ఏమైనా పోటీయా? ఒకరికొకరికి పోటీ పెడుతున్నామా? అది కాదు, ఈ సంఘటనపట్ల మా పార్టీ అభిప్రాయం ఏమిటో చెప్పాలి కదా? అటు ఒకరు ఇటు ఒకరు అంటే ఈ సాంప్రదాయం మంచిది కాదు. ఇలాంటి సందర్భాలు ఇంతవరకు లేవు.

Mr. Speaker:- Let me tell one thing. If you want I should not give you.

శ్రీ సి. నర్సిరెడ్డి:- నన్ను కూర్చోమంటారా?

మిష్టర్ స్పీకర్:- కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు:- గత శాసనసభలో కూడా మీరు ఉన్నారు. ముందు ఫ్లోర్ లీడర్స్‌కి ఇచ్చారు.

మిష్టర్ స్పీకర్:- మండూరులో జరిగిన అత్యాచారాలు గురించి అందరూ తమ ఫీలింగ్స్ చెప్పే దానికి అటు ఇటు ఎక్కువ టైమ్‌కావాలి అంటే అది అర్ధగంటపోయి, గంట పోయి, రెండు గంటలు పోయి ఇంకా ఒక గంట ఎక్కువ అయినా అందరికీ అవకాశం ఇద్దాము అనుకున్నాము. దీనికి నార్మ్స్ ప్రకారం అంటే మనము టైములోనే ఫిక్స్

వేసుకొని పూర్తి చేయాలి. అందుకని ఒకసారి వారికి ఇచ్చినా, మీకు ఇచ్చినా అభ్యంతరం పెట్టకండి. ఇది ప్రజల సమస్య. మనమందరం రిప్రజెంట్ చేస్తున్నాము. మనం మజ్లిస్ సోదరులు నమాజుకి పోతాము మాకు తొందరగా ఇమ్మన్నారు. అందరు అడ్జెస్ట్ చేసుకొని పోదాము. రెండు, రెండున్నర, ఇంకా ఎక్కువ అయినా ఛాన్స్ ఇచ్చి కంటిన్యూ చేద్దాము. I will give you the opportunity. Mr. Seshu, please complete your speech within two minutes.

శ్రీ కె. విద్యాధరరావు:– గతములో కూడా మీరు మూశారు. ఇప్పటికే పాలక పక్షం నుంచి అయిదుగురు మాట్లాడారు.

శ్రీ సి. నర్శిరెడ్డి:– వారికి అవకాశం ఇవ్వవద్దన్నది మా ఉద్దేశం కాదు. ఎవరికి ఎప్పుడు అవకాశం అన్నది చాలా ముఖ్యం.

మిస్టర్ స్పీకర్:– అదే డెసిషన్ తీసుకుంటాను. మూడు నిముషాలు వారికి ఇస్తాను. తరువాత నార్మ్స్‌కి వద్దాము.

శ్రీ కె. విద్యాధరరావు:– మాకు ఒక్కరికే ఇస్తారా?

శ్రీ జి.వి. శేషు:– వారందరూ మాట్లాడారు. విద్యాధరరావుగారు మాట్లాడారు. సుబ్బయ్యగారు మాట్లాడారు; విద్యాసాగరరావుగారు మాట్లాడారు.

శ్రీ కె. విద్యాధరరావు:– 180 మంది ఉన్నారని నలుగురికి ఇచ్చారు. మేము 74 మంది ఉన్నాము. మాకు ఒక్కరికే ఇచ్చారు. నేషనల్ పార్టీస్ వారు వారి ఒపీనియన్ చెప్పలేదు. పాలక పక్షం యొక్క ఒపీనియన్‌కే ప్రభుత్వము స్పందిస్తుంది. మళ్ళా పదే పదే వారికి ఇవ్వడం ఏమిటి?

మిస్టర్ స్పీకర్:– అవసరం లేదు.

శ్రీ జి.వి. శేషు:– ఇది హరిజనులకు సంబంధించిన సమస్య.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:– మీరు ఏ దామాషాలో పాకిక్ ఇచ్చారో అలాగే మా సభ్యులకి కూడా ఇవ్వండి.

శ్రీ జి.వి శేషు:– అన్ని కులాల వారు మాట్లాడారు, ఖండించారు.

శ్రీ కె విద్యాధరరావు:– ఒక మహిళ పేరు ఇస్తే ఇంతవరకు అవకాశం ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్:– అవకాశం వస్తుంది. మీరు రెండు నిముషాలు మాట్లాడండి.

ఎ జి.వి. శేషు:– చుండూరులో ఈ నెల 6వ తారీఖున జరిగినటువంటి దారుణ మారణకాండను, అది నరరూప రాక్షసులు చేసేటటువంటి చర్య, సామాన్య మానవులు చేసేటటువంటిది కాదు, హృదయం లేనటువంటి వారు చేసేటటువంటి చర్య అని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. అయితే ఇక్కడ ఆంధ్రరాష్ట్రం మొత్తం మీద కూడా దళితులు అంతా కూడా ఒకటే ప్రశ్న వేసుకుంటున్నారు. అసెంబ్లీలో చాలామంది మాట్లాడారు, చాలామంది ఖండించారు, వారందరికి కూడా నా హృదయపూర్వక నమస్కారాలు తెలియపరుస్తున్నాను. కాని దళితులు అంతా వేసుకొనే ప్రశ్న ఏమిటంటే పదిరికుప్పం, నీరుకొండ, కారంచేడు, ఇవన్నీ సంఘటనలు జరుగుతూ ఉన్నాయి, ఇప్పుడు చుండూరులో జరిగింది. ఈ సంఘటనలు అన్నిటిని కూడా ఒకసారి పరిశీలించినట్లయితే ఏ ఒక్కరికి కూడా శిక్ష పడినటువంటి సందర్భాలు కానరావడం లేదు కాబట్టి ఈ చుండూరు వ్యవహారములో కూడాను ఈ మారణకాండకు కారకులైనటువంటి వారి మీద చర్య తీసుకోకపోతే యావత్తు ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నటువంటి దళితులు అంతా కూడా ఒక చోట చేరి, శాసన సభ్యులే కాదు, కేవలం శాసనసభ్యులే చేరినంత మాత్రాన, మరి మిగతా వారందరూ కూడా మరింత మాట్లాడిన తరువాత దీనిమీదనే వారికి న్యాయం జరుగుతుందనేటటువంటి నమ్మకం కూడా లేకుండా పోయింది అంటే వెనక జరిగినటువంటి వాటి మీద ఫలితాలు రాకపోవడమే దీనికి కారణమని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ఇదే కారంచేడులో జరిగింది. అక్కడ ఈ సంఘటన చేసినటువంటి వారు, ఈ మారణకాండ చేసిన వారు ఒక కులం వారు అని కాని చుండూరులో జరిగినటువంటి దానికి మరొక కులం వారు కారణం అనేటటువంటి దాని మీద మేము చర్చించుకోవడం లేదు. మేము చర్చించుకొనేటటువంటి విషయం ఒక్కటే. దీనిని ఫ్యూచర్‌లో జరగకుండా ఏవిధంగా నిలుపుదల చేయగలుగుతాము అనేటటువంటిది ఉంది. దానికి నేను ఒక్కటే చెపుతాను. ఈ శాసనసభలో మేము ఏమైపోయినా ఫరవాలేదు. నేను పేపర్ ప్రకటన చేసి ఉన్నాను. ఇది కూలంకషంగా విచారణ చేసి చుండూరు సంఘటన మీద దోషులను శిక్షించకపోయినట్లయితే ఏ పార్టీలో ఉన్నటువంటి శాసనసభ్యులు అయినా సరే ఉద్యమం చేయడానికి కూడా వెనుకాడబోమని న్యాయం చేయకపోతేనని ఈ సభలో వక్కాణించి చెపుతున్నాను. అయితే మేము అడిగేటటువంటి ప్రశ్నలు, మేము అడిగేటటువంటి కోర్కెలు చాలా చిన్నచిన్న కోర్కెలు కొన్ని ఉన్నాయి. కొంచెము ప్రభుత్వానికి కష్టతరమైనటువంటివి అయినప్పటికీ కూడా ఖచ్చితముగా చర్య తీసుకోకపోతే, ఈ సంఘటనలు పునరావృతం అయ్యేటటువంటి ప్రమాదం ఉంది కాబట్టి కొన్ని కష్టతరమైనవి అయినా కూడా చర్యలు తీసుకోవలసిన అవశ్యకత ఉందని తమ ద్వారా ఈ సభకు విజ్ఞప్తి చేస్తున్నాను. మొట్టమొదట 302 సెక్షన్ క్రింద తప్పనిసరిగా సి.ఐ సాయిబాబాను, తరువాత అక్కడ ఉన్నటువంటి వేమూరు ఎస్ ఐ ను, వీరిచ్చారిని, ఈ దుర్ఘటనకు

కారకుల్నెనటువంటి వీరిద్దరిని తప్పకుండా ఎరెస్టుచేసి తీరాలనేటటువంటిది నేను ఈ 1·40 సభలో విజ్ఞప్తి చేస్తున్నాను· ఇక ఇంకొ చిన్న విషయం· ఈ దళితులకు అందజేయవలసిన మ సహాయం గురించి కొంతమంది శాసన సభ్యులం మొన్ననే ఒక మెమోరెండంలాటిది తయారు చేసి ముఖ్యమంత్రిగారికి ఇవ్వడం జరిగింది· దాని గురించి వారు ఇప్పుడు సమాధానం చెప్పవచ్చు· ఏది ఏమ్నెనాసరే వారికి న్యాయం చేయాలంటే తప్పనిసరిగా మండూరులోనే సెషన్ కోర్టును ఏర్పాటుచేయాలన్నది మరొక డిమాండ్· 700 ఎకరాల భూమినీ ప్రభుత్వమే కొనుగోలు చేసి వారికి ఇవ్వాలి, వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలి· వివరిగా నేను మనవి చేసేది ఒక్కటే· అదేమిటంటే ఇప్పుడుగనుక రిజల్ట్ రాకపోతే మాత్రం తప్పనిసరిగా శాసనసభ్యులు మా శాసన సభ్యత్వానికి రాజీనామాచేయడానికి వెనుకాడం· అందువల్ల తప్పనిసరిగా వారికి న్యాయం జరగాలని చెపుతూ వివరిగా నేను చెప్పదలచుకొన్నది ఏమిటంటే ఎక్కడ్నెతే హరిజన వాడలో హరిజనులపై అఘాయిత్యాలు జరుగుతున్నాయంటే అందుకు కారణం పోలీసు డిపార్ట్మెంట్ మాత్రమే· వేరే ఏ డిపార్ట్మెంట్లోన్నెనా సరే అవనీతి ఉంటే దాని ప్రభావం ప్రత్యక్షంగా దళితులపైపడి వారు హింసకు గురయ్యే పరిస్థితి వుండదు కాని పోలీసు డిపార్ట్మెంట్లో అవినీతి ఉంటే మాత్రం తప్పనిసరిగా దళితులు హింసకు గురయ్యే ప్రమాదం ఉంది· ఈ విషయాన్ని గుర్తించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను· అందువల్ల పోలీస్ డిపార్ట్మెంట్ను మొత్తంగా క్షాళన చేసి – ఈ సంఘటనకు బాధ్యుల్నెన పోలీసు అధికారులు ఏ·ఎస్·పి· ర్యాంకులో ఉన్నాసరే, వారు ఎంత ఉన్నతాధికారుల్నెనా ప్రభుత్వం వారిపై కేసులుపెడితే దళితులమంతా ముందుకువచ్చి సహాయపడతామని మనవి చేస్తున్నాను· ఇక మండూరులో ఈ సంఘటన జరగడమే కాకుండా చలకుర్తిలో ఒక హరిజన మహిళను వివస్త్రానుచేసి వీధుల్లో తిప్పిన సంఘటనలో దోషుల్నెనవారిని కూడా శిక్షించాలని కోరుతున్నాను· ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని మండూరులోని బాధితులకు లక్ష రూపాయల చొప్పున సహాయం చేయడం సంతోషించవలసిన విషయం· వారు గనక ఆ డబ్బును తీసుకోకపోతే ఆ డబ్బును బ్యాంకులో డిపాజిట్చేయాలని కూడా మేమే కోరుతున్నాము· బాధితులకు న్యాయం చేయాలి, న్యాయం చేయాలని కోరుతున్నాను, వారికి న్యాయం చేయకపోతే మేమందరం ఉద్యమం లేవదీస్తామని చెపుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవుతీసుకొంటున్నాను·

శ్రీమతి కె· ప్రతిభాభారతి:– అధ్యక్షా, గుంటూరు జిల్లా వేమూరు నియోజక వర్గంలోని మండూరు గ్రామంలో 6-8-91 వ తేదీన జరిగిన మారణకాండ ఇక్కడ అందరికీ తెలిసిందే· ఆ గ్రామంలో కానివ్వండి, ఆ చుట్టుముట్టు గ్రామాలలో కానివ్వండి పెద్ద మనుషులుగా చెలామణి అవుతున్న సాంబిరెడ్డిగారు, కోటిరెడ్డిగారు, సుబ్బారెడ్డిగారు, మోహన్రెడ్డిగారు,– మరి కొంతమంది అధ్వర్యంలో ఆ రోజు దాడి జరిగిన సంగతి కూడా తెలియజేస్తున్నాను· ఇది కేవలం వారొకరే చేసింది కాదు, అంతకుపూర్వం జరిగిన సంఘటనల కారణం చేత అక్కడ పోలీసువారు ఉన్నారు ఒక సి·ఐ , ఎనిమిది మంది ఎస్·ఐ·లు, 40 మంది కానిస్టేబుల్స్– మొత్తం 60 మంది పెనిలుకు పోలీసులు వుంటుండగానే వారూ, వీరూ కలిసి లాలూచీపడి ఈ హత్యలు చేశారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను· అన్ని పార్టీలకు చెందినవారూ దీనిని ఖండించారు పెద్దలు, గౌరవనీయులు, ఇదివరకు

మంత్రిగా చేసిన కోనేరు రంగారావుగారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలకు నాంది కారంచేడు అని అన్నారు. బహుశా వారు మరిచిపోయి ఉండవచ్చు, మొన్న జరిగిన సంఘటన కారంచేడు నుంచి ప్రారంభమైంది కాదు, అది కంచికచెర్లనుంచి ప్రారంభమైంది. కంచికచెర్ల, పదిరికుప్పం, కారంచేడు, నీరుకొండ, బడాయిగడ్డ, నగరి పులివెందుల, రాజుపాలెం, యద్దనపూడి నుంచి వచ్చింది.

('అహా, అహా' అని అధికార పక్ష సభ్యులనుంచి కేకలు)

ఇదేదో వెక్కిరించే విషయంగా మీరు అనుకొంటున్నారు. మీరు ఇంకా మా శాసన సభ్యులను అమానుషంగానే ట్రీట్ చేస్తున్నారు. అక్కడ మీవాళ్లంతా కలిసి మా సోదరులను హత్య చేస్తే ఇక్కడ ఈ రోజు మమ్మల్ని వెక్కిరించి, మా మనసుకు తూట్లు పొడిచి, మానసికంగా మమ్మలను చంపుతున్నారని కూడా ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

('షేమ్, షేమ్' అని తెలుగుదేశం సభ్యుల నుంచి కేకలు)

ఇది చాలా విచారకరమైన విషయం. ఒక మహిళా సభ్యురాలు మాట్లాడుతోంటే ఈ విధంగా 'అహా, ఓహో' అనడం మంచి పద్ధతి కాదని కూడా తెలియజేస్తున్నాను. ఇక ఈనాడు అక్కడ ఇంత ధారణమైన సంఘటన జరిగితే వారేదో కారంచేడు అనడం మంచిది కాదని తెలియజేస్తున్నాను. ఈరోజు 20 మందిని అమానుషంగా హత్య చేయడం జరిగింది. ఆ సంఘటన జరిగిన తరువాత ముఖ్యమంత్రిగారు అక్కడికి ఎప్పుడు వెళ్లారు? సంఘటన జరిగిన 24 గంటల తరువాత సంఘటన గురించి బయటి ప్రపంచానికి తెలిస్తే అక్కడి కలక్టరుగారికి తెలియదు, మిగతా అఫిషియల్స్‌కు తెలియదు, ప్రభుత్వానికి ఎప్పుడు తెలిసిందో నాకు తెలియదుకాని వారు మూడు రోజుల తరువాత ఆ గ్రామాన్ని సందర్శించడం జరిగింది. మా వాళ్లను ఫలానా, ఫలానా వాళ్లు అమానుషంగా చంపివేశారు, భేట్ చేసి చంపడం జరిగిందని అక్కడివారు ముఖ్యమంత్రిగారికి చెప్పారు. హరిజనవాడలో అయితే హరిజనులంతా అక్కడేవుంటారు, వేరే చోట దాడిచేస్తే ఆగ్ర కులాలవారికి ఇబ్బంది కలుగుతోంది, వారికి ఏమీ కాకూడదు, కేవలం హరిజనులు మాత్రమే చాలన్న ఉద్దేశంతో అలా దాడిచేశారు. పోలీసుయొక్క సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. శవాలు కూడా దొరక్కుండా డ్రెయిన్‌లో వేశారు. ఇంతకుముందు చెప్పారు ఎవిడెన్స్ లేదని. ఇలా చేసి ఎవిడెన్స్ కూడా దొరక్కుండా చేశారని అక్కడి హరిజనులంతా ఎలుగెత్తి ముఖ్యమంత్రి గారికి చెప్పారు, అక్కడికి వెళ్లిన ప్రతి ఒక్కరికీ చెప్పారు. యూనియన్ మినిష్టర్ వెంకటస్వామిగారు అక్కడికి వెళ్లారు. వారు డి.జి.పి. మీద చర్య తీసుకొమ్మని చెప్పారు. డి.జి.పి. మీద ఎందుకు చర్య తీసుకోవాలి? అసలు ప్రభుత్వం మీదే చర్య తీసుకోవాలి. అసలు ఈ బాధ్యత ప్రభుత్వానిదే అని వారి పార్టీకి చెందిన రాజశేఖర్‌రెడ్డిగారే చెప్పారు. అదేవిధంగా హనుమంతరావుగారు కూడా చెప్పారు. ఇందాక హనుమంతరావుగారు ఇక్కడే ఉన్నారు, వారు బహుశా ఇప్పుడే బయటకు వెళ్లినట్టున్నారు. వారుకాని, యూనియన్ మినిస్టర్ అయిన కమలకుమారిగారుకాని, మీనాకుమారిగారుకాని, అక్కడకు వెళ్లిన ప్రతి

ఒక్కరుకూడా చెప్పారు ఇది ప్రభుత్వంయొక్క ఫెయిల్యూర్ వల్ల జరిగిందని. ఇది వారి పార్టీకి చెందినవారే చెప్పారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దీనికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలి. ఇంతకుముందు మాట్లాడిన శేషుగారు కూడా వారి ఆవేదనను వ్యక్తంచేస్తూ ఈ విషయంలో ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని చెప్పిన విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. హరిజనులను కులంపేరిట హోం మినిష్టరుగారు ఇక్కడి లాబీలో తిట్టారని వారి పార్టీకి చెందిన హరిజన శాసనసభ్యులే నిన్న ముఖ్యమంత్రిగారికి రిపోర్టు చేసిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

(షేమ్, షేమ్ అని తెలుగుదేశం సభ్యులనుంచి నినాదం)

ఇకపోతే మేమంతా ఎంతో అభిమానించే వ్యక్తి, ఎంతో సౌమ్యులు, ఏన్నో మంచి పనులు చేసి అనేకమందిని అన్ని విధాలుగా ఆదుకొనే మా కులానికి చెందిన ఐ.ఏ.ఎస్. అధికారుపై, ముఖ్యమంత్రిగారి వద్ద సెక్రెటరీగా వున్నటువంటి మాధవరావుగారిపై ఒక కాంట్రాక్టరు చేయిచేసుకొంటే ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటని అడుగుతున్నాను.

(షేమ్, షేమ్ అని తెలుగుదేశం సభ్యులనుంచి నినాదం)

ఇలాంటివి ఎక్కడైనా జరిగాయా? ఈ సంఘటనలు కనీవినీ ఎరుగనివి అని మనవిచేస్తున్నాను బి.జె.పి.కి చెందిన గౌరవ సభ్యుడు విద్యాసాగర్‌రావుగారు మాట్లాడుతూ హరిజన సభ్యులకు మంత్రి పదవులు ఇస్తే న్యాయం జరుగుతుందని అన్నారు. నా దగ్గర లిస్టు ఉంది. నేను చెపుతాను, తమరు ఓపికతో వినండి. 1983లో క్యాబినేట్‌లో 15 మెంబర్స్ ఉన్నాము, హరిజనులకు రిజర్వేషన్ ప్రకారం 14 పర్సెంటు రావాలి. 13.3. పర్సెంటు షెడ్యూలు కులాల వారికి ఇచ్చాము. వెనుకబడిన తరగతుల వారికి 20 పర్సెంటు ఇచ్చాము. అలాగే, 1986లో మాసుకుంటే, 27 మంది మంత్రుల్లో 11.11 పర్సెంటు షెడ్యూలు కులాలవారికి ఇస్తే, 29.62 శాతం బిసి వారికి ఇచ్చాము; 1987లో చూస్తే, 12.12 షెడ్యూలు కులాలవారికి 27.27 శాతం బి.సి. వారికి ఇచ్చాము. 1989లో 29 మంత్రులకు 17.2 శాతం షెడ్యూలు కులాలవారికి, 20.68 శాతం బిసి వారికి ఇచ్చాము. తరువాత మీరు ఏమి చేశారు?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– సంబంధం ఉందా అధ్యక్షా .....

(ఇంటరప్షన్స్)

శ్రీమతి కె. ప్రతిభా భారతి.– ఇక్కడ కూడా వివక్షతే. చెన్నారెడ్డిగారి క్యాబినెట్‌లో 19 మంది మంత్రులు ఉంటే హరిజనులు 10 శాతం, బిసిలు కేవలం 15 శాతం మాత్రమే ఉంది. 1990లో 26 మంత్రులు ఉంటే, అందులో 17.69 షెడ్యూలు కులాలవారు ఉంటే, కేవలం 19 శాతం మాత్రమే బిసిల వారికి ఇచ్చారు. అట్లాగే, ప్రస్తుతం ఉన్న క్యాబినెట్‌లో

17 మంత్రులు ఉన్నప్పుడు 11.7 శాతం హరిజనులు, 27.76 శాతం బీసీలుకు ఇచ్చారు. కదే విధంగా, మొన్న జరిగిన ఎక్స్‌పాన్షన్‌లో కూడా 7.89 హరిజనులు, 13.15 బీసీ వారు ఉన్నారు హరిజనులు, వెనుకబడిన తరగతుల వారికి చెందిన మంత్రులు ఉంటే కనీసం పరిసాలనలో భాగస్వామ్యం కల్పిస్తే, వారికి ఎక్కువగా పోర్ట్‌ఫోలియోలు ఇస్తే వీరిపై దాడులను, కష్టాలను అరికట్టవచ్చు. ఆ రోజు రెచ్చిపోయి ఎందుకు చేశారంటే, 60 మంది పోలీసులు ఉండగా, రెచ్చిపోయి చేయడానికి కారణాలు ఏమిటంటే, ముఖ్య మంత్రిగారు మావారు, హోం మినిష్టరుగారు మావారు అనేరకంగా ఉంది. కాబట్టి, ఏమి చేసినా చెల్లుతుందనే ఉద్దేశ్యంతో ఆ విధంగా ఎటాక్ చేశారని ఈ సందర్భంగా తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియచేస్తున్నాను. అందుకని, హరిజనులకు, వెనుకబడిన తరగతులవారికి ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పి తెలియచేస్తున్నాను. అసలు యీ సంఘటన జరగడానికి కారణం ఏమిటంటె, హరిజనులు శుభ్రమైన బట్టలు వేసుకోకూడదు; చదువు కోకూడదు, బడికి వెళ్లకూడదు, బాగా చదువుకున్న ఒక ఎంఏ; విద్యార్థిని యీ రోజు హత్య చేశారు. హత్య కావించారు. వారు చక్కగా, ఆ గ్రామంలో కాయకష్టం చేసుకుంటూ, పిల్లలను చదివించుకొని, చిన్నచిన్న, పెద్దపెద్ద ఉద్యోగాలు చేస్తున్నారు. కాబట్టి, మా మాట వినడంలేదనే ఉద్దేశ్యంతో, సహించలేకుండా ఉండి, యీ విధంగా హూనుకున్నారని చెప్పి కూడా తెలియచేస్తున్నాను. ఆ విధంగా వారిని హెరాస్ చేసి చంపి, డ్రైనేజీలో వేసి సాక్ష్యం లేకుండా చేశారని తెలియచేస్తున్నాను. గౌరవనీయులైన ముఖ్య మంత్రిగారు ఈ రోజు ఒక కమీషన్‌ను వేశారు వెంటనే. ఆ కమీషన్‌లో వేసినటువంటి జడ్జిగారు ఎవరంటె, నెల్లూరు జిల్లాకు సంబంధించిన వారు కారా అని అడుగుతున్నాను. అలాగే, ముఖ్యమైన స్నేహితులు కూడా. అటువంటి వారిని వేస్తే ఏమి న్యాయం జరుగు తుందని పెద్దలు మాట్లాడుతూ చెప్పారు. మేము చెప్పిన మాటలు కావు. ఆ పెద్దలు వెళ్లి అడిగినప్పుడు చెప్పడం జరిగింది. అటువంటి హీనస్థితికి, దైన్యస్థితికి దిగజారారు. నచ్చిన వారిని వేసుకుంటున్నారు. సిట్టింగ్ సుప్రీంకోర్టు జడ్జిని వేయాలని చెప్పడం జరిగింది. ఈరోజు స్పెషల్ కోర్టును వేయాల్సిన అవసరం ఎంతైన ఉంది. మీ పార్టీకి సంబంధించిన, మీ మాజీ మంత్రులుగాని, పార్లమెంటు మాజీ సభ్యులు కాని, ప్రెజెంటు శాసనసభ్యులు చెప్పినా మీరు ఎందుకు ధిక్కరిస్తున్నారు? ఎందుకు చుండూరు విషయంలో జంకు తున్నారని అడుగుతున్నాను. ఈ రోజు అక్కడ, పోలీసు వారి పరిస్థితి చూస్తే, వారి పద్ధతులు వారికి ఉన్నట్లు అర్థం అవుతున్నది. పోలీసు ఎసోసియేషన్ వారి స్టేట్‌మెంట్సు చూస్తే, ఇవాళ సస్పెండు అయిన తరువాత ఈ సంఘటన మీద పోలీసు ఎసోసియేషన్ మీటింగులో వారి పద్ధతిని వారు ఆనాడు వ్యక్తం చేశారు. వారు ఏమన్నారంటే – చుండూరులో మారణకాండ జరిగినా, సుమారు నెల రోజుల ముందు నుంచే అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఉందన్నారు. మా మీద నింద వేస్తున్నారు అని ఆనాటి మీటింగులో వారు వ్యక్తం చేసుకున్నారు. ఇక్కడినుంచే ఒక క్లాస్‌క్లియర్ అని మొదలైంది – గవర్నమెంటు నుంచి, హోం మినిష్టరు నుంచి బలమైన ఇన్‌స్ట్రక్షన్స్ ఉండి ఉండవచ్చు. ఏది జరిగినా ఫర్వాలేదు, చూసుకుంటామని చెప్పి, రాత్రిపూట, అక్కడ ఉన్న సిఐని, ఎస్‌ఐని రాత్రి 12 గం. లకు వెళ్లిపోండని చెప్పి, తరిమి తరిమి కొట్టి చంపారు. కాబట్టి, గవర్నమెంటులోనే ఉండి, ఇక్కడ ముఖ్యమంత్రిగారి మిత్రులు, అదేవిధంగా, పోలీసు ఆఫీసర్లపై ఒత్తిడి చేశారు.

ఆ సంఘటన జరిగిన తరువాత ఇది అంతా కూడా హరిజన కాస్టు, అగ్రికులాలు అనే పేరుతో జరిగిందనే విధంగా మార్చారు సోషల్ బాయికాట్ కాకుండా, హరిజనులను రాష్ట్రంలో ఉండనీయకుండా చేసి ఆ విధంగా పెద్దఎత్తున హరిజనులను చంపారు· గుంటూరులో జరిగిన సంఘటనలో కాన్స్పిరసీ ఉంది· శ్రీనివాసులురెడ్డిగారు, మాధవరెడ్డి గారు కొందరు ఫ్లోర్ లీడర్స్ చెప్పారు· ఎసి కాలేజీకి, హాస్టల్‌కు వెళ్లాము – దయచేసి వీటిని చదవండి? (కొన్ని కాలిపోయి బెటిల్ గ్రంథంలోని కాగితాలను చూపుతూ, సభాపతికి పంపడం జరిగింది·) ఎంతో పవిత్రమైన గ్రంథాలను – బెటిల్ పుస్తకాలను అన్ని కూడా కాల్చారు· సర్టిఫికేట్స్‌ను కూడా కాల్చారు అధ్యక్షా ··· నిజంగా ఎంత సిగ్గుపడాల్సిన విషయం అని చెప్పి యీ సందర్భంగా తెలియచేస్తున్నాను· ఇప్పటికైనా కళ్లు తెరవండి· నైతిక బాధ్యత వహించండి? స్పెషల్ కోర్టు వెయ్యాలని, ఓపెన్ ఎంక్వయిరీ వేస్తే న్యాయం జరుగుతుందని యీ సందర్భంగా తెలియచేస్తున్నాను· రిజర్వేషన్ కూడా సరిగా ఇంప్లిమెంటు కావడం లేదు అంటున్నారు కాబట్టి, సక్రమంగా జాబ్ రిజర్వేషన్ ఇంప్లిమెంటు జరగాలంటె సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్‌ను చీఫ్ సెక్రటరీగా వేయండి? అప్పుడే రిజర్వేషన్ సక్రమంగా జరుగుతుందని తెలియజేస్తున్నాను·

శ్రీ సి· నర్శిరెడ్డి:– అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఈ నెల 6వ తేదీన చుండూరు గ్రామంలో జరిగిన సంఘటన – హరిజనుల ఊచకోత గురించి ఈ సభలో చర్చించుకునే సందర్భంలో ఒక్క విషయం మాత్రం గమనించవలసిన అవసరం ఉంది· ఈ సంఘటన ఈ రాష్ట్రంలో ఉండే మొత్తం అగ్రికులాలకు, ముఖ్యంగా పరిపాలన చేపట్టి, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి తలవంపులుగా ఉంది అనే విషయాన్ని గుర్తించవలసిన అవసరం ఏంతైనా ఉంది· ముఖ్యంగా ఈ చర్చలలో మనం పాల్గొంటున్నప్పుడు అసలు విషయాలను ప్రక్కకు పెట్ట ఊచకోత జరిగిన సంఘటన, దానిని ఇకముందు జరగకుండా ఎట్లా చర్యలు తీసుకోవాలి, ఎట్లా వీటిని అరికట్టాలి, జరిగిన దాని విషయంలో తీసుకోవలసిన చర్యలేమిటి అనే విషయాలు చర్చించడానికి బదులు, అటు కాంగ్రెస్ పార్టీ కానీ ఇతరులు కానీ ఒకరి పైన ఒకరు 'మీ కాలంలో అది జరిగింది, మీ కాలంలో ఇది జరిగింది' అంటూ ఆరోపణలు చేయడంలోనే కాలయాపన చేస్తున్నారు· వాస్తవంగా జరిగిన సంఘటన గురించి, బాగా ఆలోచించి, తీసుకోవలసిన చర్యలేమిటి, ముందు ఇటువంటివి జరగకుండా ఎట్లా చేయాలి అనే పద్ధతుల గురించి ఆలోచించకుండా ఈ సంఘటనను ఆధారంగా చేసుకుని, రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నించడం చాలా విచారకరంగా ఉంది· ప్రభుత్వానికి తెలుసు· అందరికీ తెలుసు· చుండూరు గ్రామంలో జరిగిన సంఘటన జరగకుండా నివారించేందుకు అవకాశం ఉంది· లేకపోలేదు· అయితే అక్కడుండే అధికారులు ఆ అవకాశాన్ని వినియోగించుకునే ప్రయత్నం చెయ్యలేదు· అక్కడకు వెళ్లిన నాకు, ఇంకా చాలామందికి తెలిసిన సంగతి ఇది· ఇందులో ఏ మాత్రం అనుమానం కనిపించడం లేదు· ఈ సంఘటన అరికట్టడానికి ఎవరు ప్రయత్నం చెయ్యవలసి ఉందో, ఎవరయితే బాధ్యులో వారు ఈ సంఘటన జరగకుండా చర్యలు తీసుకోవడంలో విఫలం అయినారని చెప్పకతప్పదు· అక్కడ ఆ రోజున పోలీసులు – 8 మంది ఎస్·ఐ·లు, సి·ఐ· 40 మంది కానిస్టేబుల్స్ ఉన్నారు· ఇంతమంది సిబ్బంది ఉన్నప్పటికీ, హరిజనులను గ్రామం నుంచి బయటకు

తరిమి అక్కడ ఏం జరుగుతున్నదనేది తెలియని విధంగా, 24 గంటల వరకు అధికారులకు చెప్పకుండా ఉన్నారంటే, అక్కడ జరిగిన సంఘటనతో సంబంధం ఉందా అనే అనుమానం తప్పకుండా కలుగుతుంది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు పిలిచిన సమావేశంలో చెప్పాము. ఇప్పటికైనా వారి మీద రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేసి, బాధ్యుల మీద తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. అవసరమయితే వారి మీద కూడా కేసులు పెట్టి, కోర్టు ద్వారా శిక్షించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో వేరే అభిప్రాయం లేదు. కాంగ్రెస్‌కు ఒక అభిప్రాయం, ఇతర పార్టీలకు ఒక అభిప్రాయం ఉండే అవసరం లేదు. జరిగిన దుస్సంఘటనను అందరమూ ఖండిస్తున్నాము. ఇందులో బేధాభిప్రాయం లేదు. ఈ రోజు ఈ సంఘటనలో కాంగ్రెస్‌కు సంబంధం ఉందనీ, కారంచేడులో జరిగిన దానికి తెలుగుదేశం పార్టీకి సంబంధం ఉందనీ వాదించుకుంటూ ఉంటే సమస్య పరిష్కారం కాదు. గతంలో విషయాలు తెలుసు. వాటిని త్రవ్వుకుంటూ ఈ రోజు జరిగిన సంఘటన కప్పిపుచ్చుకుందామనుకుంటే, ముందు కూడా ఇటువంటివి జరగడానికి అవకాశం కల్పించినట్లు అవుతుంది. ఇది గమనించాలి. జరిగిన సంఘటనలలో నేరస్థులను తప్పకుండా శిక్షించవలసిన అవసరం ఉంది. కోర్టులలో కేసులు పెట్టినంత మాత్రాన న్యాయం జరగదు. వంద మంది నేరస్థులు విడుదల అయినా ఫరవాలేదు కానీ ఒక నిర్దోషికి శిక్ష పడరాదు అనే చట్టంలో ఉన్న దాని ఆధారంగా నేరస్థులు విడుదల అవుతున్నారు. నేరస్థులకు శిక్ష పడడం లేదు. దీనిని గమనించాలి. నేరం చేసిన వారి గురించి సాక్ష్యం చెప్పేవారు కోర్టుకు ఎప్పుడయితే రారో, సాక్ష్యం చెప్పరో, నేరస్థులకు శిక్ష పడదు. మండూరు అగ్రకులాల వారిలో నేరం చేసిన వారున్నారు. వారికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పడానికి ఎవరయినా ముందుకు వస్తారా? వారికి శిక్ష పడుతుందా అనే ప్రశ్నలు తప్పకుండా మనముందు ఉంటాయనే విషయం చెబుతున్నాను. సాక్ష్యం చెప్పేవారు ముందుకి వచ్చినప్పుడు, వారికి ఎటువంటి నష్టం, అన్యాయం జరగకుండా, వారిలో ధైర్య సాహసాలు కలిగే విధంగా బాధ్యత గల అధికారులు, వారికి అండగా నిలచినప్పుడే సాక్ష్యం చెప్పడానికి వీలవుతుంది. నేరస్థులకు శిక్ష పడడానికి వీలవుతుంది. దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. న్యాయం జరిగేలా మాడవలసిన బాధ్యత ఎంతైనా ఉంది. ఈ విషయంలో కాంగ్రెస్ వారే, శ్రీనివాసులు రెడ్డిగారే మాట్లాడారు. అట్లాగే ఎం.పి. శ్రీ వేంకటస్వామి మాట్లాడారు. వీరు డి.జి.పిని దిగిపొమ్మని చెప్పారు. వారు ఎందుకు ఆ విధంగా అన్నారో నాకు ఆశ్చర్యంగా ఉంది. వారు సెంట్రల్ గవర్నమెంటులో మంత్రిగా ఉన్నారు. వారికి అనుకూలంగా ,ఉండే వారే, వారి కాంగ్రెస్ పార్టీనే, రాష్ట్రంలో అధికారంలో ఉంది. నైతిక బాధ్యత వహించి వారు కూడా రాజీనామా చేయవచ్చునే? హరిజనుల మీద అత్యాచారాలను పురస్కరించుకుని, ఇటువంటి దుస్సంఘటన జరిగింది, "ఇందులో హరిజనులు మరణించారు" అని "మంత్రిపదవిలో కొనసాగలేను" అని వారు రాజీనామా చెయ్యవచ్చు కదా? వారు చెయ్యరు.

శ్రీ కె. ప్రభాకరరావు:– ఇది ఇర్రెలెవెంట్.

శ్రీ సి. నర్సిరెడ్డి:– నిజమే. నాకు తెలుసు. ఇంక మాట్లాడను. అయితే పత్రికలలో వచ్చినని రిఫర్ చేస్తున్నాను. కాంగ్రెస్ వారు బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు.

బాధ్యతను స్వీకరించి మా బాధ్యత, ఏ విధంగా అదుకోవాలో అనే విధంగా ఆలోచించకుండా ఎవరి మీదకో తోసివేస్తే సరిపోతుంది అని మాట్లాడుతున్నారు కానీ వాస్తవంగా ఈ సంఘటన జరిగింది, పొరపాటు ఉంది, ప్రభుత్వ యంత్రాంగం సరిగ్గా పని చేయలేదు, భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చేస్తాము అని చెబితే ఎంత బాగుంటుంది? అట్లా చెప్పకుండా తప్పులు కప్పిపుచ్చుకుని మరొక విధంగా మాట్లాడితే, వారి మీద విశ్వాసం ఎట్లా ఉంటుంది? భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా హరిజనులను కాపాడే బాధ్యత ఉంది. హరిజనులలో విశ్వాసం సంపాదించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. దానికోసం ప్రయత్నిస్తునట్లుగా లేదు. దానికోసం ముందుకు సాగుతున్నట్లుగా లేదే? బాధ్యతని ప్రక్కకు నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. ల్యాప్సెస్ జరిగాయి. ఇకముందు జరగకుండా చూస్తామనే మాట చెబితే చాలా బాగుంటుంది. సమంజసమైన మాట, సక్రమంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ఈ సంఘటన ఎందుకు జరిగింది అనేది చాలా ముఖ్యమైన మాట. హరిజనుల అగ్రకులాల మధ్య గ్రామాలలో జరిగే సంఘటనలు చాలా ఉన్నాయి. విద్యాసాగరరావుగారు రికార్డుతో సహా, స్టాటిస్టిక్స్ చెప్పారు. వాటిని బట్టి చూస్తే ఎప్పటి నుంచో జరుగుతున్నాయి అని తెలుస్తుంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా, జరుగుతూనే ఉన్నాయి. దీనికి కారణం ఏమిటి అన్నది మూల కారణాన్ని కనుక్కుని, చిత్తశుద్ధితో పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తే తప్ప వీటిని ఆపే ప్రయత్నం చేయ్యలేరు. వందల సంవత్సరాలుగా, తరతరాలుగా గ్రామాలలో అంటరానివారుగా ఉండి, అట్టడుగున ఉండి, వారి చేత అన్ని కులాల వారూ వాకిరీ చేయించుకుంటూ, వారిని చిన్నచూపు చూస్తూ వచ్చిన సందర్భంగా వారిలో కూడా జాగృతి వచ్చి, తాము కూడా సంఘంలో అందరితో సమానంగా ఉండాలి, సమానంగా వోదా ఉండాలి. హక్కులుండాలి, న్యాయం కావాలి అనే సందర్భంగా వారికి సామాజిక న్యాయాన్ని చేకూర్చవలసిన విషయం గురించి ఆలోచించవలసిన బాధ్యత మన ప్రభుత్వం మీదా, ప్రజా ప్రతినిధుల మీదా, అందరి మీదా ఉందనేది గమనించాలి. ఒక్క ప్రభుత్వం చేస్తేనే, ముఖ్యమంత్రి చేస్తేనే, మంత్రులు చేస్తేనే ఈ పని తీరిపోతుందనీ, అన్ని సవ్యంగా సాగిపోతాయనే అన్న భావన నాకు లేదు. సంఘంలో, అగ్రకులాలలో మార్పు తేసుకు రావాలి దాని కోసం ఎం ఎల్ ఏ ల మంతా కలిసిమెలసి పార్టీ రహితంగా ప్రయత్నం చేసినప్పుడే ఇది సాధ్యం అవుతుంది కానీ లేకపోతే సాధ్యం కాదన్న విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియ జేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Md. Virasat Rasool Khan (Charminar): Mr. Speaker Sir, the Chundur incident is a mass massacre on narijans and they are being treated like mad dogs. They have no security of life, property, honour and their women. The incident is purely political and well-planned. The police have miserably failed and they have not arrested the real culprits. They are putting the blame on redicals whereas the real culprits are

the mischief-mongers and caste hindus. You have to bring them and book them. You are aware how Hitler behaved with the people and in the same the Harijans are treated here. If you are thinking in that way you will be living in fools paradise. Congress Party is now starting communal and caste wars. They have started communal ryots in other parties of the Country. They found that a particular political party is being benefitted. They started communal riots and caste wars in Andhra Pradesh. Here, the Government is not at all working, the bureaucrats are working and I am sure that no Minister has got the guts or even our Chief Minister has not got the guts to change a note submitted by a Section Officer or a Deputy Secretary or a Secretary. Whatever note is circulated by the Section Officer or Deputy Secretary the Minister or the Chief Minister are simply signing on the files and they are not doing justice to the people. The bureaucrats and the Police officers are not under the control of the Government. Nearly all the I.A.S. Officers and I.P.S. Officers have got political affiliations and leanings towards one party or the other and they are not properly guiding the Government. During the communal riots in December many F.I.Rs were prepared here and even the culprits are not arrested. They are not arresting the real culprits in Chundur incident. We have to take some drastic action to stop the communal war. We have to take some very harsh measures to stop caste wars. We are sitting on a valcano and this is going to erupt at any time. Unless the caste and communal wars are not stopped the whole State of Andhra Pradesh and Country will be in flames. You have to take drastic steps. You have to ask the Government to take immediate steps in this regard. I request the Chief Minister to apply TADA and NASA and other Acts and see that the real culprits are arrested. Those people who are responsible for this carnage should be booked and they should be externed from the State for one year. I hope the Government would take some harsh steps. Simply giving Rs. 1 lakh for a person who died is not at all enough and in city they have given only Rs. 20,000 or Rs. 30,000 and that amount was

deposited and when the party has gone to get it the Government has not got the money. I request the Chief Minister to post I.A.S. and I.P.S. Officers who don't have any political leanings and whose minds are free from caste and who don't have any communal feelings, those officers should be posted around the Chief Minister and they should give correct advise to the Chief Minister and other Ministers. I thank you very much for giving me this short time.

శ్రీ ఎం. నర్సింహులు:- అధ్యక్షా, చుండూరులో జరిగినీ సంఘటన ఈ భారత దేశంలో ఉన్నటువంటి ప్రతి హరిజనుడూ కూడా ఈనాడు మా పరిస్థితి ఏమిటీ? మేము వాస్తవంగా భారతదేశంలో ఉండవలసిందేనా, లేదా? లేక ఆనాడు అంబేడ్కర్‌గారు ఏదయినా సపరేట్ రాష్ట్రం కావాలని కోరినట్లుగా కోరాలా అన్న ఆలోచనలో హరిజనులంతా ఉన్నారు. చుండూరులో జరిగిన సంఘటన పరిపాలనా దక్షులు, పరిపాలన చేసేటటువంటి నాయకులను బట్టి వ్యవస్థ ఏ విధంగా మారాలంటే ఆ విధంగా మారుతుంది. శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉంటే ఒక హరిజనుడు కాలరెత్తుకుని తిరగడం అంటే సంతోష పడాలి. ఇంకో కులం వాడు జనార్ధనరెడ్డిగారు పరిపాలనలో హై గా ఉన్నాడూ అని చెప్పుకోవాలి. కానీ నీ కులం వాడు సంతోషంగా ఉంటే చెప్పుకునేంత గొప్పతనం అందులో ఏమీ లేదు. అదే విధంగా ఎన్.టి. రామారావుగారి పరిపాలనలో కూడా అదే పరిస్థితి. అక్కడ కూడా అయన కులం వాళ్లే అయన స్వంత బంధువులే ఉన్నారని చెప్పినా కూడా చేమ కుట్టని పరిస్థితి. ఇక్కడ మీ బంధువులు లేరేమో. చరిత్ర లేనటువంటి పరిస్థితి ఉన్నటువంటి విధానంలో ఏ విధంగా న్యాయం జరుగుతుంది? ఈనాడు హరిజనులను కూరగాయలు తరిగినట్లు తరిగిన పరిస్థితి

(అంతరాయం)

అధ్యక్షా, ఏనాడయినా నర్సింహులుకు ఒక ఇండివిడ్యుయాలిటీ ఉంది. నర్సింహులు మాట్లాడగలుగుతాడు. నర్సింహులు ఎప్పుడయినా చెబుతూనే ఉన్నాడు. చరిత్రలేని పార్టీలోకి ఆనాడు పోయినందుకు సిగ్గుపడుతున్నాను. ఆనాడు ఏమీ చరిత్ర లేదు. ఆనాడు అది కొత్త పార్టీ అని అందులో చేరాము కానీ ఈనాడు ప్రజలంతా ఇండిపెండెంట్‌గా గెలిపించితే నేను ఇక్కడికి వచ్చాను. ఉన్నది ఉన్నట్లుగా చెప్పడం నా ధర్మం.

(అంతరాయం)

విద్యాధరరావుగారూ దయచేసి మీరు గమనించండి. ఈనాడు నేను మాట్లాడుతున్నది ఎవరినో ఎత్తడానికి కాదు – ఎవరినీ దింపడానికి కాదు. ఎవరినీ ఏమీ చేయడానికి కాదు. దయచేసి వినండి తొందరపడితే కాదు నేను అన్నది కూడా ఇంకో కులం వారు కూడా చేసారు వారి

పేరు కూడా చెప్పాను తప్ప మిమ్ములను వేరేగా అని ఏమీ చెప్పలేదు. ఈనాడు మీరు కూడా ఆ పార్టీలో ఏ స్థాయిలో ఉన్నారో నాకు తెలుసు, అని కూడా నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈనాడున్న పరిస్థితుల్లో వ్యవస్థాపరంగా మార్పు తీసుకురావాలన్న నాయకులే కరువయ్యారని నా బాధ. చుండూరులో జరిగిన సంఘటనలో 20, 27 మంది చనిపోయిన పరిస్థితి. వారిలో 8 మంది శవాలు దొరికాయి. మిగతా వారు ఇంకా దొరకని పరిస్థితి. ఈ సంఘటన 6వ తేదీన జరిగితే 7వ తేదీన ముఖ్యమంత్రిగారు ఢిల్లీ ప్రయాణం అయ్యారు. అక్కడ జరిగిన సంఘటన ప్రభుత్వ దృష్టికి రాలేదంటే, దానికి బాధ్యులయిన వారిని ఈనాటికయినా ఎవరినయినా గుర్తించారా? ఈనాడున్న పరిస్థితులలో హరిజనులున్న స్థితి గతులు ఏ విధంగా ఉన్నాయన్నది ఒకసారి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. శ్రీ ఎన్.టి. రామారావుగారు ప్రధాన ప్రతి పక్ష నాయకులూ ఇంత పెద్ద గోల జరిగితే, ఇంతమంది హత్య గావింపబడితే, రాష్ట్రంలో మంటలు మండితే ఈ సభలో లేకుండా ఉండే పరిస్థితి ఏమాత్రం న్యాయం అన్నది మీరు అర్థం చేసుకోవాలి. తన స్వంత ఆస్థులు కాలిపోతే ట్యాంక్‌బండ్ మీద కూర్చున్నారు. ఇంతమంది హరిజనులను హత్య చేస్తే ఎన్.టి. రామారావుగారు ఇక్కడ ఎందుకు లేరు? వారు ఎందుకు మాట్లాడడం లేదు. వారు ఇక్కడ ఉండి మాట్లాడితే నేను సంతోషపడేవాడిని, అని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. వారికి ఏదో గిల్టీ కాన్షస్ ఉంది. ఎక్కడో ఏదో లోపం ఉంది. వారు ఎందుకు మాట్లాడడం లేదు. ఈ లోపాన్ని సరిదిద్దడానికి అన్ని పార్టీలు మందుకు రావడం పోయి, ఏదో కాంగ్రెసు పార్టీ వాళ్ళు పోతే మేము వస్తాము అన్నదానికి తప్ప మీరు చేస్తున్నదేమిటో చెప్పండి. ఈనాడు ఈ పరిస్థితులలో ఈ హత్యలకు బాధ్యులయిన వాళ్ళను ఏం చేస్తారు? కారంచేడులో ఏమి జరిగిందో, నీరుకొండలో ఏం జరిగిందో రేపు మందూరులో కూడా జరగబోయే న్యాయం అదే. కారంచేడులో నీరుకొండలో జరిగిందే రేపు మందూరులో జరగబోయే న్యాయం అని కూడా ఈ సందర్భంగా హరిజన శాసన సభ్యుడిగా తెలియజేస్తున్నాను. మాకు నమ్మకం లేదు, మాకు నమ్మకంలేదు అని అక్కడకి ఎన్.టి. రామారావుగారు పోతే రానివ్వలేదు. జనార్ధనరెడ్డిగారు వెళితే కూడా ప్రతిఘటించిన సందర్భాలున్నాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. వాళ్ళు ఎందుకు ప్రతిఘటిస్తున్నారు? ఎందుకు వాళ్ళు రానివ్వడం లేదు. అనాడు తెలుగుదేశం పార్టీ వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు, హరిజనులంతా మీ పార్టీని బలపరచి తీసుకువచ్చారన్నది కాంగ్రెసు పార్టీ వారు మర్చిపోకూడదు. హరిజనులు మిమ్ములను అధికారంలో కూర్చో బెట్టారన్న విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను. అనాడు ఎన్.టి. రామారావుగారు ఏడు సంవత్సరాలు పరిపాలించినా వారిపై మా నమ్మకాన్ని ఎంత చెప్పినా హరిజనులు నమ్మకుండా కాంగ్రెస్ పక్షాన వున్నారు. తిరిగి మాస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా కూడా అదే జరుగుతున్నది. ఇది ఎంత అన్యాయమో, ఎంత బాధాకరమో, ఎన్ని రోజులు మేము వీధ్యాలో అర్థం కావడం లేదు. ఇవాళ ఈ భారతదేశంలో వుండే ప్రతి హరిజనుడు కూడా ఆ కులములో పుట్టినందుకు ఎంతో భయంగా, ఎంతో బాధగా మేము ఏమి చేయవలయునో, ఏమి చేయకూడదో అర్థం కాని పరిస్థితిలో వున్నాము. ఎవరన్నా నోరు తెరిచి అడిగితే

రాడికల్స్ అని చిత్రీకరిస్తున్నట్లు, అనేక రకాల బాధలు పెడుతున్నట్లు, చిత్ర హింసలు పెడుతున్నట్లు మా దృష్టికి వస్తూ వున్నవి· మేము అది భరించలేక ఈ విషయాన్ని సభ ముందు పెడుతున్నాను· ఎవరు కూడా ఇది ఒక వ్యక్తిగతంగా మాత్రం తీసుకోకూడదు· 'అయ్యా, ఆనాడు నీరుకొండ ఇష్యూలో ఏమి జరిగింది? ఒడిషియరీ ఎంక్వయిరీలో ఫరిస్థితి కోర్టులో ఈనాడు అక్విట్ అయినట్లుగా విన్నాము· అది ఏమయిందండీ? అన్నగారు కూడా బజారులో కూర్చున్నారు· న్యాయం చేస్తాను అన్నారు· క్రొత్త నాయకుడు, ఏక్నెక నాయకుడు అని అందరం అనుకున్నాము· కాలం గడుస్తున్న కొద్దీ వారి లీలలు కూడా బయటపడ్డాయి· ఇవాళ కూడా కాంగ్రెస్ లీలలు కూడా ప్రజలు గమనించిన విషయం వారందరు గమనించాలి· ఈనాడు వారు రాజకీయంగా పతనం అవుతున్నారనే ఈ సందర్భంగా మందలిస్తున్నాను· ఒక హరిజన శాసనసభ్యుడిగా వారికి చెబుతున్నాను· ఈనాడు వారు కూడా హరిజనుల కాన్ఫిడెన్స్‌ను పోగొట్టుకున్నారని మనవి చేస్తున్నాను· ఏ ఉసురు తగిలి తెలుగుదేశం పార్టీ పతనం అయిందో అదే మాదిరి కాంగ్రెస్ పార్టీ కూడా పతనం అవుతుందని మనవిచేస్తున్నాను· ఇప్పటికయినా వారు జాగ్రత్తగా వుండకపోతే దాని పరిణామం ఏమిటో చూస్తారని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను· 30 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో అభివృద్ధి నిజంగా కొంత జరిగినా ఇంకా జరగాలనే ఉద్దేశ్యంతో ఎం·ఎ· చదువుకునే ఒక స్టూడెంట్‌గా ఆ పార్టీలోకి వెళ్లాను· అందులో జరిగింది ఏమీ లేదు· ఇవాళ వున్న పరిస్థితులలో ముఖ్యమంత్రిగారు అనౌన్స్‌మెంట్స్ బాగా చేశారు· మేము సంతోషపడుతున్నాము· కానీ అది శాశ్వతమా, దాని వల్ల ఈ అట్రాసిటీస్ ఆగుతాయా, దానికి కావలసిన మూల కారణం గమనించారా? ఈనాడు వారి క్యాబినెట్‌లో 14 మంది రెడ్లకు మంత్రి పదవులు ఇస్తే ప్రజలు ఏమనుకుంటారు? జనార్ధన్‌రెడ్డిగారికి ఇబ్బందులు వుండవచ్చు· అనేక రకాలుగా వేరే పదవులు ఇవ్వచ్చు కానీ ఈ కుల ప్రభావంతో తోకలు ఇచ్చినట్లు ఇద్దరు హరిజనులకు ఇచ్చి మీగితా వారందరికి కూడా పెద్ద, పెద్ద పోర్ట్‌ఫోలియోలు ఇస్తే హరిజనులు ఎవరి దగ్గరకు పోవాలి? మహాత్మాగాంధీ వున్నారా, అంబేద్కర్ వున్నారా? జగ్జీవన్‌రామ్ వున్నారా, లేకపోతే ఈ హరిజనులు ఇప్పటిదాకా నమ్మిన ఇందిరాగాంధీ వున్నారా? ఎవరి దగ్గరకు ఈ హరిజనులు పోవలయునో వారే అర్థం చేసుకోవాలి· ఎన్·టి· రామారావుగారు కానీ, వారు కానీ కూర్చుని దీనిని శాశ్వతంగా ఎగరగిరిగే పద్ధతులు తీసుకోవాలి గానీ ఓట్ల కోసం కాంగ్రెస్‌ను దింపుదాం, మరొక ప్రక్కన వీళ్లను దింపుదాం అనేది సరైన సాంప్రదాయం కాదని మనవిచేస్తున్నాను· ఈనాడు ఊచకోత పెట్టిన వాళ్లను ఈ రాష్ట్రం నుంచి బహిష్కరించాలి· ఇందులో పోలీసులు కుమ్మక్కయినారు పోలీసులు అక్కడ హంతకుల దగ్గర వుండి నరికించిన సందర్భం ఎక్కడా భారతదేశంలో వున్నదో, లేదో నాకయితే అర్థం కావడం లేదు· ఇలాంటి పరిస్థితులలో ముఖ్యమంత్రిగారు కొంత లిబరల్‌గా ఏదో చేయాలని వున్నప్పటికీ అనేక శక్తులు వారిని వత్తిడి చేస్తున్నాయని మేము వింటున్నాము· అయ్యా, వారికి కావలసింది వారి పార్టీ చక్కగా నిలవాలంటే వారు తీసుకున్న నిర్ణయాలను బట్టి ప్రజలంతా వారి వెంట వుంటారు తప్ప ఎవరో చెప్పింది చేయగలిగితే వారికి ఎంతో నష్టం వస్తుంది· స్పెషల్ కోర్టులు కూడా పెడతామని అనేక పార్టీలు అనౌన్స్‌మెంట్ చేశాయి· దానిలో భాగంగానే ఇవాళ ప్రత్యేకంగా స్పెషల్ కోర్టు పెడతామని వారు కూడా చెప్పారని సంతోషిస్తాను· కానీ అది చుండురులోనే పెట్టాలి· సమయం తక్కువ పెట్టాలి· కారంచేడులో

సాక్షిగా వున్న అలీసంను చంపారు. ఇక్కడ కూడా రేపు పొద్దున అలా జరగకుండా 20 రోజులో, 30 రోజులో, 10 రోజులో ఆ రకంగా కొద్ది సమయం కేటాయించి ఒక నెల లోపల జడ్జిమెంట్ తేగలిగితే దీని వలన నిజంగా న్యాయం జరిగితే – అప్పుడు చేసిన వాళ్లని జరగనందుకు వీరు జరపగలిగితే నిజంగా న్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజలు నమ్మడానికి వీలు కలుగుతుంది తప్ప వారు కేవలం నామమాత్రంగా ప్రకటించినంత మాత్రాన దాని వల్ల ఒరిగేది ఏమీ లేదని మనవిచేస్తున్నాను. పోలీసులను అరెస్ట్ చేయాలి. ప్రత్యేక కోర్టు పెట్టి అక్కడ 15 రోజుల లోపల చేయాలి. అదే రకంగా వాళ్లందరిని కూడా ఈ రాష్ట్రం నుంచి బహిష్కరించాలి. వాళ్ల ఆస్తులను కూడా అటాచ్ చేసి పేద ప్రజలకు పంచాలి. ప్రభుత్వపరంగా వారు ఎంత కాలం అని డబ్బులు ఇచ్చుకుంటూ పోతారు. ఇది కూడా మంచిది కాదు. అన్‌టచ్‌బిలిటీ క్రింద కానీ ఎవరయితే పేద వాడికి ఆ విధంగా చేసినందుకు తప్పకుండా ప్రాపర్టీస్ తీసి పేద ప్రజలకు పంచే పద్ధతి పెడితే వేరే వారికి కూడా భయం ఉంటుంది. ఈ విధంగా చేయకూడదనే ఆలోచనలో వుండడానికి అవకాశం వుంటుంది. ఈ విధానంలో పోతే మా ఆస్తులు పోతాయనే భయం వుంటుంది. దీని వలన కొందరికి న్యాయం జరగడానికి అవకాశం వుంటుంది. సోదరీమణి ప్రతిభా భారతిగారు మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రిగారి పేషీలో వున్న మాధవరావుగారికి కూడా కొట్టారంటే ఇంక మాకు దిక్కేమిటి? సీనియర్‌మోస్ట్ ఐ.ఎ.ఎస్ ఆఫీసర్‌ను కూడా కొట్టారనే పరిస్థితి ఇవాళ మానవాళిలో ప్రాకిందంటే ఇది ఎంత వరకు న్యాయమనేది ముఖ్యమంత్రిగారు అర్థం చేసుకోవాలి.

Sri N. Janardhana Reddy:- The allegation that my Secretary was assaulted, is not correct. Kindly don't bring that kind of allegation which is not there.

(అంతరాయం)

శ్రీ ఎం. నరసింహులు:– ఈనాడు వున్న పరిస్థితులలో బలహీన వర్గాల పేద ప్రజానీకానికి న్యాయం చేసే పద్ధతి వుండాలని నేను కోరుతున్నాను. ఈనాడు ప్రత్యేకంగా ఎక్కడయితే ఫ్రాక్షన్స్ విలేజెల్‌లో వున్నాయో ...

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– క్లారిఫికేషన్ సార్. నరసింహులుగారు అన్నట్లుగా సోదరి ప్రతిభా భారతిగారు చెప్పినట్లుగా మాధవరావుగారిని కొట్టడం అనేది జరిగింది. గ్రావిటీ ఆఫ్ టెన్షన్ మాకు తెలియదు కానీ డెఫినెట్‌లీ హి వాజ్ అసాల్టెడ్ గాకున్నా కొన్ని మీనమేషాయింపులకు లేటు అవుతున్నదని తిట్టి, దుర్భాషలాడి పేపర్లు గుంజుకొన్నారు. మాధవరావుగారు మంచి ఆఫీసర్. పేరున్న ఆఫీసరు. అతని దగ్గర నుంచి పేపర్లు లాక్కుని, దుర్భాషలాడి, అస్సాల్ట్ చేసినారనే దానికి అర్థం ఏమిటో ముఖ్యమంత్రిగారికి తెలియదు

కానీ మొత్తానికి hired assasins జరిగింది· ఇది రాష్ట్ర ప్రజలందరికి, ప్రెస్ వాళ్లందరికి తెలుసు· అధికారులకు తెలుసు· సెక్రటేరియట్‌లో మాట్లాడుకుంటున్నారు కానీ చెప్పడానికి సరైన ఆధారాలు లేవు· మాధవరావుగారు సరైన కాంపిటెంట్ యిష్యలేదు· స్వతహాగా మాధవరావుగారు చాలా సౌమ్యులు· వారు బాధ పడి చెప్పకపోవచ్చు· ముఖ్య మంత్రిగారికి తెలుసు· కాబట్టి అక్కడ వున్న కాంట్రాక్టర్ దురహంకారాన్ని వంచడానికి ప్రొటెక్షన్, అఫ్ సివిల్ రైట్స్ చట్టం క్రింద అయనను అరెస్ట్ చేయాలి· ఆయన ముఖ్య మంత్రిగారికి కాంట్రాక్టర్ కాబట్టి, ఆయనతో సంబంధం వుంటుంది కాబట్టి, ఆయనతో లాలూచి పెట్టుకుని వదిలిపెట్టినారు· మాధవరావుగారు ఒక హరిజనుడు కాబట్టి ఇలా చేస్తున్నారు కానీ అలా చేయవద్దు· మాధవరావుగారి మంచితనాన్ని ఆసరాగా తీసుకొని కేసు పెట్టడం లేదు· It is implied in the answer. ఆ కాంట్రాక్టర్‌ను సివిల్ రైట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ క్రింద అరెస్ట్ చేయాలి·

Mr. Speaker:- He will reply in the answer.

(Interruptions)

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మధ్యలో లేచి క్లారిఫికేషన్ ఇచ్చారు· అలాంటిది జరగలేదు, అసలు జరగలేదని క్లారిఫికేషన్ ఇచ్చారు· There were precedents that people have been summoned in the House and sought clarification. మాధవరావుగారు ఇక్కడనే వున్నారు· వారిని పిలిపించండి· కమీషనర్ అఫ్ పోలీసు ఫలానా ఇన్సిడెంట్ జరిగిందని చెప్పి కంప్లెయింట్ ఇచ్చిన మాట వాస్తవమేనా? ఆ కంప్లయింట్ ఏమయ్యింది? Why was it withdrawn?

మిస్టర్ స్పీకర్:- నేను వారిని అడుగుతాను· హి విల్ రిప్లయ్ .....

(అంతరాయం)

శ్రీ కె· విద్యాధరరావు:- అది కాదు అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు త్వరగా లేచి పేస్ చేస్తే సరిపోదు· Let Mr. Madhava Rao be summoned to the House. Let him say whether he has reported the matter to the Commissioner and whether it was withdrawn by the pressure of the Chief Minister.

(Interruptions)

అసలు జరిగిందో లేదో చెప్పమనండి· పేపర్ వెయిట్ విసిరితే అద్దాలు కూడా పగిలినాయి·

(అంతరాయం)

Mr. Speaker:- You must be disciplined. What is the matter? Where is the discipline then?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్ష, డిసిప్లిన్ కొరవ అయింది మా దగ్గర నుంచి కాదు. రాష్ట్రంలోనే కొరవ అయింది.

మిస్టర్ స్పీకర్:- మాధవరావుగారిని సమన్ చేయమనేది .....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు జరగలేదని క్లారిఫికేషన్ ఇచ్చారు. ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ కంప్లయింట్ ఇస్తే ఆ కంప్లయింట్‌ను బలవంతాన విత్‌డ్రా చేయించడం వాస్తవం కాదా? లేదంటే విచారణ జరిపించమనండి. ఆ కాంట్రాక్టర్ ఎవరో కాదు. రాజీవ్‌రెడ్డిగారు. ఈ సంఘటన జరిగిన మాట వాస్తవం కాదా చెప్పమనండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్ష, ఇప్పుడు ఏదయినా మాధవరావుగారి లాంటి ఆఫీసరు పైన చెయ్యి చేసుకోవడం సహించదగిన విషయం కాదు. అది వాస్తవానికి కూడా మంచిది కాదు. మరి ముఖ్యమంత్రిగారు బాధ్యత తీసుకొని వెంటనే వాళ్లను శిక్షించడం జరగవలసినదే. అది ఇప్పుడయినా జరగాలని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరు అన్న దానిలో మాధవరావుగారిని అసాల్ట్ చేసినారన్నారు గదా. కావలిస్తే నా ఛేంబర్‌కు ఫ్లోర్ లీడర్స్‌ను వారిని పిలిచి, మిమ్మల్ని అందరిని పిలిచి మాట్లాడిస్తాను.

శ్రీమతి ఎన్. రాజకుమారి (వినుకొండ):- అది రికార్డులో వుంటుందా?

మిస్టర్ స్పీకర్:- రికార్డులో వుండదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్ష, సభ్యులు ప్రతిభాభారతి ఆరోపణ చేశారు. నర్సింహులుగారు ప్రస్తావించారు. ముఖ్యమంత్రిగారు లేదని చెప్పాక, దానిమీద మా అభిప్రాయం చెబితే అది రికార్డ్‌లోకి వెళ్లదంటే ఇదేమి న్యాయం?

మిస్టర్ స్పీకర్:- నేను పిలిపించి మాట్లాడతాను అంటే మీరు వినలేదు. మీరు రికార్డ్ నుంచి తొలగించడం గురించి మాట్లాడుతున్నారు. హడావుడి ఎక్కువ చేస్తే వినడానికి ఎక్కడ అవకాశం వుంటుంది? రికార్డ్‌కు దానికి సంబంధం లేకుండా నేను పిలిపించుకొని మాట్లాడుతాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- చీఫ్ మినిస్టరుగారు స్టేట్‌మెంట ఇచ్చారు. అసాల్ట్, అగౌరవం జరిగిందని మాకు తెలిసింది. స్టేట్‌మెంటు ఇచ్చారు కాబట్టి క్లారిఫికేషన్ అడిగే హక్కు మాకు వుంది. మీ ఛాంబర్‌లో జరగడం వల్ల పబ్లిక్ ఫ్రాపర్టీ అయింది.

మిస్టర్ స్పీకర్:- వారిని రిప్లయ్ చెప్పనిస్తారా? లేదా? he will answer you in his reply.

శ్రీ ఎం· నర్సింహులు:- అధ్యక్షా, ఈ పరిస్థితి ఎంతదూరం పోయిందో మీ దృష్టికి తెస్తున్నాను· యువ అభ్యుదయ సమితి అంటే అది ఏమి అభ్యుదయం చేస్తుందో నాకు తెలియదు· మొదటివిడత ఈ కార్యక్రమం ఎ·సి· కాలేజి మీద నడుస్తున్నది· ఎ·సి· కాలేజిలో చదువుకునే పిల్లలు అన్ని కులాలవారు ఉన్నారు· ఈ సమితి వారు అక్కడకు వెళ్ళి పుస్తకాలు, బట్టలు బయట పడవేసి కాల్చివేశారు· ఈ సభలో మాట్లాడుతున్న నాకు ప్రాణ రక్షణ ఉందా? లేదా అని మనవి చేస్తున్నాను· ప్రభుత్వం ఎ·సి· కాలేజి విషయంలో కూడా నిర్ణయం చెప్పాలి· అనేక రకమయిన ఇటువంటి సమస్యలకు ప్రభుత్వం ఆలోచనచేసి సమగ్రమయిన విధానంలో ఉన్న మేజర్ గ్రామాలను ఐడెంటిఫై చేసి పోలీస్ పికెట్లు పెట్టాలని మనవి చేస్తున్నాను· మానవతా దృక్పథంతో ఆలోచించి న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నాను· ఈ విషయాలన్నీ ముఖ్యమంత్రిగారి ముందుకు తీసుకురావడం మా హక్కు కాబట్టి ఈ విషయంలో తప్పకుండా న్యాయం చేస్తారని నమ్ముతున్నాను· ఇప్పటివరకు ఎన్ని శవాలు వచ్చాయో ఎన్ని రావలసి వున్నాయో నిర్ధారణ లేదు· చనిపోయిన వారి కుటుంబంలో నలుగురు పిల్లలు వుంటే నాలుగు లక్షలు యివ్వడంలో తప్పు లేదు· ప్రభుత్వధనం ఒక మంచి కార్యక్రమానికి ఉపయోగపడితే తప్పులేదు కాబట్టి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు చెప్పుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎ· సుదర్శన్ (సూర్యాపేట):- అధ్యక్షా, ఈనాడు గుంటూరు జిల్లా, ముండూరు గ్రామంలో హరిజనులపై జరిగిన సంఘటన, అగ్రకులాలవారిచే జరుపబడిన సంఘటన· ఈ సంఘటనకు యావత్ భారతదేశంలోని ప్రతిపౌరుడు సిగ్గుతో తలవంచుకోవలసిన దుస్సంఘటన అని తెలియజేస్తున్నాను· ఇంతకుముందు మాట్లాడిన పెద్దలు అందరూ ఒక్కొక్కరుగా అక్కడ జరిగిన సంఘటనను హృదయవిదారకంగా, వున్నది వున్నట్లుగా చెప్పారు· ముండూరులో 6వ తేదీన జరిగిన సంఘటనకు ముందు దాదాపు ఒక నెల ముందునుంచే అగ్రకులాలు దళితులకు మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొని ఉంది· ఆ గ్రామం మండల్ హెడ్‌క్వార్టర్, ఎమ్·ఆర్·వో అక్కడ వుంటారు, పోలీస్ స్టేషన్ అక్కడ వుంది· ఎవరూ కూడా దీనిని అరికట్టలేకపోయారు అంటే దీనికి కారణం ఏమిటి అంటే ఆ గ్రామం మొత్తం కూడా కాంగ్రెస్ పార్టీకి చెందినవారే· అక్కడ మొత్తం ఒక ఓటు కూడా తెలుగుదేశం పార్టీకి రానివ్వకుండా రిగ్గింగ్ చేసిన గ్రామం అది· అక్కడి హరిజనులు తెలుగుదేశం పార్టీకి మద్దతునిస్తున్నారు· ఎంతో మంది హరిజనులు గ్రామంలో బాగా చదువుకొని విద్యావంతులు అయిన వారున్నారు· ఇటువంటి పరిస్థితిలో పోలీసుల ఎదురుగానే ఆ సర్కిల్ ఇనస్పెక్టర్, 8 మంది సబ్ ఇన్‌స్పెక్టర్స్, 40 మంది కానిస్టేబుల్స్ వచ్చి హరిజనులతో మీమీద కేసులు ఉన్నాయి· అగ్రకులాలవారు దాడిచేయడానికి సిద్ధంగా వున్నారని చెప్పడంలో వున్న పరమార్థం ఏమిటో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను· కేవలం రాజకీయపరంగా, అధికారం వున్నవాళ్ళ వత్తాసు చూసుకొని, అధికార యంత్రాంగాన్ని లోబరుచుకొని, సుమారు 4, 5 వందలమంది అగ్రవర్ణాల వారు

దాడిచేస్తే, ఆ గ్రామంలో వున్న హరిజనులను ఒకపక్క పోలీసులు తరుముతుంటే, ఒకవైపు కాలువ, రెండవ వైపు పోలీసులు, ఇంకోవైపు అగ్రవర్ణాల వారు, పోలీసులు తరుముతుంటే ఇంకోవైపు రోడ్డు మోదుకూరు వైపుకు వెళ్లే దారితప్ప బయటకు పోవడానికి మార్గం లేదు. మోదుకూరులో వున్న రెడ్డి కులస్తులకు ఫోన్‌చేసి, హరిజనులు ఇంతమంది అటువైపు వస్తున్నారు కాబట్టి వారిని చంపండి అని చెప్పి పోలీసులు, ఇంకా అగ్రవర్ణాల వారు విచక్షణా రహితంగా కాళ్లు చేతులు నరికి ముక్కలుగాచేసి గోనెసంచుల్లో మూటకట్టి తుంగభద్ర మురికి కాలువలో పారవేయడం హృదయవిదారకం. ఇప్పటివరకు కూడా నేరస్థులను ముఖ్యమయిన వారిని అరెస్ట్ చేయలేదు. ముఖ్యమంత్రిగారు 9వ తేదీన అక్కడకు వచ్చారు. రామారావుగారికి అన్ని సదుపాయాలు వుంటాయి కాబట్టి ఒక 15 నిముషాలు ముందే అక్కడకు చేరుకున్నారు. నేరస్థులు వెంటనే అరెస్ట్ కావాలని లేకపోతే 3 రోజుల లోపల అస్థులు బహ్ట చేస్తామని హామీ యిచ్చారు. తరువాత 12వ తేదీ ప్రతిభా భారతిగారు నేను ఆ గ్రామానికి వెళ్లాము. దోషులను అరెస్ట్ చేయలేదు. అస్థులు బహ్ట చేయలేదు. హరిజనుల శవాలను దహనం చేస్తున్న సందర్భంలో కొన్ని గడ్డివాములు, ఇండ్లు, గుడిశెలు తగులబడ్డాయి. 5,6 గడ్డివాములు వరుసగా వుంటే పక్కనే నాలుగడుగుల దూరంలో పూరి గుడిశెలు కూడా వున్నాయి. మధ్యలో వున్న వాములు తగులబడ్డాయి కానీ మొత్తం గడ్డివాములు, గుడిశెలు కాలిపోలేదు. పోలీసులు, కలెక్టరు నివ్వెరపోయారు. ఈ రాష్ట్రంలో హరిజనుల మీద జరుగుతున్న అత్యాచారాలు ఇక్కడవున్న మీరు కావాలని చేస్తున్న పరిస్థితి ఇది. పోలీస్ యంత్రాంగం మొత్తం ఉంది. దానిని ఆపలేదు. ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేసినట్లుగా యింతవరకు ప్రధాన నిందితులను ఇంతవరకు అరెస్ట్ చేయలేదు. తక్షణమే వారిని అరెస్ట్ చేయాలని కోరుతున్నాను. అంతే
40 గాకుండా 8 శవాలు మాత్రము దొరికాయి, అక్కడి దళితులు 20 మంది శవాలు కావాలని అడుగుతున్నారు. 8 మందివి దొరికినవి, మిగిలా 12 మంది శవాలు ఏమి అయినవి అని దళితులు ప్రశ్నిస్తున్నారు. అక్కడ వున్న తుంగభద్ర మురికి కాలవ ఎప్పటిదో 135 సంవత్సరాల నాటిది. మొత్తం మురికి నీరు వుంది, ఆ శవాలు ఏమైనవి? గజ ఈతగాళ్లు వచ్చారు, ఆ ప్రక్కన కూర్చున్నారు, ఎక్కడ వెదికారో తెలియదు, ఎట్లా వెదికారో తెలియదు, ఏమైందో తెలియదు యింతవరకు, అందుకని యీనాడు వున్న పరిస్థితులలో సోదరులు నర్సింలుగారు ఆనాడు తెలుగుదేశము ప్రభుత్వములో భాగస్వామిగా, మంత్రిగా వున్న సంగతి గుర్తు చేసుకోవాలి. కారంచేడు విషయంలో ఆనాడు రామారావుగారు చీరాల వెళ్లి బాధితులను పరామర్శించి కావలసిన సౌకర్యాలు కల్పించారు, అలాగే నీరుకొండ వెళ్లారు. మొన్న చుండూరులో జరిగితే కూడా వారు ముఖ్యమంత్రిగారి కంటే ముందే వెళ్లారు. వెళ్లి వెంటనే అక్కడ వున్న బాధితులను పరామర్శించడం జరిగింది. అక్కడ జరిగినటువంటి విషయాలు ఒక్కొక్కటి చెప్పాలంటే ఎన్నో వున్నవి. నష్ట పరిహారం అన్నారు, యింతవరకు ఏమి అయిందో తెలియదు, ప్రభుత్వం ఏ రకమైనటువంటి సమాధానం చెబుతుంది. బాధ్యులైన పోలీసులను యింతవరకు సస్పెండు చేయలేదు, వారిని సస్పెండు చేయడమే గాదు, సర్వీసు నుండి రిమూవ్ చేయాలి. బాధితులకు ఎక్స్‌గ్రేషియా యివ్వాలి, దోషులను వెంటనే శిక్షించాలి, బాధితులకు పునరావాసం కల్పించాలి. సోదరులు నర్సింలుగారు తెలుగుదేశం ప్రభుత్వములో కారంచేడు, నీరుకొండ సంఘటనలు జరిగాయి

అంటున్నారు, మరి ఆనాడు మంత్రిగా వున్నప్పుడు, హరిజనులకు న్యాయం జరిగిందను కున్నప్పుడు ఎందుకు రాజీనామా చేయలేదు అని అడుగుతున్నాను. ఏమైనా నేను కోరేది, ముండూరు సంఘటనకు బాధ్యులైన దోషులను వెంటనే శిక్షించాలి, పోలీసులను సస్పెండు చేయాలి, బాధితులకు ఎక్స్‌గ్రేషియా యివ్వాలి, వారికి పునరావాసము కల్పించాలి.

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య:- అధ్యక్షా, 6వ తేదీ నాడు జరిగినటువంటి మారణకాండకు కారకులైనటువంటి నిందితులను యీనాటికి గుర్తించలేదు, అరెస్టు చేయలేదు. అదే సందర్భంలో మళ్ళీ తిరిగి 17వ తేదీనాడు గుంటూరు ఎ.సి. కాలేజీలో సంఘటన జరిగింది. ప్రధానంగా సర్వజన అభ్యుదయ పోరాట సమితి అని ఒక అగ్రకుల దురాంహంకార ధనమదాంధ సంస్థ ఏర్పడి ఎ.సి. కాలేజీలో ప్రత్యేకంగా దళితులు వున్నటువంటి రూమ్స్‌కు వెళ్ళి మొత్తం అక్కడ వున్నటువంటి కాగితాలను, సర్టిఫికేట్స్‌ను, గుడ్డలను అన్నింటిని కూడా 17వ తేదీ ఉదయం లూట్ చేయడం జరిగింది. మళ్ళీ 10 గంటలకు వెళ్ళి దహనకాండ చేశారు, తిరిగి 5 గంటలకు వెళ్ళి మిగిలిన దహనకాండ చేశారు. ఎస్.పి. అక్కడే వున్నాడు, డిఐజి అక్కడే వున్నాడు, మొత్తం జిల్లాకు అది కేంద్రము. అది కూడ ఎవరి వైఫల్యం వల్ల జరిగింది? ఎవరి మీద బాధ్యత వేయాలి? దళితులకు సంబంధించిన దాదాపు 60, 70 రూమ్స్‌ను సర్వ నాశనం చేశారు. దళితులను రెచ్చగొట్టారు, విద్యార్థులను రెచ్చగొట్టారు. వారు బయటకు వచ్చి వుంటే 8 కాదు గదా, మరో 80 మంది విద్యార్థుల శవాలు గుంటూరు నడిబొడ్డులో ఎసి. కాలేజి ముందు గుర్తించవలసి వచ్చేది. ఒకవైపు యింత దారుణం జరుగుతూ వుంటే ఆ దళితులకు కాస్త ప్రేరణ శక్తిగా వున్న కత్తి పద్మారావును నిన్న గాక మొన్న పోలీసులు అరెస్టు చేసి అనేక ప్రాంతాలు తిప్పి నిన్న మళ్ళీ అయనను జైలులో పెట్టడం అంటే యీ ప్రభుత్వం వాస్తవానికి యీనాడు ఏ వర్గ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుంది? ఏ అగ్ర కుల దురాహంకారముతో యీనాడు యీ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తున్నదనేది అర్థం అవుతుంది. కత్తి పద్మారావు అరెస్టు యింకా కండ్లు తెరవనటువంటి జనానికి కండ్లు తెరిపిస్తున్నది. 6వ తేదీనాడు జరిగిన సంఘటనలకు సంబంధించి అనేక గ్రంథాలు వున్నవి. చాలా మంది చెప్పారు. నా వద్ద గ్రంథాలు వాసి ప్రింటు చేసినవి వున్నవి. వాటిని కూడ నేను అసెంబ్లీకి సబ్మిట్ చేయదలచుకున్నాను. 6వ తేదీనాడు యింత జరిగిన తరువాత 9వ తేదీనాడు శవాలను దహనం కొరకు ముండూరు తీసుకువెళ్ళడం జరిగింది. దహనం చేసే చోటుకు ఆ రోజే కలక్టరు వారికి పరిశీలను యిచ్చి, మీరు యిక్కడ దహనం చేసుకోండి, యిక్కడే స్మారక స్తూపం కట్టుకోండి అని జిల్లా కలక్టరు నాగారుజునగారు వారికి ఆ రోజే పరిశీలను యిచ్చారు. కాని నిన్నటి ఉదయం 20వ తేదీనాడు, మేమందరము స్మారక స్తూపాన్ని అక్కడ ఏర్పాటు చేయడానికి వెళ్ళాము. అక్కడ ఎట్లా వుంది పరిస్థితి? ముండూరు గ్రామానికి 10 కిలో మీటర్ల రేడియస్‌లో దాదాపు-144 సెక్షను కాదు అమలు జరిగేది - అక్కడ బహిరంగ మైనటువంటి స్వైనిక శాసనం అమలు జరుగుతున్నది. మమ్ములను పది కిలో మీటర్ల దూరములోనే ఆపు జేశారు, లోపలకు పోనివ్వలేదు. లోపల వున్న వారిని బయటకు రానివ్వడంలేదు, బయట వున్న వారిని లోపలకు పోనివ్వడం లేదు. అక్కడ వున్న దళితుల శిబిరానికి ఏవర్నైనా బియ్యం గాని, డబ్బు గాని, కూరగాయలు గాని తీసుకువెడుతుంటే

కూడ ఒయిజనే పోలీసుల వారిని నిరోధిస్తున్నారు. పిఠాపురం నుండి తెరువతి నుండి దళితులు 200 మంది వచ్చారు, ఆ 200 మందిని కూడ ఫైఫై స్టేషనులోనే అరెస్టుచేసి. యిద్దరు, ముగ్గురినే లోపలకు పోవడానికి అనుమతించారు. అంటే యీనాడు ఆలోచించండి. నేను చెబుతున్నది.....

పాలక పక్షము నుండి ఒక గౌరవ సభ్యులు:– చెప్పు .....

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– చెబుతున్నాను మీ కర్మకాండ, మీ దుర్మార్గం చెబుతున్నాను. నేను యిక్కడ చెప్పడం కాదు, ప్రజలు మీకు అంత్యక్రియలు చేయడానికి సిద్ధంగా వున్నారు. అందుకని తమాషా పడవద్దు, దమ్ములుంటే వీధుల్లోకి రండి తమాషా పడుదాము. అంతేగాని యిక్కడ నేను చెబుతుంటే దళితుల మీద గౌరవం వుంటే తమాషా పడవద్దు. మీరందరు కూడ ముద్దాయిలు అని చెబుతున్నాను. అందువల్ల మాకు బాధగా వుంటే మీరు నవ్వులాటగా వుంది. అందువల్ల అక్కడ వాస్తవంగా జరిగింది, అగ్ర కుల దురాంహంకారులు, అగ్రకుల భూస్వాములు, అగ్రకుల ధనవంతులు అందరు ఏకమై చేసినటువంటి సంఘటన. వారు కమ్మవారు కావచ్చు, రెడ్డి కావచ్చు, వెలమలు కావచ్చు, యింకెవర్నైనా కావచ్చు. ఏమైనా అందరు ఏకమైనారు. అందువల్ల దీని వెనుకాల ప్రభుత్వ రక్షణ లేదంటే ఎందుకు లేదు? ఈ పుస్తకములో చూడండి. ఇందులో వుండే ఒక్క అక్షరము అబద్ధం అని ఎవర్నైనా చెప్పగలిగితే నేను యీ శాసనసభ నుండి రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నాను. ఆ రోజు అక్కడనే కావు. జూలై 7వ తేదీ నుండి దీనికి ఒక ప్లాన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ప్లాన్‌లో వీరందరు వున్నారు – మోదుగుల మల్లిఖార్జునరెడ్డి, పోమిరెడ్డి, పోలూరు ప్రసాదరెడ్డి, గొర్రెపాటి ప్రసాద రెడ్డి, మరియు శ్రీనివాసరెడ్డి, వీరందరు దీనిలో వున్నారు. జూలై 9వ తేదీనాడు ఆ గ్రామములో హరిజనులకు కూలి యివ్వకూడదని, హరిజనులను గ్రామములోకి రానివ్వకూడదని, టీ బంక్‌లకు రానివ్వకూడదని, సినిమా హాల్‌లోకి రానివ్వకూడదని, హరిజనులు బస్సు ఎక్కకూడదని, యీ రకమైనటువంటి సాంఘిక బహిష్కరణ కొరకు నిర్ణయం తీసుకోవడం జరిగిందా లేదా? అసలు ప్రభుత్వం వుందా లేదా? దాని మీద యిరు పక్షాల వారిని అరెస్టు చేసి పోలీసులు కేసులు పెట్టారా లేదా, ఆగష్టు 6 నాడు కాదు, అంతకంటే నాలుగు రోజుల ముందు నుండి జరుగుతుంది. అందుకని రోజువారీ డైరీని బుక్ రూపములో ప్రింటు చేయడం జరిగింది. జూలై 12వ తేదీనాడు ఆ గ్రామముల 144 సెక్షనును మళ్ళీ విధించారు. అందుకని చెబుతున్నాను. 13వ తేదీన రెండు క్రిమినల్ కేసులు కూడా పెట్టారు. అవి క్రయిం నంబరు 54/91, క్రయిం నంబరు 55/91. ఆ తరువాత జూలై 29వ తేదీన 144 సెక్షను ఎత్తివేసారు. జూలై 19వ తేదీన ఎందుకు పెట్టారు, జూలై 29వ తేదీన ఎందుకు ఎత్తివేసారు? ఆగష్టు 4వ తేదీన అక్కడున్నటువంటి ప్రకాశం అనే మాల యువకుడు మండల రెవన్యూ కార్యాలయం వద్దకు వెళుతుండగా వీరశేఖరరెడ్డి నాయకత్వంలో రెడ్డి యువకులు కొందరు అతన్ని 'ఇట్రారా మాల లంజకొడకా' అని పిలిచి కవ్వించి కొట్టబోయారు. అంతేకాదు 10వ తరగతి చదువుతున్న మాల కులానికి చెందిన విజయపాల్ గ్రామంలో బోసు బొమ్మ సెంటర్ వద్ద ఉండగా తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి నాయకత్వంలో రెడ్డి అగ్రకుల వైకి వెళ్లి కర్రలతో కొట్టవచ్చారు. విజయపాల్ ఆ [illegible]

ట్రాక్టర్లో చేలికి గాయం అయింది. హత్యా ప్రయత్నం ఫలితంగా దెబ్బలు తగిలిన విజయపాల్‌ను పోలీసు ఎస్.ఐ. అరెస్టు చేసారు. హత్య ప్రయత్నం చేసిన వెంటనే కేసు పెట్టలేదు. ఆగస్టు 5వ తేదీ మధ్యాహ్నం మండల రెవిన్యూ కార్యాలయానికి వెళ్తున్న దొర టైపో డీలర్ గోళ్లమూడి యాకోబుపై రెండు దాడి చేసి కొట్టాడు కొట్టిన తరువాత ప్రతీకారంగా హరిజనులు తిరగబడ్డారు. తిరగబడిన తరువాత పోలీసులు వెళ్లి ఇరుపక్షాలకు సర్దుబాటు చేసారు. ఆ కారణంగా ఆగష్టు 6వ తేదీన అక్కడున్నవుండి ఎస్ ఐ. ని ట్రాన్స్‌ఫర్ చేసి వారికి నమ్మకమైన ఎస్.ఐ.ని వేమూరునుండి తీసుకొని వచ్చారు. అలాగే వారికి కావలసిన సిఐని కూడా వేసుకొని ఆగష్టు 6వ తేదీన హత్యాకాండ ప్రారంభించారు ఒక ప్లాన్ ప్రకారం పోలీసులు, అగ్రకులాలవారు - అందరూ ఏకమై పోలీసులు ముందువెళ్లడం హరిజనులను బెదిరించడం, బెదిరించి వచ్చిన వారిని కాళ్లు చేతులు విరగగొట్టడమే కాదు, వారు చనిపోకపోయినా సరే గోనె సంచులలో వేసి రాళ్లు వేసి ఆ తుంగభద్ర డ్రెయిన్‌లో వేసారంటే ఇది ఎంత నెమ్మదిగా చేసారో అర్థం అవుతున్నది. ఒక్క లారీ ఛార్జ్ చేసారా, ఒక్క రౌండు అయినా తుపాకులతో కాల్చారా? అంటే లేదు. 7వ తేదీ మధ్యాహ్నం 2,3 గంటలవరకు ఈ విషయం జిల్లా అధికారులకు కాని రాష్ట్ర అధికారులకు కాని తెలియనీయకుండా అట్లాగే అటకెక్కించి పెట్టారు. తరువాత తెలిసిందంటే ఇది కేవలం అక్కడున్నటువంటి వారిమీద వేయడానికేనా, చిన్నదిన్న ఆఫీసర్లమీద వేయడానికేనా? ప్రభుత్వానికి తెలియదా? ప్రభుత్వానికి తెలుసు. ప్రభుత్వానికి తెలిసి ఈ నాటకం ఆడారని నేను చెబుతున్నాను. నేను ఒక విషయం మనవిచేస్తాను. గౌరవనీయులు శాసనసభ్యులు, డెప్యూటీ స్పీకరు ధర్మారావుగారిని నేను ఒకటే అడగదలచుకున్నాను. ఒక నెల రోజులనుంచి మీ సియోజకవర్గంలో ఒక మండలం కేంద్రంలో హరిజనులకు అగ్రకులాలవారికి ప్రతిరోజు గొడవ జరుగుతూ ఉంటే ఎప్పుడైనా నీవు ఆ ఊరికి వెళ్లి దానిని పరిష్కారం చేయడానికి పూనుకున్నావా? పూనుకోలేదే. పూనుకోకపోగా ఇది ఎంత దూరం పోయింది. అది వెళ్లి వెళ్లి చివరకు 6వ తేదీన 8 మంది చనిపోయారు. దాదాపు 14 శవాలు ఇంకా తేలవలసి ఉంది. ఈ 14 మంది పేర్లు నేను చెబుతున్నాను. 1. దేవరపల్లి ఏసుపాదం, 2. బత్తుల ధారాసింగు, 3 బండికళ్ల పాపారావు, 4. తానా చింతల ఆదాం, 5. నేమ రంగయ్య, 6. గూడూరు రంగయ్య 7. బోరుగడ్డ సాంబయ్య, 8. దేవరపల్లి ప్రసాద్, 9. పెరికల దేవదాసు, 10. తప్పెట బాబు, 11. జాలాది సంతోషరావు, 12. జాలాది మధుసూధనరావు, 13. అలూరి దిబ్బయ్య, 14. జాలాది ప్రకాశరావు. ఈ 14 మంది ఈనాటికి కూడా కనిపించడం లేదు ఈనాటికి కూడా వారి ఆచూకీ తెలియడం లేదు. వీరి గురించి ప్రభుత్వం ఏమైనా పట్టించుకొంటుందా? అక్కడ పోలీసు అధికారులు ఏమైనా పట్టించుకొంటున్నారా? పట్టించుకోవడం లేదు సరికదా గుంటూరు జిల్లా యావత్తు మొత్తం అన్ని గ్రామాలలో, పట్టణాలలో 114 వ సెక్షను విధించారు. ఎందుకు విధించారు? ఈ రోజున దళితులందరూ సంఘటితమవుతున్నారనే ఉద్దేశంతో విధించారు. దానిని దెబ్బ కొట్టడానికి ఊరేగింపులు జరపనీయకుండా 144వ సెక్షను పెట్టారు. శ్రీ కత్తి పద్మారావును, ఇంకొక ఆరుగురిని ఎందుకు అరెస్టు చేసారు? కత్తి పద్మారావు ఎవరినైనా పొడిచాడా, ఎవరినైనా చంపాడా, ఇంకా ఏమైనా చేసాడా? ఏమీ లేదు. సి.ఆర్.పి.సి 151 అనే పేరుతో ఆయనను అరెస్టు చేసారు. దానికి 24 గంటలలో వదిలి వేయాలి. మొన్న అరెస్టు చేసారు,

సిన్న విమరల చేయలేదు, ఈవేళ పిడుదల చేయలేదు. ఆయన మీద ఇంకా ఏమీ కేసు పెడతారో, తడా కేసు పెడతారా లేకపోతే పీసా కేసు పెడతారా పి కేసు పెడదామో అర్థం కావడం లేదు. ఈ రూపంలో దళిత నాయకులమీద మాత్రం కేసులు పెదుతున్నారు. ఈ వ్యవస్థలో ఈ రాజ్యాంగంమీద, ఈ అసెంబ్లీమీద, పార్లమెంటు మీద ఈనాడు ఈ దాడికి గుర్నెనటువంటి దళిత శక్తులకు నమ్మకం కలిగించాలా లేదా కలిగించాలి అనుకుంటే ఆలోచించండి, కలిగించకూడదని అనుకుంటే ఆలోచించకండి. శ్రీ విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ వారు ఈ డబ్బు తీసుకొనడానికి నిరాకరించారు, ఆ నిరాకరించడానికి కారణం వారి వెనకాల ఉన్నటువంటి ఉగ్రవాదులు, రాడికల్సు అని చెప్పారు. ఇదంతా పెట్టుదు, అడుక్కోనివ్వదు అన్నట్లుగా ఉంది. హరిజనులకు ఈ రాజ్యాంగం మీద, అసెంబ్లీమీద, ఈ మంత్రి వర్గం మీద నమ్మకం లేదు. స్వాతంత్ర్యం వచ్చి 45 సంవత్సరాలు అయింది. స్వాతంత్ర్యం ఎవరికి వచ్చింది? ఉన్నవారికి, ధనవంతులకు వచ్చింది. ఈ శాసనసభలో ఉన్నటువంటి దళిత శాసన సభ్యులకు నేను ఒక విజ్ఞప్తి చెస్తున్నాను. అయ్యా – దళిత శాసనసభ్యులారా మీకు పార్టీ రెండవది. మొదటిది– ఈ దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం, బలం చేసినటువంటి ఉద్యమం కారణంగా – మహానీయుడు బాబేద్కర్ తీసుకొని వచ్చిన కొన్ని సంస్కరణల మూలంగా మీకు ఈ రోజున రిజర్వేషను హక్కులు వచ్చాయి. ఆ రిజర్వేషను హక్కులతో మీరు ఈనాడు శాసనసభ్యులు అయినారు, ఎమ్.పి.లు అవుతున్నారు. మంత్రివర్గంలో మీకు సమాన స్థాయి కావాలని అంటున్నారు. చానిని మేము 100% బలపరుస్తున్నాము. అక్కడ జాతికి అన్యాయం జరుగుతూ ఉంటే ఇక్కడ మీరు మాటలవరకే పరిమితం అవుతారా లేకపోతే ఏమైనా యాక్షను తీసుకుంటారా. మొట్టమొదటిసారిగా దళితుల మీద ఇంత అన్యాయం జరుగుతున్నది.

మిస్టర్ స్పీకర్:– ఇక మీరు కూర్చోండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– దళితులమీద ఇంత ఘోరకలి జరిగింది కనుక ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారు వెంటనే రాజీనామా చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్:– అధ్యక్షా, ఈనాడు మనం చుండూరులో జరిగిన దురదృష్టకరమైనటువంటి సంఘటనను శాసనసభలో చర్చిస్తున్నాము. చాలామంది గౌరవసభ్యులు అక్కడ జరిగినటువంటి సంఘటనల పూర్వాపరాలు, సంఘటనల పరంపరలు చాలా వివరంగా వివరించారు. నేను ఆ వివరాలలోకి పోవడం లేదు. అయితే ఈ దాడుల యొక్క స్వభావం ఏమిటని మనం జాగ్రత్తగా చూసినప్పుడు ఇది ఖచ్చితంగా అగ్రవర్ణ దురాహంకారులు, అగ్రవర్ణాలలోని హరిజనేతరులలో ఉన్న ఇతర పేద కులాల వారు, వెనుకబడిన కులాల వారితో సహా – వీరందరినీ పోగుచేసుకొని దళితుల మీద సాగించినటువంటి అమానుషమైన దాడి ఇది. యితర పేద కులాల వారితో సహా పోగేసుకుని దళితుల మీద దాడి చేయడం అనేది కేస్ట్ సప్రస్, అప్రస్ అని విన్నవించుకుంటున్నాను. ఈ సంఘటన జరిగింది పోలీసు క్యాంపు ఉండగా అమానుషమైన దాడి జరిగింది. దీనిలో పోలీసు ఆఫీసర్సులో సహా ఏముగ్గురు అయినారు వారికి సంబంధం లేకుండా జరుగదు. వారే ఎవ్వరున్ను

కానిస్టిరేటర్ను, యిందుకు బాధ్యత వహించవలసింది రాష్ట్ర ప్రభుత్వము. దీని నుంచి గుణపాఠము నేర్చుకోవాలి. చుండూరు సంఘటన తొలి సంఘటన కాదు. చాలు చేయడం యిది మొదటి సారి కాదు. అనేకం జరిగినవి. ఈ సంఘటన జరిగినటువంటి మరుక్షణమే మరొక పేరుతో దళితులకు వ్యతిరేకంగా గుంటూరులో ఎని కాకెక దగ్గర యితర ప్రాంతాలలో జరిగిన సంఘటనలు, పట్టణ ప్రాంతాలలో జరిగినటువంటి బండ్లు మన కళ్ళు తెరిపిస్తున్నాయి. అంటే – హరిజనులు సంక్షేమం కోసము, వారి శ్రేయస్సు కోసము పాటుపడే వారము ఏ తరగతి వారమైనా సరే గమనించవలసినది హరిజనేతర కులాల, అగ్రవర్ణములతో సహా అందులో ఉన్నటువంటి కష్టజీవి జన సమూహాన్ని మనం వెనకాల వేసుకోనకపోతే హరిజనులు మాత్రమే ఒంటరివారైపోయి విపత్కర పరిస్థితులు చివరకు దాపురిస్తాయి, సమాజములో జీవించలేని పరిస్థితులు వస్తాయి. కాబట్టి దురదృష్టకరమైన పరిణామాలు రాకుండానే మనం అందరిని కలుపుకుని పోయే విశాల దృష్టి కావాలి. దళితులు ఒక విషయాన్ని గమనించాలి. అగ్రవర్ణాలు వారు మరొక విషయాన్ని గమనించాలి. ఎన్నో వేల సంవత్సరాల నుంచి కుల వ్యవస్థ ఉన్నది. కన్ని కులాల వారు కలిసి ఉంటున్నారు. నాటి నుంచి ఉన్నమనేది ఒక ఎత్తు. నేటి నుంచి ఉండడము అనేది మరొక ఎత్తు. నేటి నుంచి ఉండము అనేది – బానిస ప్రభుత్వాలు అగ్రవర్ణ భూస్వాములు, ధనిక వర్గమువారు, పెట్టుబడిదారీ వర్గము వారు చెప్పినట్లుగా విని ఏదురు మాట్లాడకుండా అనేక రకాల అవమానాలకు గురి అవుతూ అప్పుడు సజావుగా సాగినట్లు కనిపించింది. ఆ రకంగా అనేక సంవత్సరాలు గడిచింది. కాని కాలము మారింది. యిప్పుడు దళితులు చదువుకుని ఉద్యోగాలు సంపాదించుకుని రిజర్వేషను మూలముగా రాజకీయ పదవులు సంపాదించి, కష్టపడి చదువుకుని వ్యవసాయంలోను, ఇతర వృత్తుల లోను డబ్బు సంపాదించుకుని పాపం సమాజములో తల ఎత్తుకుని నిలబడగలిగే స్థితి వచ్చే సరికి నాటి నుంచి దళితులను అణచడానికి అలవాటు పడ్డ అగ్రవర్ణాల వారికి యిప్పుడు యిది ఎబ్బెట్టుగా ఉంది. అగ్రవర్ణాలు అని చెబుతున్నప్పుడు నేను చాలా చైతన్యవంతము గాను, విడమర్చి చెబుతున్నాను. దీనికి ధనిక వర్గాలు, భూస్వాములు, పెత్తందార్లు మాత్రమే ప్రధాన బాధ్యులు. వారికి వచ్చిన అవసరాన్ని గుర్తించి మిగిలినవారిని మనం అంతా ఒక్కటే కులము వారమని, చూశారా దళితులు, హరిజనులు ఏ రకంగా చేస్తున్నారో చూశారా మనమంతా ఏకం కావాలి, మనమంతా ఒక్కటే కులమునని చెప్పి సమీకరించుకుని మీగతా వారిని దెబ్బ తీస్తారు. యిది మనం గమనించవలసి ఉంది. కాలం మారింది. పరిస్థితులు మారినవి. మానవులు అంతా ఒక్కటేనని అనుకునే విశాల దృష్టి లేకపోతే ఈ సమాజములో పరస్పరం కలిసి జీవించడం అనేది చాలా కష్టసాధ్యమని మనవి చేస్తున్నాను. నాటి నుంచి అగ్రవర్ణాలు వారు ఈ విధంగా వ్యవహరించి లాభపడుతున్నారు. వారు ఏరిని ఆసరాచేసి పెత్తందారీతనం చేస్తున్నారు. కాలం మారింది. ఈ పద్ధతి పోవాలి. వాళ్ళలో ఉన్న మానవత్వమును తల ఎత్తుకునే విధంగా చేయాలి. సమాన హోదా, సుఖ జీవనం వీరికి అవసరం ఏర్పడింది. ఈ రకమైన విశాల దృష్టి, ఉదారత్వము ముఖ్యంగా ధనిక వర్గాల నుంచి, అగ్ర వర్ణాల నుంచి రావలసి ఉంది. దళితులకు సంబంధించి గుర్తించవలసినది ఏమిటంటే ఏ పని చేసినప్పుడైనా కులాన్ని ఎలిమినేట్ చేయలేము. ఒక మతాన్ని ఎలిమినేట్ చేయలేము. కాలక్రమేణా రావలసిన మార్పు అది. అటువంటిప్పుడు మిగతా కులాలలో ఉన్న

ప్రజానీకము యొక్క అభిమానాన్ని సానుభూతిగా మార్చుకుని మాట్లాడుకునే విధముగా ఉండాలి. నేను దళితుణ్ణి, నేను మాత్రమే మానవుడిని, మిగతావారు మానవులు కారు, నా కులము మాత్రమే కులము, మిగతా వారిది కులము కాదు అనే ధోరణిలో పోతూ భూస్వామ్య వ్యతిరేకతను పెంచుకుంటూ పోతే దీనికి ఎక్కడా అంతు అంటూ ఉండదు. వాస్తవానికి భూస్వామ్య వ్యతిరేక పోరాటము అని, పెట్టుబడిదారీల వ్యతిరేక పోరాటము అని అంటారు, యిది వర్గపోరాటము కుల పోరాటము కిందకు రాదు. చాలామంది కులము ఏమిటో, వర్గము ఏమిటో తేడా తెలియకుండా ఈ పదాలు వాడుతూ ఉంటారు. భూస్వామ్య విధానాన్ని రద్దు చేయవచ్చు, పెట్టుబడిదారీ విధానాన్ని రద్దు చేయవచ్చు కాని కుల వ్యవస్థను ఏ విధంగాను రద్దు పరచలేము. ఈ కుల వ్యవస్థ అనేది రాను రాను, సమాజములో అంతర్వర్ణ వివాహాలవలన ఏదైనా మార్పురావలసివుంటుంది తప్ప వేరే విధంగా రాదు. వేలసంవత్సరాల నుంచి ఉన్నటువంటి కుల వ్యవస్థ యిది. మిగిలిన మతాల వారితో సహజీవనం గడపాలనే విశాల దృష్టి వస్తే తప్ప కుల వ్యవస్థ పోదు. స్టేజీలు ఎక్కి మైక్ ఉంది కదా అని ఉపన్యాసాలు రేగొట్టడం మొదలు పెడితే అది మాత్రము ఎదురు తిరుగుతుందని మాత్రము దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది. చుండూరు సబ్జెక్టుకు సంబంధించి ఒక విషయం మనవి చేయదలచుకున్నాను.

మిస్టర్ స్పీకర్:– యిప్పటికి సబ్జెక్టులోకి వచ్చారన్న మాట .....

శ్రీ యం. ఓంకార్:– ప్రభుత్వ దృష్టిలో రాను రాను కాంగ్రెసు ఐ పార్టీకి చెందిన హరిజనుల మీద దాడి జరిగితే హరిజనుల మీద దాడి జరిగినట్లు లెక్క. అదే విధముగా తెలుగుదేశం పార్టీకి చెందిన హరిజనులు మీద దాడి జరిగితే హరిజనుల మీద దాడి జరిగినట్లు లెక్క. కమ్యూనిస్టు పార్టీకి చెందిన వారిమీద, వేరే ప్రతిపక్షము పార్టీకి సంబంధించిన వారి మీద దాడి జరిగితే వారు హరిజనులు కాదు, గిరిజనులు కాదు. అది చాలా తప్పండి. హరిజనుల మీద జరిగినా, గిరిజనుల మీద జరిగినా దాడిగానే పరిగణించి వారికి విముక్తి కలిగేటట్లు చూడాలి. పాక్షిక దృష్టితో సమస్యను పరిష్కరించ వద్దు. చుండూరు సంఘటనకు సంబంధించి కొన్ని సహాయాలు, కొన్ని రాయితీలు ప్రకటించారు. ప్రకటించిన రాయితీలు, సహాయాలు వారికి వెనువెంటనే అందేటట్లు చూడాలి. అక్కడ నష్టాలు హరిజనులకు, హరిజనేతరులకు జరిగినవి. ఈ నష్టాలు అనేది అగ్రవర్ణాలలోని పేదవారు, కూలీవారు, వెనుకబడ్డ కులాల వారు కూడా ఉన్నారు. వారి ఆస్థులు ధ్వంస మైనవి. వారి యిండ్లు తగులబెట్టారు. కుల సంఘర్షణ, మత సంఘర్షణ విషయంలో అందరిని సమ దృష్టితో చూడవలసిందిగా కోరుతున్నాను. మత భేదము, కుల భేదము చూపకండి. స్పెషల్ కోర్టులే ఏర్పాటు చేస్తారో, జుడిషియల్ ఎంక్వైరీ చేయించుతారో అక్కడ ఉన్నటువంటి హరిజనులకు ఏది సమ్మతముగా ఉంటే అదే చేయండి. ఏది చేస్తే వారికి న్యాయం జరుగుతుందో అదే చేయండి. శాశ్వత పరిష్కార మార్గము వెతకాలి. శాశ్వత పరిష్కార మార్గము విషయంలో నేను అన్ని రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రచురణకి కూడా ప్రత్యేక బాధ్యత ఉంది. కుల వైషమ్యాలు పెంచకుండా మతసామరస్యము పెంచే విధముగా వార్తలు తీసుకోవాలి. యిందుకు సంబంధించి

[illegible]చ్చాలు ఉండాలే. ఇంతే ఇప్పటి చర్చ ఉండకూడదు. దీనికి మూల కారణాలను సరిగా విశ్లేషించబడడం లేదు. జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో సామాజిక ప్రాధాన్యతకు ప్రాధాన్యము ఉన్న విషయాలలో సరిగా అమలు జరుగుతున్నాయో పరిశీలించాలి. హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన తరగతుల వారికి ఉన్నటువంటి రిజర్వేషన్లు సరిగా అమలుపరిచేటట్లు చూడాలి. ప్రభుత్వములో మంత్రులుగా తీసుకునే విషయంలో గాని, రాజకీయ పార్టీలకు సంబంధించిన పదవుల విషయంలో దాదాపుగా అదే రకమైన నిష్పత్తిలో మంత్రులుగాను, కమిటీలలోను తీసుకోవాలి. మిగతా అన్ని కులాలతో పాటుగా వీరు కూడా తల ఎత్తుకుని తిరిగేటట్లుచూడాలి. ఒకే కులానికి అత్యున్నత ప్రాముఖ్యత యిస్తే బెడిసి కొడుతుంది. రిజర్వేషనుకు వ్యతిరేకంగా సాగే ఉద్యమాలను ప్రభుత్వములో ఉండే అధికారులు పెంచి పోషిస్తున్నారు. రిజర్వేషనుకు వ్యతిరేకంగా సాగే ఉద్యమాలను ఖచ్చితంగా అణచివేసి మొగ్గలోనే త్రుంచి వేసి అపవలసిన అవసరం ఉంటుంది. వర్ణాంతర వివాహాలను మనము ఎక్కువగా ప్రోత్సహించినట్లయితే ఈ కుల వైషమ్యాలు తగ్గుతాయి. మన ప్రభుత్వము ఏ స్థితిలో వుందో కాస్త చూడవలసిన అవసరముంది. ప్రభుత్వ యంత్రాంగములో పోలీసులతోపాటు కుల విద్వేషాలు పేరుకొని పోయాయి. అది ఆలోచించకపోతే పరిష్కారము కాదు.

ముఖ్యమంత్రిగారి యొక్క ప్రధాన సెక్రటరీ అయిన మాధవరావుగారి మీద ఇదివరకు వర్చకు వచ్చింది. పత్రికలలో చూచాము. మేము బాధపడ్డాము. ఆయన మీద చేయి వేసుకొన్నారా, లేదా అనేది వేరు విషయం. కానీ చేయి చేసుకొన్నారని అనుమానించడానికి వీలయినంత తీవ్ర స్థాయిలో ప్రచారం వచ్చిందని అంటే నిజంగా సంఘటన ఇంత తీవ్ర స్థాయిలో జరిగివుంటుందనేది కనబడుతున్నది. ఆయన బేబుల్ అద్దము పగిలిందా, ఆయిన వంటిమీద దెబ్బ తగిలిందా తగలలేదా ఏది ఎలా వున్నా, నేనొక మాట అంటాను. ఇదే పనిని ఒక హరిజన నాయకుడు లేదు ఒక హరిజన ఆఫీసరు లేక హరిజన వ్యక్తి చెసి వుంటే మీ ప్రభుత్వము వారికే వుండేదా? బాధకు గురయిన వాడు హరిజనుడయ్యాడు. దాడి చేసినది అగ్రవర్ణానికి సంబంధించిన వాడయ్యాడు. ఖచ్చితమైన పక్షపాతము అది ఎక్కడా కాదు ఏ బయటనో కాఫీ హోటల్లోనో సారా దుకాణము వద్దనో జరిగి వుంటే ఏదో అనుకోవచ్చు. ముఖ్యమంత్రిగారి కార్యాలయంలో ప్రధాన కార్యదర్శికి ఇది జరిగిన తరువాత, మీ వైపు నుండి ఏమి చర్య తీసుకొన్నారు? ఆయనను ఇప్పటికే జైలులో పెట్టాలిసి వుండె. అదే గనుక హరిజనుడు చేసి వుంటే లేదా వెనుకబడిన వాడు చేసి వుంటే, ఈవాటికి ఎంత శిక్ష ఇచ్చివుండే వాళ్లో? ఇక్కడ అగ్రవర్ణాల వారి దురహంకారము దళితుల అణచివేత కళ్లకు కట్టినట్లు కనబడుతున్నది. ఈ ప్రభుత్వము తన బాధ్యత నుండి తప్పించుకొనడానికి వీలు లేదు. ఏదో సమాధానము ఆ మాట, ఈ మాట చెప్పడం కాదండి. రాష్ట్ర వ్యాప్తంగా రోజూ జరుగుచున్నాయి. మిత్రులు చెప్పారు. రాష్ట్ర స్థాయిలోనే కాదు, ఎస్.టి; ఎస్.సి.సెల్ వుందని అన్నారు. రాష్ట్ర స్థాయిలోనే కాదు జిల్లా స్థాయిలో కూడా వుంది. ఎస్.పి.గారు కలెక్టరుగారు దానిలో వున్నారు. అవన్నీ ఇనెఫిక్టివ్. శ్రీకాకుళం జిల్లా, నాపరకొండ, మండల్ అలుజుగ్గామంలో 16-6-91వ తేదీన అక్కడ ఎం.సి.ఊ.ఇ.ల చే చంపబడ్డ కామిడి గొల్లపల్లి హశిరయ్య అనే హరిజనుడు కూళ్లకోసము పోరాడుచూవుంటే [illegible]

వంవారు. ఆయన కొడుకును 'వికలాంగునిగా' చేశారు. దానిపైన చర్య ఏమీ లేదు. పైగా ఏ భూస్వాములయితే – అగ్రవర్ణాల వారు దాడి చేశారో వాళ్లందరిని రక్షించడానికి తీవ్రమైన ప్రయత్నము హైలెవెల్‌లో జరుగుచున్నాయి. అటువంటి పక్షపాత ధోరణి జరుగకుండా వుండాలని కోరుతున్నాను.

డా. కె. శివప్రసాదరావు:– అధ్యక్షా, గుంటూరు జిల్లాలో మండూరు గ్రామంలో 6వ తేదీన జరిగిన ఘోర కలి దారుణమైన మారణకాండ. నేను దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ సంఘటనను గురించి ఇంతకు ముందు గౌరవ సభ్యులు తీవ్రంగా చెప్పారు. ప్రభుత్వానికి సూచన చేశారు. కొంత మంది సభ్యులు మాట్లాడుతూ, గతములో నీరుకొండలోనూ, కారంచేడు లోనూ జరిగాయి కదా అని అన్నారు. అప్పుడు జరిగిన సంఘటన వాస్తవమే. ప్రభుత్వము కూడా తీవ్రంగా స్పందించింది. సరియైన చర్యలు తీసుకుందని మనవి చేస్తున్నాను. ఇలాంటి హరిజనుల మీద దాడులు, హత్యలు, కంచికచెర్లలో, ఓగిలేరు, భీమవరం గ్రామాల నుంచి మొదలయ్యాయి. 1979 నుండి – 1983 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వము వచ్చినప్పుడు హరిజనుల మీద జరిగిన హత్యలు కానీ, అరాచకాలు గానీ చూస్తే, 700 సంఖ్యలో వున్నాయి సుమారుగా అయితే మండూరులో జరిగిన తీవ్రమైన, ఒక పథకం ప్రకారం సుమారుగా 25 మందిని పంపినట్లు, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత అటువంటి సంఘటన జరుగలేదు. ఇది మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. ఈ సందర్భంగా ఎన్నో విషయాలు చెప్పినప్పటికీ, కూడా, అందులో 4–5 ప్రధాన విషయాలు చెబుతున్నాను. అసలు మండూరులో ఎంత మంది చనిపోయారో స్పష్టంగా తెలుసా? చనిపోయిన 8 మంది శవాలను తెలుసుకొని, ఒక మనిషి చలించిపోయి హృద్రోగముతో చనిపోయారు. యింకో 9 మంది పది రోజుల నాటి సంఘటన అయినప్పటికీ, ఈనాటికి అడ్రసు లేకుండా, ఆచూకీ లేకుండా పోయారు. 18 మంది పోతే చుట్టుప్రక్కల గ్రామాల నుండి అయితానగరు గాని, ఇంటూరు గానీ ఆ గ్రామాల నుండి బంధువులుగా, స్నేహితులుగా చూడటానికి వచ్చినవారితో కొంత మంది కనిపించలేదు. వీళ్లను, వాళ్లను కలిపితే 25–30 మంది వరకు మధ్యలో చంపబడ్డారన్న విషయాన్ని ప్రభుత్వము గమనించిందా లేదా? మండూరు సంఘటన 6వ తేదీ జరిగితే 7వ తేదీ సాయంత్రము వరకు సమాచారము వారికి తెలియదు. అది మండల కేంద్రము. ప్రభుత్వానికి సంబంధించిన శాఖలు అక్కడే వున్నాయి. కేవలం 7–8 కి.మీ. దూరంలో తెనాలి వుంది. కమ్యూనికేషన్ పంపాలంటే 5 నిముషాలు కూడా పట్టదు. 24 గంటలు పైన జిల్లా యంత్రాంగానికి గానీ, పోలీసు యంత్రాంగానికి గాని పత్రికా రంగానికి గానీ సమాచారము తెలియనీయకుండా అణచివేశారని అంటే, ఎంత పథకము ప్రకారం అక్కడ వుండే అధికార యంత్రాంగాన్ని గుప్పెట్లో పెట్టుకొని జరిపారో గమనించాలని కోరుతున్నాను. శవాలు అక్కడక్కడా పడినా కూడా, అధికారుల సమక్షములో ఇవి జరిగినా కూడా 'ఈ శవాలు ఫలాని వాళ్లవి, ఆ శవాలు ఫలాని వాళ్లవని చెప్పడానికి కూడా అధికారులు ప్రయత్నించలేదు. బాధితులుఎవరయితే ఉన్నారోవారే తిరిగి గ్రామంలోకివచ్చి, ఫలానివారు ఫలానిచోట చంపబడివున్నారని చెప్పవలసిన స్థితికి వచ్చింది. అయితే ప్రభుత్వపరంగా శవాల ఆచూకీ తీయలేదు. మొత్తూరులో 2–3 శవాలున్నాయని చెప్పినాకూడా,

అక్కడున్న కొంత మంది గ్రామ పెద్దలు రౌడీలు, గూండాలు, హత్యలు చేసిన హంతకులు ఆ శవాలను తీసుకొనిరానీయకుండా అడ్డుపడ్డారు· గజ ఈతగాళ్లను తెచ్చామని చెప్పారు· కాలువలో పడిన శవాలను వెలికితీస్తామని చెప్పారు· 4-5 రోజులయినా గజ ఈతగాళ్లు రాలేదు· వెలికితీసే ప్రయత్నము జరగలేదు· నిందితుల పేర్లు గాని, ఎవరి నాయకత్వములో దాడి జరిగిందో పేర్లు చూసినప్పుడు, కాంగ్రెసులో ఒక కులానికి చెందిన వారు వున్నారన్న విషయాన్ని గమనించాలని మనవి చేస్తున్నాను· ప్రభుత్వము అక్కడ సత్వర చర్యలు తీసుకొని వుంటే కనీసము వాళ్లు గ్రామం విడిచి వెళ్లేవారు కాదు· అక్కడే వుండే వాళ్లు· కానీ ఆ నమ్మకము ఆనాటికీ, ఈనాటికీ కూడా ఆ గ్రామంలో కలిగించలేదు· గుంటూరు జిల్లాలో ఈనాడు కాదు, గత 15 సంవత్సరాల నుండి నేరాల సంఖ్య తీసుకుంటే రాష్ట్రములో అన్ని జిల్లాల కంటే ఈ జిల్లాలో ఎక్కువ· అక్కడ నెల రోజులు ఎస్·పి· అధికారంలో లేకపోవడంవల్ల పోలీసు యంత్రాంగము నిర్వీర్యమయింది· ఏమీ చేయాలో, ఎవరి నాయకత్వములో చేయాలో తెలియక కన్ఫ్యూజన్ స్టేట్‌లో వుండడం జరిగింది· ఒక నెల రోజులు అక్కడ ఎస్·పి·ని ఏర్పాటు చేయని నిర్లక్ష్య వైఖరికి ప్రభుత్వము బాధ్యత వహించవలసిన అవసరం వుంది· అరవ తేదీన సంఘటన జరిగితే, 9వ తేదీవరకు ముఖ్యమంత్రిగారు అక్కడకు వెళ్లలేకపోయారు· ముఖ్యమంత్రిగారు అక్కడకు వెళ్లిన తరువాత వారిలో నమ్మకము కలిగించడానికి, వారికి కావలసిన సహాయ కార్యక్రమాలను ఒనగూర్చడానికి ప్రయత్నము చేసి, ఎన్నో రాయితీలు ఎనౌన్స్ చేశారు· వారి మాటలు కోటలు దాటాయి గానీ, అడుగులు గడప దాట లేదు· అక్కడ ముద్దాయిలు ఎవరయితే వున్నారో వారు మూడు రోజుల్లో సరెండర్ అవకపోతే, వారి ఆస్తులను ప్రభుత్వము స్వాధీనము చేసుకొంటుందని ఆస్తులను వేలం వేసి, బాధితులకు అందజేస్తామని అన్నారు కానీ ఈనాటి వరకు ప్రయత్నం జరగలేదు· అంతేకాకుండా ఒక మృద్ధునికి లక్షరూపాయలు 3·2 ఎక్స్‌గ్రేషియా క్రింద యిస్తామన్నారు· కాని యింతవరకూ యివ్వలేదు· పేదల్నైన మ బాధితులకు యింతవరకూ యీ ఎగ్స్‌గ్రేషియాలు యివ్వలేదు· అంతే కాదు యీ సంఘటన జరిగిన తరువాత మృతదేహాలను ఖననం చేయడానికి తీవ్రమైన బందోబస్తు ఏర్పాటు చేయలేదు సరికదా యీ సంఘటనలలో ఊరేగింపు జరుగుతున్నప్పుడు తీవ్రవాదులు కొంత మంది జేరి పేదల ఆస్తులు నష్టము చేసినట్లు తెలిసింది· అంతేకాకుండా ఆ అల్లర్లలో ఒక పెద్ద మనిషిని కూడా వంపించడం జరిగింది· ఈ సంఘటనలు జరుగుతున్నప్పుడు ప్రభుత్వం తరఫునుంచి కూడా సరైన ఆదేశాలు కలెక్టరు, జాయింటు కలెక్టరు, పోలీసు ఆఫీసర్లకు లేకుండా ఉండడంవల్ల ప్రతీకార చర్యలు అమాయకులైనవారిమీద తీవ్రంగా జరిగినాయి· గ్రామాలలో మధ్యలోనే కొన్ని ఇళ్లను తగులబెట్టి, అక్కడనే ఆ శవాలను ఖననం చేయడం జరిగింది· అగ్రవర్ణాల వారు, హరిజన కుటుంబాలవారు మధ్య కక్షలు మిగిలిపోయినాయి·

(ఇంటరప్షన్స్)

(అధికార పక్షం నుండి 'మీరు యిదివరకు హోమ్‌మంత్రిగా ఉండి ఏమి చేశారని' అన్నారు·)

అధ్యక్షా, యీ రోజున అగ్రవర్ణాలవారు చాలామంది చనిపోయినా, యీ హరిజనులు చనిపోయినా అట్లాగ చంపించినవారు వారు యొక్క బంధువులేగాని యీ హరిజనులను హత్య చేసింది అగ్రవర్ణములవారు మాత్రంకాదు. ఈ విధంగా హత్యలు జరుగుతూంటే సర్వోదయ పోరాట సమితి వారు ఒకరు యిందులోకి ఎంటర్ అయినారు. సత్యనారాయణరెడ్డి గుంటూరు, శ్రీనివాసుల్‌రెడ్డి యీ యువజన నాయకులు అక్కడ బందులను రాస్తా రోకో కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. కాంగ్రెసు పార్టీలో ఉన్న రాజకీయ వాదులు వడుపుతున్న యీ హత్యాకాండలను యీ ప్రభుత్వం తరఫు నుంచి తీవ్రంగా ఖండించడంలో విఫలం కావడం జరిగింది. అందువల్లనే యీ హరిజనులకు ప్రభుత్వంపై విశ్వాసం. ఇప్పుడు 105 సంవత్సరాల కాలం అనుభవం ఉన్న ఏ.సి. కాలేజీ గుంటూరు మీద, లక్షలాది మందుకి జ్ఞానాన్ని ప్రసాదిస్తున్న ఏ.సి. కాలేజీ మీద శ్రీనివాసుల్‌రెడ్డి, యువజన నాయకులు దాడి జరిపారంటే దానివల్ల యీ ప్రభుత్వం ఎంతవరకూ వైఫల్యం తెలుస్తున్నది. అక్కడ విద్యాలయం అని కూడా భావించకుండా బాంబులను వేసి హాస్టల్‌లో సామగ్రిని తగుల పెట్టి అక్కడ విద్యార్థులకు, లెక్చరర్లకు, పేరంట్సుకు గుంటూరు ప్రజలకు భయభ్రాంతులను కలిగించారు. అటువంటి అరాచక చర్యలు చేసినవారిమీద యీ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా ఎవరైతే యీ సంఘటనలలో చనిపోయారో, ఏ పేద ప్రజల ఆస్థులకు నష్టం కలిగిందో వారిని ప్రభుత్వం పెంటనే గుర్తించి వారికి ఎక్స్‌గ్రేషియా క్రింద వెంటనే ధనరూపంలో యివ్వాలని కోరుతున్నాను. నాకు యీ అవకాశం కల్పించిన అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిరణ్‌కుమార్ (అచ్చంపేట):- అధ్యక్షా, చుండూరు గ్రామంలో దాడులు హరిజనులపై జరిగి కుల సంఘర్షణలు జరిగి మారణహోమం అక్కడ చేయబడింది. అంతే కాకుండా యిక్కడ శోచనీయమైన విషయం ఏమిటంటే హరిజనులపై ముకుమ్మడిన దాడి జరిగింది. అటువంటి వర్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రభుత్వం కూడా యీ వర్యలను రాజకీయభేదం లేకుండా ఖండించాలని కోరుతున్నాను. ఇది జరిగిన తరువాత ప్రభుత్వం తరఫునుంచి ముఖ్యమంత్రిగారు వెళ్లినప్పుడు అక్కడ కొంత వారికి కావలసిన వాటి విషయంలో కార్యక్రమాలు చేయడం జరిగింది. అయితే అంతకుముందు ముఖ్యమంత్రిగారు వెళ్లకముందుగానే గ్రామాలలో కొంతమంది యిలా చేయాలి, అలా చేయాలి అని అన్నమీదట తరువాత ముఖ్యమంత్రిగారు వెళ్ళిన దానికి తేడాలు వచ్చి కొంత యిబ్బంది కలిగింది. ఇక్కడ అనేక మాసాలుగా రెండు కులాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం జరిగిన ఫలితమే యీ దుస్సంఘటనల ఫలితమని నేను ఖచ్చితంగా మనవిచేస్తున్నాను. ఈ విధంగా దాడులు జరుగుతాయని తెలిసి కూడా అక్కడ ఉన్న పోలీసు యంత్రాంగం, ఇంటిలిజెన్సువారు సరిగా ముందుగా తెలుసుకొని తగుచర్యలు తీసుకోలేకపోవడం వల్ల యీ విధంగా మారణహోమం జరిగింది. ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది. అక్కడ పోలీసు సూపరెంటెండెంటు కాని మరి కొంతమంది ముఖ్య అధికారులు గాని లేక ఆ పోస్టులు ఖాళీగా ఉండడంవల్ల కూడా తగు ఆదేశాలు ప్రభుత్వం నుంచి అందక క్రింది అధికారులు తగు సమయంలో యాక్షన్ తీసుకోలేకపోయారు. ఇక్కడ యీ దాడులు కూడా

చాలా ప్లాను ప్రకారంగా జరిగాయి· కొన్ని గోనె సంచులలో శవాలను వేసి గోదావరి నదిలో పడవేసినప్పుడు దానిని కూడా కనిపెట్టలేని పరిస్థితిలో యీ ప్రభుత్వం ఉన్నదంటే దానికి చాలా బాధపడుతున్నాము· ఈ కులాల సంఘర్షణలలో ఏ కులంవారు అయినా సరే భూస్వాములైనా కూడా ఎటువంటి సాంఘిక వ్యతిరేక శక్తులు ఈ అరాచకాలకు పాలుపడినాయో అటువంటి వారిని ప్రభుత్వం పూర్తిగా అణచివేయాలని మనవిచేస్తున్నాను· ఇప్పటికి కూడా 50–40 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలన తరువాత కూడా వారి ప్రభుత్వ హయాములోనే యీ దాడులు జరుగుతున్నాయంటే యిది చాలా శోచనీయమైన విషయంగా భావిస్తున్నాను· ఏ కారణాలవల్ల యీ దాడులు చేసినవారిని యిన్నిరోజులనుంచి అణచివేయడానికి చట్టాలు అడ్డువస్తున్నాయో అటువంటి చట్టాలను సవరించి యీ కాంగ్రెసు ప్రభుత్వం యిటువంటి దాడులను అణచివేయక పోయిందంటే ప్రజలకు యీ ప్రభుత్వం పైన ఏ విధంగా విశ్వాసం ఉంటుందో ఆలోచించుకోవాలని మనవిచేస్తున్నాను· ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఏవో కమిషన్లు వేస్తున్నారు· కాని అటువంటి కమిషన్ల వల్ల కాలయాపన జరిగి దోషులు శిక్షింపబడనందువల్ల యీ కమిషన్ మీద కూడా ప్రజలకు విశ్వాసం పోతున్నది· ప్రజలకు వాస్తవాలను వెలికితీయలేని యీ కమిషన్లపైన అనుమానాలు వస్తున్నాయి· కాబట్టి యీ-ప్రభుత్వం అటువంటి అడ్డంకులను తొలగించి దుండగులను శిక్షించాలని కోరుతున్నాను·

శ్రీ పి· పెంచలయ్య (సూళ్ళూరుపేట):– అధ్యక్షా, చుండూరు గ్రామం-చిషయంలో జరిగిన సంఘటనలు చూసుకుంటే యిక్కడ కొందరు శాసన సభ్యులు చెప్పిన విషయాలు కాకుండా యింకా కొన్ని ముఖ్య విషయాలు చెప్పడానికి ప్రయత్నం చేస్తాను· వారు చెప్పిన సూచనలతో నేను ఏకీభవిస్తున్నాను· అయితే అధ్యక్షా, యీ చుండూరు గ్రామంలో హరిజనులపై జరిగిన అత్యాచారాలు, మారణహోమాలు, హత్యలు చాలా తీవ్రమైన విషయాలుగా యీ ప్రభుత్వం గుర్తించాలి· జూలై 7వ తేదీ నుంచి కూడా జరుగుతున్న యీ హింసాకాండను యీ ప్రభుత్వం దృష్టికి అక్కడ ఉన్న పోలీసు యంత్రాంగం కాని, కలెక్టరుగాని, జాయింటు కలెక్టరు గాని తీసుకురాలేకపోయారంటే యీ ప్రభుత్వం ఎంత విఫలం చెందిందీ తెలుస్తున్నది· అక్కడ ఉన్న ఇంటిలిజెన్సు వారు ఏమి చేస్తున్నదీ కూడా తెలియకుండా ఉన్నది· అధ్యక్షా, జూలై 7వ తారీఖు నుంచి ఆగష్టు 6 7 తారీఖుల వరకు జరుగుతూనే ఉంది· ఒకటే నాకు తెలుస్తూ ఉంది· ఒకటి జ్ఞాపకం వస్తూ ఉంది· మహాభారతంలో ధృతరాష్ట్రుడు ఆసనములో కూర్చుని అటు పాండవులు, ఇటు కౌరవులు పాచికలు అడుతూ ఉంటే ధృతరాష్ట్రుడు చూస్తూ ఊరుకున్నట్లుగా, అలాగే ఈ ప్రభుత్వము కళ్ళు మూసుకొని ఆ రకంగా ఏదయితే ధుర్యోధనుడి మీద పుత్ర వాత్సల్యం ఏ రకంగా వేయగలిగిందో ఆ రకంగా సపోర్టు చేస్తే ఈ ప్రభుత్వం తన పార్టీ యొక్క కార్యకర్తలను రక్షించే దానికోసం, పార్టీ కార్యకర్తలు అవనీతి పనులు చేస్తూ ఉంటే కళ్ళు మూసుకొని మూస్తూ మీరు కానివ్వండి, ఈ జూదం కానివ్వండి, ఈ ఊచకోత కానివ్వండి ఆఖరుకి శవాలు కూడా కనిపించకూడదు, ఎవరూ కూడా సాక్ష్యం చెప్పే దానికి వీలు లేకుండా చేయండని చెపుతూ, అయ్యా, మీకు లక్ష రూపాయిలు–మ్రికటించామని ఇప్పుడు చెపుతూ ఉంది· అధ్యక్షా, ఒక్క సంఘటన చెపుతున్నాను· మీ స్వంత పార్టీ మనిషి వారి తమ్ముడు

యొక్క ఇల్లు కూలగొడితే లక్ష రూపాయలు ఇచ్చిన దాని వల్ల ఈ రోజు హరిజనులకు ఇవ్వలేదని అంటారనే ఉద్దేశముతో ఈ ప్రభుత్వం ఆ లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అధ్యక్షా, నేను ఒకటే చెపుతున్నాను. మీ యొక్క నిజాయితీ నిరూపించుకోవాలంటే, ఇంతవరకు పోలీసులు ఒకటి చేస్తూ ఉండే వారు, ఏదైనా ఒక గ్రామములో ఏదయినా సంఘటన జరిగితే ఆ గ్రామము పైన కంపల్సరీగా దాని యొక్క మొత్తాన్ని అంతా వసూలు చేస్తూ ఆ బాధితులకు పంచి పెడతాము అన్నారు. మరి ఈనాడు అది చుండూరు సంఘటనలో ఎందుకు మీరు చేయలేదు. ఆ భూములు కాన్‌ఫిష్‌కేట్ చేయడం లేదు. అవి అన్నీ ప్రభుత్వపరంగా తీసుకుంటే మళ్ళీ మిగతా చోట్ల అటువంటివి పునరావృతం కాకుండ ఉంటాయి. అది జరిగితే బాగా ఉంటుంది. ఈ రోజు జరిగేది అంతా ఒక గ్రామములో జరిగిన తరువాత ఆ గ్రామాన్ని మీరు చేసుకుంటున్నారు. ఆ గ్రామం పైన టాక్స్ వేస్తే మిగతా గ్రామాలలో ఇటువంటి అట్రాసిటీస్ చేయలేకపోతారు. దీనిని కూడా గమనించవలసిందిగా కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. గుణపతిరావు (నగరం):- అధ్యక్షా, ఈ జరిగినటువంటి దుస్సంఘటన గురించి ఈ సభలో ఉన్నటువంటి ప్రభుత్వ పక్షం వారు, ప్రతిపక్షం వారు మీకు సవివరంగా మనవి చేయడం జరిగింది. మళ్ళీ తిరిగి అదే విషయాన్ని నేను చెప్పదలచుకోలేదు. స్వాతంత్ర్యం రాకముందు ఈ రకమైన సంఘటనలు దేశవ్యాప్తముగా ఎన్నో జరిగాయి. దేశములో స్వాతంత్ర్యము వచ్చిన తరువాత అయా ప్రభుత్వాలు అధికారముతో ఉన్న అన్ని రాష్ట్రాలలోను ఈ కార్యక్రమం జరుగుతూనే ఉంది ఏ పార్టీ అధికారములో ఉన్నా. ఎక్కడ ఏ రకంగా జరిగినా అన్ని పార్టీలు కూడా ఈ షెడ్యూల్డ్ కులాల ఎడల ఒకటే వైఖరిని అవలంబిస్తున్నారు అనేది ఈ 45 సంవత్సరాల చరిత్ర మనకు రుజువు చేసిందని మనవి చేస్తున్నాను. ఈ షెడ్యూల్డ్ కులాలకు సంబంధించినటువంటి లెజిస్లేటర్స్ కాని, షెడ్యూల్డ్ కులాల ప్రజలు కాని, ఈ సమావేశములో హాజరయినటువంటి ఇతర లెజిస్లేటర్స్‌కు నా మనవి ఏమిటంటే విజయవాడలో రంగా హత్యానంతరం కాపునాడు జరిపి ఏ రకంగా వారు విజృంభించారో అదే రకంగా హరిజనులు అంతా కలిసి ఈ ఒక సమస్య పైన ఏకీకృతం అయితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లేదని నేను వారికి మనవి చేస్తూ ఆ రకంగా ప్రభుత్వం యెడల, ప్రజల యెడల మనము సామరస్యభావంతో పోతేనే తప్ప వీలులేదని ఆ రకంగా హరిజననాడు ఒకటి జరిపి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించే కార్యక్రమాన్ని, ప్రజలకు కళ్ళు తెరిపించే కార్యక్రమాన్ని తీసుకోమని ఈ సభాముఖంగా మీ అందరికి, ముఖ్యంగా, షెడ్యూల్డ్ కులాల వారికి నేను మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- ధర్మారావుగారు .....

శ్రీ అలపాటి ధర్మారావు (వేమూరు):- అధ్యక్షా, సభ్యులందరూ వ్యక్తపరచినట్లుగా .....

Sri P. Ashok Gajapathi Raju:- Sir, is he speaking in the capacity of Deputy Speaker or in his individual capacity as a .....

Mr. Speaker:- He will clarify wherever his name is mentioned.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, is he speaking in the capacity of Deputy Speaker or in his capacity as a legislator?

Sri A. Dharma Rao:- As MLA of the concerned Constituency I would like to submit a few facts. పలువురు సభ్యులు, అన్ని పక్షాల నుంచి కూడా తమతమ అవేదనను, అభిప్రాయాలను వ్యక్తపరిచారు. వారందరి ఆవేదనతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. చుండూరులో హరిజనులపైన జరిగినటువంటి ఈ మారణకాండ మానవత్వానికే మాయని మచ్చ అని అందరి అభిప్రాయం. అదే అభిప్రాయాన్ని నేను కూడా కలిగి ఉన్నానని మనవి చేస్తున్నాను. మరి ఈ సంఘటన నా నియోజకవర్గంలో జరగడం అది నా దురదృష్టమని భావిస్తున్నాను. డాక్టర్ అంబేద్కర్ నాయకత్వాన రచించబడినటువంటి రాజ్యాంగములో డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ ఆఫ్ స్టేట్ పాలసీ అని చెప్పి దేశములో సోషియా ఎకనామిక్ చేంజెస్ తీసుకురావలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద, రాష్ట్ర ప్రభుత్వాల మీద, అవి ఏ పార్టీ ప్రభుత్వాలు వచ్చినప్పటికి ఉన్నదని చెప్పి రాజ్యాంగములో నిర్దేశించబడి ఉంది. ఆ ప్రయత్నం జరుగుతూనే ఉంది, కొంతవరకు, ఆశించినంతగా జరగడం లేదనే అభిప్రాయం మనందరికి ఉన్నది. కాని ఆ వెనుకు చర్యలు తీసుకుంటున్నప్పుడు ఆ మార్పులు వస్తున్నప్పుడు అక్కడక్కడ మరి కుల ఘర్షణలు, వర్గ ఘర్షణలు సంభవిస్తూ ఉన్నాయి. అవి చివరకు క్లయిమాక్స్‌కు వచ్చి చుండూరులో మారణకాండకు దారితీసినవని చెప్పి మనవి చేస్తున్నాను. దానికితోడు దురదృష్టవశాత్తు మనము ఏదో ఆర్థికంగా ప్రభుత్వానికి పుష్టి సంపాదించాలని ప్రొహిబిషన్ ఎత్తివేసి అబ్కారీ పాటలు ఎప్పుడయితే పెట్టామో అది ఒక రకంగా ఆవేశకావేషాలను పెంచి ఉద్రేకాలతో, మానవత్వాన్ని మరచిపోవడానికి కారణం అవుతోందని నేను భావిస్తున్నాను. మరి గత జూలై నెల అంతా కూడా నాకు చిన్నగానో పెద్దగానో కొన్ని ఎయిల్‌మెంట్స్ వచ్చి నేను వైద్యం చేయించుకుంటూ హైదరాబాదులోనే వున్నాను. అంటే బొత్తిగా అసలు కదలలేని పరిస్థితి కాదు. ఇన్ పేషంట్‌గా లేను. తప్పనిసరి అయి వెళ్ళవలసి వస్తే వెళ్ళగలిగేటటువంటి ఆరోగ్య పరిస్థితి ఉన్నది. చుండూరులో జూలై నెలలో అప్పుడప్పుడు ఇన్సిడెంట్స్ జరుగుతున్నట్లుగా నాకు కొంతవరకు తెలుస్తూ ఉన్నాయి. నా నోటీసుకు ఆ ఇన్సిడెంట్స్ గురించి వచ్చినప్పుడల్లా నేను జిల్లా కలెక్టర్‌గారికి, సబ్-కలెక్టర్‌గారికి, డి.ఎస్.పి గారికి కూడా ఫోన్ చేసి నిష్పక్షపాతముగా చర్యలు తీసుకొనమని, నయాన ప్రయత్నించండి సర్దుబాటు చేయడానికి, అలా సాధ్యం కాకపోయినట్లయితే భయాన్నయినా సరే, చట్టరీత్యా అయినా సరే, దండన రీత్యా అయినా సరే మీరు ఉభయుల మధ్య సామరస్యం ఉండడానికి, ఘర్షణలు అణచడానికి నిష్పక్షపాతముగా ప్రయత్నం చేయమని చెప్పి నా దృష్టికి వచ్చినప్పుడు 4,5 దఫాలు ఫోన్ చేసి చెప్పాను. అంతేకాని ఒక స్పెడ్ తీసుకొమని కాని, ఒకరిని అణచమని కాని, ఒకరికి అపకారం చేయమని కాని, ఘర్షణలు జరుగుతూ ఉంటే

చూస్తూ ఊరుకోమని నేనెవ్వరికీ ఎప్పుడూ చెప్పలేదని మనవి చేస్తున్నాను. రెండవది, అక్కడికి వెళ్లి ప్రయత్నం చేయలేదనేటటువంటిది కొందరు సభ్యులలో ఒక అభిప్రాయం వున్నట్లుంది, చిత్తశుద్ధితోనే వారు అంటూ ఉన్నారు. వారి చిత్తశుద్ధిని నేను శంకించడం లేదు. కాని అప్పుడు నా భావన ఏమంటే – ఒక పెద్ద గ్రామం అది. నాకు అంత బాగా పరిచయం ఉన్న గ్రామం, కూడా కాదు. నా స్వగ్రామం దుగ్గిరాల నియోజకవర్గములో ఉంది. నేను నివసించడం తెనాలిలో, వేమూరు కాన్‌స్టిట్యుయన్సీలో ఉన్నటువంటి ఒక పెద్ద గ్రామం అది. కొద్ది పరిచయాలు తప్ప, ఈ ఒకటిన్నర సంవత్సరం, నుంచి ఎన్నికల తర్వాత నాకు అన్ని వర్గాలతో అక్కడ పరిచయాలు కూడా తరుగు. అటువంటి పరిస్థితులలో నాకు మరిగతములో ఉన్న అనుభవాన్నిబట్టి ఈ కులరీత్యా వర్గరీత్యా ఆవేశాకావేశాలు పెరిగినప్పుడు రాజకీయ నాయకులు వెళ్లి, అందులోకి ఈ ఆవేశకావేషాలు పెరగడం కూడా రాజకీయ పార్టీలను కూడా అధిగమించి ఒక కులం వారు, ఒక వర్గం వారు అంతా ఏ పార్టీ వారు అయినప్పటికి కూడా తమ పార్టీలను ప్రక్కకు పెట్టి వారందరూ ఒకటే కావడం, మరొక కులం వారంతా, మరొక వర్గం వారంతా అలాగే ఏకం కావడం, రాజకీయ పార్టీలను కూడా ప్రక్కకు పెట్టి వారు కుల ప్రాతిపదిక మీద ఘర్షణలు పడుతూ ఉన్నప్పుడు రాజకీయ నాయకులు అందులోను ఒక పార్టీ వాళ్లముగా వెళ్లి అక్కడ నిలబడి సర్దడానికి ప్రయత్నం చేస్తే సఫలమవుతామని, మంచి ఫలితాలు వస్తాయని గాని నాకు నమ్మకం లేకపోయింది. మరి నా హృదయపూర్వకంగా దాని వల్ల సత్ఫలితాలు రావని నమ్మి అధికారులు నిష్పక్షపాతముగా డీల్ చేస్తేనే అది బాగా ఉంటుంది. అని భావించి కొంత సద్దు మణిగిన తరువాత మాత్రమే శాశ్వత సామరస్యం కోసం సంఘాలతోను, ఇతర పార్టీలను కలుపుకొని కమిటీల ద్వారాను ప్రయత్నిస్తే బాగుంటుందని చెప్పి నేను చిత్తశుద్ధితో నమ్మి నందన నేను వెళ్లలేదు. కేవలం అనారోగ్యం ఒక్కటే కారణం కాదు. మరి హరిజనులను పట్టించుకోలేదనో, అశ్రద్ధ చేశాననో లేక హరిజనులకు వ్యతిరేకముగా వ్యవహరించాననో అనుకోవడము సత్యదూరమని మనవి చేస్తున్నాను. చుండూరులోనే కాదు, నియోజకవర్గం మొత్తం మీద నాకు పెద్ద సంఖ్యలో ఓటు చేసిన వారు హరిజనులే. ఓట్ బేంక్ హరిజనులే నాకు. నాకే కాదు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌కి ఓట్ బేంక్ హరిజనులే. వారి మీద వ్యతిరేక భావం కాని, దుష్ట భావం కాని నాకు లేదు, ఉండడానికి అస్కారం లేదు. అంతేకాకుండా నాకే కాదు, ఏ రాజకీయనాయకుడికైనా, ఏ శాసనసభ్యుడికైనా – తన నియోజకవర్గంలో ఇలాంటి ఘర్షణలు జరిగితే దానివల్ల అరిష్టం ఉండే తప్ప ప్రయోజనంలేదు, లాభం లేదు. అందువల్ల ఇలాంటివి జరగకూడదని నేను హృదయపూర్వకంగా కోరుకున్నాను. అంతే తప్ప జరగాలని నేను కోరుకోవడంగాని, ప్రోత్సహించడంగాని, జరుగుతుందని చెప్పి తెలిసి కూడా నేను ఉపేక్షించడంగాని జరగలేదని హృదయపూర్వకంగా మనవిచేస్తున్నాను. ఇలా చిన్న చిన్న ఇన్సిడెంట్స్ కొన్ని జరిగిన తరువాత ఆగష్టు ఫస్ట్ వచ్చేసరికి ఆనాటికి ఆ గ్రామం ప్రశాంతంగానే వున్నదని, మొత్తం మీద సర్దుబాటు అయింది అని కూడా నేను విన్నాను. అది విని సంతోషించాను. అయితే ఈ ఇన్సిడెంట్స్ మళ్లీ పెచ్చరిల్లిన సంగతి, 4, 5, 6వ తారీఖులలో జరిగిన వాటి సంగతి నా దృష్టికి రాలేదు. నేను ఇక్కడే హైదరాబాదులో పంటి ఆపరేషన్ చేయించుకొని, వైద్యం చేయించుకొంటూ ఉన్నాను. తరువాత 7వ తారీఖున సాయంత్రం నాకు ఈ విషయం తెలిసినప్పుడు డి.జి.పి. గారికి ఫోన్‌చేసి కనుక్కొంటే

అప్పటికి ఆయనకు కూడా తెలియలేదు, తరువాత కాసేపటికి ఆయన కరెక్టేనండీ, రెండు శవాలను కూడా రికవర్ చేయడం జరిగిందని, ఇంకా చాలా ఉన్నాయనే అనుమానం కూడా ఉంది అని అంటే 8వ తేదీ ఉదయం నేను బెజవాడ బయలుదేరి అక్కడికి వెళ్ళాను· నేను అక్కడికి వెళ్ళేసరికి దురదృష్టవశాత్తూ కొన్ని రాజకీయశక్తులు అప్పటికే అక్కడ ప్రవేశించి, దీనిని రాజకీయం చేయాలనే ఉద్దేశంతో నామీద, ప్రభుత్వం మీద దుష్ప్రచారం సాగించారు· ప్రచారానికి కేనోట్‌గా వారు ప్రెస్ స్టేట్‌మెంట్ ఇవ్వడం, రాజకీయ లబ్ధి కోసం ఆ ప్రచారంతో పిక్చమ్స్‌ను కూడా నాకు వ్యతిరేకముగా ఇన్‌ఫ్లుయన్స్ చేయడానికి పెద్దఎత్తున ప్రయత్నం జరుగుతున్నది నేనువెళ్ళేసరికే· హరిజనులను అశ్రద్ధచేయడం గాని, హరిజనులకు వ్యతిరేకంగా వ్యవహరించడంగాని ఏనాడూ నాకు లేదు· సమయం లేదు, సందర్భంలేదని సవినయంగా మనవిచేస్తున్నాను· స్వవిషయం చెప్పుకొనడం ఎవరికయినా బాధగా ఉంటుంది· కాని చెప్పక తప్పదు· ఒకటి, రెండు విషయాలు మనవి చేస్తాను· దామోదరం సంజీవయ్యగారి శిష్యుడిగా మొదటినుంచీ నేను రాజకీయాలలో గుర్తించబడ్డాను, కార్యక్రమాలు చేశాను·

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ· సభ్యుల నుంచి అంతరాయము)

అందుకు అధికారపార్టీకి చెందిన గౌ· సభ్యుల నుండి నిరసన)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మేము చెప్పడం కాదు, అక్కడివారే చెపుతున్నారు·

మిస్టర్ స్పీకర్:– తాను ఫలానావారి శిష్యుడినని చెప్పుకొనే హక్కు ధర్మారావుగారికి లేదా? ఆయన చెప్పగానే మీకు అంత హడావిడి ఎందుకు?

శ్రీ ఆలపాటి ధర్మారావు:– అధ్యక్ష, 1972 మే 7వ తేదీన సంజీవయ్యగారు గతించారు, ఆయన చనిపోక పూర్వం 1972 ఏప్రిల్ 10వ తేదీన నాకు ఒక లెటర్ వ్రాశారు·

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

(తెలగుదేశం మరియు కాంగ్రెస్ పార్టీల సభ్యుల మధ్య వాగ్వివాదం)

దయచేసి నేను చెప్పేది ఓపికతో వినండి· 1972 మే 7వ తేదీన సంజీవయ్యగారు పరమపదించారు, ఆయన చనిపోవడానికి కొద్ది రోజుల ముందు ఏప్రిల్ 17వ తేదీన నాకు యీ లెటర్ వ్రాశారు· దీనిని ఎంతో ప్రాణప్రదంగా, ఆయన స్మారకునిగా గుర్తుపెట్టుకొంటూ యీ లెటర్‌ను అట్టే నేను దాచిపెట్టుకొన్నాను· (లేటరును అధ్యక్షుల వారికి అందజేశారు) అంతేకాక మా తెనాలి తాలూకాలో గత 30 సంవత్సరాలనుంచి కాంగ్రెస్ కార్యకర్తగాకాని,

ఒక అడ్వొకేట్‌గాగాని, ఇటీవలి కాలంలో శాసన సభ్యుడిగా కానీ – ఎప్పుడైనా హరిజనులకు, ఉగ్రవర్ణాలవారికి మధ్య తగాదాలు ఏర్పడిప్పుడు – అవి భూమి పట్టాల విషయంలోగాని, ఇళ్ల స్థలాల విషయంలోగాని – ఏ విషయంలోనైనా వారి మధ్య తగాదాలు తలెత్తినప్పుడు, ప్రతి ఇన్సిడెంట్‌లో కూడా నేను 30 సంవత్సరాలనుంచి హరిజనులవైపే వున్నాను తప్ప ఒక్క ఇన్సిడెంట్‌లో కూడా హరిజనులకు వ్యతిరేకంగా లేనని మనవిచేస్తున్నాను. సంజీవయ్యగారు ఇచ్చిన స్ఫూర్తితో నేను ల్యాండ్ రిఫామ్స్‌కు అనుకూలంగా పనిచేశాను. అప్పట్లో అంటే 1976 నుంచి 1980 వరకు నేను బార్ ఎసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కూడా వున్నాను. ఆ సమయంలో అడ్వొకేట్‌గా నాకు మంచి ప్రాక్టీస్ వున్నప్పటికీ, ల్యాండ్ సీలింగ్ కేసులు అనేకం నాకు ఆఫర్ చేసినా నేను సంజీవయ్యగారి సిద్ధాంతాలకు కట్టుబడి ల్యాండ్‌లార్డ్స్‌కు అనుకూలంగా నేను ఏనాడూ లాండ్ సీలింగు కోర్టులో అడుగుపెట్టలేదు. ఆ కోర్టులో ప్రాక్టీసుమానుకున్నాను. ఆ తరువాత నేను 1981-82వ సంవత్సరంలో తెనాలిలోని వివిఆర్ ఎన్‌వివిఆర్ కళాశాలకు ఒక సంవత్సరంన్నరపాటు కరెస్పాండెంట్‌గా ఉన్నాను. ఆ సంవత్సరం న్నర కాలంలో ముగ్గురు హరిజనులను పర్మనెంట్ పోస్టులలో ఎయిడెడ్ పోస్టులలో లెక్చరర్స్‌గా నియమించాను. నేను డిప్యూటీ స్పీకర్‌గా బయటి వ్యక్తిని అటెండర్‌గా నియమించుకొనే అవకాశం వుందన్నప్పుడు ఒక హరిజన వ్యక్తిని అందులోనూ ఈ విక్టిమ్స్ సెక్టుకు చెందిన వ్యక్తిని అటెండర్‌గా వేసుకొన్నాను, అతను ఇప్పటికి కూడా నా ఫోన్ దగ్గరే ఉంటాడు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులనుంచి అంతరాయము)

ఒకరిమీద ఒకరు బురదచల్లుకోవడం కాకుండా, ఒకరినొకరు ఎత్తిపొడుచుకోవడం కాకుండా ఇది చాలా బాధకరమైన విషయం కాబట్టి దీని గురించి నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వవలసిన అవసరం ఉంది. చాలా మంది నిర్మాణాత్మకమైన సూచనలు ఇచ్చారు, నేను కూడా 1, 2 సూచనలు చేయదలచుకొన్నాను. ప్రస్తుతం మన ముందు ఉన్న కర్తవ్యం ఇందులో నేరస్థులను కఠినంగా శిక్షించవలసిన అవసరం ఉంది. అందుకు కావలసిన చర్యలన్నీ ప్రభుత్వం తీసుకోవాలి. అందుకు అన్ని పక్షాలవారు కూడా నిర్మాణాత్మక సహకారం అందించాలని కోరుతున్నాను. ఇక రెండవది విక్టిమ్స్‌కు చాలా ఉదారంగా సహాయం చేయాలి. ఈ విషయాలు నేను 8వ తారీఖున పత్రికాముఖంగా చెప్పాను, 9వ తారీఖున ముఖ్యమంత్రిగారికి చెప్పాను, ఈ రోజు తమ ద్వారా సభకు చెపుతున్నాను. విక్టిమ్స్ అందరికీ ఉదారంగా వెంటనే సహాయం అందేటట్టు చూడాలి. ఇక మూడవది ఈ ఉద్రిక్త పరిస్థితి, అరాచక పరిస్థితి ఇతర చోట్లకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉంది. మండూరులో ఈ సంఘటన జరిగిన తరువాత మరో మారు ఒక హత్య, కొన్ని ఇళ్లు దహనం చేయడం జరిగి [illegible] ఉద్రిక్తతలకు దారితీసింది. దానితో గుంటూరులో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడి ఒక [illegible] దాడి జరిగి విపరీతమైన నష్టం జరిగింది. ఇలాంటివి జరగకుండా చూడా[illegible] ఘర్షణలు దృష్టికి వచ్చిన నెల రోజులలో మండూరులో యీ దుస్సంఘటన జరిగిం[illegible], నిజమే. కానీ, యీ దుస్సంఘటన దేశంలో యావన్మంది దృష్టికి వచ్చిన ఎరు[illegible] కూడా అందరూ మంచి

వేద్దామని ప్రయత్నం మొదలుపెట్టిన తరువాత కూడా మరల మండూరులోను గుంటూరులోనూ, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోనూ దుస్సంఘటనలు జరిగాయి· అందువల్ల సున్నితమైన యీ సమస్యను దృష్టిలో పెట్టుకొని ప్రతిచోటా సామరస్య పరిస్థితులు నెలకొనేందుకు మనం కృషిచేయాలని మనవిచేస్తూ, మండూరు మృతులందరికి నా ప్రగాఢ సంతాపము వారి కుంటుంబాలకు, బాధితులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకొంటున్నాను

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇప్పుడే పోస్ట్ ద్వారా నాకు ఒక లెటర్ వచ్చింది, నా అడ్రసుకు వచ్చింది, అందులో ఫ్లాష్ న్యూస్ అని ఉంది· దానిని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి పంపిస్తున్నాను· I will read out the contents of the letter. 'There is a life danger for you. Take care of yourself, Here is a flash. Just now, Mr. Koti Reddy of Tsundur came by an Ambassador Car No. AP 7-C 1393 and had a very serious talk with one, Mr. Ankinedu. I do not know who is he. He is telling that the issue is very serious. It is also found that Mr. Koti Reddy was very much angry with the DSP, there. Take care of yourself.' It is a very dangerious letter. I am passing it on to you. There is one more sentence. 'Mr. Koti Reddy from Tsundur is hiding in Hotel Brindavan.' Just now, the letter is received. I am passing it on to you. Please take care of it.

(Interruptions)

Sri N. Janardhan Reddy:- That type of letter is already received by the Intelligence. They have verified it and found that it is not correct.

శ్రీ కె· విద్యాధరరావు:- ముఖ్యమంత్రిగారు యీ వార్త, మీల్కోటిరెడ్డి ···

Sri N. Janardhana Reddy:- That type of letter has already been received by the Intelligence. It is not correct. ఈ నెల 6వ తేదీన గుంటూరు జిల్లా మండూరులో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడడం, తరువాత జరిగిన దురదృష్టకర సంఘటనలో 8 మంది షెడ్యూల్డ్ కులాలకు చెందిన అమాయకులు తమ ప్రాణాలను కోల్పోవడం మానవాళి సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి ఏర్పడింది·

(ఇంటరప్షన్)

నేను ఢిల్లీలో ఉండగా యీ సంఘటన గురించి తెలిసింది అధ్యక్షా, వెంటనే, ఆ జిల్లాకు సంబంధించిన మంత్రి శ్రీ జానీగారిని, డిజిపి గారిని హుటాహుటిన వెళ్లాలని చెప్పడం జరిగింది. నేను కూడా 9వ తారీఖున హైదరాబాదు ఏర్‌పోర్టులో దిగి, హైదరాబాదులో ఎంటర్‌కాకుండానే వెళ్లడం జరిగింది. వెళ్లి, అక్కడ యీ బాధకు గురైన కుటుంబాలను పరామర్శించడం జరిగింది. నాకు, ఆనాటికి, ఎవరి నుంచి ఏ డిమాండ్లు లేవు; అక్కడ పరిస్థితి చూసి వెంటనే జుడిషియల్ ఎంక్వయిరీ, లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా, బాధిత కుటుంబాలకు ఒక ఎకరం భూమి, ఉద్యోగం, పిల్లల యొక్క చదువు, ఇళ్లు వీటిని ప్రకటించింది ఒక డిమాండుతో కాదు. మానవత్వ హృదయంతో నేను ప్రకటించాను. ఇది ఇప్పుడు రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్రిక్త పరిస్థితిని డిఫ్యూజ్ చేయడానికి ఈ సభను రెండు చేతులెత్తి దండం పెట్టి అడుగుతున్నాను. దాని కోసం సహాయం చేయండి. ఇది పార్టీ పరమైందికాదు. హరిజనుల పరిస్థితి, షోషల్, ఎకనమిక్ కండిషన్లు కనుక బాగుంటె, ఈరోజు చేయిచేసుకునేవాడికి ధైర్యం ఉండేది కాదు. దాని కోసం కృషి చేయడానికి ప్రయత్నం చేస్తాం. ఉన్న పరిస్థితుల నుంచి ఎట్లా బయటపడదాము? ఏ విధంగా – నర్సింహులుచెప్పినట్లు వారిలో కాన్‌ఫిడెన్సు ఎట్లా క్రియేట్ చేస్తాము. దాని గురించి ఏమి చేస్తాము? దాని గురించి 6 గంటలసేపు ఇక్కడ కూర్చున్నారు; ఆవేదన విన్నాను; ఆరోపణలు విన్నాను. ఈరోజు అందరూ ఆవేదన పడాల్సిన పరిస్థితి ఉంది. ఇది నీరుకొండ, కారంచేడు నుంచి చర్య తీసుకుని ఉంటే, యీ రోజు ఈ పరిస్థితి ఉండేది కాదు; రాజకీయ ఉపన్యాసాలు చేయవచ్చు. శ్రీమతి కె. ప్రతిభాభారతిగారు చెప్పినట్లు ఇది నీరుకొండకాదు, ఇంకా దాని వెనకాల ఉన్న కంచికచెర్ల నుంచి ప్రారంభం అయిందని అన్నారు. ఒప్పుకుంటాను; హరిజనుల మీద హత్య సంఘంలో ఆనాడు జరిగింది. ఆనాటి నుంచి సరైన చర్య తీసుకుని ఉంటే, ఇది జరిగి ఉండేది కాదు. ఇది ఎవరినీ కాదు; ఒక పార్టీని, వ్యక్తులనుకాని అనడం లేదు. ఇది మన అందరి సమస్య; మన జాతీయ సమస్య; మన రాష్ట్రప్రజల సమస్య; యీ సమస్య సంఘంలో అనాధిగా వస్తున్నటువంటి కుల వ్యవస్థతో సతమతమై యీ రోజు అటువంటి వారి మీద దౌర్జన్యం అరికట్టడానికి చర్య తీసుకోవాలి. వారిలో నమ్మకం కలిగించాలి. నాకు చెప్పారు – శ్రీ ఎన్.టి. రామారావు కూడా లెటర్ పంపించారు. కొంత మంది శాసనసభ్యులు కూడా రిపోర్టు ఇచ్చారు. ఈ చర్య తీసుకోండని. గతంలో ఉన్న నీరుకొండ మీద హౌసు కమిటీ ఇచ్చిన రిపోర్టును చదవండి అన్నారు. వీటిని క్రోడీకరించి చీఫ్ సెక్రటరీగారికి చెప్పడం జరిగింది. దీనిలో ఉన్న చట్టాలను ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంటు చేయడానికి ఏమి చేస్తే, యీ బలహీన వర్గాల్లో నమ్మకం కుదురుతుందని, ఆ కార్యక్రమాన్ని చేయాలని చెప్పడం జరిగింది. ఎవరైనా రాజకీయ ప్రయోజనం కోసం చేస్తే చరిత్ర క్షమించదు అని చెప్పుతున్నాను. ఇంత బాధతో చెప్పుతున్నాను. ఏ కులాన్ని నిందించను. సిగ్గుతో తలవంచుకుంటాను అంతే. నాకు ఏనాడో, ఒక రాజకీయపార్టీ పెద్ద, నేను పిసిసి అధ్యక్షునిగా ఉన్నప్పుడు ఢిల్లీలో కలిస్తే ఆ పెద్దాయన ఒక మంచి మాట చెప్పారు. ఆయన పేరు చెప్పడం మంచిది కాదు. నీలం సంజీవరెడ్డి, దామోదరం సంజీవయ్య, బ్రహ్మానందరెడ్డి పరిపాలన చేశారు; కుల కుమ్ములాటలు పెరుగుతున్నవి; నీవు చేయగలిగితే ఏదైనా చెయ్యి అన్నారు. ఈ మాదిరిగా ఏర్పడిందనే బాధ మీ అందరికి మనవి చేస్తున్నాను. చక్కపెడదాము. ఇది సామాజికమైన చిచ్చు

దీన్ని ఆసరాగా తీసుకుని మనం రాజకీయాలు చేసి రెచ్చగొట్టి; సంఘాన్ని నాశనం చెయవద్దు. రేపు, నా కుటుంబం, నీ కుటుంబం దీనికి గురి అవచ్చారు. ఆ దృక్పథంతో ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఎక్కడ లోపం జరిగినా, ఎవరిస్తేనా శిక్షిస్తామని మనవి చేస్తున్నాను. ఇకపోతే, మీకు తెలుసు; నేను వెంటనే చర్యలు తీసుకున్నాను. 9వ తేదీన ప్రకటన చేశాను. వారిలో కాన్ఫిడెన్సు క్రియేట్ చేయడానికి చర్యలు తీసుకున్నాను. ఆ తరువాత తిరిగి మళ్ళీ 10వ తేదీన కాబినేట్‌లో డిస్కస్ చేయడం జరిగింది. 12వ తేదీన మళ్ళీ ప్రతిపక్షాలతో మాట్లాడడం జరిగింది. ప్రతిపక్షపార్టీలతో, ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడడం జరిగింది. వారు చెప్పిన సలహాలు రాజకీయ దృక్పథంతో చూడడం లేదని మనవి చేస్తున్నాను. మీరు చెప్పారు, జిల్లాలో అల్ పార్టీ మీటింగు పెట్టి దీన్ని, యీ సిచ్యుయేషన్‌ను డిఫ్యూజ్ చేయడానికి ఒక గుంటూరులోనే కాదు. ప్రకాశం, కృష్ణా జిల్లాలలో సమావేశాలు జరిపి, మన మంత్రులు కూడా సమావేశాలకు హాజరు కావాలని చెప్పారు; హాజరుకావడానికి ప్రయత్నం చేస్తున్నాను. దయచేసి, చిత్తశుద్ధిని శంకించవద్దని మనవి చేస్తున్నాను. చిత్తశుద్ధి లేకుంటే ఇవన్నీ ఎవరు అడిగింది? ... మాపై; అడగకముందు సహాయం చేయడానికి, మానవతా దృక్పథంతో చేశాము. దీని గౌరవ ప్రతిష్ఠల కోరకు కాదు, మానవతా దృక్పథంతో చేయడం జరిగింది. ఇంకాచేయాల్సి ఉంది. ఈ హౌసును కూడా నేను ఏమి చేయాలని అడగాలనుకుంటున్నాను. దాని గురించి ఫ్లోర్ లీడర్స్‌తో ఏ చర్యలు తీసుకుంటే బాగుంటుందని చెప్పి మనవి చేస్తున్నాను. అన్ని పార్టీల వారిని, అందరు సభ్యులకు మనవి చేసేది ఏమిటంటే, ఈ సమస్యను పరిష్కరించడానికి సహకరించాలని హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాను. ఏ మాట మనం పబ్లిక్‌లో కాని, ఉపన్యాసాలలో కాని చెప్పినా ఈ సమస్య పరిష్కారం కొరకు శాంతియుతంగా ఉండాలి. రజబలిగారు చెప్పారు, పోలీసును డిస్‌మిస్ చేయాలని. డిస్‌మిస్ చేయడానికి కూడా ఒక ప్రాసీజర్ కావాలి. వారు అన్న పీస్ కమిటీల గురించి ఆలోచించడం జరుగుతుంది. అట్లాగే విద్యాధరరావుగారు చెప్పారు. ఎక్కువగా సలహాలు ఇచ్చిన వారున్నారు. ఆయన కూడా ఇచ్చారు. వీటన్నిటినీ, ప్రతిపక్షాలు చెప్పారు కనుక తోసిపుచ్చకుండా ఆలోచిస్తాను. సభ్యులు వెంకయ్యగారు లీగల్ ఎయిడ్ కావాలి, స్పెషల్ ప్రాసిక్యూటర్‌ని పెట్టాలి అన్నారు. స్పెషల్ కోర్టుకి ఆదేశించడం జరిగింది దాని కోసం స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ని కూడా అప్పాయింట్ చెయ్యడం జరుగుతుంది. ఇది కూడా వారిలో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయ్యడానికి, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో ప్రాబ్లం పిలేజెస్‌ను ఐడింటిఫై చేసి, ఇప్పటికే చర్యలు తీసుకున్నాము. బలహీన వర్గాలకు అండగా నిలవే ప్రయత్నం చేస్తున్నాము. ఇటువంటివి పునరావృతం కాకుండా చూస్తున్నాము. ఇక రూల్ ఆఫ్ రిజర్వేషన్ గురించి విద్యాసాగరరావుగారు చెప్పారు. దీని గురించి ఏ సలహాలు ఇచ్చినా పాటించడానికి సిద్ధంగా ఉన్నాను. ఇప్పటి వరకూ నేను ఆలోచించింది లెజిస్లేటివ్ కమిటీకి సంబంధించి ఓవర్‌సీ చేయడమే కానీ అడ్జినిస్ట్రేటివ్‌గా లేవు. ఆ విషయంగా అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎవరయినా సరే రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఫాలో కావడానికి తటపటాయించినా, ప్రక్కకు పెట్టేందుకు ప్రయత్నించినా, అమలు చెయ్యకపోయినా చర్య తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. అవసరమయితే చట్టాన్ని చేస్తానని చెబుతున్నాను ఇంతమంది కలెక్టర్లను,

ఎస్.పి లను హరిజనులను వేశాను అని చెప్పడం లేదు. హరిజనులని, వేరే వారనీ కులాలను బట్టి జిల్లాలకు పంపడం లేదు. సామర్థ్యం గల వారిని ఆరుగురు కలెక్టర్లుగా ఉన్నారు. వారు సమర్థత గలవారు. వారికి సామర్థ్యం ఉంది కాబట్టి ఈ రోజు పంపాము.

(ఇంటరప్షన్స్)

23 మందిని జిల్లాలకు హరిజనులను సామర్థ్యం గలవారిని పంపడానికి కూడా నాకు ఆక్షేపణ లేదు. సభ్యురాలు శ్రీమతి ప్రతిభా భారతిగారు పేరుపొందిన జడ్జిగారి కూతురు. పున్నయ్యగారి కూతురు. ఒక జడ్జిగారి మీద అమె రిమార్క్స్ పాస్ చేయడం మంచిది కాదు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– నేను కాదు. బాధితులు అంటున్నారు అని అన్నాను. నేను అనలేదు. బాధితులు ఆ విధంగా అంటున్నారు, పరీక్షించుకోండి అని అన్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి:– పున్నయ్యగారి మీద అందరికీ గౌరవం ఉంది. వారిని గతంలో ఎన్నో పర్యాయాలు చాలా కమిషన్స్‌కు వేశాము.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– వారి గురించి ఎందుకు చెప్పాలి? సంబంధం ఏముంది? లెజిస్లేటర్‌గా నేను మాట్లాడితే వారి గురించి ఎందుకు? ఏ రకంగా సంబంధం?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి:– మెన్షన్ చెయ్యడానికి నాకు రైట్ ఉంది. దయచేసి నన్ను మాట్లాడనివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– 'మా తండ్రి' అని ఎందుకు చెప్పాలి?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి:– ఓ, మీ తండ్రి కాదా?

(ఇంటరప్షన్స్)

(ఈ దశలో పలువురు తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ స్థానాలలో లేచి నిలబడి అభ్యంతరం తెలుపసాగారు)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– సర్, దిసీజ్ వెరీ బేడ్.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– నో, నో, నో, చెడ్డగా కాదు. నేను చెప్పేది దయచేసి వినండి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– నేను మాట్లాడుతుంటే నా గురించి చెప్పమనండి, మా తండ్రిగారి గురించి ఎందుకు?

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– ఇది చాలా అభ్యంతరకరం.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– వారి గురించి ఎందుకు మాట్లాడాలి? ఏం మాటలు మాట్లాడుతున్నారు? బాధ్యత గల ముఖ్యమంత్రి, ఇదేనా మాట్లాడేది? సభలో లేని వ్యక్తిని గురించి ఎందుకు?

శ్రీ బి. జనార్ధన్ (చెన్నూరు):– ముఖ్యమంత్రిగారు వారి తండ్రి కాదా అంటున్నారు, ఏమిటిది?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– ముఖ్యమంత్రిగారు ఏం మాట్లాడుతున్నారు? నా గురించి మాట్లాడడం మనేసి వారి గురించి, వారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎట్లా? ఇటీజ్ టూమచ్.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, దురదృష్టవశాత్తు సంఘంలో హరిజనుల మీద జరుగుతున్న అన్యాయాల గురించి చర్చిస్తున్నాము. ఆ సందర్భంగా ఒక మహిళా శాసన సభ్యురాలు లేచి, అక్కడ వచ్చిన ఆరోపణలను గురించి చెప్పారు. ఆమె రెండు పర్యాయాలు అక్కడకు వెళ్ళారు. ఏ ఇన్విస్ను వేశారో, వారి మీద కొన్ని అనుమానాలు ఉన్నాయని ప్రజలు తెలియజేస్తున్నారు అని వారు వ్యక్తం చేస్తే, దానిని పట్టుకుని పున్నయ్య గారి కుమార్తె అని వర్ణించారు. తప్పులేదు. పున్నయ్యగారి కుమార్తె అని ఎందుకు, వారి గురించి ఎందుకు అంటే ముఖ్యమంత్రిగారు 'మీ తండ్రి కారా' అన్న మాట ఎంత బాధ్యతారహితంగా ఉంది?

(ఇంటర్ప్షన్స్)

(గౌ. మంత్రులు శ్రీ ఎస్. సంతోషిరెడ్డి మరియు శ్రీ మహమ్మద్ జానీ లేచి మాట్లాడేందుకు ప్రయత్నించారు)

(ఇంటర్ప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, నేను సరిచేస్తున్నాను, మధ్యలో

శ్రీ ఎన్ జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఒక్క మాట. విద్యాధరరావుగారు మాట్లాడే ముందు ఒక్క మాట చెబుతాను. నేను అన్న మాటలో తప్పు ఉంటే క్షమించమని అంటున్నారు. నేను ఆ మాట విత్‌డ్రా చేసుకుంటాను. నేను సహృదయంతో అన్నాను. ఆమె అపార్థం చేసుకున్నారు కనుక 'వి విల్ విత్‌డ్రా'.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, నర్సిరెడ్డిగారు చాలా మంచి సలహాలు ఇచ్చారు. వారు వెళ్లిపోయారు వారు మాట్లాడుతూ ముందు కాంగ్రెస్ పార్టీకి తలవంపులు అన్నారు ఇది మానవాళికి తలవంపులన్నారు. తరువాత పార్టీపరంగా కాదు అని చివరకు ఫార్మ్‌లోకి వచ్చారు. సలహాలు ఇచ్చారు. వారు ఇచ్చిన సలహాలను కూడా చేస్తాను. సభ్యులు శ్రీ రసూల్‌ఖాన్ కాంగ్రెస్ పార్టీయే దేశంలో ఇవన్నీ జరగడానికి కారణం అన్నారు. ప్రత్యేకించి రసూల్ ఖాన్‌గారు అన్నారంటే నాకు చాలా బాధగా ఉంది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ చరిత్ర తెలుసు తెలిసే అట్లా అన్నారంటే బాధగా ఉంది. మైనారిటీస్ మీద అక్కడ కొందరు వ్యక్తులుచేసి ఉండవచ్చు కానీ పార్టీని నిందించరాదు.

శ్రీ ఇబ్రహీం-బిన్-అబ్దుల్లా మస్కతి (యాకుత్‌పురా):- మైనారిటీస్‌కు ఏం చేస్తున్నారు?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- నర్సింహులుగారు మొదటి నుంచీ వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారూ, ఇంకా ఎవరయినా సరే సలహాలు ఇవ్వాలని అంటే చెప్పండి. పోలీసు చర్యకు నా మీద పత్తిడి ఉందన్నారు. ఎవరి మీదా, ఎప్పుడూ పత్తిడి ఉండదని హామీ ఇస్తున్నాను. ఇక ఎందుకు చనిపోయారు అనేది ఇంకా తేలని విషయం. కొందరి పేర్లు ఇచ్చారు. ఎనిమిది శవాలు బయటకు వచ్చాయి. ఒక విషయం చెబితే సభను తప్పుదోవ పట్టించినట్లు అవుతుందేమో కానీ మరొక ముగ్గురు మాత్రమే కనిపించలేదు అని అంటున్నారు. ఏ ముగ్గురు అన్నది తెలియలేదు. నిష్కర్షగా ఇదని చెప్పడం సాహసం అవుతుంది కనుక ఆ డోలికి పోను.

(ఇంటరప్షన్స్)

డా.కె. శివప్రసాదరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్.

మిస్టర్ స్పీకర్:- ప్రతి రిప్లయిలోనూ పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ ఏమిటి? పీసీసీ 10 రెజ్యూమ్ ... యు ఆల్సో నో ది ప్రొసీజర్?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- చాలా మంది సభ్యులు చెప్పారు. గుంటూరులో ఎ.సి. కాలేజిలో జరిగిన సంఘటన చెప్పారు. 15 మంది దోషులను వారు చెప్పిన పేర్లను బట్టి

అరెస్టు చేయడం జరిగింది· పోలీసు ఫైరింగులో ఒక వ్యక్తికి గాయాలు తగిలాయి· శవాలను ఖననం చేసే రోజున కొన్ని ఉద్రిక్త సంఘటనలు జరిగినప్పుడు ఒక వ్యక్తి కత్తి పోట్లకు గురయ్యి చనిపోవడం జరిగింది· వారికి కూడా సహాయం చేయమని ఓంకార్ లాంటి పెద్దలు చెప్పడం జరిగింది· కానీ వాళ్ల ఆర్థిక పరిస్థితి ఏమిటో తెలుసుకున్న తరువాత, అలాగే ఏ·సి· కాలేజీ విద్యార్థుల విషయం తెలుసుకున్న తరువాత – దాని కోసం సెక్రటరీస్‌తో ఒక కమిటీ వేసాము· నటరాజన్, సీనియర్ అధికారిని అక్కడ పెట్టి అన్నిటినీ చూడమన్నాము· సోషల్ వెల్‌ఫేర్ సెక్రటరీని కన్వీనర్‌గా అక్కడ పెట్టి కార్యక్రమాలను చూడమన్నాము· అవన్నీ చూపిన తరువాత వారికి న్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను·

శ్రీ ఎం· నరసింహులు:– ఏమీ మెజర్స్ తీసుకున్నారో చెప్పలేదు కదా సర్· ఏమీ స్టెప్స్ తీసుకున్నదీ చెప్పలేదు·

శ్రీ ఎన్· జనార్థనరెడ్డి:– జుడిషీయల్ ఎంక్వయిరీ వేయడం జరిగింది· ఇప్పటికి 50 మందిని అరెస్టు చేయడం జరిగింది· స్పెషల్ కోర్టు కూడా పెట్టడం జరిగింది· ఇకపోతే మూడు నెలల లోపల జుడిషీయరీ ఎంక్వయిరీ పూర్తి చేస్తామని జడ్జిగారు ఛీఫ్ సెక్రటరీ గారికి హామీ ఇచ్చారు· వెంటవెంటనే ఇవన్నీ చేసేదానికి ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను స్పెషల్‌గా పెట్టి దోషులను శిక్షించే దానిలో నేను వెనుకాడేది లేదని హామీ ఇస్తున్నాను, ఈ హౌసుకు·

ఇక్కడ చాలా మంది చెప్పిన దానిలో లక్ష రూపాయలని చెప్పారు కానీ రు· 10 వేలు కూడా తీసుకోవడం లేదని వెబుతున్నారు· ఈ రోజయినా డిపాజిట్ చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను· ఈ విషయంలో వెనుకాడేది లేదు· అలాగే మిగతా ఇచ్చినటువంటి సహాయాలన్నిటినీ చేస్తాము· కానీ మిగతా కొంతమంది అక్కడున్న వాతావరణంలో తీసుకోవద్దని చెప్పిన తరువాత – బలవంతంగా అటువంటి అట్మాస్ఫియర్ స్పాయిల్ చేయడం కూడా నాకు ఇష్టం లేదు· నేను తెనాలిలో బాధితులను చూడడానికి వెళ్లినప్పుడు కూడా మొదట అందరినీ కూర్చోబెట్టి నన్ను రమ్మన్నారు· వెళ్లిన తరువాత కొంతమంది రెండు నిముషాలు సేపు ముఖ్యమంత్రి దగ్గర ప్రొటెస్టు చేసి తరువాత వెళ్లిపోతాము· తరువాత చూడవచ్చు అని చెప్పారు· ఆ ప్రొటెస్టు కొంచెం ఎక్కువ జరగడం – అంటే ముఖ్యమంత్రిని చూడాలా, వద్దా అని ఘర్షణలకు దారి తీసే పరిస్థితుల్లో పోలీసులను ఎడంగా పెట్టినా నేను బాధితులతో మాట్లాడి కలుసుకోలేకపోయాను· ఉన్న అట్మాస్ఫియర్‌లో మనం ఏదీ కూడా బలవంతంగా నెత్తిన రుద్దకూడదని చూస్తున్నాము తప్ప ప్రభుత్వం స్ట్రాంగ్‌గా ఉండేలా అటువంటి ఆదేశాలు ఇచ్చారనుకోవడం పొరపాటు· ఎవరిమీదా స్ట్రాంగ్‌నెస్ లేదు· 'చలో అసెంబ్లీ' అన్నారు'· ఇక్కడకు వచ్చి మీటింగు పెట్టారు· మేము ఏ విధంగా కూడా ఆటంకాలు పెట్టలేదు· తిరిగి మళ్లీ చుండూరులో ఎక్కడయితే శవాలను ఖననం చేసారో అక్కడ పెద్ద సభ పెట్టి ఉద్రిక్త వాతావరణం సృష్టించడానికి ప్రయత్నం చేస్తే దానికి వర్యలు తీసుకోవలసి వచ్చింది· అలాగే 21వ తేదీన అంటే ఈ రోజున వేరొక కులంలో వారు

పెద్ద ఎత్తున చేసే దానికి మారణకాండ సృష్టించడానికి ప్రయత్నం చేస్తారేమోనని దానిని కూడా ఆపు చేయడం జరిగింది. అక్కడున్నటువంటి వాతావరణం బాగు పరచడానికి ఖచ్చితంగా కఠినమె న చర్యలు తీసుకుంటాము. మనం చూసేది వ్యక్తిగతం కోసం కాదు. శాంతి వాతావరణం కోసమని మనవి చేస్తున్నాను. ఎంగి పలుమార్లు ఫోన్లో లీడర్స్‌తో కలిసి ఈ విషయం చర్చించి ఒక వాతావరణం సృష్టించడానికి సిద్ధం అఖిల పక్ష కమిటీలు వేయమని రామయ్యగారు అడిగారు. జిల్లా లెవల్లో అఖిల పక్ష కమిటీలు ఉన్నాయి. మీకు తెలుసు. ఎల్డర్ మ్యాన్ కమిటి కాన్‌స్టిట్యూట్ చేయమని ఒక సిత్రుడు వచ్చి అంటూ వావిలాల గోపాలకృష్ణయ్య గారయితే బాగుంటుందన్నారు. మరొక మెత్రుడు ఇప్పుడు అక్కడ ఉండే జనం అంతా యంగ్ జనరేషన్ కాబట్టి వావిలాల గోపాలకృష్ణయ్యగారు కాదు కాబట్టి ఒక వాతావరణం షేరే ఏదయినా సృష్టించడానికి వేరే ఇంకేమయినా ఆలోచన చేయమన్నారు. ఇదివరకు కూడా మీతో కొన్ని సలహాలను అడిగాను. మళ్లీ త్వరలో మనం అంతా కలుసుకుని ఈ కార్యక్రమాలను చేయడానికి మనం అంతా నడుంకట్టి పని చేద్దాం. ప్రభుత్వానికి సహాయం చేయండి. సమాజానికి సహాయం చేయండి. ఆర్తులకు సహాయం చేయమని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని ముఖ్యంగా ఒక విషయం పైన అడిగాను. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర హోం శాఖామాత్యులు పార్లమెంటులో సమాధానం చెప్పడానికి ఒక రిపోర్టు పంపారు. అందులో కేవలం హ్యావకేటర్స్ హరిజన్ అని వివరీకరించారు. పోలీసులు అరెస్టు చేయడానికి వెళితే భయపడి పారిపోయారు హరిజనులు అంతేకానీ పోలీసులు తరమలేదని మీరు ఒక రిపోర్టు పంపారని, పత్రికలలో వచ్చింది. దయచేసి ఆ రిపోర్టు ఈ హౌసులో ఇవ్వాలని చెప్పాను. తమరికి కూడా చెప్పాను. నోటు సర్క్యూలేట్ చేయకపోవడం తప్పు, ప్రభుత్వానికి రిపోర్టు అరగంటలో ఇవ్వమని అన్నారు. దాని గురించి నామ మాత్రం ముఖ్యమంత్రిగారు సమాధాన చెప్పలేదు. మేము వినమని భావించాలి? మండూరు గ్రామంలో హరిజనులు హ్యావకేటర్స్ అని చెప్పి ముఖ్యమంత్రిగారు నోటు ఇచ్చారని అనుకోవాలా? నేను చేసిన ఆరోపణలు వాస్తవమని భావించాలా అని అడుగుతున్నాను. లేదా ఆ రిపోర్టును ఇప్పుడయినా చదివి వినిపించమనండి. ఈ ప్రభుత్వం యొక్క నిజాయితీని నిరూపించుకోమనండి.

మిస్టర్ స్పీకర్:– యువర్ క్లారిఫికేషన్ హేడ్ టు బి ఆన్సర్డ్ ఆర్ నాట్?

శ్రీ కె. విద్యాధరరావు:– స్పెషల్ కోర్టును పెట్టమన్నారు. మండూరు గ్రామంలో పెట్టారా? ఎక్కడ వినమించారో చెప్పమనండి. మేము ముఖ్యంగా అడిగాము – బాధితులు ఏ కులం వారయినా సరే వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నాము. మళ్లీ ఒక కమిటీ వేసామని అంటున్నారు. ఇదెక్కడి న్యాయం? ఈనాడు అక్కడ సోషల్ అవుతోంది. ఇట్ ఈజ్ సోషల్ ఇన్‌టు ఏ క్లాస్ వార్. దానికి తావు ఇవ్వద్దు. హరిజనులకు చనిపోయిన వారికి పెంచి లక్ష రూపాయలు ఇస్తామన్నారు. ఈనాడు ఇతర కులస్తులు కూడా దారుణంగా హత్య చేయబడ్డాయి. అన్‌సోషల్ ఎలిమెంట్స్ ద్వారా హత్య చేయబడ్డారు. దానికి వేరే కమిటీ నియమించి గుర్తించి వారికి కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి. చాలా కుటుంబాల వారు యి

ఆస్తులు లూటీ చేయబడ్డాయి. దోపిడీలు చేయబడ్డాయి అనేకం తగలబెట్టారు. వారికి ఏమీ ఎక్స్‌గ్రేషియా ఇస్తారు అని అడిగితే దానికి ఒక కమిటీ వేసాము అంటే న్యాయంగా లేదు. ముఖ్యమంత్రిగారు అడగకుండానే అనౌన్సు చేసామన్నారు. ఇకపోతే పోలీసు స్పెషలు దళితవాడకు తరలించే దాని గురించి సమాధానం చెప్పలేదు. ముఖ్యమయిన విషయం గొర్రెపాటి సాంబశివరెడ్డి, కోటి రెడ్డి, అన్నపురెడ్డి కృష్ణారెడ్డి, అన్నపురెడ్డి సాంబశివ రెడ్డి, మోటుకూరు సర్పంచ్ అరెస్టు గురించి చెప్పాను. తమతో మాట్లాడినప్పుడు చెప్పాను. ఈనాడు సభలో కూడా అడిగాను. అసలు ప్రోత్సహించింది వాళ్లే. దే ఆర్ మెయిన్ ఎక్యూజ్డ్. వాళ్లను మీరు అరెస్టు చేసారా? వాళ్లు హైదరాబాదు పట్టణంలో తిరిగి రాయబారాలు, పైరవీలు చేయడం వల్ల వాళ్లను వదిలివేయడం మంచిది కాదు. వాళ్లను అరెస్టు చేసారో లేదో చెప్పండి. ఈనాడు ముఖ్యంగా గవర్నమెంటు ఫెయిల్యూర్ గురించి చెప్పాను. 6వ తేదీన పోలీసుల సమక్షంలో ఊచకోత జరిగింది. లేదూ రాడికల్ ఎలిమెంట్స్ చేతులలోకి వెళ్లిందని మీరే చెప్పారు. మీరు వెళ్లినప్పుడు కూడా కొంతమంది మాట్లాడనివ్వలేదని తమరు కూడా చెబుతున్నారు. అటువంటి రాడికల్స్ చేతుల్లో హయ్యత్ నగర్‌లో చనిపోయిన వారి శవాలుంటే వాటిని తీసుకుని గ్రామానికి వెళితే తగు రక్షణ కలగ జేయడానికి మీరు ఏమి చర్యలు తీసుకున్నారు? చర్యలు తీసుకోనందుకు జిల్లా కలక్టరు, జిల్లా మేజిస్ట్రేటు మీద ఏమి చర్యలు తీసుకున్నారు? ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నిస్తే దానికి కనీస సమాధానం లేదు. వైఫల్యం ఉన్నదా, లేదా అని చెప్పమనండి, ముఖ్యమంత్రిగారిని. వైఫల్యం ఉంటే ఏమి చర్య తీసుకున్నారు, వైఫల్యం లేదూ ప్రభుత్వానిది వైఫల్యం అంటారా అంగీకరించండి. ఇకపోతే 14వ తేదీన మళ్లీ 4 ఇళ్లు తగల బెట్టారు. ఇంత బెన్నన్స్ పాటప్ అయ్యాక 14వ తేదీన 4 ఇళ్లు తగల బెట్టారు. దీనికి బాధ్యులెవరు? గుంటూరులో ఇంత సంఘటన జరిగి ఉదయం 9 గంటలకు ఏ.సి. కాలేజి దగ్గర నుంచే ముట్టడి చేస్తుంటే కాలేజి అంతా సర్వనాశనం చేసాక ఫైరింగ్ ఓపెన్ చేసారు. అది ప్రభుత్వ వైఫల్యం కాదా? మేము ఆరోజున డిమాండ్ చేసాము. డెప్యూటీ స్పీకరుగారి మీదా, స్థానిక శాసన సభ్యుల మీదా అనేక ఆరోపణలు వచ్చాయి. వారే చెప్పారు. ఆరోగ్యం సరిగా లేక అంత సీరియస్‌గా ఉన్నా వెళ్లలేకపోయాను అని స్పష్టంగా చెప్పడం జరిగింది. రవిని కొట్టినప్పుడు కూడా చెప్పడం జరిగింది. 25 మంది నేరస్థుల మీద కేసులు పెట్టారు. వారిని అరెస్టు చేయనివ్వలేదు. నేరస్థులని చెప్పారు. పోలీసులు 60 మందిని కూడా నామ మాత్రంగా కూడా – హరిజనులను ఊచకోత కోస్తుంటే కనీస దయాదాక్షిణ్యం కూడా లేకుండా – గాలిలో ఒక దెబ్బ కూడా పేల్చకుండా – వాళ్లకు ప్రభుత్వ అండదండలు, న్నాయి, స్థానిక శాసన సభ్యుల అండదండలున్నాయని ఏమీ చేయ లేకపోయామని చెప్పారని, తమతో చెబితే ఈనాడు ముఖ్యమంత్రిగారి వద్ద నుంచే సమాధానం లేదు. వాస్తవానికి దామోదరం సంజీవయ్యగారి అభిమానులయి ఉండవచ్చు, వారు ప్రసంసా ఉత్తరం వ్రాసి ఉండవచ్చు. కానీ ఈనాడు గ్రామంలో జరిగిన సంఘటన పట్ల వారు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని కోరాము. లేకపోతే నో కాన్ఫిడెన్సు మోషన్ మూవ్ చేయాలని కోరాము. దయచేసి క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, మేము ఏదో రిపోర్టు వేరుగా పంపామని పత్రికలలో వచ్చిందని విద్యాధరరావుగారు ఎలిగేషన్ చేశారు. పత్రికలు ఆధారం చేసుకొని వారు చెబుతున్నారు. కానీ అలాంటిది ఏమీ పంపలేదని నేను చెబుతున్నాను. అందువల్ల దానిని కండెమ్డ్ చేస్తున్నాను. పార్లమెంట్‌లో హోమ్ మినిష్టర్‌గారు స్టేట్‌మెంట్ చేయవలసి వున్నది. అప్పటిదాకా వేచి చూడాలి. ఇకపోతే చుండూరు పోలీసు స్టేషన్ గురించి విద్యాధరరావుగారు చెప్పారు. చుండూరు పోలీసు స్టేషన్ చుండూరు గ్రామానికి ఒక్క దానికే కాదు. కొన్ని గ్రామాలకు కలిపి వున్నది. కానీ ఇప్పుడు హరిజన కాలనీకి దగ్గరగా మార్చడానికి ఆలోచన చేశాము. అయితే It is not for Chundur village only. ఒక్క ఆ ఏరియాకు సెంటర్ పేస్ము, ఇకపోతే కాంపెన్‌జేషన్ గురించి చెప్పారు. కాంపెన్‌జేషన్ గురించిచెప్పారు. కాదనడంలేదు Already I have asked the Secretary to submit a report. ఆ రిపోర్ట్ వచ్చిన తరువాత తప్పకుండా సహాయం చేస్తాము. I have taken a decision about it.

శ్రీ కె. విద్యాధరరావు:- అడగ్గానే చేశాము అన్నారు. దానిపైన రిపోర్ట్ ఎందుకు ఇంకా యివ్వలేదు if the Government is impartial.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- దాని గురించి మీకేలాంటి భయము అక్కరలేదు. ఏదో కొన్ని పేర్లు చెప్పారు. నా దగ్గర 58 పేర్లు వున్నాయి. కావాలంటే లిస్ట్ యిస్తాను. ఈ రోజు కూడా ఇద్దరిని అరెస్ట్ చేయడం జరిగింది. వారు చెప్పిన వారు వుంటారా, లేదా అనేది నేను 58 పేర్లలో వెతకడం కష్టం.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రక్కన ఐ.జి. గారు వున్నారు. మోతుకూరి సర్పంచ్ గొర్రిపాటి సాంబిరెడ్డి .....

Sri N. Janardhana Reddy:- The main instigator is Modukuri Sarpanch who was arrested. Somireddy was arrested అంటే పేర్లు చదివిన తరువాత 58 పేర్లను వెరిఫై చేసి ఆ తరువాత నన్ను మరల రేపు ఉదయాన కన్‌టెంప్ట్ ఆఫ్ ద హౌస్ అంటారు. అలాంటి విషయాలు చెప్పకుండా వుండడానికే జాగ్రత్తగా చెప్పాను. ఇంటలిజన్స్ ఆఫీసరు ఇక్కడ వున్నా He is not supposed to tell me.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ముఖ్యమంత్రిగారు పార్టీ భేదాభిప్రాయాలు లేకుండా అకేషన్‌కు ఎర్నెస్ట్ అయి అందరియొక్క సహకారంతోనే ఈ రాష్ట్రంలో ఏర్పడిన సమస్యల పరిష్కార మార్గానికి సభ ద్వారా చెప్పడం జరిగింది. చాలా సంతోషం. నేను మూడు విషయాలు అడుగుతాను. క్లారిఫికేషన్ కావాలి. న్యాయ విచారణ అనే దానికి అర్థం లేకుండా పోతున్నది. వారు కోర్టులో అనౌన్స్ చేశారు. ఇన్‌స్క్రిప్టేనియస్ జస్టిస్ కావాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు కాన్ఫిడెన్స్ యివ్వాలంటే వెంటనే చుండూరులో కానీ,

తెనాలిలో కానీ కోర్టు ఏర్పాటు చేసే అవసరం వున్నది. గవర్నమెంట్‌కు అవకాశం వున్నది. కాబట్టి జుడీషియల్ ఎంక్వయిరీని విత్‌డ్రా చేసి కోర్టు ద్వారా ఇన్‌స్టెంటేనియస్ జస్టిస్ జరుగుతుందనే అభిప్రాయం ప్రజలలో వుంది కాబట్టి ఆ కోర్టును ఇప్పుడు స్థాపించి పరిష్కారం చేస్తారా? సి.ఐ., ఎస్.ఐ. ఇందులో భాగస్వాములు. వారి కర్కశ వల్ల ఈ హత్యలకు పోద్బలం అయిందనే విషయం పదే, పదే ముఖ్యమంత్రిగారు పిలిచిన ప్రతి మీటింగ్‌లోను మేము చెప్పాము. అందుచేత వారిద్దరిని సస్పెండ్ చేయడమే గాకుండా వాళ్లను ఎక్యూజ్డ్‌గా బుక్ చేసే దానికి ట్రై చేస్తారా? తరువాత వారు ఎందుకు స్టేట్‌మెంట్ యిచ్చారో నాకు తెలియదు కానీ మాధవరావుగారి అంశం ప్రస్తావనకు వచ్చిన తరువాత, ఆ అంశం మీద తనకు ఏమి సంబంధం లేదని చెప్పారు. వార్తలు వేరేగా వున్నాయి. వేరే రెయిడ్ చేయమంటే చేస్తాను. నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ ఒక వేళ వారు స్టేట్‌మెంట్ ఇస్తే క్లారిఫికేషన్ అడిగే హక్కు మాకు వున్నది. ఇప్పుడు అడగమన్నా అడుగుతాము. మాకు వేరే ఇన్‌ఫర్మేషన్ వున్నది. తరువాత అడగమన్నా అడుగుతాము. కనీసం కోర్టు ఇన్‌స్టెంటేనియస్‌గా సి.ఐ.ని., ఎస్.ఐ.ని ఎక్యూజ్డ్‌గా బుక్ చేయమని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. క్లారిఫికేషన్ ఇస్తే ఇవ్వండి లేకపోతే ... We will take our own decision.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, పోలీసు ఆఫీసరు గురించి రజబలిగారు మెన్షన్ చేసినప్పుడే చెప్పాను. దానిని విత్‌ఫుల్ నెగ్లిజెన్సా, లేకపోతే నెగ్లిజెన్సా అవే దానిని డెఫిరెన్షియేట్ చేయమని ఒక సీనియర్ అధికారిని కోరడం జరిగింది. The matter was also referred to judicial enquiry. జుడీషియరీ ఎంక్వయిరీ విత్‌డ్రా చేయడం అనేది మంచిది కాదు. ఎందుకంటే పోలీసు ఎంక్వయిరీలో సరిగా రాని వారు అందరు జుడీషియరీ ఎంక్వయిరీలో తీసుకురావడానికి అవకాశం వున్నదని మనవిచేస్తున్నాను ఇకపోతే మాధవరావుగారి గురించి చెప్పారు. మాధవరావుగారు మంచి స్కాలింగ్ ఆఫీసరు. ఆయన మీద అసాల్ట్ అనేది జరగలేదు. అది అబద్ధం.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- జరిగింది జరిగినట్లు చెప్పమనండి.

Sri N. Janardhana Reddy:- This I don't want to tell దాని గురించి నేను చెప్పను. తమరు పోర్ట్ ఫోలియో లీడర్‌ను, మాధవరావుగారిని పిలిపించండి. నేను మాట్లాడుతాను. When I say something it is with full responsibility I tell.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- ఆయన మీద అసాల్ట్ జరిగిందంటే కాదంటారు ఎలా?

(అంతరాయం)

శ్రీ సివెన్. విద్యాసాగరరావు:- ఒక విషయం ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను తమరిని రిక్వస్ట్ చేస్తున్నాను. హరిజనుల కేసులు ఇన్‌వెస్టిగేషన్ చేయడం కోసం

సి.ఐ.డి. డిపార్ట్‌మెంట్‌లో 1976వ సంవత్సరం నుంచే సెల్ వున్నది కానీ దాని డేడా బట్టీ మాస్తే అది సమర్థవంతంగా పని చేయడం లేదు. కాబట్టి జిల్లాల వారిగా ఒక హరిజన సెల్‌ను నిర్మాణం చేయాలి. దానికి హరిజనుడిని అధ్యక్షుడిగా చేయాలి. స్టాట్యుటరీ పవర్స్ యివ్వాలి. దానిని దాట వేయకుండా జవాబు చెప్పమనండి. రెండవది తమరికి ఒక కంప్లెయింట్ యిచ్చాము. మాధవరావుగారు స్టాఫింగ్ ఆఫీసర్ అని ముఖ్యమంత్రిగారు చెప్పినారు. ప్రతిభా భారతిగారు ఈనాడు ఈ అంశాన్ని లేవనెత్తినారు. ఈ అంశం మీదనే చుండూరు గ్రామ హరిజనులకు ఏ మేరకు సహాయం చేయబోతున్నదనే విషయం కూడా ఆధారపడి వున్నది. అనాడు జరిగింది అసాల్ట్ కాదు. gravity of high handedness, We don't know but onething. ఒక గవర్నమెంట్ ఆఫీసర్. ఆయన డామ్‌టోడెన్ కమ్యూనిటీకి చెందిన ఐ.ఎ.ఎస్. ఆఫీసర్. సాక్షాత్తు ముఖ్యమంత్రిగారి కార్యదర్శిగా వున్నప్పుడు అతని మీద – He was prevented, he was obstructed form discharging his official duty as a Government Servant. It is offience No. 1. Next, he belongs to down-trodden community. Difinitely it comes under protection of civil rights Act.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

Sri Ch. Vidyasagar Rao:- It is a debatable question. సార్ తమరు నా వైపే చూడాలి. నా మైక్ వున్నంత వరకు నా వైపే చూడాలి.

(Interruptions)

I am helpless. You come to my rescue. Let I am two offence.

Sri D.K. Samarasimha Reddy:- I am on a point of order.

Sri Ch. Vidyasagar Rao:- I request you to ignore Samarasimha Reddy.

Sri D.K. Samarasimha Reddy:- Let me put forward my point. The practice is that whenever a Point of Order is raised, it has got the precedence over all other things.

I have been hearing for a long time discussion on an Officer who is not in the House all the time.

(Interruptions)

It is not fair on our part ...

(Interruptions)

Mr. Speaker:- I have given him permission to speak.

(Interruptions)

Sri D.K. Samarasimha Reddy:- I am not bound to yield. I request the Chair to give a ruling on my Point of Order.

Sri B. Janardhan:- Mr. Speaker, Sir .....

Mr. Speaker:- Can you tell me under what Rule you are raising your point when I have given permission to other Member to speak?

Sri P. Asoka Gajapathi Raju:- Sir, give him an opportunity to speak before you give your ruling.

Mr. Speaker:- Let the other Member complete his point.

Sri D.K. Samarasimha Reddy:- I thought that it is my bounden duty to bring it to the notice of the Chair.

(Interruptions)

If he has a Point of Order, you may kindly give after my Point of Order is completed.

(Interruptions)

Sir, please bring the House to order.

(Interruptions)

Mr. Speaker:- Please take your seat. Disturbance is not good.

(Interruptions)

I know it and you also know the Rules.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I would like to make it very clear. We are governed under a set of Rules in the House. It is abundantly made clear that a person who is not present before the House and who cannot defend himself, should not be taken here by way of his reference or by way of any allegation.

(Interruptions)

If they have anything to say, let them raise a Point of Order. Here is a case - a senior officer is taken up by name here. It is an unfortunate thing. I request the Hon'ble Speaker to give a ruling whether an Officer's name can be referred in the House and when the Officer cannot defend himself. The entire proceedings concerned to the Officer must be expunged from the records.

Mr. Speaker:- You have raised a point of order and requested me to give a ruling on the issue pertaining to the Officer.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:- సమాధానానికి సంబంధించి రెడ్డిగారు అన్నట్లు నేను ఎలిగేషన్స్ చేయడం లేదు. ఇక్కడ నేను అడిగేది ఒక విషయం కంప్లీట్ చేయకముందే వారికి అవకాశం యిచ్చారు. వారు కూర్చోను అంటున్నారు. నాకు ఎంటువంటి అభ్యంతరం లేదు. నేను మొదటే వివరంగా చెప్పాను. 1. ముఖ్యమంత్రిగారి క్లారిఫికేషన్, 2. సభాపతి గారిగా మిమ్ములను అడుగుతున్నాను. మీరు ఏ రూలింగ్ యిచ్చినా కూర్చుంటాను. నన్ను పూర్తి చేయనివ్వండి. మాధవరావుగారు వున్నారు.

(ఇంటరప్షన్స్)

Sri D.K. Samarasimha Reddy:- The entire House will be reduced to a morkery.

(Interruptions)

Sri D.K. Samarasimha Reddy:- I am not sitting.

(Interruptions)

Sri Ch. Vidyasagar Rao:- Sir, Let me complete first. వారు కూర్చోకపోతే నిలబడమనండి· నాకు ఎటువంటి అభ్యంతరం లేదు· అందుకోసమే మొదట వివరంగా చెప్పాను· అధ్యక్ష్ దయచేసి మీరు నన్ను మాడండి· మైక్ నాకు యిచ్చారు కాబట్టి మీరు నేను చెప్పినది వినాలి·

Mr. Speaker:- He is on that point only.

Sri Ch. Vidyasagar Rao:- If the Point of Order is against me ...

(Interruptions)

Sri D.K. Samarasimha Reddy:- I have raised a Point of Order that Mr. K. Vidyadhara Rao has levelled allegations against an Officer and he has mentioned the name of an Officer. The Officer cannot deny it. You are damaging his character.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- మేము వారి క్యారక్టర్ డ్యామేజ్ కాదు· సిన్సియర్, హానెస్ట్ ఆఫీసర్ అంటున్నాము· కొట్టారు అని అనడం లేదు· ప్రతిభాభారతిగారు రెయిజ్ చేశారు· మేము కూడా బాధ్యత తెలిసేమాట్లాడతామని తెలుసుకోండి· వారు మాధవరావు గారిని అసాల్ట్ అనడం లేదు· మాధవరావుగారు చెప్పుకోవడం లేదు· చెప్పకపోతే సుమోటో ప్రభుత్వం వారు తీసుకోవాలి· వారు బాధ్యత వహించాలి· ముఖ్యమంత్రిగారు అందుకు సిద్ధంగా లేరు· మేము రిటెన్‌గా కంప్లయింట్ యిస్తే, ఎవరూ తీసుకోరు· దీనిని మాధవరావుగారు డిన్నె చేస్తే ఫాల్స్ కంప్లెయింట్ యిచ్చినందుకు నాకు మీరు ఏ శిక్ష వీధించినా సిద్ధంగా వున్నాను· You must treat this statement as a complaint and refer it to the concerned Police Station.

Mr. Speaker:- I have heard much about it. I have to give my ruling.

Sri Ch. Vidyasagar Rao:- I request you to pass on my statement, treating it as a complaint, to the concerned

Police Station that Mr. Raji Reddy has obstructed the public servant, a Harijan Officer from discharging his duties. Under the Civil Rights, he must immediately be arrested. ఒక కేసు హాప్పప్ కావడానికి, ఒక అమాయకుడైన ఆఫీసరు, హరిజనులకు ఆదర్శప్రాయుడైన ఆఫీసరు మంచితనాన్ని ఉపయోగించుకుంటున్నారు. రాజిరెడ్డి అనే కాంట్రక్టర్ బంజారా హిల్స్‌లో 200 చ. గజాలలో మల్టీ స్టోర్డ్ బిల్డింగ్ కట్టడానికి పర్మిషన్ అడిగితే.....

Mr. Speaker:- You are taking much time.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ముఖ్యమంత్రిగారు అతనిని అరెస్టు చేస్తే రాష్ట్రంలో హరిజనుల పట్ల ప్రభుత్వానికి అవగాహన ఉంది, సానుభూతి ఉంది. హరిజనులకు సహాయం చేస్తారు అనుకుంటాము. లేకపోతే మొసలి కన్నీరు అని అనుకోవలసి ఉంటుంది.

Sri D.K. Samarasimha Reddy:- Sir, Probably, I have made myself very clear to you. నేను చెప్పేది ఒకటి, వెరీ సింపుల్. ఒక ఆఫీసరు పేరు యిక్కడ తీసుకుని, ఆ ఆఫీసరును కొట్టారని యింకా ఏదో అని చెప్పి .....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- నేను అనలేదు.

మిస్టర్ స్పీకరు:- అయనను మాట్లాడనివ్వరా? Have patience to hear.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నా పాయింటు ఒకటి. ఆఫీసరును గురించి యిక్కడ ఎలాంటి నోటీసు లేదు. ఆఫీసరు యిస్యూ మీద ఎలాంటి డిస్కషను యీ సభలో లేదు. లేనప్పుడు - ఆ ఆఫీసరు డిఫెండు చేసుకోవడానికి గాని లేపోతే ఆ ఆఫీసరు ఏమైనా స్టేటుమెంటు యిచ్చాడు, ఆ స్టేటుమెంటును తీసుకొని మీరు మాట్లాడతున్నారనడానికి స్కోప్ లేదు...

(ఇంటరప్షన్స్)

నేను పాయింటు ఆఫ్ ఆర్డరు రేయిజ్ చేస్తే తమరు రూలింగు యిచ్చి వుంటే సరిపోయేది. రూలింగు యివ్వకుండా మళ్లీ ఆయనను పర్మిట్ చేయడముతో irrelavent things have crept in to the records. అందుకని నేను తమతో మనవి చేసేది - what all Mr. K. Vidyadhara Rao said that is all irrelavent. It must be expunged from the records. Even anything made about the Officer must also be expunged from the records.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- అధ్యక్షా, వారి పాయింట్ ఆఫ్ ఆర్డరు ఏమంటే, ఒక ఆఫీసరు గురించి మాట్లాడుతున్నప్పుడు ఆయన సభలో లేడు గాబట్టి .....

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, దయచేసి దీనిని కొనసాగించవద్దు అని తమకు చెప్పాను· మాధవరావుగారు యీ హౌస్‌లో మెంబరు కాదు· కాబట్టి మీ ఛాంబరులోకి పిలిపించి ఫోర్స్ లీడర్సును అందరిని పెట్టుకొని మాట్లాడి శాటిస్‌ఫై చేయమని చెప్పిన తరువాత దాని మీద ఫర్దర్ డిస్కషన్ చేయనక్కర లేదు·

(చాలా మంది గౌరవ సభ్యులు లేచి నిలబడిరి)

మిస్టర్ స్పీకర్:- నేను మాట్లాడుతున్నప్పుడు మీరందరు మాట్లాడితే ఎట్లా? దానికి ఎక్కడ వుంటుంది అన్సర్· He wanted a ruling మీరు దేని గురించి అడుగుతున్నారు· Kindly quote me a Section, I will be happy.

శ్రీ కె· విద్యాధరరావు:- రూలింగు యిచ్చే ముందు మేము చెప్పేది కూడ వినండి·

మిస్టర్ స్పీకర్:- సభలో లేని వారి మీద యిదివరలో డిస్కషన్ వచ్చినప్పుడు ఒక డిసిషను తీసుకున్నాము· లేని ఆఫీసరు మీద ఏ కంప్లెయింటు వచ్చినా, ఎటువంటిది వచ్చినా unless a notice is given.

(Interruptions)

You are not hearing me. Under what rule you are speaking, can you quote me?

(Interruptions)

ఒక గౌరవ సభ్యులు:- హరిజనుల మీద .....

Mr. Speaker:- Under what rule you are speaking, can you quote it? నన్ను ఒక మాట చెప్పనివ్వండి· I am not giving a ruling.

శ్రీ కె· విద్యాధరరావు:- మాకు ఒక అవకాశం యివ్వండి·

మిస్టర్ స్పీకర్:- తరువాత యిస్తాను· I am not giving a ruling. What he said I am saying. ఆయన ఏమి అడిగారు, అనేది చెబుతున్నాను..... సరే, జనార్ధన్ గారు మీరు చెప్పండి ... ఏ రూలు ప్రకారమో చెప్పండి, మీరు అడిగేది·

ఆ ప్రశ్న ఏ రూలు క్రింద అడుగుతున్నారు. Therefore, it is a very difficult task.

(Interruptions)

Please resume your seats. Let us close the subject, but it is not like that. నేను యింతకు ముందు చెప్పాను. ఫ్లోర్ లీడర్సును అందరిని పిలిపించి మాట్లాడుతాను అని, మాధవరావుగారు యిక్కడ లేరు, వారు హౌస్‌లో మెంబరు కాదు. అంతకు ముందు చెప్పాను, ఫ్లోర్ లీడర్సు అందరీ ముందు ...

Sri M. Raghuma Reddy:- Sir, the victim need not be here. We can discuss it.

Mr. Speaker:- That cannot be.

Sri M. Raghuma Reddy:- No Sir, we can discuss it.

మిస్టర్ స్పీకర్:- ఆ విధంగా అడిగితే నోటీసు కావాలి. చుండూరు విషయం నోటీసు యివ్వడం జరిగింది. మనం డిస్కస్ చేయడం జరిగింది. నాట్ మాధవరావ్ ఇస్యూ.

Sri M. Raghuma Reddy:- In Madhavarao issue, he is the victim. He need not be present in the House.

Mr. Speaker:- You do not want to hear anybody.

శ్రీ యం. నర్సింహులు:- అధ్యక్షా, మాధవరావుగారి విషయములో ఏమి జరిగినా ఎవరు వూరుకోడానికి సిద్ధంగా లేరు. దాని మీద అఖిలపక్ష కమిటీ ద్వారా మాట్లాడుదాము అంటున్నారు. ఆ విషయం తప్పకుండా సీరియస్‌గా తీసుకోవలసిందే. దాని గురించి ఆలోచించవలసిందే. దానిని వదలిపెట్టడం లేదు. కాని యిక్కడి విషయం, పోలీసులు హంతకులతో కుమ్మక్కయి వున్నారని ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. మీనాగారు ఒప్పుకున్నారు, వెంకటస్వామిగారు ఒప్పుకున్నారు, ప్రతిపక్ష మిత్రులు చెప్పారు, పాశ్వన్ గారు చెప్పారు, మేము పోయి విన్నాము. అందుకని వారిని అరెస్టు చేస్తున్నారా, లేదా ఆ విషయం చెప్పండి. మొదట కేసు యిది. తరువాత పర్మనెంటుగా తీసుకోబోయే డెసిషను ఏమిటో చెప్పండి. అనవసరంగా ప్రక్కదోవ పట్టిస్తున్నారు. ముందుగా మేము బాధ పడుతున్న విషయం గురించి చెప్పండి. పోలీసు వారిని కాన్స్పైసి క్రింద ఐ.పి.సి. 302 క్రింద బుక్ చేస్తున్నారా, లేదా, అది చెప్పండి. అది ముఖ్యమైనటువంటి విషయము.

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, మనము అసలు సమస్య చుండూరు గురించి ప్రారంభించితే మధ్యలో మరొక సమస్య వచ్చింది· నేను మనపి చేసేటటువంటిది ఒకటి· మాధవరావుగారు చాలా మంచి వుద్యోగి; సమర్థుడు అని అందరు అంటూనే ఉన్నము వారికి న్యాయము చేస్తున్నామో అన్యాయం చేస్తున్నామో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను· మీరు ఒక మాట చెప్పారు – నేను నా ఛాంబరులోకి పిలిపిస్తాను, మీరు అందరు కూర్చోండి వినండి అని – పిన్న తరువాత అవసరం వుంటే మీరు కూడ అప్పుడు ఇది చర్చకు రావాలనుకుంటే అప్పుడు చర్చకో లేకపోతే మరొక చర్చల్లో ఉపక్రమించవచ్చు· కాని అప్పటి వరకు మాధవరావు గురించిన ప్రస్తావన రికార్డు నుండి తొలగించడం న్యాయం· లేకపోతే ···

(ఇంటరప్షన్స్)

Sri P. Nageswara Rao:- Sir, he is diverting the issue.

Sri K. Rosaiah:- Sir, I am on my legs. మీ పరిశీలనతో మాట్లాడుతున్నాను· ఇట్లా అయితే, వారు మాట్లాడినప్పుడు నేను కూడ మాట్లాడగలను· వారు చెప్పిందంతా చాలా సావధానంగా విన్నాను· వారికి ఆ మాత్రం సహనం లేకపోతే ఎట్లా? వారు చెప్పిన ప్రతి మాట వింటూ కూర్చున్నాను నోరు విప్పకుండా· నేను మాట్లాడుతుంటే వారికి వినే ఓపిన లేకపోతే ఎట్లా? నాకు తోచినటువంటి ఆలోచన కాదు· సభలో వున్న నియమ నిబంధనల ప్రకారము కూడ తనను తాను డిఫెండు చేసుకునే అవకాశం లేగలు వంటి ఒక అధికారిని గురించి, పాపం అంటూనే అతని కేరక్టర్‌ను దెబ్బ తీసే రకంగా మనం మాట్లాడడం సవ్యంగా లేదు· దానిని రికార్డు నుంచి తొలగించాలి· తొలగించి రేపు మీరు అభిప్రాయాలు తెలుసుకున్న తరువాత చెప్పండి· అప్పటి వరకు కూడ – దయచేసి మీరు రూలింగు యివ్వాలి – యిది రికార్డులోకి వెళ్లకుండా చూడాలని కోరుతున్నాను·

(ఇంటరప్షన్స్)

శ్రీ యం· నర్సింహులు:- అధ్యక్షా, నా బాధ అర్థం చేసుకోండి· ప్రభుత్వం ఆ పోలీసులను అరెస్టు చేస్తుందా లేదా? అది చెప్పమనండి· రాష్ట్రమంతా ప్రజలందరు ఎదురు చూస్తున్నారు ముఖ్యమంత్రిగారి స్టేటుమెంటు గురించి· నిన్న నేను అక్కడ కూర్చునప్పుడు క్లియర్‌గా చెబుతామని అన్నారు· దాని గురించి స్పష్టంగా చెప్పమనండి·

Mr. Speaker:- I have to go through the Records and till then the Press will not publish it.

(Interruptions)

(No - No - shouts from the Opposition Benches)

Mr. Speaker:- Please resume your seats. మీరు కూర్చోండి, నేను చెబుతాను. Please hear me first. మీరు ఇక్కడికి వచ్చే అలవాటు విడనాడాలి. Otherwise I will tell you if you don't like that - let it not be published - or let it be published - but take your seat please whatever it may be ... Otherwise I will tell you.

(Interruptions) (Bell)

మీరు ఒక మాట వింటారా? నేను అనే దానిలో కూడా అర్థం ఉంది. మిమ్ములను నేను ఇంకా అడుగుతున్నాను. పబ్లిష్ చేయుండా ఉంటే మంచిదా అని అడుగుతున్నాను. మీరు ఇంత వేగిరపడితే ఎట్లాగ?

(Interruptions)

If you want to make noice I have to take a decision. I have to give my ruling like that. I have a right. Mr. Ashok Gajapathi Raju, please take your seat. Let me tell again. I have a right to give a Ruling.

(Mr. P. Ashok Gajapathi Raju was on his legs.)

అశోక్ గజపతి రాజుగారూ - మీరు కూర్చోండి. నేను రూలింగునే రిజర్వు చేయాలి. పబ్లిష్ చేయాలా వద్దా అనేది నేను ఇంకా చెప్పలేదు. I am going to give.

శ్రీ కె. విద్యాధరరావు:- పబ్లిష్ చేయాలి

మిస్టర్ స్పీకర్:- ప్రెస్‌లో పబ్లిష్ చేయమని అన్నా, అనకున్నా అగే ప్రశ్న కాకుండా వాడావీడి వేసి పారేసారు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా .....

Mr. Speaker:- Just hear me. నేను ఇప్పుడు ఛాంబరులోకి పిలుస్తానని అన్నాను.

(ఇంటరప్షన్స్)

ఏ పదం పూర్తి కాకుండా మాట్లాడితే the sentense cannot be completed మీకు అలవాటు లేదనుకోండి సెన్‌టెన్స్ పూర్తి చేయనిచ్చేది.

(ఇంటరప్షన్స్)

కొంచెము ఆగండి. వారి మీద ఎలిగేషన్స్ ఉన్నాయని, ఇట్లాగ జరిగిందని మీ అభియోగం.

(ఇంటరప్షన్స్)

అవకాశం ఇస్తే రూలు చెప్పలేరు. I will call him in the Chamber. Please hear me first. ఇప్పుడు పబ్లిష్ చేయడం అవసరం లేదని కూడా నేను అనడం లేదు, మీరు వినండి.

(మంత్రి శ్రీ జె.సి. దివాకరరెడ్డిగారు స్పీకరు దగ్గరకు వచ్చారు)

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మినిస్టరుగారు వచ్చి మిమ్మలను డిక్టేట్ చేయడం ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- శ్రీ దివాకరరెడ్డిగారూ - Please go there.

శ్రీ ఎమ్. నరసింహులు:- అధ్యక్షా, ఈనాడు విషయం ఏమి అయినా రేపు అఖిల పక్ష కమిటీలో ఆలోచించి దీని విషయం డిస్కషనుకు పెట్టవలసిన అవసరం ఉంది. కాని పోలీసుల విషయం గురించి ఈనాడు రాష్ట్రంలో వారు ఎదురు చూస్తున్నారు. దానిని గురించి ఈ సభలో తెలవలసిన అవసరం ఉంది. లేకపోతే ఇక్కడే రాజీనామా పత్రం వ్రాసి మీ ముఖంకేసి వేసి పోతాను, అధ్యక్షా. దయచేసి మీరు క్షమించాలి. ముఖ్యంగా పోలీసు వారిని అరెస్టు చేస్తారా, లేదా అనే విషయం ప్రభుత్వం ఇప్పుడు ఈ సభలో చెప్పాలి. ఇప్పుడు మాధవరావుగారి విషయం పట్టుకొని ఈ విషయం పక్కకు పెట్టడం మంచిది కాదు. దయచేసి ప్రతిపక్షాల వారికందరికీ నమస్కారం చేసి చెబుతున్నాను. మాధవరావు గారి ఇస్యూ గురించి ఇంకొకసారి నోటీసు ఇచ్చి దానిని ఈ సభలో డిస్కస్ చేద్దాము. ఈనాడు ఉన్నటువంటి పరిస్థితులలో అక్కడ ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంటు గురించి ఎదురు చూస్తున్నారు.

Mr. Speaker:- I think he is correct.

శ్రీ ఎమ్. నరసింహులు:- అధ్యక్షా, తమరిని గురించి నేను ఏమ్నైనా మాట్లాడి క్షమించాలి. దయచేసి నేను కోరేది ఏమిటంటే - ముఖ్యమంత్రిగారు ఏమ్నైనా స్టేట్‌మెంట

ఇస్తారని అక్కడ అందరూ ఎదురు చూస్తున్నారు. మొన్న, నిన్న ఈరోజు కోసం ఎదురు చూస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంటులో పస ఏమీ లేదు. ఆ విషయంలో వారు చెప్పాలి కదా. పోలీసువారు వంతకులతో కుమ్మక్కయి, వారితో వెంటాడి వేరిని తరిమి వారితో నరికించినట్లుగా కేసు ఉంటే వారిని అరెస్టు చేయకుండా ఉంటే ఏమి అనుకోవాలి. ఇక ఈ అరుపులలో అర్థమే లేదా? అర్థం లేదంటే హౌసును ఎడ్జర్న్ చేసి వెళ్లిపోండి, మేమూ వెళ్లిపోతాము. ఈ విషయం గురించి ప్రజలు చూసుకుంటారు ఏమైనా ఉంటే.

మిస్టర్ స్పీకర్:- నరసింహులుగారూ - మీరు కూర్చోండి, నేను చెబుతాను.

శ్రీ ఎమ్. నరసింహులు:- ఈ ఇస్యూలో నేను కూర్చోదలచుకోలేదు. దయచేసి ముఖ్యమంత్రిగారు వారిని అరెస్టు చేస్తున్నారా, లేదా అనే విషయం చెప్పాలి. వంతకులతో కుమ్మక్కయి పోలీసులు ఈనాటివరకు అక్కడ ఉండి వారిమీద కని తీర్చుకునే పరిస్థితి ఉంటే ఈనాడు అగ్రికులాలవారు ఒక సమితి ఏర్పాటు చేసుకొని ఎ.సి. కాలేజీ మీద దాడి జరిపితే, హరిజనల మీద దాడి జరుపుతూ ఉంటే, ఈనాటివరకు పరిష్కారం అంటూ ఏమీ లేకపోతే మేము ఈ సభలో ఉండడానికి అర్హులం కామని మేము భావిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్:- మీరు రెండు ఇస్యూలు రెయిజు చేసారు. మాధవరావుగారి ఇస్యూ ప్రక్కకు పెట్టమని అన్నారు. వంతకులతో పోలీసులు కుమ్మకయినారు, అందువల్ల ఆ పోలీసులను అరెస్టు చేస్తారా, లేదా అనేదానికి జవాబు కావాలని మీరు అంటున్నారు కదా?

శ్రీ ఎమ్. నరసింహులు:- అది కావాలి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- పోలీసులను అరెస్టు చేస్తారా లేదా అనే విషయం గురించి ఏమైనా చెబుతారేమో ముఖ్యమంత్రిగారిని అడుగుతాను.

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:- నరసింహులుగారు అడిగిన దానికి సమాధానం చెప్పించండి. మాధవరావుగారి ఇస్యూ మరచిపోండి.

శ్రీ ఎమ్. నరసింహులు:- ఇప్పుడు పోలీసులను అరెస్టు చేస్తున్నారా, లేదా?

మిస్టర్ స్పీకర్:- శ్రీ నరసింహులుగారూ - మీరు ఆవేశంతో, ఆవేదనతో అసెంబ్లీలో జవాబు చెప్పించడం కాదు. It must be physically implemented మాధవరావుగారి గురించి వచ్చింది. నేను స్వయంగా ఛాంబరులోకి పిలవడానికి డెసిషన తీసుకున్నాను. ఇట్ ఈజ్ రూలింగు. దానిలో డౌట్ ఏమీ లేదు. నేను ప్రెస్‌నుంచి తీయమ అనడం లేదు. లేయమని అన్నా, లేయమని అనకున్నా అది ప్రెస్‌లో వస్తుంది. The secor

thing is - I request the Hon'ble Chief Minister also to reply the second issue raised by Mr. Narasimhulu.

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, నేను నా రిప్లయిలో శ్రీ రజాబ్‌అలీగారిని కోట్ చేసి చెప్పాను· I, being the Chief Minister, I cannot ask him to arrest. There is a procedure. He is an Officer. Now we have suspended. I have instituted an enquiry - i.e. departmental enquiry. There should be willful negligence on the part of the Officer. If it is established, I will take action against him.

(Interruptions)

Mr. Speaker:- How can I hear if all of you go on talking.

(ఇంటరప్షన్స్)

శ్రీ యం· నరసింహులు:- ఈ సంఘటన 6వ తేదీనాడు జరిగితే రెండవ రోజు 5· వరకు ప్రభుత్వానికి తెలియలేదు అని అంటే - సా

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, దయచేసి అర్థము చేసుకోవాలి· ఈ కేసులో పోలీసులు వారిని తరిమితే అక్కడే కూర్చుని ఉన్నటువంటి పంతకులు వారిని నరికి ముక్క ముక్కలుగా చేసి గోనె సంచులలో కట్టి తుంగభద్ర డ్యామ్‌లో పడవేస్తే ఈ కేసు విషయం గురించి 27 గంటల తరువాత గాని ప్రభుత్వ దృష్టికి రాలేదు· పోలీసులు ఈ కేసును ఏ విధముగా మభ్య పెట్టారనేది గమనించాలని కోరుతున్నాను· శాసనసభ్యులలో చీఫ్ మినిష్టరుగారు మీటింగు పెట్టారు· ఆ మీటింగుకు నన్ను కూడా పిలిచారు· అప్పుడు ముఖ్యమంత్రిగారితో ఆ మీటింగులో అందరము చెప్పాము· నోట్ పూర్వకంగా యిచ్చాము· అందరూ బాధపడుతున్నాము· కాని దాని వలన లాభం ఏమిటి? బాధపడేది మీరా? పోలీసు వారా? హరిజనులు మీద బాధపడుతున్నాము అని అందరూ చెబుతున్నారు· ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు స్పష్టమైన ప్రకటన చేయాలి· అక్కడ పబ్లిక్‌లో ఉన్నటువంటి ఆలోచనా విధానాన్ని అర్థముచేసుకోవాలి· హరిజనులు అంతా ఈ రోజు కోసమే చూస్తున్నారు· కాబట్టి దయచేసి ముఖ్యమంత్రిగారు పోలీసు వారు వారితో కుమ్మక్కయినారు కాబట్టి వారిని అరెస్ట్ చేయడానికి అంగీకరించాలి· ఈ విషయం మీకు తెలుసు· మాకు తెలుసు· అందరికి తెలుసు· ఈ విషయంలో హరిజనుల పట్ల సానుభూతితో ఆలోచించి చేయాలని కోరుతున్నాను·

Snri D.K. Samarasimha Reddy:- Mr. Speaker Sir, I have a small submission to make.

(Interruptions)

Mr. Speaker:- Let him say please. How can I hear if all of you go on talking at the same time. I will give time to you Mr. Asnok Gajapatni Raju. Please resume your seat.

Shri D.K. Samarasimha Reddy:- Sir, you take Kaul and Shakdhar wherein it is said ...

(Interruptions)

Totally contrary to the Law and if everything is going to be allowed to go on Record, Sir, then, it is my bounden duty to interview Sir. Let me complete it Sir.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:- అన్ని పార్టీల వారికి అవకాశం యిస్తున్నారు. మా పార్టీ వారికి కూడా అవకాశం యివ్వండి. నరశింహులుగారు అడిగిన ప్రశ్నకు సమాధానం ముఖ్యమంత్రిగారితో చెప్పించండి.

Mr. Speaker:- I will take the responsibility. I will see that an answer for him also is given by the Hon'ble Chief Minister.

Shri D.K. Samarasimha Reddy:- Sir, I am on my legs with your permission. వారు చెప్పే విషయంలో రెండు అభిప్రాయాలు లేవు. చర్యలు తీసుకోవల్సిందే. కాని మేము ప్రతిపక్షములో ఉన్నప్పుడు నరశింహులుగారు యిలు చెప్పు మంత్రిగా ఉన్నప్పుడు, కోడెల శివప్రసాదరావు నేను ఒక అంశము లేవనెత్తాను. My statement is very pertinent. Kindly hear me Sir. "When an investigation is going on any crime, can the Chief Minister or Home Minister intervene and direct the Police Officer to investigate a particular case in this manner? "It cannot be." అందువలన ఆ రోజున వారు అన్న మాటలను తమరు దృష్టిలో పెట్టుకోండి. The answer for that, was: "No". They are right in that answer. I support

them for that answer. Sir, they are right for that answer. – వారు అప్పుడు చెప్పింది నేను ఒప్పుకుంటున్నాను ··· Neither the Chief Minister nor the Home Minister nor any of the Minister - nor the Governor; nor the President of India, can direct the Investigation officer to conduct investigation in that manner - in that manner - in that manner ... It is part of the investigation. Law must take its own course. Nobody can interfere Sir.

(నరిశింహులుగారు మాట్లాడడానికి లేచారు)

మిస్టర్ స్పీకర్:– తమరు అడిగిన ప్రశ్నకు నేను సమాధానం చెప్పిస్తాను· కాస్త ఓపిక పట్టండి· I am coming to you. Let him complete his saying.

శ్రీ యస్· రాఘవరెడ్డి:– అక్కడ ప్రత్యక్షంగా 11 గంటల నుంచి 5 గంటల వరకు వారిని చంపి మూటల కట్టి కాలువలోపడేశారని ప్రత్యక్షంగా చూసిన వారు చెప్పారు· అక్కడ నలుగురు యస్·ఐ· లు ఒక సి·ఐ· 40 మంది కానిస్టేబుల్స్ సమక్షములో ఈ సంఘటన జరిగింది· అంతకంటే రుజువు ఏమిటో నాకు అర్థము కావడము లేదు· ప్రభుత్వము అనుసరిస్తున్న వైఖరికి మా పార్టీ సభ్యులము వాకౌట్ చేస్తున్నాను·

(సి·పి·యం· పార్టీ సభ్యులు సభ నుంచి నిష్క్రమించిరి)

Shri P. Ashoka Gajapathi Raju:- Sir, the Hon'ble Chief Minister is confining himself to willful negligence verses negligence. He is not expanding him mental horizon to consciously abetting the crime. This is a problem here Sir. They are criminals. They should be treated as criminals. This is the crux of the issue. This is what the victims and the families of the victims are mentioning. That is the main thing.

Then the second thing is that, when we are discussing the attracities of a particular section of the society, all the history of it is coming out. History of atrocities --- when it comes out, it can involve private citizens - it involves Officers who are negligent etc. etc. and the Ministers are actively trying to misuse the Office of the Speaker - as Scissors - censor - and what I am trying to

impress here is that if any of us say any unparliamentary, you are free to expunge it.

Mr. Speaker:- I have never said that I am going to expunge it. Please say what is the step now?

Shri P. Ashoka Gajapathi Raju:- Sir, one thing is - that these officers are treated by the Chief Minister. He is treating them as 'negligent of duty'. - whether intentional or unintentional .....

Mr. Speaker:- I have followed.

Shri P. Ashoka Gajapathi Raju:- Or our contention is - it is abetting the crime and they should be treated as "abetting the crime". - that is one thing. The second aspect is - the Ministers and Government - they are also Members of this House. But when a Member of this House says that, "everything should be cut off the Record", we got warried. This has been our problem. This has been our problem before also Sir. All speeches have been expunged. Whatever we said, they have not gone on record. If this disease is going to be allowed unchecked, I guess - our democratic function will go. Now the thing is - a particular officer was mentioned in a particular occasion. They are coming to your office. That part is over. But attempting to remove it from the Records of this House, makes this House a mockery.

Mr. Speaker:- That is not the thing. Again we are repeating and going back. It has not been removed. I have called them to the office.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్ష, అధ్యక్ష, ...

Mr. Speaker:- Mr. Chandra Babu Naidu, I have followed. This is a repetition of the subject.

Shri P. Ashoka Gajapathi Raju:- Sir, we have asked clearly that the court which has to prosecute those people situated in the same village. For that aspect, no reply has come. So, Sir, I would like to have an answer for that.

Mr. Speaker:- Yes - please precise to the subject.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారు కానీ, ముఖ్యమంత్రిగారు కానీ, మాట్లాడినప్పుడు, సి.ఐ. గాని ఎస్.ఐ. గాని వారు ఇన్వాల్వయి వుంటే, తప్పకుండా చర్య తీసుకొంటామని హామీ ఇచ్చారు. క్లియరీగా ఒక డిసీజన్ ఫ్రామ్‌లో మెంబరు వచ్చి, ఏమి చెప్పాడంటే, ఫలానా వేమూరు ఎస్.ఐ. వచ్చి వౌండివినప్పుడు నేను డైరెక్టుగా చూచాను; అని ఇంతకు ముందు స్టేట్‌మెంట్ ఇచ్చాడు. ఆ విషయాన్ని కావాలని, డెలిబరేట్‌గా హైడ్ చేస్తున్నారు. ఐ.జి. కమలకుమార్ ముందటనే ఈ స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. వెంటనే ఆ సి.ఐ.ని; ఎస్.ఐ.ని ప్రాసిక్యూట్ చేస్తారా? జుడీషియల్ ఎంక్వయిరీ అన్నారు. ఈ ఎంక్వయిరీ అయిన తరువాత స్పెషల్ కోర్టు పెట్టి ట్రయల్ అని అంటున్నారు. ఇది కాలయాపనకు తప్ప మరేమీ కాదు. వెంటనే స్పెషల్ కోర్టును కానిస్టూట్ చేసి, రెగ్యులర్ ట్రయల్స్ పెట్టి, టైం బౌండు ప్రోగ్రాము నేమ్ చుండూరులోనే పెట్టి ఈ కేసును డిస్‌పోజ్ చేయడానికి ప్రభుత్వానికి ఇంటెన్షన్ వుందా లేదా? 5 సా

(ఇంటరప్షన్స్)

శ్రీ సిపాష్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నరశింహులుగారు అన్నారు, వారు చెప్పినట్లుగా, సి.ఐని, ఎస్.ఐ.ని ఈ కేసులో ఎక్యూజ్డుగా పెట్టాలని మనవి చేస్తున్నాను; అయితే గౌరవనీయ సమరసింహారెడ్డిగారు రెండుసార్లు పాయింట్ ఆర్డరు లేవదీశారు; ఏమి చెప్పారంటే, ఒక కేసు ఇదివరకే వుంది, సేమ్ అఫెన్స్‌పై యింకో ఇన్వెస్టిగేషన్ వుండడం 310 సి.ఆర్.పి.సి. ప్రొహిబిటీ చేస్తుందని అన్నారు. అది వాస్తవమే. కానీ ఇందులో వేరే కేసును ఇన్వెస్టిగేషన్ చేయమని అనలేదు. మీరు పార్లమెంటు ప్రొసీడింగ్సు చూచినా, హరిజన ఎట్రాసిటీస్‌పైన జరిగిన ఏ చర్చ చూచినా, ఈ దేశంలో వున్న పెద్దలు, ప్రముఖులు ఏమి చెప్పారంటే హరిజనుల మీద అత్యాచారాలు, హత్యాచారాలు జరుగుతున్నప్పుడు అవి పోలీసు నెగ్లిజెన్స్‌వల్ల జరిగితే, పోలీసులను ఎక్యూజ్డుగా చేయాలని స్పష్టంగా వుంది. ఈ కేసులో ఇద్దరిని They must also be roped as accused in that case. వాళ్లు ఎలాగూ సస్పెన్షన్‌లో వున్నారు. వాళ్లిద్దరిని ఎక్యూజ్డుగా చేయండి. If they are innocent, they can go out afterwards.

Mr. Speaker:- Hon'ble Chief Minister has clearly stated that he would act as per the procedure and he would definitely

not leave anybody. If they are involved, they would be arrested.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- నేను నరశింహులుగారికి క్లియర్‌గా చెప్పాను. సి.బి.సి.ఐ. కాదు దీనిలో ఎవరు ఇన్వాల్వయినా కూడా, షీల్డు చేసే ప్రశ్న లేనే లేదు. ఇది ఎలిగేషన్ వుంది. ఆ ఎలిగేషన్‌లో విల్‌ఫుల్ నెగ్లిజెన్స్ అనేది ఎస్టాబ్లిష్ కావాలి.

(ఇంటరప్షన్స్)

I have referred this matter also to the judicial inquiry and action will be taken against them.

(ఇంటరప్షన్స్)

Beyond that, I cannot direct any person to be arrested. I assure the House that I will definitely take action if they ...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- హరిజన సెల్ సార్? చుండూరులో స్పెషల్ కోర్టు పెట్టమని అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్:- స్పెషల్ కోర్టు, హరిజన సెల్ ఒకదానినీ పెట్టి, దానికి హరిజనుని ఛైర్మన్‌గా పెట్టమని అంటున్నారు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- విద్యాసాగరరావుగారు ఒక సలహా ఇచ్చారు. ఇంటెలిజెన్స్ డిపార్టుమెంటులో స్పెషల్ సెల్, కోర్టు వుందని అన్నారు. I have already noted that I want to look into that. Special Courts will be constituted and it will be done. I have already ordered.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- స్పెషల్ కోర్టును చుండూరులో పెడతారా లేక ఎక్కడ పెడతారు?

Sri N. Janardhan Reddy:- As it is, Special Court is being constituted in Guntur. I am considering even to move it to Tenali.

శ్రీ ఎం. నరశింహులు:- అధ్యక్షా, ...

Mr. Speaker:- Are you the only responsible Member in the Assembly? We have to close somewhere. If you are going to drag the subject much, how can we complete it? He has stated that he would take every action. How can you .....

శ్రీ ఎం· నరశింహులు:- ఎన్ని రోజుల్లో చేస్తారు?

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, మేము పదే పదే హరిజనుల మీద జరిగిన అన్యాయం పట్ల, మేము కొన్ని నిర్దిష్టమైన సూచనలు చేస్తూ, అక్కడున్న సి·ఐ·సి· ఎస్·ఐ·సి· వారు ఈ ఘోరకలికి తోడ్పడ్డారు· వారివల్లనే ఇది జరిగింది· వారు మద్దతు ఇచ్చారు, ఇది జరిగింది· వారు భాగ్యశాలులు· హరిజనులు అక్కడున్న వారు స్టేట్‌మెంట్ ఇచ్చినా కూడా, వారిని ముద్దాయిల క్రింద అరెస్టు చేయడానికి బదులుగా ఈ ప్రభుత్వము కేవలం కొంత మంది వ్యక్తులను షీల్డు చేసే వుద్దేశముతో· అక్కడ జరిగిన అన్యాయం గురించి మేము ఇక్కడ ప్రస్తావించితే, శాసన సభ్యుల పాత్ర వుందని, వారు మోరల్ బ్లేండింగుగా రాజీనామా చేయాలని మేము కోరితే, వారు అంగీకరించకపోగా, అటువంటి వ్యక్తి ఈనాడు ఉపసభాపతిగా కొనసాగడం మంచిది కాదు, ఇది సాంప్రదాయానికి ఎంతమాత్రం, అందువల్ల నో కాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేయాలని కోరినా ముఖ్యమంత్రిగారు పట్టించుకోకుండా, కేవలం దాటవేసి, ఏదో విధంగా దీన్ని కాలయాపన చేయాలనే వారి విధానాన్ని మీ పార్టీ నిరసిస్తూ, వాకవుట్ చేస్తున్నాము·

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ పి· నాగేశ్వరరావు:- మేము ముఖ్యమంత్రిగారికి గతంలో మా చర్చల సందర్భంలో చెప్పాము· విజయనగరంలో గుప్తా హత్య కేసు సందర్భంగా ఇట్లా ఎంక్వయిరీలు ఏమీ చేయలేదు· సి·ఐ·సి ఎక్యూజ్డుగా బుక్ చేశారు· అయితే ఇక్కడ కూడా సి·ఐ· విల్‌ఫుల్ నెగ్లిజెన్స్ జరిగినట్లు ఎస్టాబ్లిష్ అయింది· ఆఫీసర్సు [illegible]· అందువల్లనే వాళ్లను ఎక్యూజ్డుగా బుక్ చేయమని అనేక సందర్భాలలో [illegible] అయినాసరే ఈ ప్రభుత్వము సి·ఎం· గారు మా మాట వినడానికి సిద్ధంగాలే ఇన్‌స్టాన్టేనియస్‌గా ప్రజల ముందు ఒక అభిప్రాయం వుంది· సెం ఎంక్వయిరీలు పెండింగులో వున్నాయి· కారంచేడు ఎఫయిర్ పెండ జుడీషియల్ ఎంక్వయిరీ అంటే వీలువ లేకుండా పోయింది చాలా ఎఫెయిర్స్‌లో, [illegible] ఏమో? కోర్టు విషయంలో వెంటనే డేట్ చేప్పడానికి సిద్ధంగా లేరు మేము ఇప్పుడు వాకవుట్ చేయడం లేదు· ఈ ప్రభుత్వము వినేదానికి ప్రొవైస్ చేస్తూ కూర్చుంటున్నాము·

శ్రీ సివెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, మండూరు హరిజనుల హత్య సందర్భంగా, తరువాత ఎన్నో సంఘటనలు జరిగాయి· ఆ సంఘటనల్లో హరిజనులంతో పాటుగా, మిగతావాళ్లు తమ ఆస్తులను, ప్రాణాలను కోల్పోయారు· వాళ్లందరకూ కూడు

కాంపెన్‌సేషన్ ఇవ్వాలి. ఎందుకంటే దీనికంతటికి కారణం రాష్ట్ర ప్రభుత్వము యొక్క వైఫల్యమే. పోలీసు యంత్రాంగము వైఫల్యం చెందింది కాబట్టి, వాళ్లకు కాంపెన్‌సేషన్ ఇమ్మంటే ముఖ్యమంత్రిగారు జవాబు ఇవ్వలేదు సి.ఐ., ఎస్.ఐ. వాళ్ల బాధ్యతారహిత చర్యలవల్ల ఈ హరిజన మారణకాండ జరిగింది ఈ సంఘటనలో వాళ్లిద్దరిని ఎక్యూజ్డుడుగా ఇంక్లూడ్ చేయమని అంటున్నాము. దానికి మీరు ఒప్పుకోవడం లేదు. హత్యల విషయంలో మీరు కొందరిని బుక్ చేశారు. ఈ ఇద్దరిని బుక్ చేయలేదు. ఈ రెండు అంశాలకు వ్యతిరేకంగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(బి.జె.పి గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు)

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. నరసింహులు:- ముఖ్యమంత్రిగారు సరియైన సమాధానము చెబుతారని అనుకొన్నాను. పోలీసును అరెస్టు చేస్తామని అన్నారు. ముఖ్యంగా వారు కూడా ఇందులో బాధపడ్డట్లుగా పత్రికలద్వారా మాచాము. ఇప్పుడు చూస్తే అంతా కుమ్మక్కయి పోలీసులను అరెస్టు చేయడానికి సిద్ధంగా లేనట్లు కనిపిస్తున్నది ఎన్ని రోజులలో అరెస్టు చేస్తారన్నది కూడా చెప్పడం లేదు. చెబితే ఇక్కడ కొంపలు ముసిగిపోయేది ఏమీ లేదు. ఎన్ని రోజులలో వారిమీద యాక్షన్ తీసుకొంటారన్నది చెప్పకపోతే వారిమీద నమ్మకం ఎట్లా వుంటుంది అధ్యక్షా? ...

(ఇంటరప్షన్స్)

20 Mr. Speaker:- He has clearly answered that he will take action.

శ్రీ ఎం. నర్సింహులు.- అధ్యక్షా, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నేను కూడా వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ ఎం. నర్సింహులు వాకౌట్ చేసారు)

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా కస్తలీ:- ఆపోజిషన్ పార్టీ ఇంటరప్ట్ చేస్తూ వాకౌట్ చేసి వెళ్ళిపోయారు. ఇప్పుడు వారు సభలో లేరు కాబట్టి ఈ చర్చను ఇంతటితో ముగించాలని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఆపోజిషన్ పార్టీ వాకౌట్ చేసినంత మాత్రాన చర్చను ముగించాలని మీరు కోరడం సరికాదు. ఈ చర్చ ఇంకా కొనసాగుతుంది.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, యీ రోజు అధికారులపైన, పోలీసుల వారి మీద యీ హత్యలలో ఎవరికైతే ప్రత్యక్షంగా సంబంధం ఉన్నట్లు ఫ్రూవ్ అయిందో వారిని 100 కి 100 పాళ్లు వారే ముద్దాయిలుగా నిరూపించబడినా కాని వారిమీద ఏమీ చర్యలు తీసుకోవడంలేదు పైగా ఎవరైతే ఎస్.సి.లకు అండగా ఉండి వారికి అన్యాయం

జరగకుండా మాస్తున్న కత్తి పద్మారావును అరెస్టు చేసినారు. కాబట్టి మా పార్టీ తరపు నుంచి మేము వాకౌటు చేస్తున్నాము.

1991-92 సంవత్సరమునకు బడ్జెటుపై సాధారణ చర్చ.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు బడ్జెటుమీద డిస్కషన్ మొదలు అవుతుంది. పి నాగేశ్వర రావుగారు మొదట మాట్లాడడం మొదలు పెడితే ఒక నిముషంలోనే హవుస్‌ను ఎడ్‌జరన్ చేయడం జరుగుతుంది. ఆ విధంగా బడ్జెటు యినీషియేషన్ జరిగి 6 రోజులు చర్చ జరగ డానికి టైము సరిపోతుంది. ఇప్పుడు పి. నాగేశ్వరరావుగారిని ఇనీషియేట్ చేయమని చెబుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షాలైన టి.డి.పి. మరియు బి.జె.పి. వారు సభనుంచి వాకౌట్ చేసారు. డెమొక్రటిక్ నారమ్స్ ప్రకారంగా ప్రతిపక్షనాయకుడుగాని ఉపనాయకుడు గాని యీ బడ్జెట్ స్పీచ్‌ను యినీషియేట్ చేసినట్లయితే బాగుంటుంది. నేను ఇనీషియేట్ చేస్తే మరల వారికి కోపం వచ్చి అనవసరంగా యీ హవుస్‌లో గొడవ జరిగే అవకాశం ఉంటుంది. నేను మొదలు పెడితే కంటిన్యూవస్‌గా మాట్లాడతాను. మరల ఆపుచేయడం జరగదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- నేను మిమ్ములను మాట్లాడమని చెప్పినప్పుడు ఎవరూ అభ్యంతరం చెప్పడానికి లేదు. మీరు రేపు మీ స్పీచ్‌ను కంటిన్యూ చేయవచ్చు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, యీ హవుస్ స్మూత్‌గా రన్ కావాలంటే నేను యిప్పుడు యినీషియేట్ చేయకుండా ఉండడమే మంచిది. మరల టి.డి.పి. వారు వచ్చి ఎందుకు నేను యినీషియేట్ చేయించారంటే అప్పుడు ప్రోబ్లెమ్ అవుతుంది. ఇప్పుడు రేపు యీ బడ్జెటును యినీషియేట్ చేయించినట్లయితే ఏమీ నష్టము ఉండదు కదా?

శ్రీ కె. ప్రభాకరావు:- మనం బీజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో డిస్కైడ్ చేసుకున్నదే చెబుతున్నాము. ఎందుకంటే 5 నిముషములు యీ రోజు బడ్జెటుమీద మాట్లాడాలని నిర్ణయం చేసుకున్నాము. ఇప్పుడు ఆ విషయం తెలిసి కూడా టి.డి.పి. వారు కావాలని యీ హవుస్‌నుంచి వాకౌట్ చేసినప్పుడు దానికి ఎవరూ బాధ్యులు కారు. అందువల్ల నాగేశ్వరరావుగారు ఇనీషియేట్ చేసినా టి.డి.పి. వారు అభ్యంతరం పెట్టడానికి లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్ష నాగేశ్వరరావుగారు అనుభవజ్ఞులు ఆయన అనర్గళంగా మాట్లాడగలరు. అటువంటివారు ఎందుకు యినీషియేట్ యీ బడ్జెటు మీద చేయడానికి వెనుకాడుతున్నారు?

శ్రీ పి. నాగేశ్వరరావు:- నేను నిర్విరామంగా మాట్లాడడానికి కేపబుల్ అని వారు యిచ్చిన సర్టిఫికేటుతో ఏకీభవిస్తున్నాను. కాని యీ పరిస్థితులలో నేను యీ బడ్జెటును యినీషియేట్ చేయడం డెమొక్రటిక్ ప్రిన్సిపుల్స్ ప్రకారంగా మంచిది కాదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు రత్నాకరరావుగారు యీ బడ్జెటును యినీషియేట్ చేస్తారు.

శ్రీ జె. రత్నాకరరావు:- అధ్యక్షా, యీ 1991-92 బడ్జెట్‌ను ఆర్థికమంత్రి సంతోషరెడ్డిగారు యీ సభలో ప్రవేశపెట్టినందుకు నేను మా పార్టీ తరపున దానిని బలపరుస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు రత్నాకరరావుగారు తరువాత బడ్జెటుపై ఉపన్యాసాన్ని కొనసాగిస్తారు. 24వ తేదీ, 25వ తేదీలలో పుష్కరాల సందర్భంగా అసెంబ్లీ సమావేశాలు ఉండవు. తిరిగి సభ 22-8-1991 తేదీ ఉదయం 8-30 కు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి 22-8-1991 తేదీ ఉదయం 8.30 గంటలకు సమావేశమగుటకుగాను సాయంత్రం 5.30 గంటలకు వాయిదాపడినది.)